

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
7-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 247, పేజీలు : 10+6 వెల : 6.50



అమెరికాలో భారత్ కుటుంబం దారుణ హత్య 5లో
సిరప్‌ల వాడకంతో 166 మంది చిన్నారుల మృతి


# రాష్ట్రమంతా కుండపోత

- స్తంభించిన ప్రజా రవాణా
- ఇంద్రకీలాద్రిపై వర్షంలో సైతం బారులు తీరిన భక్తులు
- ముంపునకు గురైన పలు కాలనీలు
- దక్షిణ కోస్తా, రాయలసీమల్లో భారీ వర్షాలు


అనంతపురం జిల్లాలో భారీవర్షాలకు జలమయమైన రహదారులు

**అమరావతి, అక్టోబరు 6, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** రాష్ట్రంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న కుండపోత వర్షంతో పలు జిల్లాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. బుధవారం రాత్రి నుంచి వర్షం కురుస్తూనే ఉంది. దీనితో సాధారణ జనజీవనానికి అంతరాయం కలిగింది. పలు జిల్లాల్లో రహదారుల మీదుగా వర్షం నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. విజయవాడలో దుర్గమ్మ దర్శనానికి భారీ ఎత్తున భక్తులు ఇంద్రకీలాద్రి వద్దకు చేరుకున్నారు. భారీ వర్షం కురుస్తున్నా క్యూ లైన్లలో నిలబడి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి భవానీ మాలలు వేసుకున్న భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి చేరుకున్నారు. కోస్తాంధ్రాను ఆనుకుని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ద్రోణి కొనసాగుతుండటంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి అనుబంధంగా మరో ఉపరితల ఆవర్తన కొనసాగుతోందని ఆ ప్రభావం అధికంగా ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కోస్తా ఆంధ్రాతో పాటు రాయలసీమలో పలు జిల్లాలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు అయ్యింది. ఎడతెరిపిలేని వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కాలనీల్లో వర్షం నీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు.

కృష్ణాజిల్లాలో అన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసాయి. గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాలకు తోడు ప్రస్తుతం మళ్లీ జోరువానలు రావడంతో ప్రజలు తీవ్రఇబ్బందులకు గురయ్యారు. విజయవాడనగరంలో వర్షాలతో రాకపోకలు నిలిచిపోయాయి. గుంటూరుజిల్లా వట్టిచెరుకూరు మండలంలో విస్తారంగా వర్షాలు కురవడంతో పలు ≫6


ఒంగోలులో ఇళ్లలోకి ప్రవేశించిన వర్షపు నీరు



## ఫ్రెంచి రచయిత్రికి సాహిత్య నోబెల్

### అన్నా ఎర్నాక్స్ గ్రంథం 'ఫర్ ది కరేజ్ అండ్ క్లినికల్లీ యాక్యుటీ'కి పురస్కారం

**స్టాక్‌హోం:** సాహిత్యంలో ఈ ఏడాది నోబెల్ పురస్కారానికి ఫ్రెంచ్ రచయిత్రి అన్నీ ఎర్నాక్స్(82) ఎంపికయ్యారు. వ్యక్తిగత జ్ఞాపకాల మూలాలను, వైరుధ్యాలను, సామాజిక పరిమితులను ధైర్యంగా సూక్ష్మ పరిశీలన చేసి తన రచనల్లో వ్యక్తపరిచినందుకు ఆమెను ఈ ప్రతిష్మాత్మక బహుమతికి ఎంపిక చేసినట్లు స్వీడిష్ అకాడమీ పేర్కొన్నది. లైంగిక అంశాలు, గర్భస్రావం, అనారోగ్యం, తన తల్లిదండ్రుల మరణంపైనా ఆమె ≫6



## తెలిక పద్ధతిలో పన్ను వసూళ్లు

- రిజిస్ట్రేషన్స్‌లో పారదర్శకత, సులభతర విధానాలపై కమిటీ ఏర్పాటు
- రాష్ట్రానికి ఆదాయాలను సమకూరుస్తున్న శాఖలపై సిఎం జగన్ సమీక్ష
- తాజా ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల్లో ఆదాయ వృద్ధిలో 94.97శాతం లక్ష్యాల సాధన

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పన్ను చెల్లింపుదారులకు వెసులుబాటు కల్పించే దిశలో సులభతర,పారదర్శక విధానాలను అందుబాటులోకి తీసుకుని వస్తోన్నట్లు సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి వెల్లడించారు.ఇందుకు వీలుగా అధికారులకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు.పన్ను వసూళ్లల్లో లీకేజీలు అరికట్టడంపై ప్రత్యేకశ్రద్ధ పెట్టమని ఆదేశించామన్నారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత, సులభతర విధానాలపై కమిటీని ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్రానికి ఆదాయాలను సమకూరుస్తున్న శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో ఆయన అధికారుల నుంచి ఆదాయ వృద్ధి.పన్నుల వసూళ్ళపై సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలలు ఆదాయాలను పరిశీలిస్తే రాబడి వృద్ధి బాగున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.జీఎస్‌టీ వసూళ్లతోసహా ఇతర ఆదాయాలు నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరువలో ఉన్నాయని తెలిపారు.పారదర్శక విధానాలు,నిబంధనలు కచ్చితంగా గాడిలో ఉన్నట్లు అధికారులు వివరించారు. సెప్టెంబరు22 వరకు ఆదాయ లక్ష్యం రూ.27,445 కోట్లు అని,ఇందులో 94.47శాతాన్ని చేరుకున్నట్లు అధికారులు తెలిపారు.దీనిని అనుసరించి ఇప్పటి వరకు రూ.25,928 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.ఇదే కాలంలో దేశ జీఎస్టీ వసూళ్ళు సగటున 27.8శాతం ఉందని తెలిపారు.మన రాష్ట్రం 28.79శాతం జీఎస్టీ వసూళ్ళు చేసిందని తెలిపారు.లీకేజీలను అరికట్టడానికి తీసుకున్న చర్యలను అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ట్యాక్స్ ఇన్ఫర్మేషన్,ఇన్వెస్టిమెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అభివృద్ధి పరిచామన్నారు.హెచ్‌ఓడి కార్యాలయంలో డేటా అనలిటిక్స్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు.

దీనికి సంబంధించిన సిబ్బందిని కుడా నియమించామని తెలిపారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఆదాయ వృద్ధిలో నూటికి నూరుశాతం లక్ష్యాలను సాధించాలన్నారు.ప్రస్తుతం ఈ విషయంలో పురోగతి బాగుందన్నారు.ఇంకా కొంచెం మెరుగ్గా కృషి చేస్తే అనుకున్నది సాధిస్తామన్నారు.గ్రామాల్లో అక్రమ మద్యం, నాటు సారా నియంత్రణపై మహిళా పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించి పనిచేయాలన్నారు.అక్రమ మద్యం తదితరంశాలపై వీరు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు.నివేదికలను రూపొందించి అధికారులకు పంపించాలనా న్నరు.ఈ నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టాలన్నారు.స్థానికంగాను ఈ అంశాలపై వెంటనే ఎక్సైజ.పోలీసు శాఖలకు సమాచారం అందించడం చేయాలన్నారు.ముందుగా తమ పరిధిలో చర్యలుచేపట్టాలన్నారు. నాటు సారాతయారీవృత్తిగా కొనసాగిస్తున్న వారి జీవితాలను మార్చేందుకు ≫6



పాదయాత్రలో తల్లి సోనియాగాంధీ షూస్‌కు లేస్ కడుతున్న రాహుల్

## రాహుల్ పాదయాత్రలో పాల్గొన్న సోనియా

### కర్ణాటకలో సాగుతున్న జోడో యాత్ర

**బెంగళూరు, అక్టోబరు 6:** రాహుల్ తలపెట్టిన భారత్ జోడో యాత్ర కొంత విరామం తరువాత తిరిగి ప్రారంభమయింది. గురువారం కొనసాగిన యాత్రలో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ యాత్రలో పాల్గొనటం విశేషం. కర్ణాటకలోని మాండ్యలో కార్యకర్తల నినాదాలతో ≫2

## 21న భారీ ఉపగ్రహ వాహకనౌక ప్రయోగం




- జిఎస్‌ఎల్‌వి మార్క్3 ద్వారా 36 కమర్షియల్ ఉపగ్రహాలు నింగికి
- శ్రీహరికోటలో ముమ్మర ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 6 ప్రభాతవార్త:** శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఈ నెల 21న భారత భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకను అంతరిక్షంలోకి చేర్చనున్నారు. జీఎస్‌ఎల్‌వీ మార్క్3 పేరుతో ఈ రాకెట్‌ను ఇస్రో రూపొందిస్తోంది. ఇంతకుముందు కూడా ఈ తరహా రాకెట్లు ప్రయోగించినప్పటికీ ప్రస్తుతం పూర్తి వాణిజ్య అవసరాల కోసం దీన్ని రూపొందించారు. పైగా ఎన్‌ఎస్‌ఐఎల్‌తో ఒప్పందం తర్వాత జరుగుతున్న తొలి బరువైన రాకెట్ ఇదే. 36 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి చేర్చడం ద్వారా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌ఎస్‌ఐఎల్)లు భారీగా వాణిజ్యలాభాలు ఆర్జించడానికి అవకాశం ఏర్పడింది. ఇందుకు సంబంధించి శ్రీహరి కోటలో ఏర్పాట్లుజోరందుకున్నాయి. గతంలోఎప్పుడో ప్రయోగిం ≫2

## ఎన్ని పార్టీలైనా రావొచ్చు: సజ్జల



**విజయవాడ, అక్టోబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్ని రాజకీయ పార్టీలైనా రావొచ్చునని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. భారతీయ రాష్ట్ర సమితి జాతీయ పార్టీ ఏర్పడటం వలన తమపార్టీకి జరిగే నష్టం లేదన్నారు.మేము ప్రజలను నమ్ముకున్నా ≫2



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 62.50 కోట్లు |
| మరణాలు | 65.48 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 2521 |
| మరణాలు | 4 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 57 |
| మృతులు | 0 |

# తలలు పగిలిన దేవరగట్టు



- పోలీసు బలగాలున్నా నెత్తురోడిన ఉత్సవాలు
- రింగుకర్రల సమరంలో 86మందికి గాయాలు
- ఏడుగరికి తీవ్రగాయాలు-అనారోగ్యంతో కర్ణాటక వాసి మృతి

**కర్నూలు,అక్టోబరు,6,ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన హొళగుంద మండలంలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలు ఆది నుండి వచ్చిన ఆచారమే గెలిచింది. అధికారుల ఆదేశాలను పట్టించుకోని భక్తులతో అత్యంత ఉద్వేగంగా..ఉత్కంఠభరితంగా సాగిన కర్రల సమరంలో దేవరగట్టు నెత్తురోడింది. విజయోత్సవంలో భాగంగా జరిగిన జైత్రయాత్రలో గట్టుపై రక్తం చిందింది. మాలమల్లేశ్వర స్వాముల కళ్యాణోత్సవ ఊరేగింపులో దాదాపు 86మందికి గాయాలు కాగా వీరిలో హెబ్బటం మల్లప్ప,మల్లికార్జున, ముగమానుగుంది బాలప్పతో పాటు మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఆదోని ఆసుపత్రికి తరలించారు. అనారోగ్యంతో కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా శిరుగుప్ప తాలుక మాటసుగూర్ గ్రామానికి చెందిన రవీంద్రరెడ్డి(17) మృతిచెందాడు. ఈ కర్రల సమరంలో రక్తపాతాన్ని తగ్గించేందుకు జిల్లా పోలీసులు,అధికార యంత్రాంగం చేసిన చర్యలు ఈ ≫6

## కూలిపని చేసైనా భరణం ఇవ్వాల్సిందే

### సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ:** ఒంటరి జీవితం గడుపుతున్న భార్య, మైనర్ పిల్లల పోషణకయ్యే ఖర్చులు సమకూర్చాల్సిన బాధ్యత భర్తదేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. అందుకోసం అవసరమైతే శారీరక కష్టమైనా(కూలీ పనైనా) చేయాల్సిందేనని, బాధ్యత నుంచి తప్పించుకునేందుకు వీల్లేదని స్పష్టం చేసింది. తన వ్యాపారం నడవకపోవడం వల్ల తనకు ఎలాంటి ఆదాయం లేదని, అందువల్ల తన భార్య, పిల్లలకు భరణంగా ఇచ్చే మొత్తాన్ని ఇవ్వలేనంటూ ఓ వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఈ ఆదేశాలిచ్చింది.

ఈ కేసులో విచారణ జరిపిన జస్టిస్ దినేశ్ మహేశ్వరి, జస్టిస్ బేల ఎం త్రివేది ధర్మాసనం సిఆర్‌పిసి సెక్షన్ 125 కింద భర్త నుంచి దూరంగా ఉంటున్న మహిళలు, చిన్నారులకు ఉన్న రక్షణల గురించి గుర్తు చేసింది. భరణం చెల్లించలేనంటూ భర్త వేసిన పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ కేసులో తమకు అందిన సాక్ష్యాధారాల ప్రకారం భర్తకు తగినంత ఆదాయానికి వనరులు ఉన్నాయని, భరణం ఇవ్వడం ఇష్టం లేకనే సాకులు చెబుతున్నారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. భార్యకు నెలకు రూ.10 వేలు, మైనర్ కుమారుడికి నెలకు రూ.6000 చొప్పున ఇవ్వాల్సిందేనని పిటిషన్‌దారును ఆదేశించింది. భర్త వేధింపులు భరించలేక పిల్లలతోసహా పుట్టింటికి వెళ్లిన మహిళ ఒంటరి జీవితం గడుపుతున్నదని ధర్మాసనం గర్తు చేసింది.

## ఫోటోలు ఆపండి.. లేకుంటే వెళ్లిపోతా!

### హైదరాబాద్‌లో జరిగిన అలయ్ బలయ్‌లో గరికపాటి, చిరంజీవి సరదా సన్నివేశం

**హైదరాబాద్,అక్టోబరు 6 ప్రభాతవార్త:** దసరా వేడుకల్లో భాగంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మీ గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అలయ్ బలయ్‌కు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవితో పాటు రాజకీయ, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వీరిలో ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు కూడా ఉన్నారు. కార్యక్రమంలో భాగంగా చిరంజీవిపై గరికపాటి అసహనం వ్యక్తం చేశారు. చిరంజీవి కంటే ముందుగానే ఈ కార్యక్రమానికి వచ్చిన గరికపాటి నరసింహారావు ప్రసంగం మొదలు పెట్టిన సమయంలో..చిరంజీవితో అభిమానులు సెల్ఫీలు దిగుతున్నారు. అయితే చిరంజీవి సెల్ఫీలు ఆపితేనే తాను ప్రసంగిస్తానని..లేకుంటే ప్రసంగం ఆపేసి..వెళ్ళిపోతానంటూ గరికపాటి నరసింహారావు హెచ్చరించారు. ఈ మాట విన్నంతనే చిరంజీవి సెల్ఫీలు ఆపి అక్కడి నుంచి వచ్చి తనకు కేటాయించిన సీట్లో కూర్చున్నారు. ఆ తర్వాత గరికపాటి తన ప్రసంగాన్ని కొనసాగించారు. అనంతరం గరికపాటి వద్దకు వెళ్లిన చిరంజీవి..ఫొటో సెషన్‌పై వివరణ ఇచ్చారు. గరికపాటి ప్రవచనాలంటే తనకూ ఇష్టమేనని తెలిపారు. భవిష్యత్తులో అవకాశం ఉంటే మిమ్మల్ని మాఇంటికి ఆహ్వానించుకుంటాను అని గరికపాటితో అన్నారు. దీంతో గరికపాటి కూడా ఆ ఘటనను పక్కనపెట్టేసి చిరుతో మాటలు సాగించారు.



## గవర్నర్‌తో జివిఎల్ భేటీ

**విజయవాడ,అక్టోబర్6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ దంపతులను కలిసి ఎంపీ జివిఎల్ నర్సింహారావు దంపతులు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో విశాఖలో నిర్వహించబోతున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో ఒరిస్సా రాష్ట్రాల వారి కార్యక్రమాలకు రావాలనికోరగా గవర్నర్ సానుకూలంగా స్పందించారు. మంగళవారం సాయంత్రం ఎంపీ జీవిల్ నర్సింహారావు దంపతులు కుటుంబ సమేతంగా రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ హరిచందన్ వారి సతీమణి, కుటుంబ సభ్యులకు కలుసుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ దంపతులు జివిఎల్‌తో ≫2



గవర్నర్ దంపతులతో ఎంపీ జివిఎల్ నర్సింహరావు దంపతులు

ఆత్మీయంగా సంభాషించారు. ఈ సందర్భంటా విశాఖపట్నంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఒరియా భాషీయులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, అజాదీ కా అమృత్ వేడుకల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన ఒకే భారత్,శ్రేష్ట భారత్ నేపథ్యంలో నిర్వహించబోతున్న భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే కార్యక్రమానికి గాను విశాఖపట్నం రావల్సిందిగా జివిఎల్ ఆహ్వానించగా సామాజిక,సాంస్కృతిక కార్యక్రమాలకు వస్తానని వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా గవర్నర్‌కి జివిఎల్ దంపతులు విజయవాడ కనకదుర్గ అమ్మవారి ప్రసాదాన్ని అందచేసి గవర్నర్ దంపతులను శాలువాతో సత్కరించగా గవర్నర్ జివిఎల్ దంపతులకు శ్రీ వెంకటేశ్వరస్వామి వారి జ్ఞాపికను బహూకరించారు.

# పాల్గొన్న సోనియా

సాగుతున్న యాత్రలో రాహుల్ వెంట సోనియాగాంధీతో పాటు ఇతర నాయకులు కూడా కొన్ని కిలోమీటర్ల వరకు నడిచారు. సోనియా, రాహుల్‌తోపాటు మాజీముఖ్యమంత్రి సిద్ధరామయ్య, పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, అనేక మంది సీనియర్ నాయకులు వీరివెంట ఉన్నారు. సోనియాగాంధీ రాకలో భారత్ జోడో యాత్ర మరింత ఉత్సాహంగా సాగింది. జనాన్ని నియంత్రించడం సెక్యూరిటీ ఇబ్బంది పడాల్సి వచ్చింది. కొవిడ్ నుండి కోలుకున్న సోనియాగాంధీ ప్రజల మధ్య సాగుతున్న ఈ యాత్రలో మొదటిసారి పాల్గొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా రెండుసార్లు కొవిడ్ బారిన పడి ఆసుపత్రిలో చేరారు. అనారోగ్య కారణాల వల్ల సోనియా ఎన్నికలకు సంబంధించి ఇతర కార్యక్రమాలకు కూడా చాలా రోజులుగా హాజరు కాలేకపోయారు. 2016 ఆగస్టులో వారణాసిలో ఒక రోడ్‌షోలో పాల్గొన్న సోనియా భుజం నొప్పితో ఇబ్బంది పడ్డారు. ఆ తరువాత సర్జరీ చేయించుకున్నారు. సెప్టెంబరు 8న కన్యాకుమారి నుండి ప్రారంభమైన భారత్ జోడో యాత్ర 3, 570 కిలోమీటర్లవరకు సాగుతుంది. కేంద్రంలోని బిజెపి విభజించు పాలించు విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే ఉద్దేశంతో యాత్రను చేపట్టినట్లు కాంగ్రెస్ వెల్లడించింది. పాదయాత్రలో ఉన్న సోనియా షూ లేస్‌లు జారిపోగా రాహుల్ కిందకు వంగి కట్టారు. ఆ తరువాత ఇద్దరు నడవడం ప్రారంభించారు. అనంతరం ర్యాలీలోనే ఆమెకు సమయానికి ఇవ్వాల్సిన మందులను సైతం రాహుల్ దగ్గరుండి ఆమెకు ఇవ్వడం అందరినీ ఆకర్షించింది. ఆ దృశ్యాన్ని 'అమ్మ' అంటూ కాంగ్రెస్ నేతలు ట్విటర్‌లో కొనియాడారు. కాంగ్రెస్ నేత శశిథరూర్ తన హర్షాన్ని ఫొటోతో పంచుకున్నారు. ఆమె ఊపిరి కుమారుడికి ఆశీర్వాదంగా పరిణమించింది. అది తల్లి మాత్రమే చేయగలరు అంటూ థరూర్ ట్విటర్‌లో పోస్టు చేశారు. కొంత సేపటి తరువాత తల్లిని విశ్రాంతి తీసుకోమన్నప్పటికి కారు ఎక్కిన సోనియా తిరిగిపాదయాత్రలో పాల్గొన్నారు. తల్లిని భుజం చుట్టూ చేతులు వేసి నడుస్తున్న రాహుల్ ఫొటోను పెడుతూ భారత్‌ను ఐక్యం చేసేందుకు ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం అంటూ కాంగ్రెస్ ఎంపి ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. ర్యాలీలో భారీ ఎత్తున ప్రజలు కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొ న్నారు. కెపిసిసి అధ్యక్షుడు శివకుమార్‌తో పాటు మాజీ సిఎం సిద్దరామయ్యలు పాల్గొన్న ర్యాలీలో రాహుల్‌గాంధీ సిద్ధరామయ్య చేయిపట్టుకుని ర్యాలీలో పరుగెత్తించారు.

# ఎన్ని పార్టీలైనా రావొచ్చు: సజ్జల

మని, వారి అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకునే రాజకీయాల్లో ఉన్నామన్నారు.. రాష్ట్రాభివృద్ధి. పేదరిక నిర్మూలన తమ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి రాష్ట్ర పరిధిలోనే పార్టీని ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుకు నడిపిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటుపై స్పందించిన సజ్జల మీడియాతో మాట్లాడుతూ మేము పదే,పదే ప్రస్తావించినట్లు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో 98శాతానికిపైగా పూర్తి చేసామన్నారు. నూటికి నూరు శాతం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.మనం ఒక వాగ్దానం చేస్తున్నామంటే అది ఆచరణ సాధ్యమో కాదో పరిశీలించాలన్నారు. చేయగలిగినవే చెప్పాలన్నారు.ఎన్నికల ప్రణాళికలో సిఎం జగన్ ఏమీ చెప్పారో వాటిని అమలు చేసి చూపించారన్నారు.అడ్డగోలుగా వాగ్దానాలు చేసి చంద్రబాబు ప్రజలు నష్టపోయే విధంగా చేసారన్నారు. మేము కొత్త పార్టీలను ఆహ్వానిస్తామన్నారు.ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీ రావడం పోటీ పెరిగి మరింత పనితీరును మెరుగుపరుచుకోవచ్చునన్నారు.కొత్త పార్టీ రాకలపై తాము ఏలాంటి విశ్లేషణ చేయలేమన్నారు.తమది రాజకీయం కోసం రాజకీయ ఎత్తుగడలు వేసే పార్టీ కాదన్నారు.ప్రతి అంశాన్ని పారదర్శకంగా చేస్తున్నామన్నారు. మా విధానం మాకు ఉందన్నారు.మేము ప్రజల కోసం రాజకీయం చేస్తున్నాం,కాబట్టి ప్రజలు తమకే మద్దతు ఇస్తారన్నారని నమ్ముతున్నామన్నారు.అంతిమ నిర్ణేతలు ప్రజలేనన్నారు. రాష్ట్ర అభ్యున్నతే ముఖ్యం కాబట్టి పక్క రాష్ట్రాల గురించి మేము మాట్లాడటం లేదన్నారు. వాళ్ళు అక్కడి విషయాలు వదిలేసి మా గురించి ఎందుకు విమర్శలు చేస్తున్నారన్నారు.భవిష్యత్తు రాజకీయాల కోసం వాళ్ళు అలా చేస్తున్నారేమో మాకు తెలియ దన్నారు. తెలంగాణా నేతలు మా గురించి మాట్లా డటంతోనే మేము స్పందించాల్సి వచ్చిందన్నారు.

మేము ఇక్కడి వ్యవహారాలకు మాత్రమే కట్టుబడి ఉన్నామన్నారు. మేము ఏ ప్రాంతానికి వ్యతిరేకం కాదన్నారు. అందరు బాగుం డాలనేదే వైఎస్సార్సీ సిద్దాంతమన్నారు. అమరావతి ఉద్యమం పేరుతో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ, విధానం ఎందుకు ఎత్తుకున్నామో ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు.ఇది చారిత్రాత్మక పరిణామన్నారు. చంద్రబాబు రుణ హామీని ఇచ్చి అమలు ఎందుకు చేయలేదన్నారు.



ఎల్‌వీఎం3 దశలను సిద్ధం చేస్తున్న దృశ్యం

# వాహకనౌక ప్రయోగం

చాల్సిన ఈ రాకెట్ వివిధ కారణాలతో వాయిదా పడి ఇప్పటికి సిద్ధమవుతోంది. రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఇరువైపులా ఉండే రెండు ఘన ఇంధన బూస్టర్ల నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. కీలకమైన క్రయోజనిక్ ఇంజన్‌ను అమర్చాల్సి ఉంది. అత్యంత శీతల స్థితిలో ఉండే ఈ క్రయోజనిక్ దశ జీఎస్ఎల్‌వి మార్క్3లో ఎంతో కీలకమైనది. ఎల్‌వీఎం3గా ప్రచారంలో ఉన్న ఈ ప్రయోగం ఎన్ఎస్ఐఎల్‌తో పాటు ఇస్రోకు కూడా ఒక చారిత్రాత్మక మైలురాయిగా భావిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రయోగానికి సంబంధించి ఒక కీలకమైన పరిణామానికి ఈ రెండు సంస్థలు శ్రీకారంచుట్టాయి. ఉపగ్రహాలు విడిచిపెట్టే ప్రదేశానికి సమీపంలో గ్రౌండ్ స్టేషన్ అందుబాటులో లేని కారణంగా అతి పెద్ద షిప్‌లలో ఈ భూకేంద్రాన్ని వినియోగించుకోవడానికి శ్రీకారంచుట్టారు. ఈ నెల 1న చెన్నై నుంచి ఉపగ్రహాలను పసిగట్టే గ్రౌండ్ స్టేషన్‌ను షిప్‌ల ద్వారా అంటార్కిటికా వైపు మళ్లించినట్లు సమాచారం. ఈ నెల 14న ఇవి అక్కడికి చేరుకుంటే అనంతరం రాకెట్ ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఈ నెల 21న ఈ ప్రయోగాన్ని చేపట్టే అవకాశం ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఈలోగా మహేంద్రగిరి నుంచి క్రయో ఇంజన్‌ను తీసుకొచ్చి ఉపగ్రహాన్ని పూర్తిగా అమర్చుతారు. ఆ తర్వాత 36 ఉపగ్రహాలను రాకెట్ శీర్షభాగంలో ఉంచి ప్రయోగానికి సిద్ధం చేస్తారు. అంతరిక్షంలోని లో ఎర్త్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాల సమూహాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి ఇస్రోలోని వివిధ విభాగాల అధిపతులు, సీనియర్ శాస్త్రవేత్తలు శ్రీహరికోటలో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం
## మూడు రోజుల పాటు వర్షాలు

**విశాఖపట్నం, అక్టోబరు 6, ప్రభాతవార్త:** కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాలపై బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం వల్ల రానున్న మూడు రోజుల పాటు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ఆవర్తనం సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి దక్షిణ కోస్తాంధ్రప్రదేశ్ పరిసరాల్లో ఉండి కొనసాగుతుందని వాతావరణ శాఖ పేర్కొంది. దీంతో ఉత్తర కోస్తాంధ్రాతో పాటు యానం దక్షిణాం ధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు చాలాచోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ యంత్రాంగం తెలిపింది. భారీ వర్షాలు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి, రెండు చోట్ల సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## వారం - వర్జ్యం

**7-10-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, శార్తి హస్త
ద్వాదశి ఉ.06-21; త.త్రయోదశి తె.04-30
శతభిషం సా.06-22
వర్జ్యం రా.12-30 ల 02-02
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు సామాన్యం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**వృషభం:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మిథునం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. ధన లాభం.

**కర్కాటకం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. చర్చలు వాయిదా.

**సింహం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**కన్య:** మొండి బకాయిలు వసూలు. అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు.

**తుల:** వాహన యోగం. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** భూ తగాదాలు తీరుతాయి. కోర్టు సమస్యలు పరిష్కారమవుతాయి.

**ధనుస్సు:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ధన యోగం.

**మకరం:** వివాదాలకు దూరంగా ఉండండి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కుంభం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మీనం:** వ్యవసాయ భూమి తగాదాలు తీరుతాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:05/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 439927
2nd Prize Rs.7000/- 85786
3rd Prize Rs.3500/-
04807 09424 33575 35745 37189
52531 54322 56445 83634 87366
4th Prize Rs.200/-
2779 2819 4401 4565 5401 6054 7941
8363 9285 9348
5th Prize Rs.100/-
0185 1099 2372 2472 4839 5427 5439
7300 7355 8498
6th Prize Rs.50/-
0013 1410 2818 4648 6537 7973 9263
0023 1411 2952 4657 6733 8001 9276
0084 1540 2960 4885 6749 8093 9432
0115 1618 3019 5092 6887 8458 9540
0289 1620 3233 5113 7019 8518 9644
0298 1668 3264 5198 7134 8680 9746
0319 1723 3297 5324 7155 8782 9754
0461 1829 3406 5392 7166 8887 9781
0556 1856 3595 5597 7203 8931 9812
0557 2110 3635 5669 7270 8951 9973
0725 2130 3930 5770 7481 8999
0891 2373 3932 5869 7602 9027
1159 2494 3940 6250 7658 9049
1196 2551 4201 6251 7792 9058
1400 2788 4360 6424 7969 9129

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 647726
2nd Prize Rs.7000/- 45915
3rd Prize Rs.3500/-
06048 16018 31051 35712 38047
43981 44274 72734 74199 84745
4th Prize Rs.200/-
0638 3456 3687 4024 4055 4177 6558
7973 8671 9907
5th Prize Rs.100/-
0011 0320 0535 0623 0944 2425 2681
5805 8169 8453
6th Prize Rs.50/-
0310 2175 3486 4707 6191 7689 9033
0518 2322 3520 4934 6292 7798 9201
0525 2395 3670 4938 6431 7811 9350
0723 2525 3872 4988 6473 7859 9412
0745 2653 4200 4997 6531 7937 9620
0800 2689 4223 5170 6614 7964 9698
0846 2805 4347 5218 6676 8053 9789
1589 2885 4408 5324 6780 8136 9871
1636 2914 4475 5388 6819 8186 9875
1675 2924 4485 5475 6928 8462 9964
1722 2978 4520 5714 7076 8620
1775 3034 4646 5752 7332 8630
1787 3291 4687 5824 7340 8687
1867 3343 4699 5992 7341 8771
1961 3420 4705 6128 7668 8842

### ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:05/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 938281
2nd Prize Rs.7000/- 71423
3rd Prize Rs.3500/-
06223 08722 14008 14059 38565
44725 55605 56824 58257 58549
4th Prize Rs.200/-
1149 3443 4368 4559 4604 4860 4923
5581 7517 9574
5th Prize Rs.100/-
0059 0895 3405 5206 5224 5902 6671
8067 9217 9358
6th Prize Rs.50/-
0149 1781 2838 3937 5282 7498 9043
0199 1808 2882 4063 5795 7515 9179
0343 1870 2979 4106 5995 7813 9259
0522 1873 3013 4239 6224 8029 9366
0575 1934 3110 4311 6390 8038 9400
0598 1945 3171 4333 6523 8209 9507
0614 2057 3397 4436 6556 8398 9603
0736 2211 3529 4479 6611 8405 9796
0884 2227 3563 4496 6615 8604 9892
0933 2337 3611 4562 6751 8614 9920
1110 2529 3675 4745 7003 8633
1352 2630 3741 4854 7066 8643
1433 2653 3796 4903 7420 8709
1466 2674 3817 5046 7427 8890
1539 2792 3867 5254 7493 8905

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 356240
2nd Prize Rs.7000/- 61167
3rd Prize Rs.3500/-
01089 02203 14571 21768 45667
56195 58996 81504 86797 90075
4th Prize Rs.200/-
0049 0084 1658 2633 3128 4967 7344
8395 8474 9846
5th Prize Rs.100/-
0999 1417 1880 1974 4944 5043 5386
7832 8624 9430
6th Prize Rs.50/-
0021 1442 3001 4208 5982 7633 8673
0037 1458 3033 4218 6002 7641 8676
0241 1511 3071 4231 6211 7670 8989
0363 1810 3117 4284 6245 7747 9051
0365 1907 3173 4305 6623 7774 9085
0407 1919 3251 4355 6728 7957 9196
0523 1957 3608 4356 6821 8033 9338
0553 1976 3665 4629 6852 8126 9496
0645 2318 3682 4839 6898 8329 9778
0781 2678 3763 4865 6919 8338 9851
0835 2736 3782 5328 7072 8354
0966 2745 3904 5565 7366 8492
1169 2772 3916 5772 7382 8498
1247 2876 3998 5828 7430 8582
1369 2999 4047 5857 7508 8646

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:06/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 174152
2nd Prize Rs.7000/- 58824
3rd Prize Rs.3500/-
05393 10258 10582 14328 14677
16201 28671 38679 41990 60922
4th Prize Rs.200/-
0064 0860 0930 2047 2117 2826 2982
3266 5839 7868
5th Prize Rs.100/-
0834 1355 1965 2539 4402 8153 8172
8246 9206 9855
6th Prize Rs.50/-
0015 1292 2252 3653 4999 7427 8933
0062 1298 2333 3655 5009 7435 9071
0077 1378 2335 3748 5191 7742 9151
0136 1388 2358 3789 5372 7775 9390
0261 1413 2601 3894 5482 7912 9498
0311 1479 2717 3905 5649 7939 9500
0381 1519 2891 4026 5660 8072 9685
0388 1726 2925 4208 6129 8084 9765
0488 1733 2973 4269 6485 8142 9869
0763 1802 3031 4293 6509 8294 9904
0823 1812 3128 4408 6623 8409
0851 1864 3148 4549 6716 8433
1022 2130 3445 4679 6818 8661
1034 2195 3477 4748 6939 8826
1291 2214 3478 4778 7303 8877

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 425975
2nd Prize Rs.7000/- 60736
3rd Prize Rs.3500/-
06123 08080 40661 54373 55934
69436 69835 74505 84702 91167
4th Prize Rs.200/-
0105 1109 1700 3411 3416 6137 6650
6990 7231 8802
5th Prize Rs.100/-
1446 2153 2636 3970 4319 5578 5656
6723 7229 9029
6th Prize Rs.50/-
0404 1638 3011 4294 5928 7129 8808
0488 1655 3033 4475 5938 7256 8855
0491 1696 3115 4541 5980 7486 8914
0529 1808 3118 4760 6171 7577 8986
0544 1888 3159 4818 6192 7847 9140
0976 2055 3221 4858 6217 7914 9191
1030 2213 3299 4937 6229 7997 9385
1229 2268 3549 4947 6269 7998 9475
1309 2325 3811 4971 6415 8065 9532
1345 2517 3929 5159 6494 8093 9633
1354 2528 3954 5223 6552 8100
1400 2547 3969 5365 6645 8257
1493 2823 3993 5473 6825 8415
1533 2913 4212 5791 6852 8496
1582 2965 4260 5917 6945 8532

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:06/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 552134
2nd Prize Rs.7000/- 11791
3rd Prize Rs.3500/-
01993 06933 27491 35584 37002
49180 52757 59181 71661 75217
4th Prize Rs.200/-
0125 0438 0661 1551 1893 2182 3529
6985 7873 8375
5th Prize Rs.100/-
0637 1073 1624 1676 3340 3429 5288
7334 7731 8173
6th Prize Rs.50/-
0055 1214 2941 3968 4957 6821 8968
0128 1348 2949 4024 4975 6924 9115
0163 1417 3009 4087 5215 6982 9156
0166 1907 3062 4113 5612 7228 9205
0211 2038 3093 4125 5613 7720 9266
0281 2535 3132 4149 5897 7806 9573
0406 2590 3312 4367 5995 7926 9706
0411 2633 3363 4416 6095 8118 9799
0429 2706 3431 4759 6205 8182 9845
0737 2742 3456 4794 6320 8205 9850
1021 2751 3518 4826 6553 8238
1031 2791 3533 4859 6610 8346
1032 2821 3776 4908 6630 8470
1048 2847 3805 4925 6675 8604
1146 2895 3837 4943 6746 8682

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 819987
2nd Prize Rs.7000/- 99310
3rd Prize Rs.3500/-
14307 21503 37822 50779 52428
61781 63083 64682 70401 71276
4th Prize Rs.200/-
0175 3121 3818 3933 4844 5443 6428
8040 8326 8708
5th Prize Rs.100/-
1521 2007 3570 4637 5276 5573 6572
7588 7847 8412
6th Prize Rs.50/-
0117 1856 2970 4434 6024 7679 9062
0199 1920 3032 4464 6038 7685 9173
0218 1996 3139 4553 6044 7720 9175
0249 2037 3195 4812 6260 7771 9350
0500 2203 3255 4863 6465 7881 9371
0548 2252 3312 5124 6481 8136 9382
0619 2345 3519 5219 6668 8248 9466
0771 2409 3576 5255 6940 8294 9620
0870 2416 3859 5310 7226 8467 9690
1106 2479 4041 5329 7234 8659 9908
1278 2508 4089 5362 7267 8709
1302 2531 4161 5593 7320 8724
1438 2581 4228 5744 7391 8848
1732 2717 4274 5870 7447 8990
1765 2849 4397 5895 7583 9021

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:05/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 874516
2nd Prize Rs.7000/- 18368
3rd Prize Rs.3500/-
04501 28292 41570 54333 55016
68237 85658 96276 98056 99771
4th Prize Rs.200/-
1021 2304 3115 5274 6480 6791 6796
6882 7752 7850
5th Prize Rs.100/-
0880 2529 2795 3844 6884 6986 7038
7617 7663 9587
6th Prize Rs.50/-
0061 1307 2853 3968 5227 6394 8949
0161 1341 3044 4007 5262 6401 9037
0245 1403 3092 4051 5387 6553 9070
0290 1499 3118 4325 5540 6733 9075
0314 1524 3151 4353 5694 6966 9087
0474 1617 3179 4379 5800 7275 9185
0495 1750 3275 4400 5831 7385 9461
0544 1840 3388 4495 5909 7404 9570
0699 2069 3408 4620 5929 7542 9717
0734 2168 3452 4698 5931 7801 9886
0752 2554 3528 4779 5992 7859
0831 2661 3596 4825 6000 8054
0873 2667 3614 4839 6058 8129
1023 2672 3697 5001 6108 8542
1284 2741 3762 5138 6209 8811

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 746258
2nd Prize Rs.7000/- 20974
3rd Prize Rs.3500/-
04003 19976 31944 42407 43187
64342 65761 72751 94506 96552
4th Prize Rs.200/-
1931 2882 3381 3591 6574 7968 7981
7996 8350 9267
5th Prize Rs.100/-
2042 2121 3502 3673 3846 8210 9016
9382 9444 9913
6th Prize Rs.50/-
0144 2122 3454 5312 6739 8094 9477
0296 2196 3903 5356 6828 8217 9567
0543 2206 3998 5718 6862 8244 9581
0597 2239 4044 5820 7210 8323 9604
0827 2378 4125 5825 7218 8345 9703
0871 2411 4159 5891 7240 8498 9736
0896 2495 4417 5939 7364 8798 9739
1061 2595 4446 5975 7568 8883 9764
1102 2610 4528 6312 7605 8936 9790
1315 2636 4604 6399 7692 9046 9830
1418 2824 4764 6529 7719 9191
1432 2890 4820 6656 7786 9206
1544 3099 5187 6677 7831 9334
1556 3376 5223 6715 7874 9384
1658 3379 5296 6717 8003 9405

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:05/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 113138
2nd Prize Rs.7000/- 02064
3rd Prize Rs.3500/-
20216 21107 28751 33306 37882
54251 63505 77976 87050 92951
4th Prize Rs.200/-
0059 0408 1130 3888 4404 5861 8948
9077 9565 9732
5th Prize Rs.100/-
1909 3002 4124 4760 5051 5054 5843
6320 7704 8746
6th Prize Rs.50/-
0046 1339 2877 4536 5528 7702 9035
0081 1726 2963 4538 5699 7758 9078
0271 1774 2979 4564 6122 7960 9180
0286 1779 3139 4626 6215 7974 9232
0403 1876 3195 4874 6331 7988 9468
0428 2053 3406 4882 6357 8044 9480
0554 2085 3446 4892 6487 8109 9640
0743 2445 3586 4982 6501 8234 9756
0786 2447 3729 5090 6650 8262 9834
0861 2532 3781 5245 6914 8310 9994
0904 2555 3866 5267 6973 8403
0919 2722 4018 5296 7102 8508
0940 2786 4337 5350 7262 8598
0966 2800 4476 5482 7308 8728
1241 2824 4523 5522 7589 8879

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 551251
2nd Prize Rs.7000/- 51177
3rd Prize Rs.3500/-
08124 22866 24779 51859 70691
76159 77415 79152 89769 98396
4th Prize Rs.200/-
1816 2633 5237 5345 5466 6413 7942
8402 8573 9961
5th Prize Rs.100/-
0583 0648 1142 2311 3929 4567 7881
7935 8646 9208
6th Prize Rs.50/-
0123 2285 3526 4719 6047 7494 9040
0175 2412 3584 4740 6320 7542 9058
0428 2419 3634 4877 6332 7704 9096
0833 2472 3813 4896 6371 7864 9145
0939 2676 3914 5100 6397 7994 9237
1050 2790 4009 5271 6439 8123 9306
1094 2795 4027 5334 6453 8250 9431
1388 2864 4048 5688 6793 8320 9447
1406 2934 4119 5755 6842 8455 9653
1539 2936 4284 5796 6889 8509 9728
1774 2949 4291 5833 7369 8557
2017 3025 4311 5911 7378 8735
2053 3101 4372 5942 7456 8794
2217 3486 4506 5996 7466 8824
2268 3491 4616 6042 7491 8834

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:06/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 783569
2nd Prize Rs.7000/- 93399
3rd Prize Rs.3500/-
02008 20194 24170 30689 39679
54531 54851 79679 79930 98570
4th Prize Rs.200/-
0780 1111 1701 2739 3974 5810 7026
8513 8518 9525
5th Prize Rs.100/-
3298 3761 5788 6728 8047 8320 9048
9474 9522 9621
6th Prize Rs.50/-
0088 1603 3168 4481 5961 7774 8435
0183 1780 3233 4536 6101 7800 8675
0192 1813 3275 4590 6285 7904 8756
0366 1860 3440 4661 6351 7925 8990
0417 2156 3495 4684 6447 7948 9194
0470 2467 3498 4794 6648 8001 9504
0515 2640 3627 4965 6797 8123 9544
0598 2657 3639 5023 6928 8158 9684
0627 2676 3699 5070 7256 8246 9874
0975 2712 3917 5150 7332 8248 9891
1070 2815 3976 5173 7337 8354
1091 2848 4019 5258 7341 8365
1396 2948 4177 5327 7572 8369
1444 3089 4287 5775 7702 8373
1514 3125 4397 5789 7733 8384

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 328623
2nd Prize Rs.7000/- 61877
3rd Prize Rs.3500/-
19723 24963 32513 43475 50658
60333 67689 91087 94358 96202
4th Prize Rs.200/-
0269 0421 3432 4936 7437 9045 9055
9149 9298 9975
5th Prize Rs.100/-
0837 3636 4043 4238 4251 4322 5802
5929 7021 9902
6th Prize Rs.50/-
0000 1261 2965 5045 6478 8005 9293
0131 1330 2977 5060 6511 8104 9297
0275 1463 3145 5062 6603 8162 9325
0406 1505 3301 5083 6728 8287 9472
0594 1679 3424 5205 6794 8330 9507
0596 1774 3456 5372 6839 8372 9682
0733 1797 3498 5481 6939 8517 9746
0752 1934 3726 5724 6973 8533 9827
0791 2004 4025 5745 7050 8694 9848
0800 2034 4285 5797 7170 8769 9966
0877 2232 4365 5945 7301 8982
0922 2418 4561 6097 7520 9041
0940 2673 4919 6104 7621 9075
1121 2697 4957 6319 7786 9189
1216 2892 4967 6431 7801 9255

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:06/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 446538
2nd Prize Rs.7000/- 65633
3rd Prize Rs.3500/-
01656 05246 14619 17885 28272
69790 77338 80323 88947 89808
4th Prize Rs.200/-
1669 2661 2739 2990 3905 5329 6697
8466 9853 9890
5th Prize Rs.100/-
0259 1476 1498 1677 2119 3677 3679
5724 5962 9077
6th Prize Rs.50/-
0143 1661 3136 4538 5900 7354 8834
0149 1712 3309 4546 5939 7542 8842
0159 2034 3491 4607 6289 7803 8880
0239 2038 3556 4633 6424 7863 8922
0278 2058 3632 4674 6553 7869 9002
0482 2139 3675 4792 6713 7887 9200
0605 2155 3760 4820 6757 8049 9478
1018 2311 3776 4831 6787 8085 9487
1109 2351 4087 4942 6790 8270 9682
1119 2361 4136 4975 6821 8276 9963
1341 2539 4208 5049 6866 8287
1434 2687 4264 5185 6944 8292
1462 2943 4299 5667 7034 8330
1536 2954 4337 5802 7295 8725
1572 3114 4442 5886 7307 8732

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 373604
2nd Prize Rs.7000/- 50338
3rd Prize Rs.3500/-
02772 11618 22636 27403 31206
40898 57189 87164 92065 95215
4th Prize Rs.200/-
2204 3201 3812 4046 4107 5100 5345
5813 6051 9332
5th Prize Rs.100/-
0824 1310 3156 3316 5023 5351 7149
7841 8341 9909
6th Prize Rs.50/-
0211 1427 3145 4909 6253 7925 9383
0260 1577 3356 5072 6484 8100 9403
0279 1833 3365 5153 6638 8153 9494
0450 2026 3437 5354 6693 8172 9596
0545 2085 3469 5372 6929 8192 9628
0582 2108 3529 5377 6932 8501 9740
0734 2267 3588 5545 6937 8577 9828
0781 2347 3905 5590 7014 8718 9855
0859 2469 3958 5673 7017 8791 9915
0860 2484 4204 5792 7199 8805 9984
0962 2574 4277 5942 7281 8871
1040 2628 4337 6099 7340 8894
1300 2827 4678 6121 7459 8922
1390 3060 4773 6161 7617 8963
1400 3121 4841 6202 7746 8999

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:05/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 632759
2nd Prize Rs.7000/- 58137
3rd Prize Rs.3500/-
09727 23158 49867 68429 72001
72027 75201 84247 91832 95590
4th Prize Rs.200/-
1663 2820 2978 4843 5084 5101 6547
7939 9753 9818
5th Prize Rs.100/-
1151 1836 2348 3002 3074 3376 3539
4222 7965 9643
6th Prize Rs.50/-
0012 1021 3315 4545 5840 7719 9127
0091 1131 3439 4579 5978 7778 9332
0224 1353 3503 4676 6131 7948 9568
0231 1497 3535 4686 6169 8052 9590
0240 1615 3693 4770 6265 8194 9705
0291 1656 3935 4973 6309 8225 9719
0351 1839 3967 4994 6617 8229 9766
0359 2137 4206 5063 6796 8304 9837
0414 2224 4265 5300 6878 8339 9906
0487 2295 4400 5311 7161 8344 9948
0507 2392 4420 5377 7231 8583
0696 2603 4429 5518 7237 8590
0698 2662 4472 5649 7307 8775
0746 3064 4519 5735 7439 8893
0843 3154 4530 5747 7629 9013

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 434504
2nd Prize Rs.7000/- 63636
3rd Prize Rs.3500/-
07454 20238 24407 42227 58207
73456 81104 83282 88555 90798
4th Prize Rs.200/-
2999 4187 4333 4620 7153 7193 7691
7845 9060 9495
5th Prize Rs.100/-
0550 2701 3244 5473 7786 7842 8906
9363 9665 9867
6th Prize Rs.50/-
0103 2002 2838 4136 6026 7539 9351
0317 2015 2841 4143 6063 7812 9398
0356 2150 2849 4387 6410 8237 9438
0644 2156 2915 4456 6423 8279 9480
0709 2275 3151 4493 6536 8477 9507
1151 2294 3166 4503 6626 8514 9541
1191 2318 3182 4661 6716 8576 9583
1275 2332 3363 4929 6868 8647 9722
1300 2333 3394 5054 6885 8665 9789
1599 2364 3687 5207 6930 8777 9909
1756 2412 3720 5375 7015 8857
1813 2422 3743 5574 7040 8925
1860 2685 3939 5907 7270 8972
1868 2718 4031 6019 7290 9027
1928 2796 4110 6024 7503 9059

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:05/10/22

SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 761295
2nd Prize Rs.7000/- 83610
3rd Prize Rs.3500/-
15627 26709 37308 48958 59317
59809 61747 72226 83300 94441
4th Prize Rs.200/-
1391 1411 1791 3502 4605 4791 6333
7175 7753 7774
5th Prize Rs.100/-
0149 2155 5117 5199 5880 6528 7003
7059 7384 8007
6th Prize Rs.50/-
0069 1691 3057 4314 6173 7140 8806
0216 1838 3099 4381 6228 7294 8901
0401 1900 3316 4592 6517 7352 9051
0511 2148 3399 4688 6571 7405 9313
0524 2252 3467 4721 6760 7520 9341
0683 2398 3471 4746 6869 7555 9513
0747 2399 3638 4951 6901 7589 9591
0823 2498 3696 5168 6917 7606 9652
0859 2563 3806 5253 6926 7611 9800
0956 2601 4049 5735 6957 7742 9942
1027 2638 4068 5797 6993 7985
1328 2737 4069 5834 7033 8130
1618 2915 4078 5868 7117 8635
1640 2921 4171 5875 7129 8739
1679 2969 4309 6046 7130 8792

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 371293
2nd Prize Rs.7000/- 36830
3rd Prize Rs.3500/-
14715 25708 36376 47383 58110
58496 69227 71640 82521 93203
4th Prize Rs.200/-
2041 2835 3575 5126 6991 7837 8605
9033 9383 9764
5th Prize Rs.100/-
0589 1325 3065 4250 5790 5818 6257
7492 8348 8728
6th Prize Rs.50/-
0015 1173 2442 5024 6391 7692 9126
0087 1182 2491 5049 6456 7826 9194
0133 1200 3127 5545 6784 7850 9232
0356 1270 3224 5582 6865 7866 9242
0403 1524 3286 5585 7203 8076 9303
0479 1574 3302 5618 7222 8176 9477
0499 1887 3505 5639 7238 8199 9581
0578 1899 3666 5754 7251 8200 9731
0653 1961 3912 5766 7279 8206 9762
0684 1993 3924 5825 7290 8365 9941
0718 2150 4011 6105 7421 8477
0768 2154 4244 6145 7471 8657
0998 2376 4560 6210 7590 8685
1105 2386 4836 6311 7593 8985
1125 2391 5018 6343 7675 9062

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:06/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 926211
2nd Prize Rs.7000/- 58730
3rd Prize Rs.3500/-
12048 15737 19740 21002 24394
48343 61789 88096 93409 98910
4th Prize Rs.200/-
0192 0885 1825 3435 3718 4207 4743
4992 6805 8654
5th Prize Rs.100/-
0341 2173 2236 2765 4191 5179 5384
5847 6381 9580
6th Prize Rs.50/-
0007 1300 2444 4696 6196 7571 9012
0017 1390 3011 4717 6500 7734 9120
0081 1421 3133 4795 6747 7897 9140
0088 1518 3175 4835 6793 8198 9174
0120 1637 3390 5005 6887 8280 9245
0189 1784 3423 5015 6905 8317 9325
0259 1828 3673 5107 6906 8408 9705
0434 1927 3706 5192 6918 8432 9876
0496 1931 3815 5325 6964 8496 9918
0713 2016 3822 5388 7052 8515 9940
0863 2102 3975 5483 7126 8523
1140 2165 3996 5505 7357 8548
1162 2166 4125 5520 7511 8761
1225 2225 4215 5774 7542 8793
1297 2245 4320 5917 7565 8883

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 135532
2nd Prize Rs.7000/- 32811
3rd Prize Rs.3500/-
21949 22399 23324 26130 27497
34747 59212 69712 82702 87874
4th Prize Rs.200/-
3880 4271 5100 5125 6300 7272 7952
8484 8574 9817
5th Prize Rs.100/-
0325 0540 2310 4390 6168 7102 7659
7852 8322 8549
6th Prize Rs.50/-
0052 1412 2873 3940 5855 7569 8791
0127 1489 2883 4148 5951 7580 8824
0220 1611 3171 4345 5979 7698 8882
0268 1625 3246 4358 6023 7764 9262
0290 1690 3408 4654 6204 7813 9353
0355 1787 3449 4830 6465 7915 9424
0564 1828 3466 4917 6486 7918 9487
0613 1892 3526 4939 6666 7972 9617
0735 1942 3529 4996 6703 8010 9679
0841 2212 3681 5198 6729 8013 9954
1084 2369 3713 5312 6774 8245
1092 2481 3725 5455 6780 8300
1320 2630 3833 5569 6964 8670
1336 2704 3844 5688 7327 8685
1400 2834 3879 5807 7421 8770

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:06/10/22

SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 527710
2nd Prize Rs.7000/- 62500
3rd Prize Rs.3500/-
16800 27352 38561 49721 51632
62912 73220 84419 95405 95588
4th Prize Rs.200/-
1131 1492 2123 3868 4457 4522 7683
7733 8456 9522
5th Prize Rs.100/-
1291 2306 2469 2915 3780 4714 6498
6663 7011 9764
6th Prize Rs.50/-
0051 1384 2675 4563 6226 7933 9150
0223 1480 2729 4645 6322 8006 9270
0331 1636 2998 4685 6433 8132 9620
0454 1698 3075 4788 6463 8221 9657
0480 2062 3080 4815 6518 8380 9692
0538 2083 3296 4816 6626 8381 9775
0556 2090 3302 4931 6771 8440 9874
0586 2204 3303 4963 6994 8490 9906
0661 2240 3673 4983 7021 8539 9911
0709 2264 3698 5073 7419 8560 9976
0814 2416 3823 5227 7459 8581
1059 2463 3843 5345 7631 8641
1243 2470 3857 5614 7687 8770
1330 2492 3935 5692 7721 8940
1350 2502 4337 5729 7816 9144

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 315998
2nd Prize Rs.7000/- 94339
3rd Prize Rs.3500/-
15508 26230 37781 48260 59331
61133 61548 72837 83420 94594
4th Prize Rs.200/-
0157 0988 1252 1470 7411 7864 8084
8169 9166 9601
5th Prize Rs.100/-
0255 0836 0967 2902 4976 7287 7546
7913 8336 8575
6th Prize Rs.50/-
0229 2061 3227 4637 6614 7703 9061
0296 2164 3463 4650 6616 7798 9115
0306 2312 3512 4744 6837 7841 9450
0334 2345 3859 4757 7191 7987 9579
0605 2373 3899 5101 7377 8000 9644
0720 2375 3905 5152 7504 8020 9686
1118 2492 3980 5590 7509 8086 9826
1322 2532 4056 5594 7523 8106 9876
1551 2575 4269 5790 7536 8395 9935
1591 2713 4312 5957 7553 8491 9951
1595 2838 4340 6222 7554 8769
1618 2980 4368 6246 7556 8868
1779 2990 4429 6317 7559 8918
1942 3051 4540 6536 7635 8919
2037 3213 4628 6585 7683 8950

# 11నుంచి హైదరాబాద్‌లో శ్రీవారి వైభవోత్సవాలు

## కార్తీకమాసంలో విశాఖ, యాగంటిలో కార్తీక దీపోత్సవం



**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్త ప్రతినిధి:** సాక్షాత్తు కలియుగవైకుంఠమ్ తిరుమలలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైఖానస ఆగమోక్తంగా రోజువారీ, వారాంతపుసేవలుగా నిర్వహించే ఉత్సవాలను ఇతర ప్రాంతాల్లోని భక్తులు దర్శించుకునేందుకు వీలుగా టిటిడి వైభవోత్సవాలు పేరుతో ఐదురోజులపాటు ఉత్సవాలు జరిపిస్తుంది. అక్టోబర్ 11వతేదీ నుంచి 15వరకు ఐదురోజులు తెలంగాణా రాష్ట్రరాజధాని హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో వేదికగా జరగనున్నాయి. అక్టోబర్ 10వతేదీ ఈ ఉత్సవాలకు అంకురార్పణ జరగనుంది. మిగిలిన ఐదురోజులు ఉదయం 6గంటల నుంచి రాత్రి 9గంటల వరకు నిత్యకైంకర్యాలు నిర్వహిస్తారు. వారపుసేవల్లో భాగంగా అక్టోబర్ 11న వసంతోత్సవం,12న సహస్రకళశాభిషేకం,13న తిరుప్పావడ,14న నిజపాదదర్శనం, 15న సాయంత్రం 6.30నుండి రాత్రి 8.30గంటల వరకు శ్రీనివాసకల్యాణం జరుగుతుంది. భాగ్యనగరవాసులు, భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి కోరారు. డిసెంబర్‌లో ప్రకాశం జిల్లా ఒంగోలులో,జనవరి 2023లో దేశరాజధాని ఢిల్లీలో శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలు నిర్వహించనున్నారు.

**కార్తీకమాసంలో దీపోత్సవాలు:** పవిత్రమైన కార్తీకమాసంలో టిటిడి గత ఏడాది తరహాలోనే ఈ ఏడాది విశాఖపట్నం, కర్నూలు జిల్లా యాగంటిలో కార్తీక దీపోత్సవాలు నిర్వహించనుంది. ఉత్తరాయణంలో తమిళనాడు చెన్నైలోని శ్రీపద్మావతి అమ్మవారిఆలయం, జమ్మూలోని శ్రీవారి ఆలయాలకు మహాసంప్రోక్షణ జరగనుంది. అహమ్మదాబాద్‌లో శ్రీవారి ఆలయా నిర్మాణానికి గుజరాత్ ప్రభుత్వం 5ఎకరాల స్థలం ఇచ్చిందని, త్వరలో భూమిపూజ చేస్తారు. అక్టోబర్‌లో ఏజెన్సీ ప్రాంతాలు అనకాపల్లి,అరకు, రంపచోడవరంలో శ్రీనివాసకల్యాణాలు నిర్వహించనున్నారు.



# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భవానీలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 6, ప్రభాతవార్త :** దుర్గమ్మ నుదుట భాసిల్లిన కుంకుమ వర్ణమయంగా విజయవాడ నగరం ఎరుపువర్ణం అద్దుకుంది. భవానీ మాలదారుల, మాల విరమణ ఏర్పాట్లు ప్రత్యేకంగా నవరాత్రులలో ఏర్పాటుచేయడము లేదని, భవానీలు వారివారి ప్రాంతాలలో గురు భవానీలచే మాల విరమణ చేసుకొనవలసినదిగా ప్రకటించినప్పటికి, శరన్నవరాత్రులు ముగిసిన తదుపరి గురువారం కూడా ఇంద్రకీలాద్రిపై భవానీల రద్దీ కొనసాగుతూనేఉంది. పర్యవేక్షణ ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు భవానీలను ప్రశ్నించగా స్నానాల ఘాట్లలో జల్లుస్నానం చేసి వచ్చిన మాకు క్యూలైన్లలో తోపులాటలు లేకుండా శీఘ్రదర్శనం జరిగింది, క్యూలైన్లలో వేడిపాలు, అమ్మవారి దర్శనం అనంతరం అన్నప్రసాదాన్ని అందించారని భక్తులు తెలిపారు. ప్రతి సంవత్సరం కన్నా, ఈ సంవత్సరం తొందరగా దర్శనమయినదని భక్తులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ భక్తులకు, భవానీలకుకావలసిన లడ్డూలను అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కనకదుర్గానగర్‌లో భవానీ భక్తుల సౌకర్యార్థం అదనపు బయో టాయిలెట్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని, నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

# వైభవంగా బాగ్‌సవారీ

## అప్రదక్షణగా మలయప్ప విహారం



**తిరుమల, అక్టోబరు6 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన మరుసటిరోజు గురువారం సాయంత్రం తిరుమలలో శాస్త్రోక్తంగా బాగ్‌సవారీ జరిగింది. ఆలయంలో సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామివారు వెనుకకు బాగ్‌సవారీగా వెళ్ళారు, అక్కడ విశేషపూజలు నిర్వహించి అనంతరం తిరిగి ఆలయంకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జీయ్యర్‌స్వాములు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్‌ఓ సురేంద్ర,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న చంద్రబాబు దంపతులు



**మంగళగిరి, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు.విజయదశమి సందర్భంగా భార్య భువనేశ్వరీతో కలసి దుర్గగుడికి వెళ్లిన చంద్రబాబు ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారికి చీర,కానుకలు సమర్పించారు.గుడి అర్చకులు,ఈవో భ్రమరాంబ ఆలయ మర్యాదలతో చంద్రబాబు దంపతులకు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం చంద్రబాబు నాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రజలందర్ని దుర్గమ్మ చల్లగా చూడాలని పూజలు చేశామన్నారు.భక్తులు నవరాత్రులు ఎంతో నిష్ఠతో పూజలు చేసి కానుకలు సమర్పిస్తారని...అందర్ని దుర్గమ్మ కరుణించాలని అన్నారు.నాడు తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ఇంద్రకీలాద్రిపై ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు.150కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేసినట్లు చంద్రబాబు వివరించారు.ఆ అభివృద్ధి పనులను కొనసాగించాలి అని చంద్రబాబు అన్నారు.దసరా రోజు చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందన్న చంద్రబాబు...అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.అమరావతి అంశంపై మీడియా అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పారు.దుర్గమ్మ తల్లి సాక్షిగా రాజధానిగా అమరావతిని సంకల్పంచామని గుర్తుచేశారు.అన్ని పవి త్ర స్థలాల నుంచి నీరు,మట్టి తీసుకొచ్చి అందర్ని భాగస్వాములను చేసి అమరావతి నిర్మాణం ప్రారంభించామన్నారు.నాడు అన్ని రాజకీయ పార్టీలు రాజధానిగా అమరావతికి ఆమోదం తెలిపాయని అన్నారు.వైసీపీ వాళ్ళు కూడా తాము ఇక్కడే ఇళ్ళు కట్టుకున్నాము.ఇదే రాజధాని అని నాడు చెప ్పలేదా అని ప్రశ్నించారు.రాజధాని అమరావతిపై రోజుకోమాట మట్లాడటం మంచిది కాదని...అలాంటి వాళ్ళను దుర్గమ్మ తల్లి సహించదు అని చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఎనిమిదేళ్లలో పేదలను నిరుపేదలుగా మార్చిన ప్రభుత్వాలు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధించిన ప్రగతి ఏమీలేదు

### 18 నుంచి రాహుల్‌గాంధీ జోడో యాత్ర

### మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్

**శ్రీకాళహస్తి, అక్టోబరు 6 ప్రభాతవార్త:** కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల అనోలోచిత,ఉచితాల విధానాలతో సామాన్యుడు అర్థాకలితో ఇక్కట్లు పడుతున్నారు.నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలకు పేర్లుమార్చి కొందరు కాంగ్రెస్‌ను మరిపించాలని మరి ఒకరు పోటీలు పడి వాటికి తిలోదకాలిచ్చి నిరుపేదల ఆకలిదప్పులకు కారకులౌతున్నారని మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ ధ్వజమెత్తారు.ఎనిమిదిన్నర సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం, ఇటు మూడున్నరేళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతి పనులు ఏమీ లేవని తిరుపతి మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్ విమర్శించారు. గురువారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎనిమిదిన్నర సంవత్సరాల్లో ఆఫ్రికానుంచి 8 చిరుత పులులను తెచ్చి గ్వాలియర్‌లో వదిలిపెట్టిందని వీటిని ఆయనే వెళ్లి స్వయంగా పోటోలు తీసినట్లు ప్రచురించుకున్నారని, ఇక ఆదానీని ప్రపంచ కుబేరుల్లో ఒకరుగా చేర్చడంలో ప్రధానమంత్రి సక్సెస్ అయ్యారని విమర్శించారు.

ఇక ఒక్కచాన్స్ అంటూ వచ్చిన వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి అబద్దాల ముఖ్యమంత్రిగా మారారని మరొక్క ఛాన్స్ అంటూ మళ్లీ అంటూన్నారని తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్‌యూనివర్సిటీ పేరును వైఎస్‌ఆర్ యూనివర్సిటీగా మార్చడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. పక్క రాష్ట్రమైన తమిళనాడులో స్టాలిన్‌నుచూసి ముఖ్యమంత్రి జగన్ పరిపాలనను నేర్చుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలుచేశామని చెప్పకుంటున్న వైఎస్‌ఆర్ ప్రభుత్వం ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తోందని వివిధ యాప్‌ల పేరుతో వారిని పాఠాలు చెప్పకుండా విద్యా వ్యవస్థనుపూర్తిగా నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా పరిస్థితి దారుణంగా తయారైందని అన్నికేసులను తిరుపతికి రెఫర్ చేస్తున్నారని ఇక్కడ నుంచి కూడా ఇతర ప్రాంతాలకు రెఫర్‌చేస్తున్నారన్నారు. ప్రత్యేకహోదాపై ముఖ్యమంత్రి కూడా కేంద్రాన్ని ప్రశ్నించే పరిస్థితి లేదని పేరుకే మంత్రులు, ఎంఎల్‌ఏలు ఉన్నారని వీరు కేవలం ఉత్సవవిగ్రహాల్లా మారారని విమర్శించారు. నాడు కాంగ్రెస్‌పాలనలో 20కోట్లమంది ఆకలితో అలమటిస్తుంటే నేడు బిజెపి పాలనలో 60కోట్లమంది ఆకలితో ఉన్నారన్నారు. కేంద్రంలో బిజెపికి వచ్చేఎన్నికల్లో వందసీట్లుకే పరిమితం అవుతుందని, ఇక రాష్ట్ర ప్రభుత్వంలో వైఎస్‌ఆర్‌సిపి 26 సీట్లు మాత్రమే పరిమితం అవుతుందని జోస్యం చెప్పారు. నేడు ప్రజాపంపిణీ వ్యవస్థలో కేవలం బియ్యంకు మాత్రమే పరిమితం అయ్యింద న్నారు. కాంగ్రెస్‌హయాంలో 11 రకాల నిత్యావసర సరుకులు ఇస్తుంటే నేడు కేవలం బియ్యంకు మాత్రమే పరిమితం అయ్యిందన్నారు మన్నవరంను నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రారంభించారని కానీనేడు ఇది గుజరాత్‌కు తరలి పోవడం బాధాకరం అన్నారు. పరిశ్రమలు నిరుద్యోగులకు ఉపాధిగా మారాలి కానీ, ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు తరలించడం తగదన్నారు.

**18 నుంచి ఏపిలో రాహుల్‌గాంధీ జోడో యాత్ర**

ఏపిలో రాహుల్‌గాంధీ చేపడుతున్న జోడోయాత్ర ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానుందని నాలుగురోజుల పాటు నిర్వహించనున్నారని తెలిపారు. మంత్రాలయం, ఆదోని, ఎమ్మిగనూరు, ఆరూరుల్లో బహిరంగసభలు ఉంటాయన్నారు. కేరళ, కర్నాటక రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ యాత్రకు విశేషస్పందన వస్తోందన్నారు. ఇప్పటికే 500కిలోమీటర్లు పైగా యాత్ర పూర్తిచేసుకున్న రాహుల్ గాంధీ పాదయాత్ర అందరినీ కలిపిపేందుకే అన్నారు.బిజెపి ప్రభుత్వం కుల,మతాలు, ప్రాంతాలు, వర్గాల మధ్య చిచ్చుపెడుతోందన్నారు. అందుకే జోడోయాత్రను నిర్వహించనున్నారన్నారు.

# సిఎం జగన్ పరిపాలనపై ప్రజలు ఆనందంగా ఉన్నారు: టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుపతి,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎవరు పోటీచేసినా రాష్ట్రప్రజలు జగన్‌వైపే ఉన్నారని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్ నూతనంగా ఏర్పాటుచేసిన బిఆర్‌ఎస్‌పార్టీ పై తిరుపతిలో వైవి సుబ్బారెడ్డి స్పందించారు. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూద్దామన్నారు. రాష్ట్రంలో జగన్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వైవి తెలిపారు. తిరుపతి నగరంలో నిర్మాణం పూర్తయిన శ్రీనివాససేతు రెండోదశ తిరుపతి కరకంబాడి మార్గం నుంచి కపిలతీర్థం కూడలి సమీపం వరకు ఉన్న ఫ్లయి ఓవర్‌ను తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగర మేయర్ డాక్టర్ ఆర్.శిరీషతో కలసి సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడున్నర సంవత్సరాల వైసిపి పాలనలో ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు. సిఎం జగన్ అమలుచేస్తున్న పథకాలు ప్రజలకు లబ్ధిచేకూరుతున్నాయని తెలిపారు.

# 'కాళహస్తిని టూరిజం హబ్‌గా తీర్చి దిద్దుతాం'



సత్రాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎంపి మద్దెల గురుమూర్తి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని టూరిజం కేంద్రంగా తీర్చి దిద్దుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి అన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయం రూ.12కోట్లతో నిర్మించిన 125 గదుల కైలాససదన్ ప్రారంభోత్సవానికి అయన ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశానికి ధర్మకర్తల మండలి ఛైర్మేన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ఎంపి గురుమూర్తిలు ముఖ్యఅతిధులుగా వచ్చారు.ఈ ఎంపి గురుమూర్తి మాట్లాడుతూ గతంలో 30 సంవత్సరాలు పాలించిన తెలుగుదేశం పార్టీ తప్పి దంతో పాపం శ్రీకాళహస్తీశ్వరుని అభివృద్ధికి శాపంగా మారిందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి గణనీయంగా జరుగుతుందన్నారు. ఆలయా భివృద్ధికి యువ నాయకుడు బియ్యపు మధుసూధన రెడ్డి కట్టుబడి చేపడుతున్నారన్నారు. అంతేకాక ఆలయంలో బంగారు మయం చేయటమే కాకుండా భక్తులకు మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించి ధర్మకర్తల మండలిద్వారా అమలు చేస్తున్నారన్నారు. స్వర్ణముఖి సుందరీకరణ, శ్మశానం ఏర్పాటులో కీలక నిర్ణయం తీసుకున్న మధుసూధన రెడ్డి అభినందనీయులన్నారు. స్వర్ణముఖి నదిలో నీటి నిల్వల కోసం కేంద్ర ప్రభుత్వానికి కూడా నిధులు కోరారని వివరించారు.

**రోప్‌వే ఏర్పాటు:నిపుణులతో పరిశీలన**

శ్రీకాళహస్తి నియోజకవర్గ వర్గం అభివృద్ధి దేవాలయ అభివృద్ధితో ముడిపడి ఉందని ఎంపి గురుమూర్తి వివరించారు. శివకేశవులకు తన నియోజక వర్గం కేంద్రంగా ఉందన్నారు.ఈ జిల్లా అభివృద్ధికి కేంద్రం నుంచి రావాల్సిన నిధుల సాధనకు కట్టుబడి ఉన్నామన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయ అందాలు మిక్కిలి ఇనుమడింపజేయటానికి స్థానిక భక్తకన్నప్ప కొండపై నుంచి దుర్గమ్మ ఆలయానికి రోప్‌వే కోరారని దానికి కేంద్ర నుంచి అనుమతి కోరామని ఎంపి వివరించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంతోపాటు ఏర్పేడు మండలంలోని గుడిమల్లాం ఆలయాలను సమన్వయం చేస్తూ టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు.ఇక ఆలయాలు పురాతన కాలం నాటివని వాటి ఆయుషును పరిశీ లించుటకు లీకేజిలను బాగు చేయటానికి ప్రత్యేక పురావస్తుశాఖ,ఐఐటి నిపుణులతో కమిటి ఏర్పాటు చేసామని ఎంపి వివరించారు. తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నెంబర్ వన్ చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని ఎంపి తెలిపారు. ఇక్కడ టూరిజంను అభివృద్ధి చేయటానికి ఆల యాల అనుసంధానంతో వచ్చిన యాత్రికులకు దర్శన ప్యాకేజి ఏర్పాటుచేసి కైలాసగిరుల్లోని దేవాలయాలతో పాటు సమీపంలోని తొండమనాడు లోని వెంకటేశ్వరస్వామిని, అలాగే బొక్కసంపాళెం, గుడిమల్లాలోని పరశురామేశ్వరస్వామి ఆలయాల దర్శనానికి ప్రణాళిక రూపొందించి అమలు చేయనున్నట్లు వివరించారు.

కాగా శ్రీకాళహస్తి తడ నేషనల్ హైవేలో కలిపి అభివృద్ధి చేస్తే చెన్నైకు మార్గాలు సుగమం అవుతాయని వివరించారు. ఓ వైపు పరిశ్రమలు, మరో వైపు విద్యాసంస్థలను ఈ నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని విమానాశ్రయం వద్ద విమానాల మరమ్మత్తు పరిశ్రమను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తలమండలి ఛైర్మేన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాజీ శాసనసభ్యుడు తాటిపర్తి చెంచురెడ్డి,నియోజకవర్గ పరిశీలకులు గిరిరెడ్డి, మాజీ కౌన్సిలర్ గుమ్మడి బాలకృష్ణ, సుధాకర్‌రెడ్డి,ఇఓ వికెసాగర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ బి.బాలాజినాయక్, ఇఇ గంగయ్య, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా 'చక్రధారుడి చక్రస్నానం'

## విజయవంతంగా ముగిసిన వెంకన్న బ్రహ్మోత్సవాలు

**తిరుమల, అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** 16వేలకోట్ల పుణ్యతీర్థాలు చేరే పవిత్ర శ్రీవారి పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు విశేష స్నపనతిరుమంజనం నిర్వహించి, పుష్కరిణిలో మునకలు వేయించడంతో ఈ జలం మరింత పావనమైంది. కలియుగ వైకుంఠం ఏడుకొండల్లో తొమ్మిది రోజులపాటు అంగరంగవైభవంగా జరిగిన సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరగా చక్రధారుడి చక్రస్నాన మహోత్సవం వైభవంగా ముగిసింది. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు. ఉదయం 6గంటల నుంచి 9గంటలవరకు శ్రీభూవరాహస్వామి ఆలయం ముఖమండపంలో శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు అర్ఘ్యపాదనివేదనలో భాగంగా పాలు,తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా జరిపించారు. దీనికి ముందుగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖప్రక్షాళన, దూపదీపనైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తంవంటి పంచసూక్తమంత్రములు, దివ్యప్రబంధంలోని అభిషేకసమయంలో అనుసంధా ఉంచేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారాయణంచేశారు. చక్రస్నానసమయంలో అర్చకులు కర్పూరహారతులిచ్చారు.

అదే సమయంలో భక్తులు పుష్కరిణిలో గోవింద నామాలతో పుణ్యస్నానాలాచరించారు. చివరిరోజు పవిత్రపుష్కరిణిలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్ స్వామి, సుప్రీంకోర్టు మాజీప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఎన్‌వి రమణ దంపతులు, జార్ఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ రవిరంజన్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు రామేశ్వరరావు, మారుతీప్రసాద్, మూరంశెట్టి రాములు, మధుసూదన్‌యాదవ్, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ నరసింహ కిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖ కుమార్, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్‌శ్రీహరి, విజిఓ బాలిరెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# వెంకన్నకు తగ్గని హుండీ ఆదాయం


## సెప్టెంబర్‌లో రూ.119.72 కోట్లు రాబడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి నెలవారీ హుండీ ఆదాయం మరోసారి రికార్డు స్థాయిలో చేకూరింది. గడచిన సెప్టెంబర్ నెలకు సంబంధించి స్వామివారి హుండీ ద్వారా 119.72 కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది.అక్టోబర్‌నెలలో హుండీ ఆదాయం మరో వందకోట్ల రూపాయల వరకు తగ్గినా సరాసరి అంచనాలకు వందకోట్ల పైగానే చేకూరింది. గత ఆరునెలలుగా టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం గడచిన ఆరునెలలుగా అత్యధికంగా రెట్టింపవుతోంది. గత మార్చినెలలో హుండీ ద్వారానే 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌నెలలో 127.05కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. మేనెలలో 130.29కోట్లు రూపాయలు, జూన్‌నెలలో 123.76కోట్లు, జులైలో 139.46 కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. ఆగస్టు మాసంలో వెంకన్న హుండీ ద్వారా 140.34కోట్ల రూపాయలు ఆదాయం లభించింది.

ఈ ఏడాది వరుసగా వడ్డీకాసుల వెంకన్న నెలవారీ హుండీ ఆదాయం 120-140కోట్లరూపాయలవరకు చేకూరుతోంది. గతనెలలో 27వతేదీ నుంచి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు మొదలుకావడం, సామాన్యభక్తులకు సర్వదర్శనం మాత్రమే అనుమతించడంతో భక్తుల సంఖ్యతోబాటు హుండీ ఆదాయంపై ప్రభావం చూపింది. గత తొమ్మిది రోజుల హుండీ ఆదాయం 22.38కోట్లు రూపాయలు లభించింది.

గతనెలలో 18వతేదీ 5.71కోట్లు రూపాయలు, 12న 5.14కోట్లు, 22న 5.37 కోట్లు, 26వతేదీ 5.57కోట్లు రూపాయలు హుండీ ద్వారా ఆదాయం రాగా 14రోజుల్లో సరాసరి 4కోట్ల రూపాయలు పైమాటగానే ఆదాయం చేకూరింది. బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం ప్రభావం గతనెలపై కొంత మేరకు తగ్గింది. గతనెలలో 26లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు.

# తిరుమలలో కిలోమీటర్లమేర క్యూలైన్లు



**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు ముగింపుకు చేరుకొంటుండటం... బ్రహ్మోత్సవాలు ముగియడంతో త మ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి గురువారం ఉదయానికి భక్తులు తిరుమలలో భారీగా చేరారు. భక్తుల రద్దీకి తగ్గట్లు ఔటర్‌రింగురోడ్డులోని క్యూలైన్లలో భక్తులను అనుమతించిన అధికారులు మూడుకిలోమీటర్లు చుట్టూచుట్టి భక్తులు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్‌లకు చేరుకునేందుకు 10గంటలు సమయంపైగానే పడుతోంది. కొత్తగా క్యూలైన్లలో మార్పులుచేసి భక్తులను అనుమతించడంతో పెరిగిన భక్తులరద్దీతో కనీస సౌకర్యాలు మధ్యాహ్నం వరకు మరచిపోయారు.

బుధవారంతో బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా ప్రశాంతంగా ముగిశాయి. ఆ మరుసటిరోజు గురువారం ఉదయానికి భక్తులు లక్షమంది చేరుకోవడంతో కలియుగవైకుంఠం భక్తులతో పోటెత్తుతోంది. దసరా సెలవులతోబాటు తమిళభక్తులకు ఎంతో పవిత్రమైన పెరటాసిమాసం రానున్న మూడవ వారం కావడంతో వెంకన్న దర్శనానికి తిరుమలలో భక్తులు భారీగావున్నారు. గురుఉదయానికి తిరుమలలో శిలాతోరణం వరకు చాంతాడంత క్యూలు బారులు తీరాయి. పెరిగిన భక్తుల రద్దీతో గురువారం మధ్యాహ్నం 12గంటల సమయానికి తిరుమలేశుని సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతోంది. పెరిగిన భారీ భక్తులతో సర్వదర్శనానికి సామాన్యభక్తులు మాత్రం కొండపై తగ్గలేదు. ఐదారుకిలోమీటర్లు దూరం క్యూలైన్లలోనే వెళ్ళాల్సిన పరిస్థితివచ్చింది. గురువారం సాయంత్రానికి దాదాపు 1.30లక్షల మంది భక్తులు వుంటారనిఅంచనా. వైకుంఠం-2లో 35కంపార్టు మెంట్లు నిండిపోయి క్యూలైన్లు చాంతాడంత దూరం కిలోమీటర్లుకిలోమీటర్లు పెరిగాయి.

ఎప్పటికప్పుడు టిటిడి ప్రసారసాధనాల ద్వారా దర్శనసమయం తెలియజేస్తున్నా భక్తులు మాత్రం ఏవెనుకడుగు వేయలేదు. స్వామివారిని దర్శించుకుని ముక్తిని పొందాలని పట్టుదటలతో వున్నారు. సాయంత్రం వరకు 56వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. ఈరద్దీ రానున్న మంగళ వారం వరకు కొనసాగే అవకాశం వుందని టిటిడి అంచనావేస్తోంది.

# పాడిరైతుకు ఆపదలో ఆపన్నహస్తం

**ఎ కొండూరు, అక్టోబరు 6, ప్రభాతవార్త :** విజయవాడ, కృష్ణామిల్క్ యూనియన్ విజయ డైరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పాడి రైతు కుటుంబాలకు ప్రవేశపెట్టిన "కృష్ణా క్షీరబంధు" ఆపదలో ఆపన్నహస్తమని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు పాలకేంద్రంలో ఏడాదిలో 180 రోజుల పాటు 180 లీటర్ల పాలు పోసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన షేక్ చిన కరీముల్లా భార్య అజీజున్‌కు విజయవాడ కృష్ణామిల్క్‌యూనియన్ మేనేజర్ కె.ప్రసాద్ కృష్ణా క్షీరబంధు పథకం కింద మంజూరైన రూ.50వేల చెక్కును గురువారం చీమలపాడు పాలకేంద్రం వద్ద అందచేశారు. కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ ఆంజనేయులు ప్రవేశపెట్టిన "కృష్ణా క్షీరబంధు" పథకం ఆపదలో ఉన్న పాలరైతుకు కుటుంబానికి ఆర్థికంగా ఎంతో ఊతం ఇస్తుందని, ఈ పథకం ప్రవేశపెట్టిన ఛైర్మన్ ఆంజనేయులుకు పలువురు పాడి రైతులు అభినందించారు. క్షీరబంధు పథకం తర్వాత పాడి రైతులకు కళ్యాణమస్తు క్రింద 4 గ్రాముల బంగారం, పాడి గేదెలకు ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టిన ఘనత ఛైర్మన్ చలసాని ఆంజనేయులుదేనని పాలకేంద్రం అధ్యక్షుడు ఎస్ శ్రీరామమూర్తి వెల్లడించారు. రూ.50వేలు అందుకున్న అజీజున్ ఈ సందర్భంగా ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మోర్ల సాంబశివరావు, సూపర్‌వైజర్లు జి.గోపికృష్ణ, బి.శివశంకర్, ఎన్ శ్రీనివాసరావు, ఎం.అనిల్‌కుమార్, వి.నాగేశ్వరరావు, పాలకేంద్రం వేతన కార్యదర్శి బెజవాడ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వార్త


గొప్పవారయ్యేందుకు ఆరాటపడితే సరిపోదు, శ్రమించాలి.

-లోవెల్

# కబళిస్తున్న పొగ భూతం!

చుట్టా, సిగరెట్, బిడీ, హుక్కా, గుట్కా ఇలా రూపురేఖ విలాసాల్లో వ్యత్యాసాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకు అనే విషయం అందరికి తెలిసిందే. ధూమపానం ఆరోగ్యానికి ఎంతగా చేటు చేస్తున్నదో తెలియనివారు ఎవరూ లేరు. ధూమపానం చేసేవారే కాదు వారి చుట్టు పక్కల ఉన్నవారికి కూడా రకరకాల వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నారు. ధూమపానాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం కొలిక్కిరావడం లేదు. ధూమపానం వల్ల ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలు, అనారోగ్య కారణాల్లో ధూమపానం మూడో స్థానంనుంచి రెండో స్థానానికి పెరిగిపోయిందంటే మానవ జాతికి ఎంతటి నష్టం కలిగిస్తున్నదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పొగాకు ఉత్పత్తులు సమాజంలో నిశ్శబ్ద విలయాన్నే సృష్టిస్తున్నాయి. అందులో మరో వాదనకు తావులేదు. ధూమపానం, మద్యపానం రెండూ మానవ జాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మ రాక్షసి అయితే మరొకటి పిశాచి. మద్యపానాన్ని పెంచి పోషిస్తూ ఆదాయ వనరుగా మలుచుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో కొంతలోకొంత నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నారనే చెప్పొచ్చు. ఊపిరి తిత్తులు, కేన్సర్ మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని ఎన్నో అధ్యయనాల్లో తేలింది. ప్రపంచ వ్యాప్తంగా నూటముప్పైకోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి దాదాపు ఇరవై కోట్ల మంది పొగాకుకు అలవాటుపడ్డారు. అందులో బిడీలు తాగేవారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారి ప్రాణాలు తీసేంతవరకు వదిలిపెట్టడం లేదు. ఇటీవల పదిహేనేళ్ల వయసు ఉన్న మైనర్లు కూడా ఈ పొగాకుకు అలవాటుపడడం ఆందోళన కలిగిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది రోగాల బారినపడుతుంటే లక్షల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని ఇప్పటికే వైద్యనిపుణులు గుర్తించారు. ఇంతటి ప్రమాదకరమైన ధూమపానాన్ని నియం త్రించేందుకు ఒకటిన్నర దశాబ్దం కిందనే ప్రయత్నాలు ఆరంభమయ్యాయి. బీడీకట్టల మీద భయం కొల్పే పుర్రె బొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని క్రమేణా ఈ పొగాకు ఉత్పత్తులను నిషేధించే మార్గంలో అడుగులు వేయాలని పాలకులు తలపెట్టారు. అయితే ఇందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గురించి పట్టించుకోకుండా ఆ ప్రయత్నాలు చేయడంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని రోడ్లపైకి వచ్చారు. బీడీ పరిశ్రమ, ప్రత్యేక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరులో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. దీనికితోడు దేశంలో వేలాది మందిరైతులు నేటికీ పొగాకు సాగు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలు, ఖమ్మం, వరంగల్ తదితర ప్రాంతాల్లో పొగాకు పండిస్తున్నారు. గతంలో ప్రభుత్వమే ప్రోత్సాహకాలు ఇచ్చి మరీ పొగాకు పంటను రైతులతో సాగు చేయించే అలవాటు చేశారు. అప్పట్లో ఎక్కడికక్కడ పొగాకు బ్యారెళ్లు వెలిశాయి. రైతులతోపాటు మరెంతో మంది రైతుకూలీలు దీనిపై ఆధారపడి ఉన్నారు. ఆ కుటుంబాలు అన్నీవీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్య తను విస్మరించి చట్టాలు చేయడంతో అవి కాగితాలకే పరిమితమయ్యాయి. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, దీనికి రాజకీయ ఒత్తిడులు కూడా తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. మళ్లీ 2003 అక్టోబరు రెండున గాంధీజయంతి సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధిస్తూ కేంద్ర, ఆరోగ్యశాఖ అప్పట్లో నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఎన్నో అభ్యంతరాలు వచ్చాయి. ధూమపానం తగ్గిందని కాగితాల్లో రాసుకుని సంతృప్తిపడుతున్నారే తప్ప క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితులు లేవు. నిత్యం విదేశీ సిగరెట్లు పట్టుబడుతూనే ఉన్నాయి. లక్షలాది రూపాయలు విలువ చేసే ఈ సిగరెట్లు పట్టుబడుతున్నా సరఫరా ఏమీ ఆగడం లేదు. ధూమపానంతో నేటికీ ముప్పై కోట్ల మందికిపైగా భారత్‌లో మునిగితేలుతున్నారు. యేటా దాదాపు పద కొండు లక్షల మందికిపైగా మృత్యు వాతపడుతున్నట్లు అధికార లెక్కలే చెబుతున్నాయి. పలు రకాల కేన్సర్లు, మధుమేహం, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు విస్తరిస్తున్నాయి. పురుషుల్లో వచ్చే కేన్సర్‌లో నలభై శాతానికి, స్త్రీలలో పదిహేడు శాతానికి నోటి కేన్సర్‌తో అయితే ఇందుకు ఎనభై శాతం పొగాకు వినియోగమే ప్రధాన కారణమవుతున్నది. దేశంలో క్షయవ్యాధి విస్తరణ కూడా దాదాపు నలభైశాతం ధూమపానమే ప్రధాన కారణమవుతున్నది. ఇప్పటికైనా పాలకులు త్రికరణశుద్ధిగా ధూమపానం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా దీనిపై ఆధారపడిన కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన అవసరం ఉంది. అవేమీ పట్టించు కోకుండా కాగితాల్లో చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపిపొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలోలాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే ధూమపానానికి కొంత వరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు.

> కష్టానికీ సుఖానికీ మూలం భావన, భావనకి మూలం మనస్సు. కనుక మనస్సును నియంత్రించుకోవాలి.



వివేకానందుడు

> జీవితానికి అర్థం తెలుసుకుంటే మానసిక అశాంతి ఉండదు. కాంతి ప్రవేశిస్తే చీకటి నశించినట్లే.



జార్జి ఇలియట్

# ప్రజావాక్కు



## మంత్రులే హింసను ప్రేరేపిస్తే ఎలా?

వారు పాదయాత్ర చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా అని ఒక మంత్రి అంటారు. మరొకాయన యాత్రను ఆపడం అయిదు నిమిషాలు పట్టదు అంటారు. మరోనేత రాజధానిని కోర్టులు నిర్ణయిస్తాయా అని అడుగుతాడు? కోర్టు తీర్పు ఇచ్చింది అందరూ ఆమోదించిన అమరావతే రాజధానిగా కొనసాగించాలని. అసెంబ్లీలో మూడు రాజధానుల తీర్మానాన్ని ఎందుకు వెనక్కి తీసుకున్నారు? అదే విషయాన్ని కోర్టుకు ఎందుకు చెప్పారు? కోర్టులకు అధికారం లేదు. మరి ఎవరికి అధికారం ఉంది? మరోవైపు రాజధాని గ్రామాల్లో వేసిన మూడు రాజధానుల శిబిరాన్ని ఎందుకు ఎత్తేశారు? ఈ వికృత విన్యాసాలన్నీ ప్రజలకు ఇచ్చిన మామీలు నెరవేర్చలేక చేస్తున్నవే! ఉద్యోగులకు జీతాలకు డబ్బు లేదు. మూడు రాజధానులు నిర్మిస్తారా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## అతి ఉత్సాహం

కార్పొరేషన్ వారి అతి ఉత్సాహాలు మునిసిపాలిటీ వారి ప్రజల పట్ల తీరు ఒక్కొక్కసారి చాలా ఆశ్చర్యమేస్తూ ఉంటుంది. ప్రశ్నిస్తే రకరాల వాదనలు రకరకాల రూల్స్‌లను చెబుతూ ఉంటారు. పెద్ద పెద్ద రోడ్లలో పెద్ద పెద్ద బడా షాపుల వారు రోడ్డుని ఆక్యుపై చేస్తూ వారి వద్దకు వచ్చి కస్టమర్ కార్లను పెట్టేసి, పాదచారులకు ఇబ్బంది కలిగించి రోడ్డు మీద నడవడమే కష్టం అన్నట్లు ఉంటాయి వారి పార్కింగ్‌లు. మరివాటిని ట్రాఫిక్‌పోలీసు వారు గాని కార్పొరేషన్ వారు గాని అసలు పట్టించుకోరు. అలాంటిది ఒక మహాగాయకుడు విగ్రహాన్ని ఒకే ఒక్కటి పెడితే అది పెద్ద అడ్డు వచ్చేసిందా వీరికి. వంక లేనమ్మ డొంకను పట్టుకున్నట్లున్నది వీరిచర్య. పోనీ రూల్స్‌కుచాలా కట్టుబడి కార్పొరేషన్ వారు పనిచేసేస్తున్నారు అనుకొని గౌరవ మర్యాదలులేకుండా ఆవిగ్రహాన్ని మరుగుదొడ్డి పక్కనపెట్టి అగౌరవపరచడం ఎంతవరకు వీరికి సమంజసం.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## అవినీతికి కళ్లెం వేయాలి

రెండు,మూడు సార్లు ఎమ్మెల్యే ఎంపిగా గెలిచిన నాయకులు వేల కోట్ల ఆస్తులు వ్యాపారాలు ఉన్న నామపత్రాల్లో మాత్రం కేవలం లక్షల్లో మాత్రమే ఆస్తులు ఉన్నాయి అని చూపిస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలను మోసం చేయడమే. ఎన్నికల నామి నేషన్ సమయంలో వెల్లడించని ఆస్తులను ఆదాయ పన్ను అధికారుల ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాతే అభ్యర్థిత్వం ఖరారు చేయాలి.

-ఎస్. రామారావు, హైదరాబాద్

## కాలదోషం పట్టిన దిశ చట్టం?

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశ చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆ చట్టంలో అనేక లోపాలను కేంద్ర న్యాయశాఖ గుర్తించి లోపాలనుసరిచేసి బిల్లును మరోసారి పంపించమన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయనట్లు అవగతం అవుతుంది. మహిళలపై అత్యాచారాలు తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతున్నాయి. పరిస్థితి ఎక్కడ వరకు వచ్చిందంటే మహిళలపై అఘాయిత్యాలకు, వేధింపులకు పోలీసులపైనే కేసులు నమోదు అవుతున్నాయి. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో, మహిళలకు రక్షణకల్పించడంలో వైఫల్యం చెందారు అని చెప్పడానికి దిశ చట్టం ఓ ఉదాహరణ.

-భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

## హామీలు ఘనం ఆచరణ శూన్యం

రాజకీయానికి రంగులెన్ని అని అడిగితే రాజకీయం చేసేవారికే అవి తెలియవు. ఎన్ని నాలుకలు ఉంటాయి అంటే కనిపిస్తున్న నాలుక ఒకటేకదా! అని చమత్కరిస్తారు. నాలుకపై మాటొకటి, మనసు పొరలో ఆలోచనలుఅనంతం. ఆంధ్రుల ఆందోళనలను బేఖాతరు చేసి 2014లో ఆంధ్రా తెలంగాణా విభజనకు నాటి పార్లమెంటులో అధికారపక్ష ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిజెపిలే కారణమన్నది బహిరంగ రహస్యం. ఇప్పుడా అధికారం తారు మారైంది. ప్రభుత్వమేదైనా సమస్య ఒక్కటై కనిపిస్తుంది కదా! అధికారంలో ఉన్నప్పుడు అంధుల్లా ప్రవర్తించారు. ఇప్పుడు అధికారం కోసం సందులు వెతుకుతున్నారు. ఆంధ్రాకు స్పెషల్ స్టేటస్ ఇచ్చుటకు అధికారంలో లేనప్పుడే గుర్తొస్తుందా? అందుకనేమో ఆంధ్రాలో అధికారంలోకొస్తే స్పెషల్ స్టేటస్ ఇస్తామని కాకమ్మకబుర్లు చెబుతున్నారు.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

## అది రైతుల పాదయాత్రే!

అమరావతి రాజధాని రైతుల పాదయాత్రలో అసలు రైతులేరని, ఇంకా పలు రకాలుగా రాష్ట్ర మంత్రులు,వైకాపా నేతలు వెకిలి వ్యాఖ్యానాలు చేస్తున్నారు. మరి 600 మంది రైతులకు పోలీసులే గుర్తింపు కార్డులు ఇచ్చారు కదా? 34 వేల ఎకరాల భూములు ఎవరినుంచి సేకరించారు?అవ్వేమన్నా ఇడుపుల పాయకబ్జా భూములా?వైకాపా నేతలు తమ అహంకార పూరిత వ్యాఖ్యల ద్వారా ప్రజలకు మరింత దూరం అవుతున్నారు

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం

# విశ్వవిద్యాలయాలకు ర్యాంకులు అవసరమా?

***అరబ్ దేశాలలోని జనాభాలో 90శాతం మంది 200పైబడిన ఇతరదేశాల నుండి వలసవచ్చిన విదేశీలయులే. అక్కడ పనిచేయడానికి చదువు కోవడానికి ఉత్సాహం చూపించడంతో అక్కడ విశ్వవిద్యాలయాలు విభిన్న రంగాలకు చెందిన విదేశీ అధ్యాపకులు విద్యార్థులతో కలకలాడుతు న్నాయి. మనదేశంలోని విశ్వవిద్యాలయాలు విదేశీ విద్యార్థులను ఆకర్షించడంలో విఫలమయ్యాయని చెప్పకతప్పదు. మన దేశం నుండి పై చదువులకు వెళుతున్న విద్యార్థుల కన్నా మనదేశం ఆకర్షిస్తున్న విదేశీ విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ. దీనివల్ల ర్యాంకుల క్రమంలో వెనుకబడటమే కాకుండా ఆర్థికంగా కూడా మన విశ్వవిద్యాలయాలు నష్టపోతున్నాయి.***

**ఈదర శ్రీనివాసరెడ్డి**

విశ్వవిద్యాలయం అనే పేరులోనే దాని శక్తిసామర్థ్యాలు దాగున్నాయని చెప్పకనే చెబుతున్నాయి. అనంతమైన విజ్ఞానానికి కేంద్రాలుగా, విభిన్న శాస్త్ర సాంకేతిక రంగాలలో పరిశోధనలకు పట్టుకొమ్మలుగా, ఎన్నో సామాజిక రుగ్మతలకు పరిష్కారాలను చూపిన వేదికలుగా,ఎంతో మంది చైతన్యవంతమైన విద్యార్థులను నాయకులుగా తీర్చిదిద్దిన విశ్వవిద్యాలయాలు నేడు తమసామర్థ్యాన్ని మరొకసారి నిరూపించుకోవడానికి ర్యాంకుల పరుగు పందెంలో నిలవాల్సిరావడం అత్యంత దురదృష్టం. విశ్వవిద్యాలయాలు నేడు వాటి మనుగడ, అభివృద్ధి, ఆర్థిక పురోగాభివృద్ధి, విద్యార్థులభవిష్యత్తు, అంతర్జాతీయ ర్యాంకులు సాధించడంతోనే ముడిపడి ఉన్నాయని బలంగా నమ్ముతున్నాయి. అందుకనే తమ శక్తియుక్తులు,ఉపాధ్యాయ దళాలన్నింటిని ఈ ర్యాంకులు యుద్ధంలో మొహరిస్తున్నాయి. మన ఆలోచనలు, అభిరుచులు అవసరాలకు అనుగుణంగా, సౌకర్యాలకు అనుబంధంగా కొనసాగాలి తప్ప ప్రచారంకోసమో, పటాటోపాలకోసమో మాత్రం కొనసాగరాదు. ఇప్పుడు ఈ ర్యాంకుల గోలకూడా ప్రచారాల కోసం, వ్యాపార ప్రకటనల కోసం ఉంటున్నాయి తప్ప మరెందుకు పనికి రావట్లేదు అని మేధావర్గం విమర్శిస్తోంది. మరొక ప్రభుత్వాలు ఉన్నత విద్యానియంత్రణా మండళ్ల విశ్వవిద్యాలయాలను తమ చెప్పుచేతుల్లో పెట్టుకోవడానికి ఈ ర్యాంకులను ఆయుధంగా వాడుతున్నారని విమర్శించే వారు లేకపోలేదు. ప్రపంచంలో సుమారుగా 31 వేల విశ్వవిద్యాలయాలు కొనసాగుతుంటే వాటిలో 28 వేల విశ్వవిద్యాలయాలు ఈ అంతర్జాతీయ ర్యాంకుల పోటీకి దూరంగా ఉంటున్నాయి. అంటే కేవలం ప్రపంచంలోని 10 శాతం విశ్వవిద్యాలయాలు మాత్రమే ఈ ర్యాంకుల యుద్ధంలో పాల్గొంటున్నాయి. అంతర్జాతీయంగా పేరు పొందిన (ఏఆర్‌డబ్ల్యుయు) ప్రపంచ విశ్వవిద్యాలయాల ర్యాంకుల పోటీలో కేవలం 2500 విశ్వవిద్యాలయాలు మాత్రమే పాల్గొంటున్నాయి. అదే విధంగా 2023లో క్యూఎస్ ప్రపంచ ర్యాంకుల పరుగు పందెంలో 2500 విశ్వవిద్యాలయాలు పోటీపడగా, 2022లో టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకుల పోటీల్లో 1600 విశ్వవిద్యాలయాలు పాల్గొన్నాయి. ప్రపంచంలోనే 90శాతం విశ్వవిద్యాలయాలు ఈ పోటీలకు దూరంగా ఉన్నప్పుడు ఈ ర్యాంకులకు ఎంత విలువ ఉందో అందరం ఒకసారి ఆలోచించాలి. ఈ ర్యాంకుల పోటీలో పాల్గొనని విశ్వవిద్యాలయాలు, ర్యాంకులను సాధించలేకపోవడం వల్లఏనాడు కూడా తమ విశ్వవిద్యాలయాల ప్రతిష్ట దిగజారలేదని స్పష్టం చేశాయి. పైపెచ్చు ప్రపంచవ్యాప్తంగా తమకున్న గుర్తింపు వల్ల, అత్యంత ప్రతిభావంతమైన అధ్యాపకులను, తెలివిగల విద్యార్థులను ఆకర్షించగలుగుతున్నామని స్పష్టం చేశాయి. తమ విశ్వవిద్యాలయ ప్రతిభా సామర్థ్యాలపై తమకు నమ్మకం ఉన్నదని, ఎవరో మూడో వ్యక్తి అంచనా వేయాల్సిన దుస్థితికి తాము దిగజారలేదని ప్రపంచానికి తెలియచేశాయి. ఇటువంటి ర్యాంకుల వల్ల ఎటువంటి ఉపయోగం లేదని కేవలం ఉన్నతవర్గాలలో తమ పటాటోపాలను ప్రచారం చేసుకోవడానికి మాత్రమే ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డాయి. ప్రపంచంలో మూడువేల కన్నా తక్కువగానే ఉన్నత విద్యాసంస్థలు ఈ ర్యాంకుల పరుగుపందెంలో పాల్గొంటున్నాయి. అంటే వీటివల్ల ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల శాతం చాలా తక్కువ. ప్రపంచంలోని అత్యున్నతమైన వంద విశ్వవిద్యాలయాలలో చదువుతున్న వాళ్ల ప్రపంచ విద్యార్థులలో ఒక్క శాతం కన్నా తక్కువే. అటువంటప్పుడు ఈ ర్యాంకుల కోసం తమ సమయాన్ని, వనరులపై పెద్దఎత్తున ఎందుకు వెచ్చించాల్సింది అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఈ ర్యాంకుల పట్ల తమ విముఖతను ప్రదర్శిస్తున్నారు. తమ విలువైన సమయం సమాజానికి ఉపయోగపడే పరిశోధనల మీద కాకుండా, కేవలం ప్రచారాలకు ఉపయోగపడే ర్యాంకుల కోసం సమాచారాన్ని సేకరించడంలోనే దుర్వినియోగం అవుతుందని



బాధపడుతున్నారు. ఎక్కువ శాతం ప్రభుత్వరంగంలో నడుస్తున్న విశ్వవిద్యాలయాలు తమ శక్తియుక్తులు అన్నింటిని పరిశోధన రంగంపైనే వినియోగిస్తుంటే ప్రైవేట్‌రంగంలో నడుస్తున్న విశ్వవిద్యాలయాలు మాత్రం ర్యాంకులు సాధించడంలోనే తమ సమయం మొత్తాన్ని వృధా చేసుకుంటున్నాయి. ఇటీవల ఈ ర్యాంకులను సాధించి పెట్టడానికి ప్రైవేట్ సలహాదారులు సైతం విశ్వవిద్యాలయాలు ఆశ్రయించడం మనం చూస్తున్నాం. చాలా బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ ప్రైవేట్ సలహాదారులు ఎవరికీ కూడా బోధనపై గాని, పరిశోధనలపై కానీ ఏమాత్రం అవగాహన లేకపోవడమే. ఒకరకంగా చెప్పాలంటే ఈ సలహాదారులందరూ అంతర్జాతీయర్యాంకులను సంపాదించి పెట్టేదళారులు. వీరువసూలు చేసే రుసుములు కూడా అంతర్జాతీయ స్థాయిలోనే ఉండటం గమనార్హం. వీరికి విశ్వవిద్యాలయాల్లోని అధ్యాపకులకు ర్యాంకుల సాధన పట్ల అవగాహన కల్పించడం కన్నా ర్యాంకులు అందించే వివిధ ఏజెన్సీలతో సత్సంబంధాలు కలిగి ఉండటం వల్లే వీటి వైపు మొగ్గుచూపుతున్నాయి ఎక్కువ శాతం ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు. విశ్వవిద్యాలయం ఎంచుకునే ఏజెన్సీని బట్టి దానికొచ్చే ర్యాంకు ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు టైమ్స్‌హయ్యర్ ఎడ్యుకేషన్‌లో మొదటి వెయ్యిర్యాంకులు సాధించిన విశ్వవిద్యాలయాలు క్యూఎస్ ర్యాంకులలో గాని, ఏఆర్‌డబ్ల్యు ర్యాంకులలో గాని కనపడకపోవడమే. మరికొన్ని సందర్భాల్లో కొన్ని విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ ర్యాంకులు సాధిస్తున్నాయి. కానీ జాతీయ ర్యాంకులు మాత్రం సాధించలేకపోతున్నాయిఎందుకు ఉదాహరణే మనదేశంలోని ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు. మన ప్రభుత్వ ఆధీనంలో నడిచే ఎన్ఐఆర్ ర్యాంకులలో మొదటి వంద స్థానాలలో లేని ఎన్నో విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ ర్యాంకులు సాధించడం గమనార్హం. ఒకే విశ్వవిద్యాలయానికి వివిధ ర్యాంకింగ్ ఏజెన్సీలు ఇచ్చేర్యాంకులు కూడా రకరకాలుగా ఉండటం ఇక్కడ మనం గమనించాల్సిన విషయం. ప్రపంచంలోనే అత్యున్నత విద్యాసంస్థల పేరు పొందిన మనదేశంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్‌సైన్స్‌కు పిఎస్‌ర్యాంకింగ్ సంస్థ 155వ ర్యాంకు ఇవ్వగా టైమ్స్ మాత్రం దానిని 301-350 ర్యాంకుల కేటగిరిలో చేర్చింది. దీనికి ముఖ్య కారణం ర్యాంకులను ఇచ్చే సంస్థలు ర్యాంకులను ఒసగడానికి ఉపయోగించే పరామితులు, సమాచార కేంద్రాలు, పద్ధతులు, నమూనాలు వేర్వేరుగా ఉండటమే. ఏదిఏమైనా ఒక సంస్థ నాణ్యతను సామర్థ్యాన్ని లెక్కించేటప్పుడు ప్రామాణికమైన, స్థిరమైన పద్ధతులను అవలంబించాల్సి ఉంటుంది. లేదంటే ఈ ర్యాంకుల మధ్య వ్యత్యాసంవల్ల సంస్థ పేరు ప్రతిష్టలు దెబ్బతినే అవకాశం కూడా లేకపోలేదు. ఒక విశ్వవిద్యాలయం సాధించిన ర్యాంకు కేవలం దాని అంతర్గత ప్రతిభా సామర్థ్యాల మీద మాత్రమే కాకుండా, దానికి సంబంధం లేని బాహ్య అంశాలైన భౌగోళిక ప్రాంతం జనాభా సాంద్రత, ప్రభుత్వ విధానాలు ప్రజల ఆర్థిక పరిస్థితులు వంటి వాటి మీద కూడా ఆధారపడి ఉంటుంది. అత్యధిక జనాభా కలిగి, అత్యంత ఎక్కువ మంది నిరుద్యోగులు ఉన్న మనదేశంలో నెలకొన్న విశ్వవిద్యాలయాన్ని అతితక్కువ జనాభా కలిగి, దాదాపు ప్రతి ఒక్కరికీ ఉద్యోగం లభించే యూఏఈలోని విశ్వవిద్యాలయంతో పోల్చడం ఎంతవరకు సమంజసం? సౌదీఅరేబియా, ఒమన్, బెహరైన్ వంటి అరబ్ దేశాలలోని విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలు అంతంత మాత్రమే అని అందరికీ తెలిసిన విషయమే. వీటిలోని విద్యార్థులు ప్రచురించే పరిశోధనా పత్రాలు ప్రమాణికంగా చాలా తక్కువస్థాయిలో ఉంటాయి. అయినా కూడా ఇవి పెద్దపెద్ద అంతర్జాతీయ ర్యాంకులు సాధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. దీనికి ముఖ్యకారణం ఇవి అంతర్జాతీయంగా ప్రతిభావంతమైన విదేశీ అధ్యాపకులను ఆకర్షించడానికి అన్నిరకాల ప్రయోజనాలు చేకూర్చడం అదేవిధంగా వివిధ దేశాల నుండి విద్యార్థులు ఇక్కడ చదవడానికి వసతులు కల్పించడం. అదే సమయంలో మన దేశీయ విశ్వవిద్యాలయాలు పరిశోధనలలో ముందంజలో ఉండగా, అంతర్జాతీయంగా అధ్యాపకుల్ని, విద్యార్థులను ఆకర్షించలేకపోవడం వల్ల ర్యాంకుల వరుసలో వెనుకబడిపోతున్నాయి. దీనికికారణం నిధులలేమి వల్ల మౌలికవసతులు కల్పించలేకపోవడమే. నేటికీ మనదేశంలోని చాలా విశ్వవిద్యాలయాలు పరిశోధక విద్యార్థులకు అరకొరగా ఫెలోషిప్‌లను అందిస్తున్నాయి. అరబ్ దేశాలలోని జనాభాలో 90శాతం మంది 200పైబడిన ఇతరదేశాల నుండి వలసవచ్చిన విదేశీలయులే. అక్కడ పనిచేయడానికి చదువుకోవడానికి ఉత్సాహం చూపించడంతో అక్కడ విశ్వవిద్యాలయాలు విభిన్న రంగాలకు చెందిన విదేశీ అధ్యాపకులు విద్యార్థులతో కలకలాడుతు న్నాయి. మనదేశంలోని విశ్వవిద్యాలయాలు విదేశీ విద్యార్థులను ఆకర్షించడంలో విఫలమయ్యాయని చెప్పకతప్పదు. మన దేశం నుండి పై చదువులకు వెళుతున్న విద్యార్థుల కన్నా మనదేశం ఆకర్షిస్తున్న విదేశీ విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ. దీనివల్ల ర్యాంకుల క్రమంలో వెనుకబడటమే కాకుండా ఆర్థికంగా కూడా మన విశ్వవిద్యాలయాలు నష్టపోతున్నాయి. ●

# అధిక జనాభా అనర్థదాయకం

**కనుమ ఎల్లారెడ్డి**

విశ్వంలో అత్యధిక జనాభా ఉన్న దేశాలుగా చైనా, భారత్ పేరు గడించాయి. చైనాలో జన విస్ఫోటనం జరిగి వేగంగా జనాభా పెరుగుదలకు కారణమైంది. ఇప్పుడు భారత్‌లో కూడా జనాభా తక్కువేమీ కాదు. 120 కోట్లపై చిలుకు ఉంది. జనాభా ఇబ్బడిముబ్బడిగా పెరిగితే అనేక నష్టాలు ఉన్నాయి. ప్రజల జీవన విధానం దుర్భరమవుతుంది. తినడానికి తిండి గింజలు, తాగడానికి నీళ్లు మృగ్యం అవుతాయి. అంతెందుకు నివాసాలే కడు దైన్యపరిస్థితిలో ఉంటాయి. ఇరుకు వీధులలో, మురికివాడలలో నేటికీ కొన్ని లక్షల మంది జీవిస్తున్నారు అంటే విస్తుపోక తప్పదు. ముంబాయి వంటి మహానగరంలో మురికివాడలు పేరెన్నికగన్నవి. అధిక జనాభాతో నివాస అనర్థం ఒకటైతే, తినడానికి, తాగడానికి గింజలు నీరు దొరకడం గగనమే. ఎండా కాలంలో వేడి ఉష్ణోగ్రత భారత్‌లో ఎక్కువ. రాజస్థాన్ వంటి రాష్ట్రంలో తాగడానికి నీళ్లు దొరకని పరిస్థితి. మిగతా రాష్ట్రాలలో అదే పరిస్థితి. ఏవో కొన్ని చోట్ల నీరు ఉంటున్నది. అధిక జనాభా వల్ల పిల్లలకు సరైన ఆహారం కూడా ఉండదు. అందువల్ల అధిక జనాభా వల్ల వచ్చే నష్టాలు అన్నీ,ఇన్నీ కావు. నేటికీ భారత్‌లో మౌలిక వసతులు లేవు. పేద ప్రజలకు పౌష్టికాహారం లేదు. కప్పుకోవడానికి దుస్తులు లేవు. సరైన సౌకర్యాలు లేవు. మల, మూత్ర విసర్జన చేయడానికి అనువైన పరిస్థితులు లేవు. ఇటువంటి పరిస్థితుల్లో మహిళలు ఎలా ఉంటారో,వారి బాధలు ఇక్కట్లు ఎవరికెరుక. విలాసవంతమైన జీవితంలో ఉన్న వారికి ఇది అంతా మామూలే అనిపిస్తుంది. మేము బాగున్నాం అనుకుంటూ బతికేస్తుంటారు. అటు ప్రభుత్వం కాని, ఇటు సంపన్న వర్గం కాని పేదల జీవన విధానం గురించి పట్టదు. ప్రతి పంచవర్ష ప్రణాళికలో పేదల అభ్యున్నతి మా విధానం అని ప్రభుత్వం నిధులు కేటాయించినా సత్ఫలితాలు రావడం లేదు. రాజ్యాంగంలో పేర్కొన్న ఆదేశ సూత్రాలలో ఒకటయిన సామ్యవాద సూత్రాలు దేశానికి అన్వయించి, పారదర్శకంగా అమలుపరచితే భారతదేశం ఓ స్వర్గధామంగా ఉంటుంది. అధిక జనాభావల్ల కలిగే అనర్థాలు, అసౌకర్యాలు ప్రభుత్వం దృశ్యశ్రవణ పద్ధతులద్వారా తెలియపరచాలి. ప్రజలను చైతన్యం చేయాలి. ఇప్పటికే అధిక జనాభావల్ల భారత్ అతలాకుతలం అవుతుంటే చైనాలో జనాభా తగ్గిందనే కారణంగా అక్కడి ప్రభుత్వం కొన్ని నియమాలు తీసుకువచ్చింది. ఆవేమనగా పిల్లలను కంటే రుణాలుఇస్తామనే కొత్తపద్ధతిని తీసుకువచ్చింది. ఈ పథకం వల్ల వివాహం అయిన వారు పిల్లలను కంటే వారికి రెండు లక్షల యవాన్లు (సుమారు 25 లక్షలు) రుణాలు ఇస్తామని అక్కడి ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది. ఈ మిషతోనే చైనా ఆ విధంగా ప్రజలను ప్రోత్సహించి ఉండొచ్చు అని భోగట్టా. ఇటీవలే రష్యా దేశం కూడా పది మంది పిల్లలను కంటే మదరు హీరోయిన్ అనే బిరుదు ఇస్తామని ప్రకటించింది. నిజమే జనాభా తరుగుదల ఉంటే దేశరక్షణ, ఆర్మీ,నేవీ, వాయు తదితర వాటిలలో దేశం ఇబ్బందులు పడవచ్చు. అందుకనే చైనాలోరష్యాలో జనాభా తగ్గిందని పెంచుకోవడానికి ఆ దేశాల ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంలో ఇదిఒకటి. అయితే భారత్‌కు దీనితో సంబంధం లేదు. అత్యధిక జనాభాతో కునారిల్లుతున్న, రాబోయే రోజుల్లో చైనాను మించి వేగంగా జనాభా పెరిగే అవకాశాలు ఉన్నాయి. అధిక జనాభా అనర్థదాయకం అనే విషయం తెలిసిన భారత్ ప్రభుత్వం పేద ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తోందని భారత ప్రభుత్వం ఉటంకించింది. ప్రపంచంలో నేడు త్వరితగతిన, వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారత్ కూడా అభివృద్ధి చెందిన దేశంగా పరుగులు తీస్తోంది. భారత్ సమకాలీన సమస్యలు అధిగమించి నిర్మాణాత్మక నిర్ణయాలు, పథకాలు తీసుకుంటుందని, అధిక జనాభా అనర్థదాయకం అనే మాటకు సమాధి కట్టే స్థితిలో భారత్ నిలుస్తుందని ఆశిద్దాం. ●

# ఉచితాల విషయంలో ఆలోచించాలి!



**మునిగంటి శతృఘ్నచారి**

భారతదేశంలో ఏమో కాని,మన తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే మనకు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1983 వరకు ఉచితాలు, సబ్సిడీలు లేవనే చెప్పవచ్చు. మొట్ట మొదటి సారిగా ఎన్టీరామారావు కిలో రెండు రూపాయలకు బియ్యం మొదలయింది. రెండుపూటలకడుపు నిండ భోజనం చేయలేని నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని మంచి ఉద్దేశంతో, మంచి ఆశయంతో ఈ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారు. అప్పట్లో ఈ పథకం ఎంతో ఆదరణ పొందింది కూడా. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ రెండు రూపాయల నుండి ఒకరూపాయికి తగ్గించింది. ఎన్నికల వేల ఓటర్లకు ఈ పథకాన్నిఎరచూపి ఓట్లను రాబట్టింది. ప్రస్తుతం టిఆర్ఎస్ ప్రభుత్వం మొత్తానికి ఉచితంగా ప్రతిమనిషికి 15 కిలోల బియ్యం ఇస్తున్నది. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే వారికి అరవై కిలోల బియ్యం వస్తాయి. అంటే బియ్యంపై నెలకు రూ. 1800, ఆసరా పెన్షన్ రూ.2000 మొత్తం ప్రభుత్వం నుండి రూ.3800 పొందుతున్నారు. ఈ ఉచితాలతో మిగులుతున్న డబ్బును తాగుడుకు ఖర్చుపెడుతున్నారు. అందుకే సాయంత్రం అయిదు నుండి వైను షాపుల దగ్గర కూలి పనిచేసే వాళ్ల క్యూ ఉంటుంది. ఈ ఉచితాలలో రైతుబంధు పథకం అత్యంత ప్రాముఖ్యత వహించింది. ఇంజినీర్లకు, డాక్టర్లకు, సైంటిస్టులకు, సమాజంలోని అందరికి అన్నం పెట్టేవాడు రైతు. రైతును ఆదుకోవడం మనందరి కర్తవ్యం కూడా. అయితే ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న రైతు బంధు పథకం ఎంతవరకు మంచిది అనేది ఆలోచించాలి. భూములున్న ప్రతి ఒక్కరు రైతు కాదు. వ్యవసాయం చేసే వాడే రైతు. నాగలి పట్టి దున్నేవాడు, బురద నాగలితో బురదలో ఉండేవాడు రైతు. అటువంటి రైతుకే ఈ పథకం వర్తించాలి. కానీ లంచాలు, అవినీతితో కోట్లకు కోట్లు గడిస్తున్న వాళ్లు, వ్యాపారాలు, వర్తకాలు చేస్తూ కోట్లకు పడగెత్తినవాళ్లు ఆదాయపన్నుశాఖ నుండి తప్పించుకోవడానికి భూములు కొంటున్నారు. వందల ఎకరాలు వాళ్లకే ఉంటాయి. వ్యవసాయం అంటే ఏమిటో వాళ్లకు తెలియదు. మరి వాళ్లకెందుకు రైతుబంధు. ఓ 10ఎకరాల లోపు ఉండి వ్యవసాయం చేసుకునేవాళ్లకే రైతుబంధు వర్తింపచేయాలి. అప్పుడే ఈ పథకం సద్వినియోగం అవుతుంది. లేకపోతే పెద్దపెద్ద భూస్వాములకు రియల్ ఎస్టేట్ చేసే వ్యాపారులకు రాష్ట్ర సంపదను దోచిపెట్టినట్లు అవుతుంది. మరోటి దళిత బంధు పథకం. ఇది కూడా చాలా మంచి పథకమని చెప్పవచ్చు.



అణగారి ఉన్న దళితులను తీర్చిదిద్దవలసిన బాధ్యత మనందరిపై ఉంది. ముఖ్యంగా పల్లెటూర్లలో దళితులు ఇంకా అట్టడుగనే ఉన్నారు. ఈ పథకాన్ని ఉద్యోగాలు లేని, బీద దళితులకు వర్తింపచేయాలి. అప్పుడే దీనిపై కొన్ని విమర్శలు మొదలయ్యాయి. అధికార పార్టీకి చెందిన వారికి రాజకీయంగా పలుకుబడి ఉన్న వారికి, ఎమ్మెల్యేలు మంత్రులు సూచించిన వారికే ఇస్తున్నదని. ఉచితాలతో సామాన్య ప్రజలు ఎంతో లబ్ధిపొందుతున్నారని రాజకీయ నాయకులు పదేపదే డబ్బాకొట్టుకుంటున్నారు. వాటిని పొందుతున్న ప్రజలు కూడా ఎంతో సంతోషపడుతున్నారు. ఉచితాలను అందిస్తున్న నాయకులు, వాటిని పొందుతున్న ప్రజలు ఓసారి ఈ కథ వినాలి. 'ఓ రాజు తన రాజ్యంలో ఉన్న గొర్రెలన్నింటిని పిలిచాడట. గొర్రెలన్ని రాజుముందు సమావేశమయ్యాయి. రాజు గొర్రెలతో మాట్లాడుతూ ఇప్పుడు వచ్చేది చలికాలం. మేము ఉలెన్ బ్లాంకెట్లు కప్పుకొని చలి నుండి తప్పించుకుంటున్నాం. అందుకే మీకు కూడా స్వెటర్లు, బ్లాంకెట్లు అల్లిదాం అనుకుంటున్నాను అన్నాడు రాజు. ఈ మాటలకు గొర్రెలన్ని సంతోషంతో ఎగిరి గంతేశాయి. రాజును తెగ పొగిడాయి. కాని ఓ గొర్రె అడిగింది మరి మహారాజా మా స్వెటర్లకు, బ్లాంకెట్లకు ఉన్నిని ఎక్కడి నుండి తెస్తారు అని. అప్పుడురాజు అన్నాడు ఎక్కడి నుండి తేవడమెందుకు. మీకున్న బొచ్చునే కత్తిరించి మీకు కుటిస్తాను అని. అప్పుడు గొర్రెలన్నీ ఖంగుతిన్నాయి. ఇప్పుడు ఈ బొచ్చుతోనే మేము చలి నుండి ఉపశమనం పొందుతున్నాం. మా బొచ్చు కత్తిరించిన తరువాత స్వెటర్లు, బ్లాంకెట్లు ఎందుకు? అని గొర్రెలన్నీ పారిపోయాయట. అందుకే ఉచితాలు పొందుతున్న ప్రజలు కూడా తెలుసుకోవాలి. ఎడమ చేతితో పొందుతున్న ఉచితాలకు కుడిచేతితో సమర్పించుకోవాలి ప్రతిఫలం అని. గత ఎనిమిది సంవత్సరాల నుండి కరెంటు బిల్లులు, ఆర్టీసీ బస్సుఛార్జీలు, గ్యాస్ సిలిడర్‌పై, డీజిల్, పెట్రోల్‌పై రాష్ట్ర పన్నులు అనూహ్యంగా పెరిగాయి. మద్యం మూడు రెట్లు పెరిగింది. తప్పదుమరి. ఉచితాలు పొందుతున్నవారే భరించాలి. ఏదిఏమైనా ఉచితాలు ఎక్కువైతే మనుషులు సోమరిపోతులవుతారు. అంతేకాకుండా దుర్వసనాలు అలవాటు అవుతాయి. ఓట్ల కోసం రాజకీయ నాయకులు ఉచితాలను అలవాటు చేస్తున్నారు. వాళ్ల రాజకీయ స్థిరత్వంకోసం రకరకాల ఉచితాలను ప్రవేశపెడుతున్నారు. ఎరచూపుతున్నారు. అందుకే లిక్కరు అమ్మేషాపుల వద్ద ఆధార్‌కార్డును అనుసంధానం చేయాలి. అప్పుడు లిక్కరు కొన్నవాళ్లకు సబ్సిడీలు, ఉచితాలురద్దు చేయాలి. వందలు, వేలు పెట్టి మద్యం కొనేవాళ్లు కొంచెం డబ్బులో బియ్యం కొనలేరా? భోజనం ముఖ్యమా? మద్యం ముఖ్యమా? అందుకే ప్రభుత్వాలు పార్టీలు ఉచితాల గురించి, సబ్సిడీల గురించి బాగా ఆలోచించాలి. వందలాది ఎకరాలున్న పెద్దపెద్ద భూస్వాములకు, కోటానుకోట్లు విలువచేసే స్థిరఆస్తులున్న ధనవంతులకు రైతుబంధు ఇవ్వకూడదు. దీనివల్ల రాష్ట్రంమరింత అప్పులపాలవుతుంది. అంతే కాకుండా ధనవంతులుమరింత ధనికులవుతున్నారు. వ్యవసాయ వృత్తిచేసుకునే రైతులకు మాత్రమే ఇవ్వాలి. అంతేకాకుండా పది ఎకరాలలోపు వారికే రైతుబంధు అమలుపరచాలి. అప్పుడే ఈ పథకం సద్వినియోగమై దేశంలోరాష్ట్రానికి మంచిపేరువస్తుంది. ●

(రచయిత: కార్యదర్శి, రాష్ట్ర బి.సి సంఘం తెలంగాణ)

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## ఒక్కరోజులో కరోనా కేసులు 2521, మృతులు 4

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,04,463

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2521 కేసులు నమోదయ్యాయి. 4 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,04,463కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,43,436 మంది కోలుకోగా 32,282మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,23,255కి చేరగా,79,72,252మంది వరకు కోలుకున్నారు.1,48,349మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,10,157కి చేరింది. అందులో 67,31,196మంది కోలుకున్నారు.71,218మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,65,299కి చేరింది. అందులో 40,22,243మంది కోలుకున్నారు. 40,286మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,85,427కి చేరింది. అందులో 35,42,208మంది కోలుకున్నారు.38,047మంది మరణించారు.

### జల్పాయ్‌గురి మాల్ నదిలో ప్రమాదం

## వరదధాటికి కొట్టుకుపోయి 8 మంది దుర్మరణం

**కోల్‌కతా, అక్టోబరు 6:** పశ్చిమబెంగాల్‌లోని జల్పాయ్‌గురిలో దసరా రోజున తీవ్ర విషాదం చోటు చేసుకుంది. స్థానిక మాల్ నదిలో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తుండగా ఒక్కసారిగా నదీ ప్రవాహం పెరగడంతో ఈ ప్రమాదం సంభవించింది. నదీప్రవాహం ఉధృతంగా ఉండటంతో ప్రవాహం ధాటికి కొట్టుకుపోయి 8 మంది దుర్మరణం పాలయ్యారని పోలీసులు వెల్లడించారు. దసరా రోజున ఈ విషాదం చోటు చేసుకుంది. వరదలో పలువురు కొట్టుకుపోయారని పోలీసులు తెలిపారు. 50 మందిని రక్షించామని, గల్లంతైన వారికోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు వివరించారు.

### వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు

## తృటిలో తప్పిన ప్రమాదం

### ఇంజన్ భాగం దెబ్బతిన్న రైలు

**గాంధీనగర్, అక్టోబరు 6:** ముంబయి, గాంధీనగర్‌ల మధ్య ఇటీవల నూతనంగా ప్రారంభించిన వందే భారత్ రైలు ప్రమాదానికి గురైంది. గురువారం ఓ గేదెల మందను ఢీకొన్న ఘటనలో ట్రైన్ ముందు భాగం దెబ్బతిన్నది. ఓ గేదెల మందను ఢీకొన్న ఘటనలో ట్రైన్ ముందు



భాగం దెబ్బతిన్నది. రైలు ముంబయి నుంచి గాంధీనగర్‌కు వెళుతుండగా మార్గ మధ్యలో బట్వా, మణినగర్ స్టేషన్‌ల మధ్య ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో 20 నిమిషాల పాటు రైలు అక్కడే నిలిచి పోయింది. ఆ తర్వాత ఎప్పటిలాగే గాంధీ నగర్‌కు బయలు దేరి నట్లు అహ్మదాబాద్ రైల్వే అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా గాంధీనగర్, ముంబయి వందే భారత్ సెమీ హైస్పీడ్ రైలును ప్రధాని మోడీ ఇటీవలే జెండా ఊపి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన గాంధీనగర్ నుంచి అహ్మదాబాద్‌లోని కలుపూర్ రైల్వేస్టేషన్ వరకు అందులో ప్రయాణించారు. అక్టోబరు 1 నుంచి ఈ రైలు సేవలు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయి.



### సిరప్‌ల వాడకం వల్ల గాంబియాలో

## 66మంది చిన్నారుల మృతి

### భారత కంపెనీయే కారణమన్న డబ్ల్యూహెచ్ఓ

### అప్రమత్తమైన కేంద్రం

**జెనీవా, అక్టోబరు6:** ఆఫ్రికా దేశం గాంబియాలో 66మంది చిన్నారులు మృత్యు వాత పడటానికి కారణం భారత్‌కు చెందిన ఓ ఔషధ కంపెనీ తయారు చేసిన సిరప్‌లేనని ప్రపంచ ఆరోగ్యసంస్థ(డబ్ల్యూహెచ్ఓ) వెల్లడించింది. దగ్గు,జలుబు నుంచి ఉపశమనం కోసం వాడే సిరప్‌ల వల్లే చిన్నారులు మృతి చెందినట్లు తెలిపింది. పలువురిలో కిడ్నీలు దెబ్బతినడానికి కూడా ఈ సిరప్‌లే కారణమని పేర్కొంది. ఈ మందులు వాడొద్దని ఇతర దేశాలకూ డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికలు జారీ చేసింది. గాంబియాలో చిన్నారుల మరణాలపై స్పందించిన డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అదనోమ్ బుధవారం ఈ హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు ఈఘటనపై భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. భారత్‌లోని మైడెన్ ఫార్మాస్యూటికల్స్ తయారు చేసిన సిరప్‌లు చిన్నారులను బలితీసుకున్నాయని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. దీనిపై విచారణ ప్రారంభించినట్లు డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. చిన్నారుల మరణాలకు కారణమైనట్లుగా భావిస్తున్న ప్రొమెథాజైన్ ఓరల్ సొల్యూషన్, కోఫెక్స్‌మాలిన్ బేబీ కాఫ్ సిరప్, మకోఫ్ బేబీ కాఫ్ సిరప్, మాగ్రిప్ ఎన్ కోల్డ్ సిరప్ హర్యానాలోని కంపెనీలో తయారవుతున్నాయని తెలిపింది. ఆ సిరప్‌ల నాణ్యతపై ఆ కంపెనీ ఇప్పటివరకు ఎలాంటి హామీ తమకు ఇవ్వలేదని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఈ మందులను గాంబియాలో గుర్తించామని, ఇతర దేశాలకు కూడా వీటి సరఫరా జరిగి ఉండొచ్చని డబ్ల్యూహెచ్ఓ అభిప్రాయపడింది. ప్రాణనష్టాన్ని నివారించేందుకు ఆ మందులు ఉన్న దేశాలు వాటి పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ సిరప్‌ల కారణంగా సెప్టెంబర్‌లో చిన్నారుల మరణాలు సంభవించాయని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. లేబరేటరీలో ఆ సిరప్‌లను పరీక్షించినపుడు వాటిలో మోతాదుకుమించి డైథిలిన్ గ్లైకాల్, ఇథిలిన్ గ్లైకాల్ ఉన్నట్లు గర్తించామని పేర్కొంది. అలర్టయిన కేంద్రం గాంబియాలో చిన్నారుల మరణాలకు భారత కంపెనీ కారణమంటూ డబ్ల్యూహెచ్ఓ వెల్లడించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేంద్ర డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌ను వెంటనే రంగంలోకి దించింది. పూర్తి స్థాయి విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. కాగా, డబ్ల్యూహెచ్ఓ ఆరోపణలపై ఆ కంపెనీ ఇంకా తన స్పందన తెలియజేయకపోవడం గమనార్హం..



## రెండు బస్సులు ఢీ, తొమ్మిది మంది మృతి

### 50 మందికిపైగా తీవ్ర గాయాలు

**పాలక్కడ్, అక్టోబరు 6:** స్కూలు పిల్లలతో వెళుతున్న బస్సు ఎదురుగా వస్తున్న కెఎస్ఆర్‌టిసి బస్సును ఢీకొనడంతో తొమ్మిది మంది చనిపోగా 50 మందికిపైగా తీవ్ర గాయాలయ్యాయి. పాఠశాల విద్యార్థులను తీసుకెళుతున్న టూరిస్టుబస్సు కెస్సార్టీసీ బస్సుపైకి దూసుకువెళ్లిన సంఘటనలో పలువురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిలో కొందరిపరిస్థితి తీవ్రంగా ఉంది. వెట్టిక్కల్ ములాంతురిత్తి ప్రాంతానికి చెందిన బేసిలోస్ విద్యానికేతన్‌స్కూలు విద్యార్థులు ఐదుగురు మృతుల్లో ఉన్నారు. టూరిస్టుబస్సు మొత్తం 42 మంది విద్యార్థులను తీసుకెళుతోంది. మరో ఐదుగురు టీచర్లతోకలిసి ఊటీకి వెళుతోంది. కెస్సార్టీసీ బస్సు కోయంబత్తూరునుంచి కొట్టారక్కరకు వెళుతోంది. బస్సులో 49 మంది ప్రయాణీకులున్నారు. ఒక కారును ఓవర్‌టేక్‌చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. టూరిస్టుబస్సు అదుపు తప్పి బొల్లాపడి చిత్తడిప్రాంతంలో పడిపోయింది. స్థానిక పరిపాలనశాఖ మంత్రి ఎంబిరాజేశ్ మాట్లాడుతూ మృతుల్లో ఐదుగురు కెస్సార్టీసి ప్యాసింజర్లని ఒక ఉపాధ్యాయుడు కూడా ఈ ప్రమాదంలో చనిపోయినట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు వికె విష్ణు, ప్రాథమికోన్నత విద్యార్థులు అంజనా, అజిత్, సిఎస్ ఇమ్మాన్యుయేల్; పదోతరగతి విద్యార్థులు బాన్ థామస్, దివ్యారాజేష్, ఎల్నాజోస్‌లు ఉన్నట్లుతేలింది. కెసార్సీటీసీ బస్సు మృతుల్లో రోహిత్‌రాజ్ త్రిసూరుకు చెందినవారు. కొల్లం ప్రాంతంనుంచి అనూప్, దీపులు చనిపోయినవారిలో ఉన్నారు. తీవ్ర గాయాలపాలయినవారిలె ఎక్కువమందిపరిస్థితి విషమంగా ఉంది. శరవేగంగతో బస్సులునడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నామని రవాణా మంత్రి ఆంతోని రాజు తెలిపారు. బస్సు డ్రైవర్‌కు అలసట జెరిగి ఉంటుందని, వెలాంకిణికి మూడురోజుల ట్రిప్ కువెళ్లిన డ్రైవర్‌కు వెనువెంటనే మళ్లీ డ్యూటీరావడమే ఈప్రమాదానికి అసలు కారణమన్నారు. స్కూలు యాజమాన్యం కూడా ప్రభుత్వం ఇచ్చిన సూచనలను విస్మరించిందన్నారు. డ్రైవర్‌ట్రాక్‌రికార్డు, బస్ ఫిట్‌నెస్ అన్నీ తనిఖీలు చేయించాలని అలా జరగలేదని భావిస్తున్నట్లు తెలిపారు. దేవాదాయ మంత్రి కె.రాధాకృష్ణన్ మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం సాయం చేస్తుందని, ముఖ్యమంత్రి పినరి విజయన్ ప్రస్తుతం ఐరోపా దేశాల పర్యటనలో ఉన్నారని, తుదినిర్ణయం తీసుకుంటారన్నారు. ప్రస్తుతం మృతులను గుర్తించేపనిలో ఉన్నారని, మొత్తం బాధితుల జాబితాను వెల్లడించనున్నట్లు తెలిపారు.

## ముఖేష్ అంబానీ ఇంటిని పేల్చివేస్తామని ఫోన్ హెచ్చరిక

### బీహార్ నుంచి అనుమాతుడిని పట్టుకున్న పోలీసులు

**ముంబయి, అక్టోబరు 6:** పారిశ్రామిక దిగ్గజంముకేష్ అంబానికి ప్రాణాలకు ముప్పు ఉన్నట్లు హెచ్చరికలు వచ్చాయి. అంతేకాకుండా ఆయన అత్యంత అధునాతనంగా కట్టుకున్న ఇల్లు యాంటిల్లియాను పేల్చివేస్తామని ఆగంతకులు బాంబు బెదిరింపుకాల్స్ చేయడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. బీహార్‌లోని దర్భంగా జిల్లాకు చెందిన ఒక అనుమానితుడిని అర్థరాత్రివెళ్లి పట్టుకున్నారు. ఆతడిని ముంబయికి తీసుకువస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సర్‌హెచ్ఎన్ రిలయన్స్‌ఫౌండేషన్ హాస్పిటల్‌కు రెండు ఫోన్‌కాల్స్ వచ్చాయి. గుర్తుతెలీని టెలికాలర్లు ఆసుపత్రితోపాటు అంబాని కుటుంబ నివాసం యాంటిల్లియను కూడా పేల్చివేస్తామని చెప్పినట్లు పోలీసులకు వివరించారు. అంతేకాకుండా ఆగంతకులు తమ టెలికాల్స్‌లో ముకేష్ అంబాని కుటుంబాన్ని అంతంచేస్తామంటూ అవాకులు చవాకులు పేలారని తేలింది. ఫిర్యాదుతోనే పోలీస్ టీమ్ గాలింపుచర్యలుచేపట్టింది. ఫోన్‌కాల్ వచ్చిన ప్రాంతం దర్భంగా జిల్లా కావడంతో అర్థరాత్రి అటుగా వెళ్లి ఖచ్చితంగా ఒక నిందితుడిని అనుమానించి పట్టుకొచ్చారు. ప్రస్తుతం ఆతడిని విచారిస్తున్నారు.

# అమెరికాలో భారత్ కుటుంబం దారుణ హత్య

### 3 రోజుల క్రితం కిడ్నాపైన నలుగురు

### ఆత్మహత్యకు యత్నించిన హంతకుడు



**కాలిఫోర్నియా, అక్టోబరు6:** అమెరికాలోని కాలిఫోర్నియాలో అపహరణకు గురైన భారత సంతతి కుటుంబం దారుణ హత్యకు గురైంది. 8 నెలల పసిపాపతోపాటు ఆమె తండ్రి, తల్లి, మేనమామ కిడ్నాపర్ల చేతిలో హత్యకు గురయ్యారు. కాలిఫోర్నియాలోని మెర్సిడెస్ కౌంటీలో జస్దీప్‌సింగ్ కుటుంబం ట్రక్కుల రవాణా వ్యాపారం చేస్తోంది. సోమవారం ఉదయం జస్దీప్‌సింగ్, ఆయన భార్య జస్లీన్‌కౌర్, వారి 8 నెలల కూతురు, కౌర్ సోదరుడు అమన్‌దీప్‌సింగ్‌లను ఓ గుర్తు తెలియని దుండగుడు తుపాకీతో బెదిరించి ఓ ట్రక్కులో ఎక్కించుకొని కిడ్నాప్ చేశాడు. దానిపై దర్యాప్తు జరుపుతున్న పోలీసులు బుధవారం సాయంత్రం హచిన్సన్ రోడ్డు సమీపంలోని ఓ తోటలో వారి మృతదేహాలను గుర్తించారు. ఈ దారుణానికి పాల్పడింది జేసుస్ సాల్గాడో అనే వ్యక్తి అని, అతణ్ని పట్టుకునేందుకు పోలీసులు వెళ్లగా ఆత్మహత్యకు యత్నించాడని అధికారులు తెలిపారు. ప్రస్తుతం నిందితుడిని హాస్పిటల్‌లో చేర్చినట్లు అధికారులు తెలిపారు. నిందితుడికి గతంలో దొంగతనాలు చేసిన చరిత్ర ఉన్నదని, ఈ కిడ్నాప్ సందర్భంగా మాత్రం డబ్బులు డిమాండ్ చేయలేదని అధికారులు తెలిపారు. ఈ వార్త తెలియడంతో పంజాబ్‌లోని వారి స్వగ్రామం హర్షిపిండ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానిక ప్రజలు జస్దీప్ తల్లిదండ్రులను పరామర్శించేందుకు వారి నివాసానికి వెళ్లగా, ఆ ఇంటికి తాళం వేసి ఉంది. జస్దీప్ తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసి రిటైరయ్యారు. తమ పిల్లలు అపహరణకు గురయ్యారని తెలియగానే అమెరికాకు వెళ్లారు. విదేశాల్లోని భారతీయులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై కేంద్ర మంత్రి సోంప్రకాశ్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జైశంకర్‌కు మాన్ విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచదేశాల్లో 62.50 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

### 60.48 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. నెమ్మదించిందని భావిస్తున్న మహమ్మారి కరోనా క్రమేపీ సోకుతోంది. ప్రపంచవ్యాప్తంగా గురువారం నాటికి 62.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.55 లక్షలమంది చనిపోయారు. మరో 39,862 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.48 కోట్లమందికిపైగా ఉంటే మరో 1.36 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.86 కోట్లమందికి కరోనాసోకి 19.23 లక్షలమంది చనిపోయారు. మరో 9958 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 22.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 49.37 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 7937 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 11.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.14 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.05 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.81 లక్షలమంది చనిపోయారు.మరో 10,641 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.47 కోట్లకుపైగా ఉనానయి. మరో 43.44 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.41 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,214 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 6.24 కోట్లకుపైగానమోదుకాగా మరో 3,73,427 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,57,654 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 3.99,791 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది.



## ఇరుదేశాల సరిహద్దుల్లో ఉత్తరకొరియా యుద్ధవిమానాలు

**సియోల్, అక్టోబరు 6:** ఉత్తరకొరియా తమ దేశ సరిహద్దుల్లోకి 12 యుద్ధవిమానాలను పంపించిందని దక్షిణకొరియా ఆరోపించింది. ప్రతిగా దక్షిణకొరియా కూడా 30 మిలిటరీ విమానాలను గగనతలంలోకి పంపించింది. ఎనిమిదికిపైగా ఉత్తరకొరియా యుద్ధవిమానాలు నాలుగు బాంబర్ల సరిహద్దు గగనతలంలో విహరించినట్లు దక్షిణ కొరియా మిలిటరీ ప్రకటించింది. ఉత్తర కొరియా విమానాలు గగనతలంనుంచి భూమిపైకి జరిపే యుద్ధ తంత్రాలపై విన్యాసాలుచేసినట్లు అనువ ానించింది. అయితే ముందస్తు జాగ్రత్తలుగా తాముసైతం 30 యుద్ధవిమానాలను గగన తలం లోకి పంపించామన్నారు. అంతకుముందు ఉత్తం కొరియా రెండుఖండాంతర క్షిపణులను దక్షిణ కొరియాలోని తూర్పుజలాల్లోకి ప్రయో గించింది. దక్షిణకొరియా తన నావికా విన్యాసాల ను చేయడంతో ఉత్తరకొరియా ఆగ్రహం వ్యక్త ంచేస్తూ క్షిపణులను ప్రయోగించినట్లు చెపుతున్నారు. అమెరికా, జపాన్‌లతోకలిసి దక్షిణ కొరియా తమ జలాల్లో నావికావిన్యాసాలు చేసినట్లు వెల్లడించింది.

## క్రిటికల్ కేర్ యూనిట్‌లో ములాయంకు చికిత్స



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సమాజ్‌వాదిపార్టీ వ్యవస్థాపకుడు ములాయంసింగ్‌యాదవ్ ఆరోగ్యం ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. ఇప్పటికీ ఆయన ప్రాణాధార మందుల సాయంతో క్రిటికల్‌కేర్‌యూనిట్‌లోనే కొనసాగుతున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. గురుగ్రామ్‌లోని మెదాంత ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఐసియులో ఒక ప్రత్యేక వైద్యనిపుణుల బృందం నిరంతరం ఆయన ఆరోగ్యం పర్యవేక్షిస్తున్నట్లు ఆసుపత్రి బులిటెన్ వెలువరించింది. గతనెలలోనే ములాయం ఆసుపత్రిలో చేరారు. రెండో తేదీ ఆయన పరిస్థితి విషమించడంతో క్రిటికల్ కేర్‌యూనిట్‌కు తరలించారు. ములాయం భార్య సాధా గుప్త జులైలోనే చనిపోయారు. గురుగ్రామంలో ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్‌కు చికిత్స పొందుతూనే ఆమె చనిపోయారు.

### ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెతన్యాహుకు అస్వస్థత

**జెరూసలెం, అక్టోబరు 6:** ఇజ్రాయిల్ మాజీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వెంటనే ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. జ్యూస్ ప్రజల ఉపవాసంరోజు యోమ్‌కిప్పుర్‌రోజునే ఆయన అస్వస్థతకు గురయ్యారు. 72 ఏళ్ల నెతన్యాహును జెరూసలెంలోని షారేయి జెడెక్ ఆసుపత్రిలో చేర్పించినట్లు ఇజ్రాయిల్‌ప్రభుత్వ రేడియో కాన్ వెల్లడించింది. చాతిలో నొప్పి రావడంతో వెంటనే ఆయన తన వైద్యులను సంప్రదించారు. కొన్ని పరీక్షల అనంతరం ఆయన ఆరోగ్యం సజావుగానే ఉందని ప్రభుత్వ వైద్యులు తెలిపారు. అయిన



ప్పటికీ ఆయన్ను ఐసియులో ఉంచి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తాను ఆరోగ్యంగానే ఉన్నానని, తనపట్ల అభిమానం ప్రేమ చూపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నెతన్యాహు తన సోషల్‌మీడియాలో ప్రకటించారు. నాలుగేళ్లలో ఐదోసారి ఎన్నికలకు వస్తున్న ఇజ్రాయిల్‌లో పూర్తి ఎన్నికల వాతావరణంలో నెతన్యాహు ఆసుపత్రిలే చేరడంపై ఉత్కంఠపెరిగింది. ఆయన ఆధ్వర్యంలోని లీకుడ్‌పార్టీ ఎన్నికల్లో ముందురేసులో ఉంది. అయితే ఆయన ఈసారి మిత్రపక్షాలతోకలిసి ప్రభుత్వం ఏర్పాటుచేస్తారా? లేక ఆయన మిత్రపక్షాలుకూడా తగినన్ని స్థానాలు సాధించుకోగవా అన్నది సందేహంగా ఉంది. ఈసారి కూడా పార్లమెంటులో ఆయన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేస్తారని చెపుతున్నారు. జ్యూష్ జాతీయుల కేలండర్‌లో అత్యంత పవిత్రంగా భావించే యోమ్‌కిప్పుర్ రోజున 25 గంటలపాటు ఉపవాసదీక్షలో ఉండి అత్యంత భక్తిప్రపత్తులతోప్రార్థనలుచేస్తారు.

## లెస్బోస్ దీవి జలాల్లో రెండు పడవల మునక

### 16 మంది మహిళల మృతి, మరో 15 మంది గల్లంతు



**లెస్బోస్(గ్రీక్ ఐలాండ్స్), అక్టోబరు 6:** గ్రీకుదీవుల సముద్రజలాల్లో రెండు టూరిస్టు పడవలు మునిగిపోవడంతో 16 మంది మహిళలు చనిపోగా మరో 15 మంది ఆచూకీ గల్లంతయింది. వలసజీవుల పడవులు గ్రీకుదీవుల పరిధిలోని లెస్బోస్ సముద్రజలాల్లో బుధవారం రాత్రి మునిగిపోయిందని తేలింది. గ్రీక్‌కోస్ట్‌గార్డ్ ఇదేవిషయమై నిర్ధారిస్తూ ఈ డింగీ టర్కి కోస్తా ప్రాంతంనుంచి 40 మందితో బయలుదేరిందని, ఎక్కువగా ఈదురుగాలులు వీస్తున్నప్పటికీ ఈ డింగీ బయలుదేరిందని అధికారులు చెపుతున్నారు. గ్రీస్‌జలాల్లో జరిగిన ఈపడవ ప్రమాదంలో ఇప్పటివరకూ డజనుకుపైగా వలసజీవులను రక్షించినట్లు తెలుస్తోంది. అలాగే ఖైథిరా దక్షిణ దీవిలో ఇటీవలే గ్రీస్‌జలాల్లో పడవమునిగి డజన్లకొద్దీప్రయాణీకులను అతికష్టంమీద రక్షించగలిగామని, ప్రతికూల వాతా వరణంలో ప్రయాణాలు చేయవద్దని హెచ్చరించినా విస్మరిస్తున్నట్లు కోస్ట్‌గార్డ్ వెల్లడించింది. రెండుపడవలు కూడా కొన్ని గంటల వ్యవధిలోనే మునిగిపోయినట్లు తెలిపారు. గ్రీక్‌దీవి లెస్బోస్‌కు వాటికన్ పోప్ ఫ్రాన్సిస్ వస్తున్నారని, వసలజీవులను సందర్శిస్తారన్న వార్తలతో వీరంతా బయలుదేరినట్లు తేలింది. గ్రీక్ మెయిన్‌లాండ్‌కు 20 కిలోమీటర్ల దూరంలో టర్కీ కోస్తా తీరానికి సమీపంలో లెస్బోస్‌దీవి ఉంది. భయం వీడాలని, తారతమ్యాలే మనిషిని అసూయా ద్వేషాలతో రగిల్చివేస్తాయని, ఈ పడవ ప్రమాదంలో మృతులకు తన ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు పోప్ తెలిపారు.

ఈ ప్రమాదంపై బాధ్యతలనుంచి తప్పించుకోవద్దని, అభియోగాలు మరొకరిపైవేయడం సమంజసం కాదని, ప్రమాదం ఎవరికి జరిగినా బాధ్యత తీసుకోవాల్సిందేనంటూ పోప్ తన సందేశం ఇచ్చారని మీడియా కథనాలు వెలువడ్డాయి. కాగా గల్లంతయినవారి ఆచూకీకోసం గ్రీకు అధికారులతోపాటు కోస్ట్‌గార్డు కూడా విస్తృత గాలింపు జరుపుతోంది.

తీరానికి వందకిలోమీటర్ల దూరంలో ఈపడవలు మునిగిపోయినట్లు కోస్ట్‌గార్డ్ నిర్ధారించింది. ఈ ప్రాంతం టర్కీ తీరానికి సమీపంలోనే ఉండటంతో ఆదేశంనుంచి కూడా నావికా సిబ్బంది రంగంలోకి దిగి గాలంపుచేపట్టారు.

### దసరా రోజున సిబిఐ, ఇడి దిష్టిబొమ్మలు దహనం చేసిన కాంగ్రెస్



భుజ్ : చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా రోజున రావణుడి ప్రతిమను దహనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, గుజరాత్‌లో మాత్రం రావణుడి ప్రతిమకు బదులుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సిబిఐ), ద్రవ్యోల్బణం దిష్టిబొమ్మలను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా కచ్ జిల్లాలోని భుజ్‌లోని హమిర్సార్ సరస్సు వద్ద కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికలు సమీపిస్తుండటంతో అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ఆరోగ్య సౌకర్యాల లేమి, విద్యను ప్రైవేటీకరించడం, జిఎస్‌టి రేట్లు అధికం కావడంపై కాంగ్రెస్ నిరసన తెలుపుతోంది.

## మూడుపశ్చిమాఫ్రికాదేశాల్లో ఎబోలా ఉధృతి

### 12వ తేదీ నైరోబిలో ఆఫ్రికా దేశాల ప్రత్యేక సదస్సు

**నైరోబి, అక్టోబరు 6:** ఆఫ్రికాదేశాల్లో పెరుగుతున్న ఎబోలా వైరస్ ఉధృతిని కట్టడిచేసేందుకు మూడు అత్యున్నతస్థాయి ఆరోగ్యసంస్థలు రంగంలోకి దిగాయి. ఆఫ్రికా అంటువ్యాధుల నివారణకేంద్రం ఆధ్వర్యంలోమూడు ఆఫ్రికా దేశాల్లోపెరుగుతున్న ఎబోలా వైరస్ కట్టడిపై సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించాయి. తూర్పు ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్‌కారణంగా అకాలమృత్యువు ప్రజలను కబళిస్తుండటంపై ఆఫ్రికాదేశాల్లో ఆందోళనపెరిగిపోయింది. సిడిసి తాత్కాలిక డైరెక్టర్ ఆహ్మద్ ఆగ్వెల్ మాట్లాడుతూ పశ్చిమ ఆఫ్రికాలోని మూడుదేశాల్లో ఎబోలా వైరస్ తీవ్రస్థాయిలో ఉందని, సియర్రా లియోన్, గుయానా, లైబీరియా దేశాలను కూడా ఈనెల 12వ తేదీ నిర్వహించే సదస్సుకు హాజరుకావాలని కోరినట్లు తెలిపారు. మధ్య ఉగాండాలో ప్రభలిన వైరస్‌కారణంగా మరణాలు 69శాతంవరకూ ఉన్నాయని ఆగ్వెల్ వెల్లడించారు. మొత్తం 30 మంది చనిపోయారని, వారిలో నలుగురు హెల్త్‌వర్కర్లుకూడా ఉన్నట్లుతెలిపారు. ఇంకా 43 మందికి ఎబోలా వైరస్ ఉన్నట్లు తేలిందని, రాజధాని కంపాలాలో మాత్రం వైరస్ జాడ లేదని ఆయన అన్నారు. మొత్తం 860 వరకూ ఉన్న కేసులను పరిశీలనలో ఉంచామని, వాటిలో 78శాతం మందిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

వారం రోజుల నాటి పరిస్థితినిచూస్తే ఇప్పటికి రెట్టింపుసంఖ్యలో వైరస్‌కేసులు వచ్చాయన్నారు. ఆఫ్రికా సిడిసి ఆధ్వ ర్యంలో 20వేల పరీక్షా కిట్లను కొనుగోలు చేసామని, వచ్చేవారం అవి ఉగాండాకు చేరతాయని ఆగ్వెల్ తెలిపారు.

# తలలు పగిలిన దేవరగట్టు

ఏడాది కూడ అనుకున్నంత ఫలితం ఇవ్వకపోగా అనాధిగా వస్తున్న ఆచారమే పైచేయిగా నిలిచింది. శ్రీ మాలమల్లేశ్వర స్వాముల జైత్రయాత్రలో కర్రలు మొగలాయి యుద్దాన్ని తలపించింది. బుధవారం అర్ధరాత్రి ప్రారంభమైన మాలమల్లేశ్వర స్వామి జైత్రయాత్ర గురువారం తెల్లవారుజాము వరకు ఉత్కంఠభరితంగా సాగింది. ఉత్సవాలు నిర్వహించే నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాలతో పాటు దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాలైన నిట్రవట్టి, బిలేహాలు, విరుపాపురం, ఎల్లార్తి, నులువాయి, అరికెర, అరికెర తాండ,లింగంపల్లి,హొళగుందతో పాటు 15గ్రామాలకు చెందిన భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. బన్ని ఉత్సవాలు తిలకించేందుకు ఆంధ్రా, కర్ణాటక మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుండి దాదాపు 2లక్షల నుండి 3లక్షలమందికిపైగా భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవాలను తిలకించారు. ఈ కర్రల సమరంలో భారీగా మోహరించిన పోలీసులు రక్తపాతాన్ని తగ్గించేందుకు పెద్దఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ కోటేశ్వరరావు,ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సిసి కెమెరాపుటేజ్‌ను పర్యవేక్షించారు. కొద్దిసేపు భక్తుల కోలహలాన్ని తిలకించారు. భక్తులు మాత్రం భారీ వాహనాలతో మినహాయించి ద్విచక్ర,నాలుగు చక్రాల వాహనం, ఆటోలు,ట్రాక్టర్ల ద్వార దేవరగట్టుకు చేరుకున్నారు. ఆదోని ఆర్డీఓ రామకృష్ణారెడ్డి,డిఎస్పీ వినోద్‌కుమార్‌ల పర్యవేక్షణలో దాదాపు 800నుండి 1000మంది దాక డిఎస్పీలు,సిఐలు,ఎస్‌ఐలు,సివిల్ పోలీసులు,ప్రత్యేక బలగాలు,మహిళా పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. బన్ని ఉత్సవాల్లో అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించడానికి దాదాపు 130సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే దేవరగట్టు పరిసరాల్లో 144సెక్షన్ అమలు అయినప్పటికీ భక్తులు కర్రల సమరాన్ని యధేచ్ఛగా కొనసాగించారు. మాలమల్లేశ్వర స్వామి జైత్రయాత్ర ఊరేగింపు ముందు మాలమ్మ మల్లేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించడానికి నెరణికి, నెరణికి తాండ,కొత్తపేట గ్రామస్తులు వర్షం వస్తున్నా బుధవారం రాత్రి 11గంటలకు డొల్లన బండ వద్దకు చేరుకున్నారు. వర్గవైశామ్యాలు,పాత కక్ష్యలు,వ్యక్తిగత మనస్పర్ధలు వీడి మూడు గ్రామాలు కలిసికట్టుగా జరుపుకుందామని పాలబాస తీసుకున్నారు. అనంతరం మూడు గ్రామాలకు చెందిన పెద్దలు,ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,ఆర్డీఓ రామకృష్ణారెడ్డి,డిఎస్పీ వినోద్‌కుమార్‌లు పసుపు(బండారు)ని ఇచ్చి కళ్యాణోత్సవానికి అనుమతి కోరారు. అధికారులు అనుమతి ఇవ్వడంతో మూడు గ్రామాల ప్రజలు కళ్యాణం నిర్వహించడానికి బయలుదేరారు. శ్రీ మాలమల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ముందే మఠం పక్కన కొందరి భక్తుల మధ్య గొడవ జరిగింది. కర్రలతో పరస్పరం దాడి చేసుకోవడంతో ముగ్గురి తలలు పగిలిపోయాయి అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. మానవత్వం మరిచి రింగుకర్రలతో తలపై బాదుతున్నా వారిని నివారించేందుకు ఏ ఒక్కరు కూడ ముందుకు రావడానికి సాహసించలేదు. ఈ దృశ్యం చూపురుల ఒళ్లు గగురుపాటుకు గురిచేసింది. దాడి చేసి ముందుకెళ్లిన తర్వాత కొద్ది దూరంలో ఉన్న భక్తులు,పోలీసులు క్షతగాత్రులను హెల్త్ క్యాంప్‌కు తరలించారు.

**కొండలపై కన్నులపండువగా మాళమ్మ,మల్లేశ్వరుడి కళ్యాణోత్సవం**

డోలు,మేళాలతో ఇనుప తొడుగులు తొడిగిన కర్రలు,అగ్గి కాగడాలు,దివిటీలతో కొండపైకి చేరిన నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామస్తులు గిరిపై స్వామి వారి ఆలయంలో వేదమంత్రోచ్ఛరణలు,భక్తుల జయజయ ధ్వనుల మధ్య మాళమ్మ,మల్లేశ్వరుడికి నెరణికి పురోహితులు అత్యంత వైభవంగా కళ్యాణోత్సవం జరిపించారు. గాయపడిన భక్తులు బన్ని ఉత్సవాల్లో ఎక్కువ శాతం నాటుసారా,మద్యం సేవించిన వారే ఉన్నారు. మద్యం మత్తులో రింగుకర్రలు తగిలి గాయాలపాలై వారున్నారు. వారికి హెల్త్ క్యాంపులో ప్రథమ చికిత్స అందచేశారు. ఉత్సవమూర్తుల జైత్రయాత్రలో దట్టమైన అడవిలో సుమారు 7కి.మీల పరిధిలో ఉన్న ముళ్లబండ పాదాలగట్టు మీదుగా రాక్షసపడి గుడ్డు వద్దకు చేరుకున్నారు. భయంకరమైన వాతావరణంలో కంచ బీరవంశానికి చెందిన బసవరాజు అనే గొరవయ్య తన ఎడమకాలి పిక్కల నుండి దిగ్బంధం గుచ్చుకుని వచ్చిన రక్తాన్ని మణిమల్లాసురుగా పిలిచే రాక్షస గుడ్లకు సమర్పించారు. అక్కడ నుండి మాలమల్లేశ్వరుడి ఉత్సవమూర్తులను సమీవృక్షం వద్దకు తీసుకెళ్లారు. ఉత్సవంలో పాల్గొన్న భక్తులు కర్రలు,మిగిలిన ఆయుధాలు ఉంచి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమీవృక్షం మీదుగా మాలమల్లేశ్వర ఉత్సవ మూర్తులతో ఎదురు బసవన్న గుడికి చేరుకున్నారు. అక్కడ ఆలయ పూజారి గిరిస్వామి భవిష్యవాణి(కాణికం) వినిపించారు. ఆలయ అర్చకులు గిరిస్వామి బసవన్నగుడిపైకి ఎక్కి డొర్రు గోపరాక్ అంటూ కన్నడ భాషలో భవిష్యవాణిని వినిపించారు. భవిష్యవాణిలో పార్వతిదేవి పరమేశ్వరుడితో ధ్యానం చేస్తుంది..ఈ ఏడాది వర్షాలు అధికంగా కురుస్తాయని..తూర్పు దిక్కు నుండి ఉత్తర దిక్కుకు పార్వతి దేవి సవారి చేస్తారని, పత్తి ధరలు రూ.6600లు పలుకుతుందని జొన్నలు క్వింటం రూ.4400లు అమ్ముడుతాయని 3-6,6-3గా వ్యాపార వాణిజ్య ధరలు పూర్తిగా తగ్గి మళ్లీ పెరుగుతాయని కన్నడ భాషలో భవిష్యవాణి వినిపించారు. అనంతరం ఉత్సవమూర్తులు సింహాసనం కట్ట వద్దకు చేరడంతో బన్ని ఉత్సవాలు ముగిశాయి. అయితే గత 15రోజుల నుండి దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల్లో దేవరగట్టు బన్ని ఉత్సవాలపై అన్ని గ్రామాల్లో అవగాహన కల్పించినా రింగుకర్రలు కరతాళధ్వనులు చేశాయి.



భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుంటున్న గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్

## అంతరిక్ష వినియోగంలో భారత్ ప్రపంచ అగ్రదేశాల సరసన నిలుస్తోంది

### - రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్

**శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 06, ప్రభాతవార్త ప్రతినిధి:** అంతరిక్ష వినియోగంలో భారతదేశం ప్రపంచ అగ్రదేశాల సరసన నిలుస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలో నిర్వహించిన శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్‌లో వరల్డ్ స్పేస్ వీక్ సెలబ్రేషన్స్-2022 కార్యక్రమాన్ని గవర్నర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరికోట డైరెక్టర్ ఎ.రాజరాజన్, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్,శ్రీసత్యసాయి యూనివర్శిటీ ఛాన్స్‌లర్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ సి.వి.సంజీవి,ఆర్.సెంథిల్‌కుమార్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, స్థానిక శాసన సభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అంతకు మునుపు గవర్నర్ ప్రశాంతి నిలయంలోని సాయికల్వంత్ సభామందిరంలో భగవాన్ శ్రీసత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, అంతరిక్ష వారోత్సవాలు జరుపుకోవడం వెనుక లక్ష్యం అంతరిక్ష సాంకేతికతను మరియు దాని స్పష్టమైన ప్రయోజనాలను సామాన్య ప్రజలలో, ముఖ్యంగా విద్యార్థి సంఘంలో ప్రచారం చేయడం మరియు వ్యాప్తి చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వరల్డ్ స్పేస్ వీక్ సెలబ్రేషన్స్-2022ను ప్రారంభించడం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అంతరిక్ష శిథిలాలను పర్యవేక్షించడానికి ప్రాజెక్టు ఎన్ఇటిఆర్ఎని ప్రారంభించిందని ఇక్కడ పేర్కొనడం ఎక్కడలేని ఆనందాన్ని ఇస్తున్నదన్నారు. దేశీయా నిఘా వ్యవస్థ శిథిలాల స్థితిపై ప్రత్యక్ష సమాచారాన్ని అందిస్తున్నదని, ఇది అంతరిక్షాస్తులను రక్షించడంలో తదుపరి ప్రణాళికకు సహాయ పడుతుందన్నారు. కక్ష్యలో సేవలను అందించడానికి ఇస్రో ఎస్‌పిఎడిఇఎక్స్ అనే డాకింగ్ ప్రయోగాన్ని కూడా అభివృద్ధి చేస్తోందన్నారు. ఇప్పటికే ఉన్న ఉపగ్రహంపైన ఉపగ్రహాన్ని డాకింగ్ చేయడం రీ ఫ్యూయలింగ్ మరియు ఇతర ఇన్ ఆర్బిట్ సేవలలో మద్దతు ఇవ్వడం, ఉపగ్రహ సామర్థ్యాన్ని పెంచడం వంటివాటివల్ల మిషన్ యొక్క దీర్ఘాయువును నిర్ధారించడమేకాకుండా మిషన్లు, ప్రయోగాలను కలపడానికి దోహదపడుతుందన్నారు. ఐక్యరాజ్యసమితి 1999 జనరల్ అసెంబ్లీలో వరల్డ్ స్పేస్ వీక్‌ను ప్రతి సంవత్సరం అక్టోబర్ 04 నుండి అక్టోబర్ 10 వరకు నిర్వహించాలని ప్రకటించిందని, ఈ తేదీలు అంతరిక్ష పరిశోధనలో జరిగే రెండు మైలురాయి సంఘటనలను సూచిస్తాయన్నారు. 04 అక్టోబర్ 1957లో మానవ నిర్మిత భూమి ఉపగ్రహం ఎస్‌పియుటిఎన్ఐకె-1(స్పుతినిక్-1) ప్రయోగాన్ని మరియు 10 అక్టోబర్ 1967లో ఔటర్ స్పేస్ ఒపపందంపై సంతకం చేయడం, చంద్రుడు మరియు ఇతర ఖగోళ వస్తువులతో సహా బాహ్య అంతరిక్షం యొక్క శాంతియుత ఉపయోగాల అన్వేషణలో దేశాల కార్యకలాపాలను సూచిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం, తమిళనాడు మరియు పుదుచ్చేరి రాష్ట్రాల్లో అంతరిక్ష కార్యకలాపాలను గరిష్టంగా చేరుకోవడానికి మరియు భారతీయ అంతరక్ష కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తున్నదన్నారు. ఈ యేడాది శ్రీహరి కోట, అమరావతి, పుట్టపర్తి, విజయనగరం,నెల్లూరు, చెన్నై, కారైకాల్, కటక్ వంటి ఎనిమిది వేదికలలో ఈ మూడు రాష్ట్రాన్ని అన్ని పోటీలు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ పద్ధతులలో జరిగాయన్నారు. ఈ వేడుకల వెనుక ఉన్న లక్ష్యం మరింత ప్రభావవంతంగా లక్ష్యాన్ని చేరుకునేలా పోటీలు ఇన్వహించేందుకు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని అభినందిస్తున్నానన్నారు. ఇస్రో ప్రాథమిక దృష్టి సామాన్యులకు మరిన్ని ప్రయోజనాలను సాధించడంలో భాగంగా విపత్తు నిర్వాహణ, వాతావరణ అంచనా, మత్స్యకారులకు సముద్ర నావిగేషన్, ఓషనోగ్రఫీ, టెలిమెడిసిన్, టౌన్ ప్లానింగ్, కమ్యునికేషన్, డిటిహెచ్ మొబైల్ ఫోన్‌లకు కనెక్టివిటీ మొదలైన అనేక ఉపగ్రహాలను ప్రయోగించడం ద్వారా ఇస్రో గత కొన్ని సంవత్సరాలుగా ప్రశంసనీయమైన సేవలను అందించడం హర్షణీయమన్నారు. భారతీయ గగనౌట్‌ని అంతరిక్షంలోకి పంపాలనే మన ప్రధాన మంత్రి నరేంద్రమోడి కలను సాకారం చేసేందుకు ఎస్‌డిఎస్‌సి, షార్, ఇస్రోలు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని తెలియజేసేందుకు సంతోషిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ధర్మావరం ఆర్‌డిఓ తిప్పేస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అందరి సహకారం.. సమష్టి కృషి బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు

### టిటిడి పాలకమండలి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** అందరి సహకారం...సమిష్టి కృషితో తొమ్మిదిరోజులు తిరుమలలో జరిగిన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా ముగించామని టిటిడి పాలకమండలి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. టిటిడిలోని అన్నివిభాగాల అధికారులు, సిబ్బంది ,పోలీసు యంత్రాంగం ,శ్రీవారి సేవకులు సమిష్టి పనితీరు అభినందనీయమని అన్నారు. రెండేళ్ళ తరువాత ఈ ఏడాది ఆలయ మాఢవీధుల్లో భక్తుల మధ్య భగవంతుని ఉత్సవాలు, వాహనసేవలు జరిపించడం, అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చారన్నారు. గత రెండేళ్ళ తరువాత బ్రహ్మోత్సవాలు భక్తుల నడుమ జరిపించడంతో సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదిరోజులపాటు 5.69లక్షల మందిభక్తులకు స్వామివారి దర్శనం కల్పించామన్నారు. ఈ రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం 20.43కోట్లు రూపాయలు చేకూరిందన్నారు. బ్రహ్మోత్సవాలు వైభవంగా, విజయవంతంతో ముగియడంతో బుధవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు మధుసూదన్‌యాదవ్, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీర్బహ్మాం, సివిఎస్‌వో నరసింహకిశోర్,ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, సిఇ నాగేశ్వరరావుతో కలసి చైర్మన్ సుబ్బారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనరోజునుంచి చివరి చక్రస్నానం వరకు భక్తులు ప్రశాంతంగా శ్రీవారి మూలవిరాట్టులతోబాటు వాహనసేవలు దర్శనం చేసుకున్నారన్నారు. లక్షలామంది భక్తులు సంయమనంతో వ్యహరించి క్యూలైన్లు, గ్యాలరీల్లో వేచివున్నారని, భక్తిభావంతో టిటిడికి సహకరించారని ఇందుకు ధన్యవాదలు తెలిపారు. టిటిడి ఇఓ ధర్మారెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి బ్రహ్మోత్సవాలనువిజయవంతం చేశారని సుబ్బారెడ్డి అభినందించారు. 7 రాష్ట్రాల నుంచి 91 కళాబృందాలు విచ్చేసి భక్తులకు కనువిందుచేశాయని, తెలిపారు.భద్రతా పరంగా ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా టిటిడి సివిఎస్‌వో నరసింహకిశోర్, తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది రాత్రింబవళ్ళు పనిచేశారని అన్నారు. తిరుమలలో భక్తులకు అదనపు క్యూలైన్లు, జర్మన్‌షెడ్లు, అధునాతన మరుగుదొడ్లను సకాలంలో నిర్మించి భక్తులకు అందుబాటులో తీసుకురావడానికి పనిచేసిన ఇంజనీరింగ్ సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి,విభాగం పనితీరును ఆయన కొనియాడారు. శ్రీవారి ఆలయ అర్చకులు, సిబ్బంది స్వామివారి నిత్యకైంకర్యాలు నిర్వహించారని తెలిపారు. విస్తృతస్థాయిలో ఎస్వీబిసితోబాటు ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ప్రచారం చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోని 26జిల్లాల్లో వెనుకబడిన పేదవర్గాలవారిని ఉచితంగా తీసుకువచ్చి శ్రీవారి మూలమూర్తితోబాటు వాహనసేవల దర్శనం చేయించడం జరిగిందన్నారు. 2లక్షలమంది భక్తులు కూర్చుని వాహనసేవలు వీక్షించారన్నారు. 2.20లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారన్నారు.

# రాష్ట్రమంతా కుండపోత

ప్రాంతాలు నీటమునిగాయి, వర్షం నీరు వచ్చి చేరడంతో మిర్చి, మినుము పంటలు దెబ్బతిన్నాయి. ప్రకాశం జిల్లా కనిగిరిలో రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కనిగిరి నుంచి పామూరు వెళ్లే ప్రధాన రహదారిపై కొత్తూరు వద్ద వాగుకు భారీగా వరద నీరు చేరడంతో రహదారిపై నుంచి నీరు ప్రవహించింది. దీనితో వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. కంభం చెరువు కట్టకు వెళ్లే దారిపై కూడా నీరు ఉధృతంగా ప్రవహించడంతో అక్కడ కూడా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పలు ప్రాంతాలు నీటమునిగాయి. ఇళ్లలో నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. బాపట్ల, మార్టూరు, చినగంజాం, చీరాల, పర్చూరు, అద్దంకి ప్రాంతాల్లో తెల్లవారుజామునుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాలు నీటమునగడంతో రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. ముఖ్యంగా బాపట్ల, చీరాల, జాండ్రపేట, వేటపాలెం ప్రాంతాల్లో పలు కాలనీలు నీటమునిగాయి. విశాఖలో ఉదయం నుంచి కుండపోత వర్షం కురుస్తోంది. సెంట్రల్ జైలు ప్రాంతంలో వరద నీరు పోటెత్తింది, దీనితో ఇక్కడికి సమీపంలోని రామకృష్ణాపురంలో కాలనీల్లోకి నీరు చేరింది. మోకాలి లోతు నీరు ప్రవహించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. గతంలో వరద నీరు రాకుండా రక్షణ గోడను నిర్మించారు. అయితే భారీ వర్షంతో ఈ గోడ వరదను ఆపకపోవడంతో నీరు కాలనీల్లోకి చేరినట్లు స్థానికులు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో రోడ్లపై నుంచి మోకాలి లోతు వర్షం నీరు ప్రవహించింది. దీనితో సుమారు నాలుగు గంటల పాటు రాకపోకలను నిలిపివేశారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ నీరు పొంగి రహదారులను ముంచెత్తడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. అధికారులు తగిన చర్యలు తీసుకుని డ్రైనేజీల్లో పూడికను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లావ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షాలు కురిసాయి. జిల్లాలోని వజ్రపుకొత్తూరు మండలం చినదోకులపాడులో పంటచేలు నీటమునిగాయి, చేతికి వచ్చిన పంట వర్షంతో దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వంశధార దేశిబట్టికి చెందు చోట్ల గండ్లు పడ్డాయి. దీనితో చెరువులో నీరు ప్రవహించి సమీపంలో చేలను ముంచెత్తింది. అనంతపురం, కడప జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురిసాయి. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇళ్లు దెబ్బతిన్నాయి. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఒక గోడ కూలినప్పటికీ ఎవ్వరికీ గాయాలు కాలేదు. సత్యసాయి జిల్లాలో రహదారిపై నీరు ప్రవహిస్తుండగా దాటే ప్రయత్నంలో ఆటో నీటమునిగింది. స్థానికులు అప్రమత్తమై ఆటోను, అందులో ఉన్న ప్రయాణీకులను కాపాడారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర హెచ్చరికలు జారీచేయడంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. అత్యవసరం అయితేనే గాని బయటకు రావద్దని పలు జిల్లాల్లో రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కాగా దక్షిణకోస్తా, రాయలసీమల్లో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల సంస్థ ఎండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు పరిస్థితిని సమీక్షించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## జిజిహెచ్‌ఓ ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి ఎన్నారై డాక్టర్ ఉమ రూ.20కోట్ల విరాళం



**గుంటూరు మెడికల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో రూ.88కోట్లతో ప్రతిష్టా నిర్మించ తలపెట్టిన మాతా శిశు సంరక్షణా కేంద్రానికి ఏన్నారై డాక్టర్ గవిని ఉమ రూ.20కోట్ల భారీ విరాళం అందజేయనున్నారు.జిజిహెచ్‌లో గతంలో ఉన్న మెటర్నీరీ వార్డు శిధిలావస్తకు చేరడంతో గత ప్రభుత్వ హయాంలో ఆ వార్డును తొలగించారు.అప్పటినుంచి సరైన వసతుల్లేక బాలింతలు అనేక అవస్థలు పడ్డారు.ఈ సమస్యను తెలుసుకున్న గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో చదువుకున్న (జింఖానా)పూర్వ వైద్య విద్యార్థులు జిజిహచ్‌లో మాతా శిశు సంరక్షణా కేంద్రాన్ని ప్రభుత్వ ప్రవైటు భాగస్వామ్యంతో నిర్మించేందుకు ముందుకొచ్చారు.ఈ క్రమంలో ఉత్తర అమెరికాలో స్థిరపడ్డ గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల నుండి జింఖానా ప్రతినిధులు రూ.40కోట్లు మేర విరాళాన్ని సేకరించారు.600పడకలతో జి ప్లస్ 6అంతస్తులతో నిర్మితమయ్యే ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి ప్రభుత్వం,జింఖానాల మధ్య ఎంఓయు కుదిరింది.జిజిహెచ్ లో ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణంలో భాగంగా పునాదులు గతంలో వేశారు.నిర్మాణానికి టెండర్లు కూడా ఖరారయ్యాయి ఈ క్రమంలో సదరు కాంట్రాక్టరుకు నగదు చెల్లింపులో జాప్యం కోవిడ్ కారణంగా బ్లాక్ నిర్మానానికి ఆదిలోనే అడ్డంకులు ఎర్పడ్డాయి.దీంతో జిజిహెచ్‌లోనే బాలింతలు ఒకే పడకపై ఇద్దరు ముగ్గురు పడుకోవాల్సిన దయనీయ పరిస్థితులు ఏర్పడ్డాయి.బాలింతల సమస్యలపై చలించిన జింఖాన పూర్వ వైద్య విద్యార్థులు ఎంసిహెచ్ నిర్మాణం మొత్తం తమ ఆధ్వర్యంలో చేపట్టేందుకు సంసిద్దులయ్యారు.ఇందులో భాగంగా గుంటూరు వైద్య కళాశాలలో చదువుకుని అమెరికాలో స్థిరపడిన పూర్వ వైద్య విద్యార్థుల నుండి మరోమారు విరాళాలు సేకరించే క్రమంలో గుంటూరు జిల్లాకుచెందిన జీఎంసీ పూర్వ వైద్యవిద్యార్థిని,ప్రముఖ ఇమ్యూనాలజిస్ట్ డాక్టర్ గవిని ఉమ రూ.20కోట్లు బారీ విరాళాన్ని ఎంసీ బ్లాక్ నిర్మాణానికి అందించనున్నారు.డాక్టర్ ఉమ భర్త డాక్టర్ కానురు రామచంద్రరావు మూడేళ్ళ క్రితం మృతిచెందారు.ఒక మహిళా వైద్యురాలు కర్ణుడి దానగుణాన్ని మరిపించేలా భారీస్థాయిలో విరాళం ఇవ్వడం పట్ల జిల్లావాసులు సంతోషం వ్యక్తంచేశారు.డాక్టర్ ఉమ వైద్య కళాశాల్లో 1965లో మెడిసిన్ పూర్తి చేశారు.ఉన్నత వైద్య విద్య పూర్తిచేసి నాలుగు దశాబ్దాల కిందట అమెరికా వెళిళ అక్కడ ఇమ్యూనాలజిస్టు స్పెషలిస్టుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.గత నెలలో డల్లాస్‌లో జరిగిన గుంటూరు వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం,ఉత్తర అమెరికా (జింకానా) 17వ రీ యూనియన్ సమావేశాల్లో డాక్టర్ ఉమ పాల్గొన్నారు.తాను మెడిసిన్ పూర్తిచేసిన జిజిహెచ్‌కు బారీ విరాళం ఇవ్వాలన్న నిర్ణయాన్ని ఆమె అక్కడి వేదికమీదే ప్రకటించారు.డాక్టర్ ఉమ అందించిన భారీ విరాణం ప్రకటించడంతో జింఖానా ప్రతినిదులు ఎంసీహెచ్ బ్లాక్‌కు ఉమ భర్త డాక్టర్ కానుపు రామచంద్రరావు పేరు పేట్టేందుకు నిర్ణయించారు.జింకానా రీ యూనియన్ సమావేశాల్లో డాక్టర్ ఉమ గవిని రగిల్చిన స్పూర్తితో ఇతర వైద్యులు సైతం పెద్దమొత్తంలో విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.జిజిహెచ్‌లో మాతా శిశు సంరక్షణా కేంద్రం నిర్మానానికి నిధుల కొరత సమస్య తొలగిపోవడంతో ప్రభుత్వ భాగస్వామ్యం లేకుండానే జింఖానా ఆద్వర్యంలో పూర్తి స్థాయిలో ఎంసీహెచ్ నిర్మాణం జరగనుంది.ఈ మేరకు శుక్రవారం జిజిహెచ్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి విడదల రజని చేతుల మీదుగా జిజిహెచ్‌లో ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన జరగనుంది.డాక్టర్ ఉమ జిజిహెచ్‌కు భారీ విరాళం అందించడం పట్ల జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తంచేసి ఆమెకు అభినందనలు తెలిపారు.డాక్టర్ ఉమ భారీ విరాళం ప్రకటించడం సామాజిక మాధ్యమాల్లో వైరలైంది.

# రాజరాజేశ్వరిదేవిగా భక్తులను అనుగ్రహించిన కనకదుర్గమ్మ

### వర్షం కారణంగా తెప్పోత్సవం రద్దు వెల్లడించిన మంత్రి కొట్టు సత్యనారాయణ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో వైభవంగా నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో 10వ రోజు బుధవారం దుర్గమ్మ శ్రీ రాజరాజేశ్వరిమాతగా అభయ ప్రధానం చేసింది. లక్షలాది గొంతుకలతో భక్తులంతా ఒక్కసారి దుర్గమ్మ నామస్మరణ చేస్తూ శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వేగిరమే దర్శనమయ్యేలా జిల్లా కలెక్టర్ అన్ని విభాగాలను సమన్వయం చేసి భక్తుల మన్ననలందుకున్నారు. - తెప్పోత్సవం రద్దు: శరన్నవరాత్రుల్లో 10వ రోజు బుధవారం కృష్ణానదిలో జరగవలసిన శ్రీ గంగా, దుర్గామల్లేశ్వర స్వామివార్ల తెప్పోత్సవం రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మీడియాకు తెలిపారు. ఎడతెగని వానల రద్దు కారణంగా శ్రీ స్వామి అమ్మవార్లను బయటకు తీసుకురాకూడదనే ఆగమ శాస్త్ర నియమాన్ననుసరించి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. - వేదోక్తంగా పూర్ణాహుతి: దసరా ముగింపు సందర్భంగా విజయదశమి రోజున నిర్వహించే పూర్ణాహుతిని వేదపండితులు వేదోక్తంగా నిర్వహించారు. - దుర్గమ్మ పాదసాక్షిగా దసరా సంబరాలు: నగరంలో దసరా సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యంగా ఒన్‌టౌన్ వించిపేట వద్దా పోలమాంబ దేవి ఆలయంలో దసరా సందర్భంగా దుర్గమ్మకు విశేషపూజలతో పాటు మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. సంధ్యాకాలంలో భూత, ప్రేత, పిశాచ, గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, దేవతా మూర్తుల తో కూడిన ప్రభలను నిర్వహించారు. భక్తులు భక్తిగా దుర్గమ్మకు పూజలు నిర్వహించి పండుగను సంతోష సంబరాలతో నిర్వహించుకున్నారు. దుర్గమ్మ సేవలో విఐపిలు: శ్రీ రాజరాజేశ్వరి మాతగా దుర్గమ్మను బుధవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు దర్శించుకున్నారు. అలాగే హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బివివ్ చక్రవర్తి దంపతులు, జస్టిస్ బి జయకుమార్ దంపతులు, జస్టిస్ కృష్ణమోహన్, జస్టిస్ టి మల్లిఖార్జునరావు, జస్టిస్ ఎవి రవీంద్రబాబు, ఎన్ జయసూర్య, జి శ్యాం ప్రసాద్, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్ కాంతారావు దంపతులు, రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ,సినీ నృత్య దర్శకుడు శేఖర్ మాస్టర్ తదితరులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



తెప్పోత్సవం రద్దు చేస్తున్నట్లు మీడియాకు వెల్లడిస్తున్న కలెక్టర్

# పన్ను వసూళ్లు

ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ప్రత్యామ్నయ జీవనోపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.దీని కోసం కార్యచరణ చేపట్టాలన్నారు.రిజిస్ట్రేషన్ ఆదాయాలపై అధికారులు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.రిజిస్ట్రేషన్ ఆదాయాలపై ఉన్నత స్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇందులో ఐఎఎస్ అధికారులు ఎంటీ కృష్ణబాబు,రజత్ బార్గవ.నీరబ్‌కుమార్ ప్రసాద్, గుల్జార్‌లను సభ్యులుగా పెట్టాలన్నారు.రెండు వారాల్లోగా ఈ కమిటీ నివేదికను అందివ్వాలన్నారు.రిజిస్ట్రేషన్ చేయించేకోవాల్సిన సేవలు ఏంటీ.వాటివల్ల ఎలాంటి హక్కులు దాఖలు పడతాయనే అంశంపై ఉపయోగాలను ప్రజలకు వివరించాలన్నారు.ఈ సందర్భంలో రిజిస్ట్రేషన్ చేయించుకునే వారికి సులభతర,పారదర్శక విధానాలు అందుబాటులో ఉండాలన్నారు. నాన్ రిజిస్ట్రేషన్ పరిస్థితులను పూర్తిగా తొలిగించాలన్నారు.ఇందులో ప్రొపెషనల్ ఏజెన్సీల సహకారం తీసుకోవాలన్నారు.ఆస్తుల విలువ మదింపు, మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన దగ్గర పరిస్థితులు ఏలా ఉన్నాయి?తదితరంశాలు హేతుబద్ధత ఉండేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రజలకు సులభతరం చేసేందుకు, అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు ప్రొపెషనల్ ఏజెన్సీల నుంచి సలహాలు సూచనలు స్వీకరించాలన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల్లో సంపూర్ణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నడిచేందుకు తగిన మార్గదర్శకాలను కూడా రూపొందించాలన్నారు.భూములు,ఆస్తులే కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోదగిన సేవల వివరాలను పోస్టర్లు రూపంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలతో ఏరా ్పటు చేయాలన్నారు.దీంతో పాటు గ్రామ వాలంటీర్లు సచివాలయాల సిబ్బంది సంబంధిత సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.ప్రతి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఏసీబీ ఫిర్యాదు నెంబరు అందుబాటులో ఉంచాలన్నారు.గనులు,ఖనిజాల నుంచి గతేడాది సెప్టెంబరు వరకు రూ.1,174 కోట్లు ఆదాయం లభించిందన్నారు.,ఈ ఏడాది రూ.1400కోట్లు ఆదాయం లభించిందన్నారు.గతేడాది పోల్చితే 19శాతం ఆదాయం పెరిగిందన్నారు,ఈ శాఖపై ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 43 శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.మైనింగ్ కోసం ఇప్పటికే అనుమతులు పొందిన వారు, లీజు లైసెన్సులు పొందిన వారు మైనింగ్ ఆపరేషన్ కొనసాగించేలా చూడాలన్నారు.దీని వలన ఆదాయాలు పెరుగుతాయన్నారు. ఆపరేషన్‌లో లేని వాటిపై దృష్టి పెట్టి,లీజుదారులకున్న ఇబ్బందులను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.మైనింగ్ ఆపరేషన్ చేయక పోవడానికి కారణం, ఇబ్బందులు ఏమీటీ? వారికి చేదోడుగా ఎలా నిలవాలి తదితరంశాలపై మార్గదర్శక ప్రణాళికను తీసుకోవాలన్నారు.రవాణా శాఖలో ఆదాయం పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేవలం పన్నులు పెంచడమే ఆదాయం అనుకోకుండా శాఖాపరంగా ఆలోచన చేయాలన్నారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే, వాహనాల కొనుగోలుకు తగిన సానుకూల పరిస్థితులు మన రాష్ట్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఇటువంటి వాటిపై అధికారులు వెంటనే స్పందించి సంబంధిత డీలర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపముఖ్యమంత్రి(ఎక్సైజ్) నారాయణస్వామి, విద్యుత్తు,అటవీ పర్యావరణ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, అటవీ పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ స్పెషల్ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి ఎస్ఎస్ రావత్, ఎక్సైజ్ ప్రత్యేక ప్రధాన కార్మదర్శి రజత్ భార్గవ, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, హోంశాఖ ముఖ్య కార్యదర్శి,ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ పారెస్ట్ వై.మధుసూదన రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమీషనర్ గిరిజా శంకర్ సమావేశంలో పాల్గొన్నారు.

# సాహిత్య నోబెల్

తన జీవిత చరిత్రలో ఎలాంటి సంకోచాలు లేకుండా వివరించి చెప్పారని అకాడమీ కొనియాడింది. ఆమె రాసిన 30 పుస్తకాలు తన జీవితంలోనూ, తన చుట్టూ జరుగుతున్న పరిణామాలను ప్రతిబింబిస్తూ సరళమైన భాషలో గ్రంథస్తం చేశారని నోబెల్ కమిటీ ప్రశంసించింది. తనకు నోబెల్ రావడంపై ఆమె స్పందిస్తూ..తనకిది గొప్ప గౌరవం మాత్రమే కాదు, గొప్ప బాధ్యతను కూడా ఇచ్చిందన్నారు. 1940లో నార్మాండీలోని యెవెటోట్ అనే పట్టణంలో ఓ శ్రామిక కుటుంబంలో అన్నీ ఎర్నాక్స్ జన్మించారు. అక్కడే తల్లిదండ్రులు నడిపే ఓ దుకాణం, కేఫ్‌లో ఆమె వారికి చేదోడుగా పని చేసేవారు. ఆ తర్వాత ఉన్నత విద్యాభ్యాసం కోసం ఎంతో కష్టపడ్డారు. సాహిత్యంలో ప్రొఫెసర్‌గా పని చేసిన ఎర్నాక్స్ మొదట కాల్పనిక నవలలతో రచయిత్రిగా ప్రస్థానాన్ని ప్రారంభించారు.

## రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి విస్తృతంగా నిధులు

### దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణ

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వ విస్తృతంగా నిధులు కేటాయిస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి,ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యన్నారాయణ తెలిపారు.రాష్ట్రంలోని అన్ని ఆలయాలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేసారు. ప్రముఖదేవాలయాన్నింటి ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విజయవాడలో పది రోజుల పాటు జరిగిన శ్రీకనకదుర్గమ్మతల్లి విజయదశమి ఉత్సవాలను భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## వైపీ సుబ్బారెడ్డికి స్వాగతం పలికిన 'బూడి'

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని గురువారం సాయంత్రం విశాఖ సర్క్యూట్‌హౌస్ ఆవరణంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తనయ, కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డికి శాలువ కప్పి అనురాధ స్వాగతం పలికారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం
### మూడు రోజుల పాటు వర్షాలు

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాలపై బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్_నం వల్ల రానున్న మూడు రోజుల పాటు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ఆవర్తనం సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి దక్షిణ కోస్తాంధ్రప్రదేశ్ పరిసరాల్లో ఉండి కొనసాగుతుందని వాతావరణ శాఖ పేరొ ్కంది. దీంతో ఉత్తర కోస్తాంద్రాతో పాటు యానం దక్షిణాం ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు చాలాచోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ యంత్రాంగం తెలిపింది. భారీ వర్షాలు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి, రెండు చోట్ల సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## అమెరికా నుంచి అమరావతి వరకు బాబు మాట్లాడగలరు కానీ ...

### లక్షాధికారి అవుతున్న పేదింట మహిళ - వికేంద్రీకరణతోనే ఏపీ సమగ్రాభివృద్ధి : ఎంపీ విజయసాయి రెడ్డి

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ఏపీ పూర్వ సీఎం నారా చంద్రబాబునాయుడు అమెరికా నుంచి అమరావతి వరకు ఏ విషయంపైనైనా అనర్గళంగా మాట్లాడగలరని, తిరుపతి వెంకటేశ్వర యూనివర్శిటీలో ఎంఎ అర్ధశాస్త్రం చదివినా గానీ తన విస్తృత అనుభవంతో రాజకీయాలపై తనదైన శైలిలో ఆయన విశ్లేషిస్తారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వ్యంగ్యంగా వా ్యఖ్యానించారు. దసరా పండుగ రోజు బుధవారం బెజవాడ కనకదుర్గమ్మ తల్లి దర్శనం చేసుకున్నాక చంద్రబాబు ఇదే పనిచేశారని, ప్రస్తుతం రాజధాని అమరావతిపై పాలకపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ వైఖరిపై ఆయన విరుచుకుపడడంపై ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. మహిషాసురవమర్ధిని దర్శనభాగ్యం పొందిన టిడిపి నేతకు అమరావతి తప్ప మరో విషయం కనపడడం లేదన్నారు. ఒకపక్క సీఎం జగన్ తన 40 నెలలు పాలనతో రోజురోజుకు జనాధరణ పెంపొందించుకుంటుండగా, చంద్రబాబు మా ్రతం అస్తమానం అమరావతి, 2024 అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం అంటూ చాలా తొందరలో ఉన్నట్టు కనపడుతున్నారని ఆయన విమర్శించారు. ఒకప్పుడు దేశ రాజధాని ఢిల్లీలో చక్రం తిప్పాను అని చెప్పుకున్న గ్లోబల్ లీడర్ చంద్రబాబు నేడు పండుగ పూట కూడా ధైర్యంగా తెలంగాణా నేత పెడుతున్న పార్టీపై వా ్యఖ్యానించడానికి భయపడడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. కెసిఆర్ జాతీయ పార్టీ బీఆర్ఎస్ రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ వైఖరి అవలంభిస్తుందోననే అలజడి ఆయనలో కనిపిస్తోందన్నారు. జాతీయ రాజకీయాల్లో తనకు ఎలాంటి పాత్ర వద్దనుకుంటున్న మాజీ సీఎం చంద్రబాబుకు అమరావతే స్వర్గసీమ, అందుకే ఎప్పుడూ దాని గురించే ఆయన ఆరాటం, పోరాటం, దేశం ఏమైతే నాకేమిటనే కొత్త ధోరణిలో ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. మహిళా సాధికారతకు సీఎం జగన్ పెద్ద పీట వేశారని, రాష్ట్రంలో లక్షమంది మహిళలకు సొంతింటి కలను నెరవేర్చే మహత్తర యజ్ఞానికి మిగతా11లో





## అతి వైభవంగా ప్రారంభించబడిన విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయం

- ఘనంగా ప్రారంభించిన టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి





11లో

## కుండపోత వర్షంతో నీటమునిగిన పంట పొలాలు

### పట్టణ ప్రాంతాల్లో చిత్తడిగా మారిన రోడ్లు-లోతట్టు ప్రాంతాల్లో మోకాళ్ళు లోతు నీరు ఏరులై ప్రవహిస్తున్న మురికినీరు - స్తంభించిన ట్రాఫిక్

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. శుక్రవారం తెల్లవారు జాము నుంచి కురుస్తున్న వర్షాలతో గ్రామీణ ప్రాంతాల్లోని పంట పొలాలు నీటమునిగాయి. పట్టణ ప్రాంతాల్లోని రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా మారిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో వాగులు పొంగిపోర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో రోడ్డుకు అడ్డంగా వృక్షాలు పడిపోయాయి. ఈ కారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం కూడా ఏర్పడింది. సబ్బవరం ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సబ్బవరం-పెందుర్తికి మధ్య రోడ్డుపైన వృక్షం పడడడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఈ ట్రాఫిక్ అంతరాయం కారణంగా కె.కోటపాడు నుంచి నగరంలోకి వెళ్లేందుకు కూడా గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చినట్టు తెలుస్తోంది. మహా విశాఖ నగరంలోనూ కూడా కురిసిన మిగతా11లో




## అవకాశాలను మనమే అందిపుచ్చుకోవాలి

### -సృజనాత్మక ఆలోచనలకు వేదికగా విశాఖ నగరం నిలవాలి : రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్

అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఈ సృష్టిలో ప్రతీ వ్యక్తికి ఏదో ఒక శక్తి, కళ ఉంటుంది అవి ఎప్పుడో ఒకప్పుడు బహిర్గతమవుతాయి. అవకాశాల కోసం ఎదురు చూస్తూ కూర్చోక ప్రపంచంలోని అవకాశాలు మనమే అందిపుచ్చుకోవాని రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. గురువారం సాయంత్రం బీచ్‌రోడ్డు లోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో గూగుల్ భాగస్వామ్యంలో






ఇన్ఫినిటిమ్ మీడియా నిర్వహిస్తున్న షీ క్రియేట్స్ కార ్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఎందరో యువత కొత్తగా ఆలోచన చేస్తూ సొంతంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకున్నారన్నారు. సృజనాత్మక ఆలోచనలకు వేదికగా విశాఖ నగరం నిలపాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విశాఖ నుంచి 3వందల మంది యూట్యూబ్ చానల్స్ మహిళలు యువతులచే ప్రారంభించడం మంచి పరిణామమన్నారు ఇన్ఫినిటమ్ సంస్థ విశాఖ నుంచి తమ కార్యకలాపాలను ప్రారంభించడం ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్ర మిగతా11లో

## ప్రజలకు నాణ్యమైన వస్తువులు విక్రయించాలి



అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

పెంట్రోల్ బంకుల, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి నాగేశ్వరరావు 11లో

## జోరువానలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

### కార్యక్రమంలో వై.వి.సుబ్బారెడ్డి, ఎంపీ ఎంవివి సత్యనారాయణ - నేతృత్వం వహించిన రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు- అధిక సంఖ్యలో ప్రజలు ఘన స్వాగతం







11లో

## పేదలంటే మహానేత డా.వైఎస్ఆర్‌కి అమితమైన ప్రేమ, అనురాగం

### -ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



దేవరాపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

గిరజన ప్రాంతాలు, పల్లెలు, గిరిజన పుత్రులన్నా మహానేత డాక ్టర్ వైఎస్ఆర్‌కి అమితమైన ప్రేమ, అప్యాయత అనురాగం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. దివంగత మహానేత ఆశయాలు చెక్కు చెదరకుండా అంతకు మించి అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ నిరంతరం డాక ్టర్ వైఎస్ఆర్ ఆశీర్వాదాలు పొందుతూ సపరిపాలన, సమగ్ర అభివృద్ధి చేస్తున్న మన నవ యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని వారి నాయకత్వంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేస్తున్నప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని అన్నారు. ప్రజలనుంచి మా జగన్‌అన్న ప్రభుత్వం మా ఇంటికి వచ్చింది మా కష్టసుఖాలు తెలుసుకుంటుంది. మాకు న్యాయం జరుగుతుంది. అనే దృడ సంకల్పంతో మేము చాలా సంతోషంగా ఆనందంగా ఉన్నామని చిరునవ్వుతో స్వాగతం పలికిన ప్రజలు అని బూడి ముత్యాలనాయుడు అన్నారు. దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయితీలో శివారు గ్రామాలు బల్లిపురం, వీరభద్రునిపేట, సమ్మెద గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు దేవరాపల్లి విచ్చేసి ముందుగా శ్రీ అభయ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో గడప గడపకు మన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పేద ప్రజల గుండెచప్పుడు ద్వారా వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ నాయకత్వంలో వారి ప్రభుత్వంలో ఈ గ్రామానికి ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి మిగతా11లో



## ఎంవివి బిల్డర్స్ నుంచి మరో కొత్త వెంచర్ ప్రారంభం

### - ఎంపీపీ, జీవీ ది గ్రాండ్ పేరిట బహుళ అంతస్తులు గృహ నిర్మాణాలు- ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు - ఘనంగా భూమిపూజ నిర్వహణ





అల్లిపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఎంవివి సిటీ నుంచి మరో కొత్త వెంచర్ ప్రారంభమైంది. ఎంవివి, జీవీ ది గ్రాండ్ పేరిట బహుళ అంతస్తుల గృహనిర్మాణాల కార్యక్రమానికి భూమి పూజలు నిర్వహించారు. విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ప్రముఖ ఆడిటర్ జీవీ (గన్నమని వెంకటేశ్వరరావు)లు ముఖ్య అతిధులుగా పాల్గొని విశేషంగా భూమి పూజలు చేశారు. మధురవాడలోని సాయిప్రియ లేఅవుట్‌లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి నగరానికి చెందిన అతిరధ మహారథులు పాల్గొని ఎంపీ ఎంవివి సత్యనారాయణకు, జీవీలకు అందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మిగతా11లో





# ఘనంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు




నక్కపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం ఉపమాకగ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయవ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీకల్కివేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఉదయం మహాపూర్ణాహుతి కార్యక్రమంతో పూర్తయ్యాయి. గతనెల 26వతేదీ సాయంత్రం అంకురార్పణతో ప్రారంభమైన ఈఉత్సవాలలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారికి ఉదయంసాయంత్రం వివిధ వాహనాలలో ఆలయప్రధానఅర్చకులు గొట్టు ముక్కల వరప్రసాదాచార్యులుఅర్చకులు సంకర్షణపల్లి రాజగోపాలకృష్ణమాచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యు లుభాగవతం గోపాలాచార్యులు ఆధ్వర్యంలో తిరువీదిసేవలు ఉత్సవాలు నిర్వహించారు. అలాగే27వతేదీ ఉదయంనుండి బుధవారం ఉదయం వరకూ శ్రీసుదర్శణ పెరుమాళ్ గ్రామతిరువీదిఏవలతో గ్రామబలిహారణ కార్య క్రమాన్ని ఉదయం సాయంత్రం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలుముగింపుకార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ఆలయంలో నిత్యకార్యక్రమాలు పూర్తిచేసిశ్రీసుదర్శన పెరుమాళ్‌వారికి పల్లకీలో ఊరేగింపు నిర్వహిస్తూ గ్రామంలో గల అష్టదిక్పాలకులకుగ్రామవిసర్జనలు నిర్వహించారు. అనంతరం ఆస్థాన మండపంలో గల తాత్కాలిక యాగశాలనుతొలగించి హోమగుండం వద్ద శ్రీస్వామివారి ఉత్సవమూర్తులను వేంచేపుచేసి మహ పూర్ణాహుతికార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వినోదోత్సవాలలో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామి వారుఏడుముసుగులు ధరించి భక్తులకు కనపడకుండా పల్లకీలో వెళుతూ గతరాత్రి మృగవేటఉత్సవంలో తాను పోగొట్టుకున్న ఉంగరాన్ని వెతికి తెచ్చుకొను వినోదోత్సవ కార్యక్రమానిగ్రామంలో గల మంత్రరత్నం వారి కుటుంబీకులచే ఆలయఅర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ఉభ యదేవేరుల ఆలయంలో ప్రవేశానికి ఒప్పుకొనక పోవడంతోస్వామివారు తనయొక్క వృత్తాంతమును చెప్పే సన్నివేశంలో భాగంగా లక్ష్మీసంవాదంకార్యక్రమాన్ని భక్తులు నందూరివెంకటరాజగోపాల ఆచార్యులు యువిఎస్‌రం గనాధ స్వామిగోర్స అప్పలాచారి తదితరులు నిర్వహించారు. తర్వాత ఆస్థాన మండపంలో ఉ త్సవమూర్తులను వేంచేపుచేసి విశ్వక్షేనపూజ పుణ్యాహవాచనము చూర్ణోత్సవము అద్దపుసేవ కంకణ విసర్జనకార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించారు. తర్వాత సుదర్శన పెరుమాళ్ వారికి స్వామివారిబందురసరస్సులో నిర్వహించవలసిన చక్రవారి స్నాన ఘట్టాన్ని పుష్కరిణిలో నీరుకలుషితమైన కారణంగా ఆలయంలో నిర్వహించారు. తరువాత నీరాజన మంత్రపుష్పములుతీర్థగోష్టి ప్రసాదవినియోగంలో నిర్వహించారు. అనంతరం శరన్నవరాత్రిలో విజయదశమిమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పుష్కరిణి వద్దగల లంకవారి మండపం వద్ద జరగవలసిశమీపూజ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన గ్రామతి రు వీది సేవను రద్దుచేస్తూ శమీపూజ కార్యక్రమాన్ని ఆలయంలో నిర్వహించారు. అనంతరం సాయంకాలం ఆరాధనలుపూర్తిచేసి స్వామివారి మ్రహ్మోత్సవ ముగింపునకు సంభందించి నిర్వహించే ధ్వజఅవరో హణకార్యక్రమం నిర్వహించారు. తర్వాత గోదాదేవి అమ్మవారి సన్నిదిలో లక్ష్మీసహస్రనామకుంకుమార్చన జరిగింది. అనంతరం ద్వాదశ తీర్వారాధన కార్యక్రమం ఆలయఅర్చకులు నిర్వహించారు. తరువాత నిత్యసే వాకాలములు విశేషప్రసాద నివేదనలు తీర్థగోష్టిప్రసాదవినియోగాలు నిర్వహించారు. ఈరోజునుండి స్వామివారి ఆలయంలో ప్రతిరోజూ రాత్రినిర్వహించే పవళింపు సేవాకా ర్యక్రమాలు తిరిగి ప్రారంభం అవుతుందని అర్చకులు వరప్రసాదాచార్యులు చెప్పారు. దీనితో స్వామివారి ఆలయంలో పదిరోజులపాటు నిర్వహించిన వార్షికబ్రహ్మోత ్సవ కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఘనంగాపూర్తయ్యాయని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

# భక్తులను ఆకట్టుకున్న వినోదోత్సవ సేవ

నక్కపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

స్వామివారి ఉంగరం దొంగిలించడమే కాకుండా ప్రక్కదారుల నుండి లోపలకు తొంగిచూస్తున్నారంటూ మున గపాక మండలం పాటిమీద గ్రామానికి చెందిన తండ్రీకొడుకులుఆడారి జగన్నాధరావు, నాయుడులను ఆలయ ప్రధానఅర్చకులు నిర్బందించడంతో భక్తులుఒక్కసారిగా విస్తుపోయారు. మేము స్వామివారి దర్శనానికి ఇప్పుడే వచ్చామనిప్రతిసంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాలలో స్వామివారి దర్శనం చేసుకోవడానికి వస్తామంటూ వారుచెప్పిన మాటలను అర్చకులు పట్టించుకోకుండా గతరాత్రి మృగవేటఉత్సవ సంధర్భంగా స్వామివారి ఉం గరం పోయిందని దానిని తీసుకుని రావడానికిస్వామి పల్లకీలో సిగ్గుపడుతూ ఏడుముసుగులు వేసుకుని ఎవ్వరికీ కనపడకుండా పల్లకీలో వెళుతుంటే మీరు దొ ంగచాటుగా ఆలయంలోనికి వచ్చారంటూ గ్రామతిరువీదిమధ్యలో గల దివాణం ఇంటివద్దకు వారిద్దరినీ బందించి తీసుకువెళ్ళడంతో వారుఒక్కసారిగా భయపడి మమ్మల్ని ఎవర నుకుంటున్నారూ మేము దొంగల్లా కనపడుతున్నామామీసంగతి ఇప్పుడే చెపుతామంటూ వారు ఎవరికో ఫోన్ చేయబోగా అర్చకులు వరప్రసాదాచార్యులువారిని హెచ్చరించడంతో భయాందోళనలకు లోనయ్యారు. తరువాత మరింతసేపు స్వామివారిఉంగరం తమకు అప్పచెప్పాలంటూ అర్చకులు నిలదీయడంతో నాకు ఆరోగ్యం సరిగా లేదనితనకొడుకు డిగ్రీ రెండవసంవత్సరం చదువుతున్నాడని నేను వ్యవసాయం చేసుకునిజీ విస్తున్నానంటూ ఆయన ఆందోళన చెందడంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. తరువాత ఇదంతా స్వామివారి వినోదోత్సవంలో భాగంగా జరిగిన సంఘటనగా అర్చకులుఅక్కడ ఉన్న సిబ్బంది వారికి తెలియచేసి వారించ డంతో అందరూ ఆనందపరవశులయ్యారు. తరువాత స్వామివారికి ఉంగరం వస్త్రాలలోనే ఉన్నట్లు అర్చకులు గుర్తించడంతో కధసుఖాంతం అయ్యింది. తరువాత స్వామివారి ముసుగులు తొలగించి నీరాజనమంత్ర పుష్పాలుసమర్పించి భక్తులు అందరికీ తీర్థంశఠారి ఇచ్చిన తరువాత స్వామివారిని ఆలయంలోనికితిరిగి తీసుకుని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నందూరి రాజగోపాలాచార్యులు టిటిడివిజిలెన్సు సెక్యూరిటీ శేషాచలం, నక్కపల్లికి చెందిన నున్న సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాదేవి ఆలయంలో అద్దపుసేవ

నక్కపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

శ్రీదేవీనవరాత్రి ఉత్సవాలు ముగింపుకార్యక్రమంలో భాగంగా గురువారం కాగితగ్రామంలో వేంచేసిఉన్న దుర్గాదేవి ఆలయంలో అద్దపుసేవ ఘనంగా జరిగింది. అమ్మవారికి పూర్ణకుంభం గుమ్మిడికాయతోఆలయఅర్చకులు దిష్టితీసారు. అనంతరం అమ్మవారికి ఎదురుగా అద్దంనుంచి అద్దంలో అమ్మవారినిదర్శించుకునేవిధంగా ఆలయకమిటీసభ్యులు అద్దం ఏర్పాటుచేయడంతో భక్తులంతా అమ్మవారినిదర్శించుకున్నారు.

# చినదొడ్డిగల్లులో వైభవంగా దుర్గమ్మ అంబలంపూజ

నక్కపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామంలో దుర్గాలమ్మ అమ్మవారి అంబలంపూజ కన్నులపండుగగాజరిగింది. డప్పులతో ప్రత్యేకంగా నిర్వహించనటువంటి అంబలం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. ఉపమాక గ్రామానికి చెందిన సీనియర్ గురుభవానీ దవరసింగి రాంబాబు శాస్త్రోక్తంగా అమ్మవారి పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి, పరమేశ్వరుడు, దుర్గామాత, అష్టోత్తరశతనామావళి చేసారు. గురుభవానీ చెప్పిన శరణుఘోష భక్తులను తన్మయ త్వానికిగురిచేసింది. ఈసందర్భంగా దుర్గామాతదీక్షలు ఆధ్యాత్మికభావాలు వల్ల కలిగే ప్రయోజనాల గురించి రాంబాబు వివరించారు. భక్తిమార్గంలో మాధకద్రవ్యాల జోలికి వెళ్ళకూడదని సూచించారు. భవానీ అయ్యప్ప శివదీక్షాపరులు భిక్ష చేసిన తరువాత విస్తర్లను గంగలో కలపకూడదని దానివల్ల నీటికాలుష్యం పెరుగుతుందని నీరు పాడైపోతుందని చెప్పారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలోఅనవసరం సహకారం అందిస్తున్న జడ్డీగ్రామానికి చెందిన పాలూరిశ్రీనివాసరావును గురుభవానీ రాంబాబు సత్కరించారు. చినదొడ్డిగల్లుగ్రామం భవానీదీక్షాపరులు తరఫున గురుభవానీ రాంబాబును దుశ్శాలువాతో సత్కరించారు. రాంబాబు గురుభవానీ వలువపురికి రుద్రాక్షలు పంపిణీచేసారు.

# బోయపాడు ఉపమాకలో గురుభవానీకి సన్మానం

నక్కపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం బోయపాడు ఉపమాక గ్రామాలలో గురువారం గురుభవానీ దవ రసింగిరాంబాబును ఘనంగా సత్కరించారు. భవానీ దీక్షలను వృద్ధిచేయడంలోనే హిందూధర్మప్రచారంలో రాంబాబుగురుభవానీ కీలకపాత్ర పోషిస్తున్నారంటూ ఉపమాకలో ఉపసర్పంచ్ ప్రగడవీరబాబు, శివాలయ చైర్మన్ వెలుకూరి వెంకటేశ్వరరావు, పీఆర్టీయు సంఘం ప్రతినిధి డివీఎస్‌రావు, సరోహరిబాబు, గోర్ల శ్రీను, మొల్లినాని, పొన్నాశ్రీను, దుశ్శాలువాతో సత్కరించారు. మండలం బోయపాడు గ్రామంలో కూడా భవానీ దీక్షాపరులు రాంబాబును దుశ్శాలువాతో సత్కరించారు. 20ఏళ్ళకిందట తమ గ్రామంలో తొలిసారిగా ఉపమాక గురుభవానీ రాంబాబు దుర్గామాతదీక్ష పెట్టారని ఇప్పుడు తాము ఆలయం నిర్మించుకోగలిగామని బోయపాడు గురుభవానీలు అప్పలరాజు, నరేష్ అన్నారు.

## స్వాతంత్రసమరయోదుని సతీమణి కృష్ణవేణి కన్నుమూత

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త



స్వాతంత్రసమరయోదుడు పాయకరావుపేట నియోజకవర్గం తొలిప్రజాప్రతినిది దివంగత గెడ్డంసన్యాశిరావు సతీమణి గెడ్డంకృష్ణవేణి (96)గురువారం కన్నుమూసారు. ఆమె అంత్య క్రియలు నామవరంగ్రామంలో గాంధీనగర్ వద్ద నిర్వహించారు. ఈపదవి ఉంటూ 9వతేదిన నరేంద్రమోదీ పిలుపుమేరకు యువసంఘర్షణ యాత్ర ఉత్తరాంధ్రా పర్యటనలో భాగంగా స్థానిక గౌతమ్ జంక్షన్ వద్దనుండి ర్యాలీగా తరలివెళ్ళిన బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యులు తోటనగేష్ స్వాతంత్రసమరయోదులు గెడ్డంసన్యాశిరావు సతీమణి కృష్ణవేణికి ఆప్తోవాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో సన్మానం కూడా చేయడం జరిగింది. పాయకరావుపేటకుచెందిన స్వాతంత్ర సమరయోదుడు గెడ్డంసన్యాశిరావు దేశకోసం చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయి. గెడ్డంసన్యాశిరావు సతీమణి గెడ్డంకృష్ణవేణి తోటనగేష్‌కు వరుసకు అమ్మమ్మ అలాగే జనసేనసీనియర్ నాయకులు గెడ్డంబుజ్జికి నానమ్మ కావడంతో తోటనగేష్‌తో పాటుగా గుంటుపల్లి మాజీసర్పంచ్ అమ్మతాంత, గెడ్డంకన్నబాబు తదితరులు కృష్ణవేణి అంత్యక్రియలకు హాజరయ్యారు.

# ప్రజాసమస్యలపై అధికారుల నిర్లక్ష్యం

**గ్రామసభలకు అధికారులు డుమ్మా -గ్రామస్తులు లేని గ్రామసభ ఎందుకంటూ**

**ఒకవ్యక్తి సూటిప్రశ్న**

పాయకరావుపేట అక్టోబర్ 6 ప్రభాతవార్త




గ్రామస్తులు సవాలక్ష సమస్యలతో సతమత మవుతు న్నారు. పంచాయితీఅధికారులు పెట్టే గ్రామసభలకు గ్రామస్తులు చాలాసార్లు హాజరై అధికారులను నిలదీసినప్పటికీ ఏఒక్కసమస్య మాటలకే పరిమితం అవుతుంది తప్ప చేతలకు పరిష్కారంకావడంలేదు. దీంతో గురువారం పాయకరావుపేట పంచాయితీలో ఉపసర్పంచ్ జగతాభవానీఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలకు ఒకరిద్దరు తప్ప గ్రామస్తులు ఎవరూ హాజరుకాలేదు. గతంలో ప్రజాసమస్యలపై ప్రశ్నించిన గ్రామస్తులకు సమస్యలు పరిష్కరిస్తామనిఅధికారులు చెప్పిన కల్లబొల్లి కబుర్లకారణంగానే ప్రజలెవ్వరూ గ్రామసభకు వచ్చేందుకు ఆసక్తి చూపించడంలేదని ప్రజలు బహిరంగంగానే అంటున్నారు. కాగా కొంతమంది ప్రజాప్రతినిదులు ధనిశెట్టితిరుమలేశ్వరరావు, జగతాశ్రీను, ధనిశెట్టిబాబి తదితరులు కొన్నిసమస్యలను ఈసభకు హాజరైన పంచాయితీ ఇవో చంద్రశేఖర్, ఇఒపిఆర్ఆర్‌డిచంద్రశేఖర్ వీరిముందు లేవనెత్తారు. పాయకరావుపేటలో పందులు విపరీతంగా పెరిగిపోయాయనిదీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా తాండవాబ్రిడ్జి మీద చేపలవ్యాపారులు విచ్చలవిడిగా చేపలు అమ్మడం వలన ట్రాఫిక్‌సమస్య తలెత్తుతుందని పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని అలాగే మెయిన్‌రోడ్డు పూర్తిగా గతుకులమయంకావడంతో ప్రజలు గోతుల్లోపడి చేతులు కాళ్ళు విరగొట్టుకోవడమే కాకుండా ప్రాణాలుకూడాకోల్పోతున్నారని గతగ్రామసభలో ప్రశ్నించారని నేటికీ పరిష్కారం కాలేదని మాజీఎంపీటీసిసభ్యులు ధనిశెట్టిబుజ్జి ప ంచాయితీ అధికారులను నిలదీసారు. మరోప్రజాప్రతినిది జగతాశ్రీనివాస్‌మాట్లాడుతూ ఇళ్ళపట్టాలు పంపిణీలో పూర్తిగా అవినీతి జరిగిందని ఇంటిస్థలాలు ఉన్నవారికేమళ్ళీ ఇళ్ళపట్టాలు ఇచ్చారని తక్షణమే అనర్హులకు రద్దుచేసి అర్హులకు ఇవ్వాలని తహసిల్దార్‌నుకోరారు. అయితే తహసిల్దార్ గ్రామసభకు రాకపోవడంతో ఆయన అడిగిన ప్రశ్నకు సమాధానంచెప్పేనాదుడు కరువయ్యారు. అక్కడ ఉన్న పంచాయతీ అధికారులు తెల్లముఖం వేసారు. కాగా వార్డుసభ్యుడు ధనిశెట్టిబాబి మాట్లాడుతూ కొంతమంది ఇళ్ళపట్టాలు పొందిన లబ్ధిదారులుప్రభుత్వం ఇచ్చిన సొమ్ముతో ఇల్లుకట్టుకుంటే మీరు కట్టుకున్న ఇల్లు మీస్థలంలో కట్టుకోలేదనివేరొకరి స్థలంలో కట్టుకున్నారంటూ ఇబ్బంది పెడుతున్నారని హౌసింగ్ అధికారులు ఇల్లుమొదలుపెట్టినప్పుడు ఏంచేస్తున్నారని ఇంటినిర్మాణం పూర్తయిన తరువాత లబ్ధిదారులనిఇబ్బంది పెట్టడం సరైన పద్ధతికాదని ప్రశ్నించారు. అయితే ఈప్రశ్నలకు సమాధానంచెప్పేందుకు హౌసింగ్ ఏఈ గ్రామసభకు రాలేదు. తమసమస్యలు పరిష్కరించేఅధికారులు గ్రామసభకు రాకపోతే ఇంకెందుకు గ్రామసభఅని గ్రామసభను నిర్వహించినపంచాయితీ అధికారులను నిలదీసారు. అదేవిధంగా ఎల్‌టి కోలనీకి చెందిన మారుతికనకమాణిక్యశేఖర్ మాట్లాడుతూ ఎల్‌టికాలనీలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు టిడిపి ఎమ్మెల్యే,వైసీపిఅధికారంలోనికి వచ్చిన వైసీపి ఎమ్మెల్యే రెండుసార్లు కాలువకు శంఖుస్థాపన చేసారనికాలువ త్రవ్వేసి వదిలేసారు తప్ప దాని నిర్మాణపనులు పూర్తిచేయలేదని పంచాయితీ అధికారులను ప్రశ్నించారు. ప్రజలు హాజరుకానప్పుడు గ్రామసభ ఎందుకని పంచాయితీ అధికారుపై ఆగ్రహం వ్యక్తంచేసారు. కాగా పంచాయితీ ఈవో చంద్రశేఖర్ మాట్లాడుతూ పాయకరావుపేట మెయిన్‌రోడ్డు మరమ్మత్తులు చేపట్టేందుకు అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని త్వరలోనే మరమ్మత్తులు మొదలుపెడతామని చెప్పారు. ఈ గ్రామసభలో గ్రామసచివాలయ సిబ్బంది, అంగన్వాడీ ఉద్యోగులు3వవార్డుసభ్యులు పెంకేగోవిందు తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో ఆకట్టుకున్న బాడీ బిల్డింగ్ షో




పాడేరు,అక్టోబర్ 6,ప్రభాతవార్త

పాడేరు ఆర్టీసి కాంప్లెక్సు వద్ద ఉన్న శ్రీ దుర్గాదేవి ఆలయం మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంప్లెక్సు మెయిన్ రోడ్డులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,పాడేరు బాడీ కేర్ జిమ్ కోచ్ కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో బాడీబిల్డింగ్ షో మరియు పోటీలను నిర్వహించారు.ఈ షోలో సౌత్ ఇండియా గోల్డ్‌మెడలిస్ట్ అజయ్‌యాదవ్ 70 కేజీల విభాగంలోను,అలాగే వినోద్ రాష్ట్ర స్థాయి 65 కేజీలు విభాగంలోనూ,రాజు 55 కేజీలు విభాగంలోనూ,సతీష్ 60 రేజీల విభాగంలోనూ పతకాలు సాధించిన వీరంతా బాడీబిల్డింగ్ షో ప్రదర్శన నిర్వహించారు.ఈ బాడీబిల్డింగ్ షో ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి.షోను తిలకించడానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

# ఘనంగా దసరా విజయదశమి మహోత్సవాలు

**భారీ ఊరేగింపుగా శ్రీ దుర్గాదేవి విగ్రహం అనుపు**

పాడేరు,అక్టోబర్ 6,ప్రభాతవార్త:



దసరా మహోత్సవాలు సందర్భంగా పాడేరు మెయిన్ రోడ్డు,ఆర్టీసి కాంప్లెక్సు వద్ద నిర్వహిం చిన దేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిసాయి.మెయిన్ రోడ్డు నవరాత్రి మహోత్సవాలు గురువారం గురువారంతో ముగియడంతో మెయిన్ రోడ్డులో ప్రతిష్టించిన శ్రీ దుర్గదేవి విగ్రహానికి ఉత్సవ ఉమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని అనుపు చేయడానికి ప్రత్యేక వాహనంలో ఊరేగింపును పాడేరు పట్టణంలో నిర్వహించారు.అంతకు ముందు అమ్మవారికి భక్తులు ఇచ్చిన చీరలను ఉత్సవ నిర్వాహకులు వేలంపాట నిర్వహించగా అమ్మవారి చీరలను పాడేందేకు మహిళలు ఎగబడ్డారు.శ్రీ దుర్గాదేవి ఉత్సవాన్ని అనుపు చేయడానికి భారీ ఊరేగింపు నిర్వహిస్తూ మందుగుండు సామాగ్రి కాల్చుతూ దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేసారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వెయ్యాకుల సత్యనారయణ,ప్రధానకార్యదర్శి యాదగిరి శ్రీనివాస్,ఉపసర్పంచ్ ,కోశాధికారి బూరెడ్డి రామునాయుడు,ఉమిటీ ఉపాధ్యక్షులు గంగపూజారి శివకుమార్,సహయకార్యదర్శి కూడి రామ్‌నాయుడు,బొజ్జనాగు,పచ్చరవీంద్ర,పచ్చ బుజ్జి,అబ్బాస్ కమిటీ నిర్వాహకులు,అధిక సంఖ్యలో భక్తులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# జోరువానలో గడప గడపకు మన ప్రభుత్వం

**పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి:-ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గిరి గ్రామాల్లో విస్తృత పర్యటనలు**



పాడేరు, అక్టోబర్ 6,ప్రభాతవార్త

గురువారం వేకువ జామునే పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి జోరుగా వర్షం పడుతున్నా వర్షాన్ని లెక్కచేయ కుండా వైసిపి ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పాడేరు నియోజకవర్గ ప్రజల సమస్యలను అడిగితెలుసుకుంటూ వాటిని అక్కడిక్కడే పరిష్కారం చేసే దిశగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పర్యటిస్తూ గిరిజనులతో గడపగడపకు వెళ్లి వారితో మమేకం అవుతూ ముందుకు సాగుతున్నారు. గడప గడపకు కార్యక్రమానికి గ్రామాలకు వెళుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి



అడుగడుగునా గిరిజన మహిళలు హారతులు పడుతూ గ్రామాల్లో ఘన స్వాగతం పలుకుతున్నారు. గురువారం పాడేరు మండలం లగిశపల్లి సచివాలయం,వంజంగి పంచాయితీ దొడ్డిపల్లి, బొర్రమామిడి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యా క్రమంలో పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గిరిజనులు నిరాజనం పలికారు.ప్రతీ గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా?లేదా అభివృద్ధి ఎలా ఉందని గ్రామస్తులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకువెళ్లి ఖచ్చితంగా నెరవేర్చుతానని ఎమ్మెల్యే గిరిజనులకు హామీ ఇచ్చారు.రానున్న 2024 ఎన్నికల్లో మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసిజగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొంజుబాబు, జిల్లా వ్యవసాయ సలహ మండలి అధ్యక్షులు సరస్వతి,ఎంపిటిసి లకే రామకృష్ణ పాత్రుడు,వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ,మండల అధ్యక్షులు సీదరి రాంబాబు,వార్డు మెంబర్ రాజారావు,మాజీ సర్పంచ్ మినుములు కన్నా పాత్రుడు,కోడా సుశీల,సిం హాచలం,అధికారులు,అనధికారులు,వైసిపి శ్రేణులు,ఆయా గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

# మద్యం సీసాల పట్టివేత

ఎస్.రాయవరం,అక్టోబర్6,ప్రభాతవార్త



మండలంలోని తీరప్రాంత గ్రామమైన బంగార మ్మపాలెంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న షాపుపై పోలీసులు దాడి చేశారు. ఎస్.ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో గరికిన నాగరాజు ఇంటివద్ద ఉన్న షాపును తనిఖీ చేయగా, 17 మద్యం బాటిళ్లను స్వాధీన పరచుకున్నారు. వ్యక్తి నాగరాజుపై కేసునమోదు చేశారు.



# మోకాళ్లపై నిరసన

**- 310వ రోజుకు చేరిన మత్స్యకారుల దీక్షలు**

నక్కపల్లి,అక్టోబర్6,ప్రభాతవార్త

సముద్రంలోకి వ్యర్థ జలాలను విడిచిపెట్టేందుకు నూతనంగా హెటిరో నెలకొల్పే పైపులైన్లకు వ్యతిరేకంగా జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన మత్స్యకారుల శాంతియుత ధర్నా గురువారం నాటికి 310వ రోజుకు చేరింది. ఈమేరకు మోకాళ్లపై ఉండి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించని తీరుపై నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా నాయకులు ఎం. అప్పలరాజు, వాసుపల్లి నూకరాజు, గోసల స్వామి, పిక్కి స్వామి తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా దుర్గమ్మ పూజలు

**దర్శించుకున్న పలువురు భక్తులు**




నక్కపల్లి,అక్టోబర్6,ప్రభాతవార్త

దుర్గానవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బలిరెడ్డి హాకీ క్లబ్ ఆధ్వర్యంలో నక్కపల్లి హాకీ క్రీడాప్రాంగణంలో దుర్గాదేవి పూజాకార్యక్రమాన్ని హాకీ క్రీడాకారులు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. హాకీక్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బలిరెడ్డి సూరిబాబు, కొల్నాటి తాతాజీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో తల్లిదండ్రులు, క్రీడాకారులు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు ఎస్.ఐ జి.శిరీషా, రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉపసర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, కొల్నాటి నానాజీ, దుర్గాప్రసాద్, కోచ్ రాంబాబు, రామచంద్రరావు, ముద్దాశ్రీను, దేశెట్టి పద్మలు పాల్గొన్నారు. నక్కపల్లి హాకీక్లబ్‌కు ఉమ్మడి జిల్లాల్లో మంచి పేరుందని, సంతోషంగా ఉందని , క్రీడాకారులు ఇంకా రాణించాలని శిరీషా అన్నారు. ఇదిలా ఉండగా, మండలంలోని ప్రజలు భక్తి శ్రద్దలతో దసరా పండుగను జరుపుకున్నారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

# ఎస్.ఐను కలిసిన ప్రజాప్రతినిధులు

నక్కపల్లి,అక్టోబర్6,ప్రభాతవార్త



నక్కపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి. శిరీషాను మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. నక్క పల్లి ఎస్.ఐగా శిరీషా ఇటీవల బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసినదే. ఈమేరకు ఆమెను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉపమాక దేవస్థానం మాజీ ఛైర్మన్లు ఆకేటి గోవింద రావు(ఎంపిటిసి) , సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు), మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, నక్కపల్లి పంచాయితీ వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజులతో పాటు పలువురు ఉన్నారు.



**మండలంలోని వేంపాడు ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన దుర్గాదేవి అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, పూజలు నిర్వహించిన మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి బాబ్జీరాజు, చంద్రావతి, అయినంపూడి లత తదితరులు ఉన్న దృశ్యం. ( నక్కపల్లి ప్రభాతవార్త )**

# సముద్రంలో అలలకు ధ్వంసమైన బోట్లు, వలలు




నక్కపల్లి,అక్టోబర్6,ప్రభాతవార్త

సముద్రంలో అలల తాకిడికి బోటు, వలలు ధ్వంసమైన సంఘటన మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో గురువారం తెల్లవారుఝామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొవిరి దేవుడు, కొవిరి జగ్గ సముద్రంలోకి వేటకు వెళ్ళివచ్చి లంగరు వేసి ఉంచారు. ఒక్కసారిగా అలలు పెరగడంతో ఆ అలల తాకిడికి బోటు పూర్తిగా పాడై, అందులో ఉన్న వలలు ధ్వంసమయ్యాయి. పెద్దఎత్తున నష్టం చోటుచేసుకుంది. ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

# వేంపాడులో భారీగా అన్నసమారాధన



నక్కపల్లి,అక్టోబర్6,ప్రభాతవార్త:

దుర్గాదేవి నవరాత్రిఉత్సవాల్లో భాగంగా ముగింపురోజైన గురువారం మండలంలోని వేంపాడు ఆటోస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అన్నసమారాధనను భారీఎత్తున భక్తులు హాజరై ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ముగింపు పూజా కార్యక్రమాల్లో పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చినప్పలరాజు(బాబ్జీ రాజు), వైకాపా జిల్లా నాయకులు అయినంపూడి సురేష్‌రాజు, టీడీపీ నాయకులు కల్లేపల్లి వెంకటపతిరాజు, ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.

# న్యాఫ్ నియోజకవర్గ కన్వీనర్‌గా పిక్కి





నక్కపల్లి,అక్టోబర్6,ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గపు జాతీయ మత్స్యకార సంఘం కన్వీనర్ మండలంలోని రాజయ్యపేటకు చెందిన పిక్కి కోదండరావును రాష్ట్ర సంఘం అధ్యక్షులు మోసా అప్పలరాజును నియమిస్తూ, గురువారం సంఘ సభ్యుని సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు. రాజయ్యపేటలో గురువారం జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్, జిల్లా మహిళా అద్యక్షురాలు, జెడ్పిటిసి గోసల కాసులమ్మ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతనంగా కమిటీని ఎంపిక చేశారు. కో-కన్వీనర్‌గా సిరిపల్లి అప్పలరాజు, మీడియా ఇన్‌ఛార్జిగా పిక్కి బుజ్జిలను నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు మాట్లాడుతూ, జాతీయ మత్స్యకార సంఘం నిబద్ధతతో పనిచేసే సంఘమని, మతస్యకారుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందని, భవిష్యత్‌లో కాలుష్య పరిశ్రమలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలపై పాదయాత్రలు చేపట్టి, ప్రభుత్వానికి వినతిపత్రం అందజేస్తామని, ఇందుకు మత్స్యకారులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. కోదండరావు మాట్లాడుతూ, మత్స్యకార కుటుంబాలకు అండగా ఉంటానని, సమస్యలపై పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి గరికిన సింహాద్రి, పిక్కి రాంబాబు, కామేశ్వరరావు, వాసుపల్లి శివ, పిక్కి సత్తయ్య, భూలోక, కాశీలు ఉన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం

## గాజువాక నియోజకవర్గంలో నిర్విరామంగా కొనసాగింపు



గాజువాక, అక్టోబర్ 6 ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్విరామంగా కొనసాగు తుంది. గురువారం 65వ వార్డులో ప్రతి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గడప గడపకు వెళ్లి ఈమూడేళ్ల కాలంలో ప్రజలకు ఎంత లబ్దిచేకూర్చామో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కేబుల్ మూర్తి, మద్దాల అప్పారావు, లోకనాధం పువ్వుల శ్రీను, జిత్తుల లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అమరావతి రైతులు పాదయాత్ర విజయవంతం చేస్తాం

## మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్

అనకాపల్లి ప్రభాతవార్త



అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో కూడా విజయవంతం చేయాలని దసరా సందర్భంగా శ్రీ నూకాంబిక అమ్మ వారిని వేడుకుంటూ అమరావతి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ గురువారం అమ్మవారి దేవాలయానికి వెళ్లి ఆత్మ శుద్ధితో పూజలు నిర్వహించారు. అమరావతిరైతుల పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి ఉత్తరాంధ్ర మంత్రులు శాసనసభ్యులు వైసీపీ నాయకులు మూడు రాజధానుల వికేంద్రీకరణపై రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి ప్రజలను రెచ్చగొట్టే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా మంత్రులు వ్యాఖ్యలు చేయడం ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారని జగన్‌రెడ్డి మెప్పుకోసం విశృత చేష్టలు చేస్తున్నారని నాగజగదీష్ చేస్తున్నారని అన్నారు. అమరావతి రైతులు పాదయాత్రలు ఒకపార్టీ రాజకీయ యాత్రగా చూపించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని నాగజగదీష్ చేస్తున్నారని అన్నారు. అమరావతి రైతులు పాదయత్రలు ఒక పార్టీ రాజకీయ యాత్రగా చూపించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని రియల్ఎస్టేట్ వ్యాపారాల కోసమే జగన్‌రెడ్డి ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలుగా విస్తృత ప్రయత్నాలు చేచసినప్పటికి నిజాలు నిర్భయంగా అటు కోర్టులు తీర్పులు తెసుకుంటున్నారు. ఇటు ప్రజలు తెలుసుకుంటున్నారని వాఖ్యానించారు. ఉత్తరంధ్రకు ఒక్క పరిశ్రమను స్థాపించలేని దద్దమ్మలు జిల్లాలో ఉన్న పంచదార ఫ్యాక్టరీలను కూడా తెరిపించలేక ఆధునికరణ చేయలేక రైతులకు కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు కూడా చెల్లించవలసని బకాయిలు కూడా చెల్లించలేనివారు మూడు రాజధానులను నిర్మిస్తామని చెప్పడం ఉట్టికేగినమ్మ స్వర్గానికి ఏగినట్టుగా ఉందని నాగజగదీష్ అన్నారు. హిందువులకు అత్యం పవిత్రమైన దసరా పండుగ నాడు కూడా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని జగన్‌రెడ్డి వారిని పస్తులు పాలు చేయడం వైసీపీ పానలలోనే చూస్తున్నామనిఇటువంటి వారు విశాఖ పరిపాలన రాజధాని చేస్తామంటే ఉత్తరాంధ్ర ప్రజలు ఇప్పటికే వీరి భూకబ్జాల్ని ప్రజల ఆస్తులను అమ్మివేయడం ప్రభుత్వ భవనాలను తాకట్టు పెట్టడం గంగవరం పోర్టు ఆదానీ గ్రూపునకు కారు చౌకగా అమ్మి వేయడం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉన్న మిగులు భూమి 27వేల ఎకరాలను కొరియా సంస్థల పోస్కో కంపెనీకి దారాదత్తం చేయడానికి ఢిల్లీలో రహస్య మంతనాలు జరపడం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపలేని దద్దమ్మలు మూడు రాజధానులు గురించి మాట్లాడే హక్కు లేదని నాగజగదీష్ మండిపడ్డారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా శాసనసభలో ఉత్తరాంధ్ర ప్రజలు చూస్తు ఊరుకుంటారని వ్యాఖ్యానించడం జగన్‌రెడ్డి బాధ్యత రాహిత్యానికి నిదర్శనమని ఆ ప్రాంత ప్రజల్లో భావోద్వాలను రెచ్చగొట్టి రాష్ట్రాన్ని తగలబడిపోతుంటే చలికాచుకుంటూ పైశాచికానందం పొందడం జగన్‌రెడ్డిలోనే చూస్తున్నామని అన్నారు. అమరావతి రాజధాని నిర్మించలేని ముఖ్యమంత్రి కనీసం 34,000 ఎకరాలు ఇచ్చిన రైతులకు పాదయాత్ర చేయడానికి అనుమతి ఇవ్వలేని జగన్‌రెడ్డి తన క్యాబినెట్ మంత్రల చేత రెరచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేయడం పిచ్చి పరాకాష్టకు చేరునట్టు ఉందని అన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో సహస్ర తులసిపూజ



అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

బురుజు పేటలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి గురువారం నిర్వహించు సహస్ర తులసి పూజ ఉదయం 8 గంటలకు నిర్వహించారు. ఈ పూజలో ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము 1500/- ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్దతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెం.060810011006691, ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్ 0806081లో చెల్లించవచ్చునని తెలిపారు.

**శ్రీ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు:**

గుంటూరు వాస్తవ్యులు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి శ్రీ అమ్మవార్ని దర్శించుకున్నారు. వీరికి ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. శ్రీ అమ్మవారికి విశేష పూజ, వేద ఆశీర్వచనం అనంతరం ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహచలం, ఆలయ సహాయ కార్యనిర్వహాణాధికారి వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దేదీప్యమానంగా దీపారాధన

ఆరిలోవ, అక్టోబర్ 6, ప్రభాతవార్త



విజయదశమి వేడుకలు పురస్కరి ంచుకొని చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో గురవారం ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు ఆధ్వర్యంలో దీపారాధన ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏగిరెడ్డి శ్రీనివాసరావు దంపతులు మొదటి దీపాన్ని వెలిగించి ప్రారంభించారు. చినగదిలి, ఆరిలోవ పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని వేల దీపాలను ప్రజ్వలించారు. ఆలయ పురోతులు నగేష్‌శర్మ పోలమాంబ ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మరో సభ్యులు నాగేశ్వరరావు దంపతులు కూడా దీపారాధన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశాఖలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న పేడాడ రమణికుమారి





అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

విశాఖపట్నంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి విశాఖపట్నం వచ్చిన నేపధ్యంలో విశాఖ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, వైఎస్ఆర్ సిపి నాయకులతో కలిసి వివిధ కార్యక్రమాలలో వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

# సాగర్‌నగర్‌లో ఇస్కాన్ చేపట్టిన విజయదశమి వేడుకల్లో పాల్గొన్న వంశీకృష్ణ యాదవ్



అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

సాగర్‌నగర్‌లో ఇస్కాన్ దేవాలయంలో విజయదశమి వేడుకల్లో కృష్ణ భక్తులతో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. స్వామి వారి పూజ అనంతరం తీర్ధ ప్రసాదములు అందజేశారు. భక్తుల భజనల మధ్య సంప్రదాయ బద్ధంగా రావణ సంహార కార్యక్రమం వంశీ కృష్ణ యాదవ్ చేతుల మీదుగా చేపట్టారు. రావణ సంహారం ప్రారంభం నుంచి చివరి వరకు బాణాసంచి కాలుస్తూ, ఆకాశంలో వెలుగులు మిమ్మతూ, భక్తుల కోలాహలంతో పండుగ వాతావరణం నెలకొంది.

# ఏపీ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు



అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డిని విజయదశమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కర్రి మురళీకృష్ణరెడ్డి, కర్రి గంగదార్‌రెడ్డి, నల్లమెల్లి వెంకటరెడ్డి, రామారెడ్డియ మల్లిడి వెంకటరెడ్డి పలువురు అభిమానులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్రజా సేవకై పనిచేయాలి మనందరం జగనన్న కోసం పనిచేయాలని కుల మత జాతి బేధాలు లేని పాలన మన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందువలన సంక్షోభంలో సంక్షేమం చూపించగల నాయుకుడు పాలకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందువలన ప్రతీ ఒక్కరూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడాలని కాయల వెంకటరెడ్డి తెలిపారు.

# శాస్త్ర, సాంకేతిక రంగాల్లో బహుముఖ ప్రగతి

## రోదసీ వీక్ ప్రారంభోత్సవంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

## విజ్ఞాన ప్రదర్శనలను విద్యార్థులు తప్పక వినియోగించుకోవాలని సూచన

మాధవధార, అక్టోబర్ 6 ప్రభాతవార్త




శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మన దేశం బహుముఖ ప్రగతి సాధిస్తోందని, ఇతర దేశాలతో పోటీ పడేవిధంగా సాంకేతికతను అందిపుచ్చు కుంటూ ముందు కెళ్తోందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. భావితరాలకు, ప్రజలకు ఉపయోగపడే ఎన్నో రకాల ప్రయోగాలు చేసి అనూహ్య రీతిలో ఫలితాలు నమోదు చేసిందని ఉద్ఘాటించారు. దానిలో భాగంగానే ఈరోజు ఎన్నో రకాల విపత్తుల నుంచి ప్రాణనష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోగలుగుతున్నామన్నారు. ప్రపంచ రోదసీ వీక్‌లో భాగంగా శ్రీహరికోటలోని షార్, విజయనగరంలోని సీతం కళాశాల సంయుక్తంగా ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం ప్రారంభించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాల ఫలితంగా సామాన్య ప్రజలకు ఎన్నో రకాల సేవలను సులభంగా అందించగలుగుతున్నామని అన్నారు. జిఎస్ఎల్వి, పిఎస్ఎల్వి శాటిలైట్ పరికరాల ఉపయోగం, స్పెక్ట్రమ్ విధానం, శాస్త్ర, సాంకేతిక పరిశోధన విశేషాలు తదితర అంశాలను మేళవిస్తూ స్థానిక సీతం కళాశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, సీతం కళాశాల కార్యదర్శి బొత్స ఝాన్సీలక్ష్మి, షార్ ప్రతినిధులు ఎ.ప్రసాదరావు, జి.అప్పన్న, సీతం కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డి.వి.రమణమూర్తి, డీఈఓ వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ఎ పీఓ స్వామినాయుడు, డిప్యూటీ డీఇఓలు, కళాశాల అధ్యాపకులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

## నిబంధనలను ఉల్లంఘించిన ఐదు బస్సులపై కేసుల నమోదు

## 02-10-2022 నుంచి 06-10-2022 వరకు మొత్తం 79 కేసుల నమోదు

మాధవధార, అక్టోబర్ 6, ప్రభాతవార్త





దసరా పండగ సందర్భంగా ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉప రవాణా కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు బస్సులపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగింపుగా ఈనెల 6వ తేదీన ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై జరిపి ప్రత్యేక తనికీలు జరిపి పర్మిట్ లేకుండా ట్యాక్స్ కట్టకుండా ఇతర నిబంధనలను ఉల్లంఘించిన ఐదు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. 02-10-2022 నుంచి 06-10-2022 వరకు ప్రత్యేక తనిఖీలు జరిపి పర్మిట్ లేకుండా, ట్యాక్స్ కట్టకుండా ఇతర నిబంధనలను ఉల్లంఘించిన మొత్తం 79 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశామన్నారు. ఒక బస్సు సీజ్ చేయడం జరిగింది. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యం అధిక చార్జీలు వసూలు చేస్తే ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయమని తెలియజేశారు. అధిక చార్జీలు వసూలు చేసి బస్సులను సీజ్ చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# జడివానలోను ఆగని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి సంక్షేమ పాలన

## గడప గడపకు మన ప్రభుత్వం యాత్ర

భీమునిపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



పద్మనాభం మండలం బాందేవ పురం పంచాయితీ పరిధిలో గల తిమ్మా పురం విజయ రామ పురంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని 324 ఇళ్లు తిరిగి జగనన్న ఏళ్ల పరిపాలనా కాలంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. జగనన్న పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందుతున్నాయని సంతోషంగా చెప్పారు. పద్మనాభం మండలం బాందేవపురం పంచాయితీ పరిధిలో గల విజయరామపురం - తిమ్మాపురం గ్రామాల్లో అవంతి దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలను విజయరామపురంలో సిసి డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని ఇంటింటికి తాగునీటి సౌకర్యార్థం పైపులైన్ కొళాయిలు నిర్మాణం చేపట్టాలని, తిమ్మాపురంలో తాగునీటి సౌకర్యార్థం ఇంటింటికి ట్యాప్ లైన్ నిర్మాణం చేపట్టాలని, సమస్యలు విని పరిష్కారం అయ్యేలా చేస్తానని సంపూర్ణ హామీ ఇచ్చిన ముత్తంశెట్టికి ప్రజలు ఆనందంతో దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎంపిపిలు, వైఎస్ ఎంపిపిలు, జెడ్పీటిసిలు సర్పంచ్‌లు ఎంపిటిసిలు ఆయా పదవుల్లో ఉన్నవారు మండలం ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండసిండ్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

లాసన్స్‌బే కాలనీలో ఇండసిండ్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ముఖ్యఅతిధిగా పాల్గొని నూతన బ్రాంచ్ ను పలువురు బ్యాంక్ ప్రతినిధులతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు చురువలో వుండే విధంగా కరెంట్ సేవింగ్స్ అకౌంట్స్ లోన్ ప్రొడక్ట్స్‌తో పాటు బ్యాంకింగ్ రంగంలో గల పలు ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారని బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ఆకర్షితలు అవుతున్నారని కనుక కస్టమర్స్ మరిన్ని సేవలు కిల్పన దిశగా ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు యుజెఎంరావు, రాజేశ్‌తివారీ, అభిజిత్, సౌమిత్రసేన్, సత్యనారాయణ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కొండవాలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలి

## జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు



విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలోని కొండవాలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలని కమిషనర్ పి.రాజాబాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా నగరంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నందున కొండవాలు ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్ : 1800 4250 0009 లేదా 0891-2869106కు తెలియపరచాలని కమిషనర్ రాజాబాబు తెలిపారు. జీవీఎంసీ అధికారులు, సిబ్బంది నగరంలో ఉండి ఎటువంటి విపత్తులైననూ ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండాలని, అవసరమైన ముందస్తు చర్యగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు ప్రాంత ప్రజలు, కొండవాలు ప్రాంత ప్రజలను కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా వుండాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. గెడ్డలు, కాలువలు, లోతట్టు ప్రాంతాల్లో వరద సంభవించే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా వుండాలని కమిషనర్ సూచించారు.

# అట్టహాసంగా శతమానం సిల్క్స్ ప్రారంభం



అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

నగర వాసులకు సరసమైన ధరలతో అన్ని వస్త్రాలు లభించేలా వస్త్ర దుకాణం ఏర్పాటుచేయడం అభినంద నీయమని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. సీతమ్మధార, ఆశీర్వాద్ అపార్ట్మెంట్‌లో శతమానం సిల్క్స్ వస్త్రా దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం వ్యాపారానికి అనుకూలమన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అత్యంత సరసమైన ధరలకు అందించడం ద్వారా వినియోగదారుల ఆదరాభిమానాను పొందవచ్చన్నారు. త్వరలోనే ఈ వస్త్రదుకాణం వినియోగదారుల మన్ననలు పొంది దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శతమానం సిల్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ బూదాటి మనోజ్‌కుమార్‌ను అభినందించారు.



విజయదశమి సందర్భంగా రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు, కూర్మన్నపాలెం, రాజీవ్‌నగర్, రాసాలమ్మ కాలనీలో జరుపుతున్న విజయదుర్గ అమ్మవారి ఉత్సవాలను తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగొండి శ్రీను, పట్నాయక్, మేస్త్రి శ్రీను, యోహాన్, రెడ్డి వర్మ, ప్రసాద్ మూర్తి, పండు, కాసిం మహిళలు తదితరు పాల్గొన్నారు.
(అల్లిపురం- ప్రభాతవార్త)

# విశాఖ శారదాపీఠంలో విజయదశమి వేడుకలు

## -విజయదుర్గ అలంకరణలో రాజశ్యామల అమ్మవారు

## -పూజలో పాల్గొన్న గంట్ల

అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



విశాఖ శారదాపీఠంలో విజయదశమి వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శరన్నవరాత్రి మహోత్సవాలలో చివరి రోజు రాజశ్యామలా అమ్మవారు విజయదుర్గ అవతారంలో దర్శనమిచ్చారు. ఏడు భుజాలతో రుద్రాక్షమాల, కమండలం, శూలం, ఢమరుకం, పాశం, అంకుశం, శంఖుచక్రాలు చేతపట్టిన అమ్మవారి అవతారం భక్తులను అనుగ్రహించింది. అమ్మవారి అవతారానికి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి హారతులు ఇచ్చారు. అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడుగంట్ల శ్రీనుబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి విజయద్గు అలంకరణలో ఉన్న రాజశ్యామలదేవి అమ్మవారు దర్శనం చేసుకున్నారు. అనంతరం పీఠాధిపతులను కలిసి ఆశీస్సులు స్వీకరించారు.

## గ్రామాల్లో అప్రమత్తంగా ఉండండి



**నక్కపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్య నిర్మూలనకు సంబంధించి గ్రామాల్లో ప్రతీ ఒక్కరూ దృష్టిసారిం చాలని, ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగ ఉండటానికి వీళ్లేదని ఈఓపిఆర్ఆర్డి వెంకట నారాయణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమాఏేశమయ్యారు. ఈ సమావేశంలో చెత్త సంపద తయారీ కేంద్రం నిర్వాహణ, జగనన్న స్వచ్ఛ సంకల్పం, ఇండ్ల నిర్మాణం తదితర విషయాలపై చర్చించారు. కార్యదర్శి ఎం.శ్రీను ఉన్నారు.

## ఉపసర్పంచ్ వీరబాబుకు సత్కారం



**నక్కపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని ఉపమాక ఉపసర్పంచ్ ప్రగడ వీరబాబును గురువారం డిఆర్బి గురు పీఠం తరుపున సత క్రించారు. దుర్గా భవనీ దీక్షలకు విశేష సేవలందించిన సందర భంగా ఆయన్ను సత్కరించారు. శివాలయం ఛైర్మణ్ చెరుకూరి వెంకటేశ్వర్రావు, ఉపాధ్యాయులు డివిఎష్ రావు, నర్సే హరిబబు, గొరస శ్రీను, మొండి నాజీతోపాటు చొప్పా శ్రీణు ఉన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇంటి గోడ



**పాయకరావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

గత నాలురోజులుగా కురుస్తున్న వర్షాలకు స్థానిక కంటోన్మెంట్ ఏరియాలో ఉన్న ఓ పాత ఇళ్లగోడ కూలింది. ఆ ఇంటి లో నివసిస్తున్న పండు వీరబాబు, బొమ్మర్ల లక్ష్మి, తో పాటు 10 మంది ఉం టున్నారు. గోడకూలిన సమయంలో వారు అప్రమత్తంగా ఉండటంతో పెద్ద ప్రమదం తప్పింది. సుమారు 1లక్ష లరూఆయల ఆస్థి నష్టం సంభవించింది. వార్డు సభ్యులు దాసు ఫిర్యాదు చేయడంతో తహశీల్దార్ జయప్రకాస్, పంచాయితీ ఈఓ సంఘటన స్థలాన్ని పరిశీలించి, బియ్యం పంఇపనీ చేశారు. వారితోపాటు వార్కెయార్డు ఉపాధ్యక్షులు గూటూరు శ్రీను పరామర్శించారు.

## ఘనంగా ఛండీ హోమం



**నక్కపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన నక్కపల్లి టీచర్స్ కాలనీలో అమ్మవారి ఛండీ హోమం కార్యక్రమాన్ని శ్రీపాద ప్రసాద్ దంపతులు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తుల నడుమ పూజాకార్యక్రమం నిర్వహించారు. చుట్టు ప్రక్కల భక్తులు ఈ హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోరాడను సత్కరించిన హాకీ క్రీడాకారులు



**నక్కపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

తను పనిచేస్తన్న సంస్థలో ఉత్తమ గుర్తింపు తెచ్చుకున్నారు. నక్కపల్లికి చెందిన వార్త స్టాఫ్ రిపోర్టర్ కోరాడ చంద్రరావును నక్కపల్లి బలిరెడ్డి హాకీక్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులు ఘనంగా నవరాత్రి పూజా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కాపుకర్పోరేషన్ ఏడైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానీ, ఉపసర్పంచ్ వీసం రాజుల చేతులమీదుగా హాకీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బలిరెడ్డి సూరిబాబు కొల్నాటి తాతాజీల ఆధ్వర్యంలో సత్కరించారు. ఉమ్మడి జిల్లాల్లో మంచి జర్నలిస్టుగా సంస్థ గుర్తించం, ఈమండ లానికి ఎంతో పేరని, సంతోషంగా ఉందని వీసం అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రాంబాబు, వార్డు సభ్యులు కొల్నాటి దుర్గాప్రసాద్, గొడుగుల బంగారాజు, కొల్నాటి నానాజీ, హాకీ నిర్వాహకులు రామచంద్రరావు, ముద్ద శ్రీను, దేశెట్టి పద్మ, ఎల్లేటి సత్యనారాయణలు ఉన్నారు.

## ఎండిఓ తనిఖీ



**నక్కపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

మండలంలోని గొడిచర్ల సంపద తయారీ కేంద్రాన్ని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈఓఆర్డి వెంకట నారాయణలు కలసి సంపద కేంద్ర నిర్వాహణపై సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్మికంపోస్టు తయారీ విషయంలో దృష్టిపెట్టాలని, ప్రజలకు అవగాహణ కల్పించాలని తెలిపారు.

## 'దసరా' సరదా తగ్గించిన తుఫాన్' వరద'

### గ్రామాల్లో కానరాని సందడి-భవానీ భక్తుల పూజలతో సరి



**కొయ్యూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

గతంతో పోల్చితే రానురాను సాంప్రదాయపండగలకు ఆదరణ తగ్గుతున్నవేళ ఈ దసరా పండగపూట ఏర్పడిన తుపాన్వాతావరణం పుణ్యమాని పండగ సందడిని మరింత తగ్గించినట్టయింది. గతంలో దసరా వచ్చిందంటేచాలు గ్రామాల్లో పండగసందడితో కళకళలాడేవి. ఈ ఏడాది గ్రామాల్లో పెద్దగా సందడి కానరాలేదు. దీనికి ప్రధానకారణంగా తుఫాన్ప్రభావంతో ప్రతిరోజూ వర్షాలు కురుస్తుండటమే. అయినాసరే మండలంలోని కొయ్యూరు, రాజేంద్రపాలెం, శింగవరం, మర్రివాడ, పెదమాకారం, శరభన్నపాలెం, యు.చీడిపాలెం, బూదరాళ్ల, ఎం.మాకవరం, రేవళ్ల తదితర గ్రామాల్లోని స్థానికదేవాలయాల్లో భక్తులు దేవీనవరాత్రులపేరుతో నిర్వహించిన ప్రత్యేకపూజలు కొంత సందడిని తీసుకువచ్చాయి. ముఖ్యంగా కొయ్యూరులోని కనకదుర్గ అమ్మవారి దేవాలయానికి దేవీనవరాత్రులసంధర్భంగా భక్తులు పోటెత్తారు. కొయ్యూరు, రాజేంద్రపాలెం, శింగవరం, మర్రివాడలలో భవానిభక్తులు నిర్వహించిన అన్నసంతర్పణలు, సారెచీరల సమర్పణ, అమ్మవారి ఊరేగింపులు కొంత అలరించాయి. కొయ్యూరులో దేవాలయ ప్రాంగణంలో ఉత్స వకమిటి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. సాధారణంగా పండగల సంధర్భంగా గ్రామాల్లో కోడిపందాలవంటి జూదాలు కొంత పండగసందడిని తీసుకువచ్చే అవకాశమున్నప్పటికీ పోలీసుశాఖ నిబంధనలతో గ్రామాల్లో ఇటువంటి సాంప్రదాయ జూదాలు కూడా నిర్వహించలేదు. మొత్తంమీద గతంతో పోల్చితే తుఫాన్పుణ్యమో?లేక మరొక కారణమో?గాని దసరా సరదా బాగా తగ్గింది. గ్రామాల్లోని దేవాలయాల్లో పూజలసందడి తప్పా, ఇంటింటా పండగసందడి కనిపించలేదు. గతకొన్నిరోజులుగా తుపాన్ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో గ్రామాలన్నీ బురదమయమయ్యాయి. ప్రజంతా ఇళ్లకే పరిమితమవడంతో బహిరంగప్రదేశాలు నిర్మానుష్యంగా మారిపోయాయి.

## పితృవియోగం బాధాకరం-జిసిసి మాజీచైర్మన్ ఎంవివి

**కొయ్యూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



మండల టిడిపినేతల్లో ఒకరైన మండలంలోని రావణాపల్లికి చెందిన కాకూరుచంద్రరావుకు పితృ వియోగం కలగడం బాధాకరమని జిసిసిమాజీచైర్మన్, టిడిపిఎస్టీసెల్నేత ఎంవివిప్రసాద్ విచారం వ్యక్తం చేసారు. టిడిపినేత కాకూరుచంద్రరావు తండ్రి కాకూరు రాములు గురువారం ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామాన్కిఇ విచ్చేసిన ఎంవివిప్రసాద్ రాములు మృతదేహంవద్ద నిశాళు లర్పించారు. అటుపై చంద్రరావు కుటుంబీకులను ఓదార్చారు. కాగా ప్రసు తం కాకూరుచంద్రరావు భార్య కాకూరులక్ష్మి రావణాపల్లి సర్పంచ్గా ఉన్నారు. కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ మాకాడబా లరాజు, రాజేంద్ర పాలెంసర్పంచ్ పీటాసింహాచలం, రేవళ్లసర్పంచ్ వెంకటలక్ష్మి, పలువురుటిడిపినేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తత అవసరం

### శరభన్నపాలెంలో కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు



**కొయ్యూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

నేటి కంప్యూటర్యుగం మాటున చాటుగా చాపక్రిందనీరులా సాగుతున్న ఆన్లైన్ మోసాలపట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు సిఐ ఎ.స్వామినాముడు కోరారు. ఇప్పటికే ఫేక్లోన్ యాప్లద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కొయ్యూరు, మంప పోలీసుస్టేషన్ల పరిధిలోని పలుగ్రామాల్లో కొయ్యూరు, మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్కుమార్, సిబ్బందితో కలిసి పలుఅవగాహనా కార్యక్రమాలు నిర్వహించిన సిఐ స్వామినాయుడు ఇందులోభాగంగా దసరా పర్వదినంరోజన మండలంలోని శరభన్నపాలెం గ్రామస్థులతో సమావేశమయ్యారు. యువకులు అనవసర పోన్యాప్లకు బానిసలుకాకుండా అభిరుచిగల ఉద్యోగాలు సాధనకై కృషిచేయాలని కోరారు. పలుప్రభుత్వశాఖలు, పోలీసుశాఖలో ఉద్యోగాలకై ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కిముడుసత్యనారాయణ, మాజీసర్పంచ్ నారాయణమూర్తి, లోకులచంద్రకిరణ్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు



**గొలుగొండ అక్టోబర్ 6, ప్రభాతవార్త**

విజయధశమి వేడుకలు మండలంలో ప్రతీ పల్లెల్లో ఘనంగా సాంప్రధాయబద్దంగా నిర్వహించారు. పంటపోలాల్లో మహిళలు వరిచేలకు ఉండ్రాలు పోసి తమ పంటలను చల్లగా చూడాలని కాడి, మేడు, నాగలితో అకారంతో చేసిన పిండి వంటలను సమర్పించారు. అలాగే వాహనాలకు ప్రత్యేపూజలు అయుధ పూజలు నిర్వహించి తమ భోగభాగ్యాలను చల్లగా చూడాలని అదుర్గమ్మకు మెక్కారు. గ్రామాల్లో నిలిపిన దుర్గాదేవి విగ్రహాలకు తోమ్మిది రోజులు పాటు పూజలు అన్న సమారాధనలు నిర్వహించి భారీ ఊరేగింపుగా అనుపు ఉత్సవం జరిపించారు. విజయధశమి ప్రతీ ఒక్కరులో విజయం అందించేలా అదుర్గమ్మ కరుణ ఉండాలని ప్రతీ ఒక్కరు మెక్కలు కానుకలు సమర్పించారు. ఎఎల్ పురంలో గురువారం అమ్మవారి అనుపు కార్యక్రమంలో భారీగా చీర సారెలతో సాగనప్పారు.

## పట్టభద్రుల ఓట్లు నమోదు ప్రారంభం

**గొలుగొండ లక్టోబర్ 6, ప్రభాతవార్త**



మండలంలో ఉన్న పట్టభద్రులు తమ ఓటు హక్కు నమెదు చేయించుకోవాలని డిప్యూటీ తాహశీల్దార్ జి అనందరావు కోరారు. అక్టోబర్ 1 నుండే ఓట్లు నమెదు ప్రక్రియ ప్రారంభమైయ్యిదని నవంబర్ 7వరకు నమెదు చేసుకోవచ్చు అన్నారు. అయితే గత పట్టభద్రులు ఏన్నికల్లో నమెదైన ఓట్లు మెత్తం రద్దుచేయడం జరిగిందన్నారు. ఏన్నికల కమీషన్ సూచనతో మరలా కోత్తగా నమెదు తప్పనిసరి అన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్, సమాన అర్హత కల్గిన డిప్లామా, ఓపెన్ డిగ్రీ, ఎంబీబీఎస్, అగ్రికల్చర్, అయుర్వేదిక్ డిగ్రీ పట్టభద్రులు అర్హులన్నారు. నమెదు చేసుకోనేవారు అక్టోబర్ 30, 2019నాటికి పట్టా పోంది ఉండాలన్నారు. ఓటరుగా నమెదుకు కావలసిన ఫారమ్ 18, డిగ్రీ ఒరిజినల్ పత్రాలు వాటి జెరాక్సు కాఫీలపై ఉన్నతాధికారి దృవీకర్ణతో అధార్ కార్డు, ఓటర్ కార్డు, పోటోతో ధరఖాస్తును అందించాలన్నారు. అన్ని పూర్తి చేసిన ధరఖాస్తులు(ఫామ్ 18)ను అర్డిఓ, తాహశీల్ధార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. అలాగే అన్లైన్లో కూడా నమెదు చేసుకోవ్చని తెలియజేసారు. సిఇఓఎపిఇఅర్ఓ ఎల్ఎల్ఎస్.ఎపి.జిఓవి.ఇన్ అబ్లీక్ ఎపి ఎంఎల్సి-2023గా పిడిఎస్లో నమెదు చేసుకోవాలన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం



**గొలుగొండ అక్టోబర్ 6, ప్రభాతవార్త**

మండలంలో ఎఎల్ పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు గజ్జలపు కృష్ణకు ఇటీవలే బ్రెయిన్స్టోక్ రావడంలో వారి కుటుంబ సభ్యులను పరామర్సించి అర్థిక సహాయం అందించిన టిడిపి నాయుకులు. పార్టీ సీనియర్ కార్యకర్తగా ఉంటున్న కృష్ణ ప్రస్తుతం అసుపత్రిలో వైధ్యం పోందుతున్నారు. వారి కుటుంబానికి అండగా మండల టిడిపి నాయకులు అర్థిక సాయంగా 50వేలు నగదు అందజేసారు. అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కృష్ణ కోలుకొని అరోగ్యంగా ఉండాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ జెడ్పీటీసి చిటికెల తారకవేణుగోపాల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కోల్లు సత్యనారాయన, కోత్త ఏల్లవరం సర్పంచ్ కోల్లు రాంబాబు, ముఖ్యకార్యకర్తలు పాల్గోని పరామర్సించారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమం అమలు



**మాకవరపాలెం అక్టోబర్ 6, ప్రభాతవార్త**

అర్హులైన ప్రతీ అబ్ధిదారునికి సంక్షేమ పధకం అంధాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మెహనరెడ్డి ధేయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఏమాశంకరగణేష్ అన్నారు. గురువారం మండల కేంద్రం మాకవరపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండల వైసిపి అధ్యక్షుడు రుత్త శ్రీనివాసు, ఎంపిటీసి రుత్తల సర్వం అధ్వర్యంలో జరిగింది. మాకవరపాలెం ప్రాధాన రహదారి మీదిగా పంచాయితీ కార్యాలయం, బిసి కాలనీ, ఎస్సీ కాలనీల్లో పర్యచించారు. ఎమ్మెల్యే తమ కాలనీల్లో పర్యటిస్తుంటే ప్రజలు నీరాజనాలు పట్టారు. మహిళలు అధికసంఖ్యలో ఎమ్మెల్యేకు హరతులు పట్టారు. పర్యటలో ప్రజలతో మమేకమై సంక్షేమ పధకాలు అమలుతీరును ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పర్యటలో ఉన్న అధికారులకు అర్హులైన అబ్ధిదారులు ఉంటే పధకాలు అమలకు వెంటే వారిని గుర్తించి పధకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రుత్తల శ్రీనివాసు, ఎంపిపి రుత్తల సత్యనారాయణ, వైస్ఎంపిపి తుళ్ళి రాజారావు, ఎంపిడిఓ అరుణశ్రీ, హరిబాబు, కన్నూరి నాయుడు(బంకునాయుడు), యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, పెట్ల భద్రాచలం, అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గోన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

**మాకవరపాలెం అక్టోబర్ 6, ప్రభాతవార్త**

మండలంలో శుక్రవారం పలు గ్రామాలకు విధ్యత్ సరఫరా నిలిపివేస్తున న్నట్లు విధ్యత్ వాఖ ఎఇ సేరేష్బాబు తెలిపారు. శుక్రవారం విధ్యు సబ్స్టేషన్లో మరామత్తు పనులు ఉన్నకారణంగా విధ్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అన్నారు. సబ్స్టేషన్లన్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్సుపార్మర్ పనులు జరుగుతున్న కారణంగా మండలంలో మాకవరపాలెం ,బురుగుపాలెం, కోడూరు, కొండల అగ్రహారం, తూటిపాల, దాలింపేట, తామరం, రాచపల్లితో పాటు మండల పరిదిలో ఉన్న సబ్స్టేషన్ అనుబంద గ్రామాలకు విధ్యత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రకటనలో తెలియజేసారు. విధ్యత్ వినియెగ దారులు సహరించాలని ఎఇ కోరారు.

## నీట మునిగిన రామకృష్ణాపురం

### గెడ్డలు సైతం ఆక్రమించడంతో ఇళ్ళలోకి వర్షపు నీరు



**ఆరిలోవ, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు స్థానిక 13వ వార్డు కేంద్ర కారాగారం ఎదురుగా ఉన్న రామకృష్ణాపురం నీట మునిగింది. బుధవారం ఆర్ధరాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి మోకాళ్ళ లోతున వరద నీరు ఇళ్ళలోకి చేరడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇళ్ళలో ఉన్న సామాన్లు, నిత్యవసర సరుకులు వరద పాలయ్యాయి. డ్రైనేజీ కాలువలుపొంగి పారడంతో వీధి రోడ్లు జలమయం అయ్యాయి. ఇళ్ళలో ఉన్న సామాన్లుకళ్ల ముందు కొట్టుకుపోయాయని అవేదన వ్యక్తం చేస్తున్నారు. గెడ్డలు సైతం అక్రమించి అక్రమ నిర్మాణాలే కారణం...కొంత మంది అక్రమదారులు రామకృష్ణాపురంలో గెడ్డలు సైతం అక్రమించి వర్షాపనీరు వెళ్ళేందుకు వీలులేకుండా గెడ్డల్లో నిర్మాణాలు చేపట్టడంతో వర్షా కాలంలో వరదతీవ్రత ఎక్కువై ఇళ్ళలోకి వర్షపు నీరు చేరి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అక్కడప్రజలు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గెడ్డల్లో నిర్మాణాలచేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటారని ఆశగా ఎదురుచుస్తున్నారు.

## అతి వైభవంగా ప్రారంభించబడిన విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయం

అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

అంగరంగ వైభవంగా అట్టహాసంగా, అతి వైభవంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయం టీటీడీ చైర్మన్ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి చేతుల మీదుగా గురువారం వైభవంగా ప్రారంభించబడింది. విశాఖపట్నం మర్రిపాలెం కూడా లేఅవుట్ నందు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ కార్యాలయం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపీ ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్ కె రెహమాన్, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ముందుగా వైవి సుబ్బారెడ్డికి ఎయిర్పోర్ట్ నుంచి సుమారుగా 650మంది బైకులతో భారీ ర్యాలీగా తీసుకువచ్చి తప్పెట గుళ్ళు, కోలాటం, సన్నాయిమేళంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు, బెహరా భాస్కరరావు, వార్డు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కార్పరేషన్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా నుంచి అమరావతి వరకు బాబు మాట్లాడగలరు కానీ ...

7వపేజీ తరువాయి

శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. పేదలందరికీ ఇళ్ల పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షలకు పైగా ఇళ్లను నిర్మిస్తున్నారన్నారు. వీటి ద్వారా ఒక్కో మహిళకు ఏడు లక్షల నుంచి పది లక్షల రూపాయలు విలువైన సంపదను అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. అభివృద్ధి, పాలనా కేంద్రీకరణతో ఇప్పటికే పల ఎమార్లు ఆంధ్రప్రదేశ్ ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పటికైనా అన్ని ప్రాంతాల ప్రజలకు సమ న్యా యం జరగాలన్నారు. ఏపీ సమగ్రాభివృద్ధి, పాలనా వికేంద్రీకరణతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

### కుండపోత వర్షంతో నీటమునిగిన పంట పొలాలు

7వపేజీ తరువాయి



వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లో మూడు, నాలుగు అడుగుల ఎత్తుకి నీరు చేరింది. వన్‌టౌన్ పరిధి కొత్త రోడ్, వేలంపేట, పండావీధి, ప్రసాద్‌గార్డెన్స్, పూర్ణా మార్కెట్, రామకృష్ణా రైతుబ జార్, జ్ఞానా పురం, కెఆర్ఎం కాలనీ తదితర ప్రాంతాల్లో మోకాళ్ళు లో తుకు పైగానే వర్షం నీరు చేరింది. లోతట్టు ప్రాంతం కావడంతో.. ఎత్తు ప్రాంతం నుంచి వచ్చే నీరంతా... లోతు ప్రాంతాలకు వచ్చి చేరుతోంది. దీంతో ఆయా ప్రాంతాలు చెరువులను తలపించాయి. చావులు మదుం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నాలుగు అడుగులు వరకూ నీరు చేరింది. దీంతో ఆయా ప్రాంతాల్లో ఎక్కడిపడితే అక్కడ ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలు మోరాయించినట్టు సమాచారం. కాగా, కుండపోత వర్షంతో చిరు వ్యాపారులు గగ్గోలు పెడతున్నారు.

### కురుస్తున్న వర్షంతో...

నగరంలో శుక్రవారం ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో కురిసిన వర్షంతో.. కొండవాలు, లోతట్టు ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే ఆయా ప్రాంత ప్రజలను జీవీఎంసీ యంత్రాంగం అ ప్రమత్తం చేసింది. అధికారులు, సిబ్బంది కూడా అప్రమత్తం చేస్తూ... ఎటువంటి సంఘటనలు ఎదురైనా తక్షణం ఫిర్యాదు కోసం టోల్ ఫ్రీ నెంబర్‌ను కూడా జీవీఎంసీ అందుబాటులోకి తీసుకొచ్చింది. లోతట్టు ప్రాంతాల్లో మురికినీరు చేరింది. అటువైపు వుండే రోడ్డు మార్గంగా గుండా వెళ్లాలంటే.. ప్రజలు, వాహనదారులు బెంబేలెత్తిపోతున్నట్టు తెలుస్తోంది.

### అవకాశాలను మనమే అందిపుచ్చుకోవాలి

7వపేజీ తరువాయి

ప్రభుత్వ పరంగా అవసరమైన సంపూర్ణ సహకారాన్ని తాము అందిస్తామన్నారు. రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి నగరాలలో కూడా ఇటువంటి కార్యక్రమానలు చేపట్టాలని కోరారు. ఇన్ఫినిటమ్ అధినేత వందన బండారు మాట్లాడుతూ తాను పారిశ్రామికవేత్తగా ప్రస్థానాన్ని విశాఖ నుంచి ప్రారంభించానన్నారు. యువతను ప్రోత్సహించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి డిజిటల్ కంటెంట్ క్రియేటర్లుగా గుర్తింపును తీసుకురావడం జరుగుతుందన్నారు. సంస్థ ఎండి సత్యదేవ్ చాడ మాట్లాడుతూ క్రియేటివిటీ ద్వారా యువత తమ సొంత కాళ్ళ మీద నిలబడి అనంతరం అలకనంద, అమూల్య నందితల యూట్యూబ్ చానల్స్‌ను మంత్రి ప్రారంభించారు.

## జోరువానలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు గురువారం సాయంత్రం 44వ వార్డు న్యూ వెంకటేశ్వరకాలనీ సచివాలయం అక్కయ్యపాలెం, శ్రీనివాస్‌నగర్, 80 ఫీట్ రోడ్డు హార్చ్ దగ్గర నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ పర్యటించారు. వైవి సుబ్బారెడ్డికి కె కె రాజుకు అధిక సంఖ్యలో మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో వైవిసుబ్బారెడ్డి ఆ ప్రాంత ప్రజలకు జగన్ మూడేళ్ళ పాలనపై సంక్షేమ పథకాలు సంబంధిత బుక్కుని ఆయన చేతుల మీదుగా అందజేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనపై చాలా సంతృప్తిగా వున్నారని కానీ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారం నమ్మవద్దని ప్రజలకు తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ భాణాల శ్రీనివాసరావు, చొక్కాకుల వెంకటరావు, రొంగలి జగన్నాథం, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కంపా హనుక్, అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, కార్పరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, పి ఉషశ్రీ, కె కమేశ్వరి, రెయ్యి వెంకటరమణ చల్లా రజిని, ఈశ్వరరావు, కె వి యన్ శశికళ, కోఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పల్లి సుజాత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, పోతు సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు వెంకటరెడ్డి, పైడి రమణ, దుప్పలపూడి శ్రీనివాస్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు బూత్ కన్వీనర్స్ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వస్తువులు విక్రయించాలి

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త




ప్రజలకు నాణ్యమైన వస్తువులు నిర్ణయించిన ధరలకే అమ్మాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం నగరంలో ఆయన ఆకస్మింగా పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లను తనిఖీ చేశారు. ముందుగా సిరిపురం పెట్రోల్ బంకును తనిఖీ చేశారు, అక్కడ పెట్రోల్‌ను, రికార్డులను పరిశీలించారు. అనంతరం పెదవాల్తేరు జంక్షన్ పెట్రోల్ బంకు, జగదాంబ జంక్షన్ లో పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. అనంతరం డీమార్ట్ షాపింగ్ మాల్‌లో వివిధ వస్తువుల ఎమ్మార్పీ రేట్ల పరిశీలించారు. అక్కడ నుంచి జగదాంబ సినిమా థియేటర్‌లో స్టాల్స్‌ను పరిశీలించి శీతల పానీయాలు, ఇతర తినుబండారాలు ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలని వ్యాపారులకు ఆదేశించారు. పూర్ణామార్కెట్ వద్ద ఇంటింటికి రేషన్ పంపిణీ వాహనాన్ని తనిఖీ చేశారు. ప్రజలకు నాణ్యమైన బియ్యంతో పాటు రేషన్ సరుకులనుపంపిణీలో లోటుపాట్లు గురించి స్థానికులకు అడిగి తెలుసుకున్నారు. రేషన్ సరుకుల పంపిణీలో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే కేసు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిఎస్ఓసూర్యప్రకాశరావు, లీగల్ మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ రాజేష్ కుమార్, డిప్యూటీ కంట్రోలర్ జనార్ధనరావులు పాల్గొన్నారు.

## పేదలంటే మహానేత డా.వైఎస్ఆర్‌కి అమితమైన ప్రేమ, అనురాగం

7వపేజీ తరువాయి

పనులు పూర్తి చేయడడంతో మొన్న ప్రారంభం చేస్తూ ఈ గురువారం తామరబ్బ గ్రామంలో నాడు-నేడులో ఆధునీకరణ పనులు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలు ప్రారంభం చేస్తూ ఇంకా కొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతూ పూర్తి దశలో ఉన్నాయి అని తెలిపారు. ఇక ప్రజలు అవసరాలను దళ్ళష్టిలో పెట్టుకొని అత్యవసరంగా గ్రామ పంచాయితీ అభివృద్ధి పనులు కొరకు మరో ఇరవై లక్షలు రూపాయలు జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీరు అందించుటకు దాదాపుగా రెండు పంచాయితీలకు మూడు కోట్ల ముప్పై లక్షల రూపాయలు నిధులు మంజూరుచేసి తక్షణం పనులు జరిపించడానికి సంబంధిత అధికార్లుకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రతి సమస్యను ముఖ్యమంత్రి నాయకత్వంలో వారి ద్వారా పరిష్కారం చూపుతామని ప్రజలకు మరింత మెరుగైన ఫలితాలు, పరిపాలన, సౌలభ్యం అందించడమే ధ్యేయంగా ప్రణాళికా పెట్టుకొని తగిన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల జెడ్పిటీసీ కర్రి సత్యం, దేవరాపల్లి మండలపరిషత్ మాజీ అధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, మండల గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంవివి బిల్డర్స్ నుంచి మరో కొత్త వెంచర్ ప్రారంభం

7వపేజీ తరువాయి

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, వైసీపీ సీనియర్ నేత బోడ్డేటి కాశీ విశ్వనాధం, రజక కార్పొరేషన్ డైరెక్టర్ యువశ్రీ, అనుబంద సంఘాల నేత ఆళ్ళ శివగణేష్, నేతలు చొక్కాకుల వెంకటరావు, కొండా రాజీవ్‌గాంధీ, జీలకర్ర నాగేంద్ర, కార్పొరేటర్లు ఆళ్ళ లీలావతి, అనీల్‌కుమార్‌రాజు, సిరీ ఆటో ఫైనాన్స్ మేనేజింగ్ పార్టనర్ ఆలపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని వ్యాపార పరంగా జీవీ, ఎంవివి సత్యనారాయణ ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్

### - రూ. 43,490లు, 101 ప్లాస్టిక్ కాయిన్స్, 2 బైకులు, 2 కార్లు, సెల్‌ఫోన్లు స్వాధీనం



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్, పిఎంపాలెం పోలీసులు సంయుక్తంగా దాడి చేసి జుదరులు అదుపులోకి తీసుకొన్నారు. పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి మిధిలాపూరి యూదా కాలనీలోని ఓ ఇంట్లోలో పెద్దఎత్తున పేకాట జరుగుతున్నట్టు టాస్క్ ఫోర్స్ పోలీసులు సమాచారం అందుకొన్నారు. ఈమేరకు టాస్క్‌ఫోర్స్ ఏసిపి త్రినాధరావు నేతృత్వంలో బుధవారం సాయంత్రం టాస్క్ ఫోర్స్, పిఎంపాలెం పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. ఈమేరకు పేకాట ఆడుతున్న ఆదర్శనగర్‌కు చెందిన జి.వెంకట సీతారామరాజు, సాగర్ నగర్‌కు చెందిన కె.సీతారామరాజు, పీఎంపాలెం చెందిన కే రామకృష్టం రాజు, డి.గోపాలకృష్ణరాజు, జి.జనార్ధన్ రాజు, ఎమ్మార్ పేటకు చెందిన జియుఎస్‌విఎన్ రాజులను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుండి రూ. 43,490లు, 101 ప్లాస్టిక్ కాయిన్స్, 2 బైకులు, 2 కార్లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. పీఎం పాలెం సీఐ రామకృష్ణ నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

### 11.5 కేజీల గంజాయి స్వాధీనం



విశాఖ క్రైమ్ ప్రభాతవార్త

అంతర్ రా ష్ట్ర గంజాయి ముఠాను స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు అరెస్ట్ చేశారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్, ఎస్ఈబీ జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, అసిస్ట ఎన్‌ఫోర్స్‌మెంట్ బి.శ్రీనాధు ఆదేశాల మేరకు ఎస్ఇబి విశాఖపట్నం-4 ఇన్‌స్పెక్టర్, అతని బృందం ఆర్‌పిఎఫ్ బృందంతో కలిసి రైల్ స్టేషన్, జ్ఞానాపురం స్కూటర్ పార్కింగ్ ఏరియా సమీపంలో అనుమానాస్పద ప్రయాణికుల సామాన్లు ఎంట్రన్స్ గేట్ నెంబర్ 4 వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు ఒడిశా రాష్ట్రం పాడువా నుండి బీహార్ రాష్ట్రంకి పాట్నాకి ఎండు గంజాయిని రవాణా చేయడానికి ప్రయత్నిస్తుండగా మిథున్ కుమార్, మున్నా యాదవ్‌లను అరెస్ట్ చేసి వారి నుండి 11.5 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## శాంతి కళ్యాణంతో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు




అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మహాకామేశ్వరి పీఠంలో అమ్మవారి అనుగ్రహంతి పీఠం వ్యవస్థాపకులు మహర్షి యద్దనపూడి అయ్యన్న పంతులు ఆశీస్సులతో గత తొమ్మిది రోజులుగా నిర్వహిం చిన శ్రీ దేవి శరన్న వరాత్రి మహోత్సవాలు గురువారంతో ఏకాదశి శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణంతో ముగిశాయి. శ్రీ వైఖానస ఆగమ సంప్రదాయంలో పి రంగనాధచార్యులు వారి బృందం సాంప్రదాయరీతిలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యోణోత్సవాన్ని నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ ఈ కళ్యాణానికి వ్యాఖ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాకామేశ్వరి పీఠం పీఠాధిపతి శ్రీ మహాశక్తిదేవి, పీఠం కార్యదర్శి వై.విజయ, పీఠం ప్రతినిధులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేయడమైనది గోవింద నామస్మరణతో పీఠం ప్రాంగణం మారుమోగింది.

## విద్యుత్ శక్తి సమర్ధ వినియోగంపై చిత్రలేఖన పోటీలు

పరవాడ,అక్టోబర్6,ప్రభాతవార్త

ఎన్టీపిసి అద్వర్యంలో దేశ, రాష్ట్ర స్థాయిలో విద్యుత్ శక్తి సమర్ధ వినియోగంపై విద్యార్థు లకు చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర స్థాయి నోడల్ అధికారి, ఎన్టీపిసి సింహాద్రి పిఆర్ఓ మల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంపై పూర్తి స్థాయి వివరాలుతో ప్రత్యేకంగా ఒక కరపత్రం విడుదల జేసారు. పాఠశాల స్థాయిలో 5వ,6వ,7వ తరగతుల విద్యార్థులకు ఒక విభాగంగా, 8వ,9వ,10వ తరగతి విద్యార్థులుకు ఒక విభాగంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఈపోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు కేటగిరిలువారిగా దేశ స్థాయిలో కూడా పోటీలు నిర్వహించి రాష్ట్ర, దేశ స్థాయిలో అత్యంత ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రకటించిన నగదు బహుమతి అందజేయనున్నారని తెలిపారు. మరిన్ని వివరాలకు సింహాద్రి ఎన్టీపిసి విశాఖపట్నం వారి ఫోన్ నెంబర్ 08924-1243411 లేదా 9494800036,9849318111 నెంబర్లుకు గాని ఫోన్ చేసి వివరాలు తెల్సుకోవచ్చని ప్రకటించారు.

## జీవిత భీమా పట్ల అవగాహన పెంచుకుని భీమా కలిగి వుండాలి

అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

జీవిత భీమా పట్ల అవగాహన పెంచుకుని భీమా పట్ల అవగాహన పెంచుకుని భీమా కలిగి వుండాలని టాటా ఏఐఏ లైఫ్ డైరెక్టర్ నవీన్ తహిల్యానీ వ తెలిపారు. జీవిత భీమా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ అత్యున్నత శ్రేణి పెర్సిస్టెన్సీ ని భారతీయ భీమా కంపెనీల నడుమ 2022 ఆర్థిక సంవత్సరంలో నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2021 సంవత్సరంతో పోలిస్తే 13వ నెల పుర్సిస్టెన్సీ 2021 ఆర్థిక సంవత్సరంలోని 75.84 శాతం నుంచి 79.48 శాతంకు వృద్ధి చెందింది. టాటా ఏఐఏ లైఫ్ ప్రధానంగా పెర్సిస్టెన్సీ డెత్ క్లెయిమ్స్ సెటిల్‌మెంట్ రేషియో ఆధారంగా పనిచేస్తుందని గత ఆర్థిక సంవత్సరంలో తమ ఇండివిడ్యువల్ డెత్ క్లెయిమ్స్ సెటిల్‌మెంట్ రేషియా 2021 ఆర్థిక సంవత్సరంలోని 98.02 శాతం నుంచి 98.53శాతంకు వృద్ధి చెందిందని ఆయన చెప్పారు.

## నదిలో వ్యక్తి గల్లంతు



నర్సీపట్నం,అక్టోబర్ 6 ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం దుగ్గాడ గ్రామానికి చెందిన నిద్దర సత్తిబాబు 36 ప్రమాదవశాత్తు కాలుజారి వరాహ నదిలో గల్లంతయ్యాడు. అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరాహనది ఉధృతంగా ప్రవహిస్తుంది. దుగ్గాడ గ్రామానికి చెందిన రైతుల పొలాలు వరాహ నది అవతల ఉండటం వలన దుగ్గాల ఆనకట్టు మీదగా రైతుల రాకపోకలు సాగిస్తున్నారు. కురుస్తున్న వర్షాలకు వరి చేలో చేరిన వర్షపు నీరును బయటకు పంపించేందుకు సత్తిబాబు గురువారం సాయంత్రం పొలంలోకి వెళ్లేందుకు ఆనకట్టి మీదగా వరాహన దాటుతున్నాడు ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో గల్లంతయ్యాడు.

## దుర్గా మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నర్సీపట్నం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మూడు రాజధానులకు మద్దతుగా విజయదశమిన పురస్కరించుకొని ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ పార్టీ నాయకులతో కలిసి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం రాజధానిగా కావాలని ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షిస్తున్నారన్నారు అడ్డుపడుతున్న టిడిపి మనసు మార్చాలని అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టామన్నారు. రాష్ట్రంలోని మూడో ప్రాంతాలను మూడు రాజధానుల ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పించారు అన్నారు. 50 ఏళ్లుగా నర్సీపట్నం పాలిస్తున్న పాలకులు సాధించలేనిది ముఖ్యమంత్రి సహకారంతో నర్సీపట్నంకి మెడికల్ కళాశాల తీసుకువచ్చామన్నారు. ఈ నెల 17న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండి ఆదిలక్ష్మి వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి కౌన్సిలర్లు, నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై మహిళా ఆత్మహత్య

గూడెంకొత్తవీధి అక్టోబర్ 6 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో కుటుంబ కలహాల కారణంగా పురుగుల మందు సేవించి గిరిజన మహిళ మృతి చెందిన సంఘటన చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం చోటుచేసుకుంది. గూడెం కొత్తవీధి పోలీసులు అందించిన వివరాల ప్రకారం జీకే వీధి మండలం రింతాడ పంచాయతీ గుర్రాల గొంది గ్రామానికి చెందిన వంతల కుసుమ (35) తరచూ మద్యం సేవిస్తుందన్న విషయంలో భర్త గులాబీ మందలించడంతో గురువారం తెల్లవారుజామున పురుగుల మందు త్రాగి బలవత్మారణానికి పాల్పడిందని ఆమె భర్త వంతల గులాబి తెలిపారు. పురుగుల మందు సేవించిన ఆమెను హుటాహుటిన చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రథమ శిక్షణ నిర్వహించినప్పటికే చికిత్స పొందుతూనే ఆమె మృతి చెందిందని తెలిపారు. జీకేవీధి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి పంచనామ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఆటో ఢీకొన్న సంఘగనలో ఇద్దరికి గాయాలు

తగరపువలస,అక్టోబర్ 4 ప్రభాతవార్త

తగరపువలసలో కొత్త పేటలో నివాసం ఉంటున్న చెన్నా రాము (24) జివిఎంసిలో స్వీపర్ గా పనిచేస్తున్నారు. కాగా ఈనెల 5న పని రాత్రి ముగించుకుని తిరిగి ఇంటికి స్కూటి పై వస్తున్న సమయంలో చిల్లపేట చెరువు దగ్గరకు రాగానే ఎదురుగా వస్తున్న ఆటో స్కూటీని ఢీకొంది. దాంతో చెన్నారాముకు కన్నుకు దెబ్బ తగిలింది. కాగా వెనుక కూర్చుని ఉన్న ఎర్రంశెట్టి వంశీకి తలకు గాయాలయ్యాయి. దాంతో క్షతగాత్రులను ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ ఆచూకీ తెలియరాలేదనీ పోలీసులు తెలిపారు.

## జిమ్ము ప్రారంభం

ఆనందపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం నీల కుండీలు జంక్షన్లో దొంతల ఈశ్వర్ ఆహ్వానం మేరకు జిమ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని బాడీ హబ్ (వ్యాయామశాల) జిమ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

## భూకుంభ కోణాలపై సమగ్ర విచారణ జరిపించాలి సీపీఎం డిమాండ్

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

విశాఖలో పలు భూకుంభ కోణాలు వెలుగు చూస్తున్నాయని, ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం నగర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్, డాక్టర్ బి.గంగారావులు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారాన్ని ఉపయోగించుకుని కొందరు అక్రమార్కులు వేల కోట్ల రూపాయలు భూములను కొల్లగొడుతున్నారన్నారు. దోషులను కఠినంగా శిక్షించి, ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వే నెంబరు 1196, 1197, 1027, 1028లలో సుమారు 15 ఎకరాలు దసపల్లా భూములపై కొంతకాలంగా వివాదం నడుస్తోందన్నారు. ఈ భూములు విలువ సుమారు 2000 కోట్లు రూపాయలని, 2001లో సర్వే శాఖ ఈ భూములను 22ఎ నిషేధిత జాబితాలో చేర్చి 667 జీవోను జారీ చేసిందన్నారు. ఈ భూములను కాజేయడానికి అక్రమార్కులు దీర్ఘకాలంగా ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆనందపురం మండలం దబ్బంద గ్రామం సర్వే నెంబరు 23లో 1970 లో 120 మంది పేదలకు 80 ఎకరాలు సాగు కోసం కేటాయిస్తే, 2018 లో ప్రభుత్వం టిడ్కో ఇళ్ల కోసం దళితులు, గిరిజనులనుంచి ల్యాండ్ పూలింగ్ చేసిందన్నారు. వీటిలో 66 ఎకరాల్లో టిడ్కో ఇళ్లు నిర్మించగా, మిగిలిన 14 ఎకరాల్లో గాంధీ రెడ్డి అనే వ్యక్తి స్వాధీనం చేసుకుని అనుభవిస్తున్నారని ఆయన ఆయన ఆరోపించారు. వీటితోపాటు సర్వే నెంబరు 10లో నరసింహా చెరువును అక్రమించి సుమారు 6.8 ఎకరాల్లో జీడి, మామిడి, కొబ్బరి తోటలు వేశారని, ప్రభుత్వం ఈ భూములను స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రుషికొండ సర్వే నెంబరు 29/1లో 4.97 ఎకరాలు ఎకరాలు చెన్నాదాస్ అక్రమణలో ఉందని, ఈ భూమి విషయం రెవిన్యూ అధికార్లు ధృవీకరించిన ఇప్పటివరకు చర్యలు లేవన్నారు. సర్వే నెంబరు 29/2లో సుమారు 3 ఎకరాలు బడా వ్యక్తులు ఆక్రమణలో ఉన్నాయన్నారు. అదేవిధంగా రుషికొండ స్వర్ణభారతినగర్‌లో సర్వే నెంబరు 17/1,2, 5లో ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వారికి 60 గజాలు వంతున 400 మందికి పట్టాలు ఇచ్చిందని, ఈ ప్రాజెక్టులో పార్కులు, రోడ్లు ఓపెన్ ప్లేస్ తదితర ప్రజా అవసరాలకు కేటాయించిన ఎకరన్నర భూమి కబ్జాకు గురైందన్నారు. సర్వే నెంబరు 17లో ప్రభుత్వ భూములకు నకిలీ పట్టాలు తయారు చేసి చెన్నాదాస్ అక్రమాలకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. ప్రభుత్వం వీటిపై విచారణ చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఆనందపురం మండలం కుసులవాడలో 1970లో ల్యాండ్ సీలింగ్ మిగుల భూమి సుమారు 43 ఎకరాలు సర్వే నెంబరు 98, 108లో ఎస్సీ, బిసీలు 43 కుటుంబాలకు కేటాయించిందన్నారు. పద్మనాభం, శొంఠ్యాం మధ్య ఈ భూమి విలువ సుమారు 100 కోట్ల రూపాయలు ఉంటుందన్నారు. వీటిపై కొంతమంది పెద్దలు కన్ను పడిందని, ల్యాండ్ పూలింగ్ పథకం వేశారని, ఎకరాకు 13 లక్షల రూపాయలకు చెల్లించి లాక్కోవాలని చూస్తున్నారని వారు తెలిపారు. ఈ అంశాలన్నింటినీ పలు పత్రికల్లో వార్తలు వెలువడుతున్న ప్రభుత్వం పట్టించుకోపోవడం విడ్డూరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను రాజధానిగా చేస్తామన్న ప్రకటనలో అక్రమార్కులు భూదందాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. అధికార అండతో వేల కోట్ల రూపాయల విలువైన భూములను అన్యాక్రాంత మవుతున్నాయని వారు ఆరోపించారు. ఈ భూములు అక్రమణలపై సమగ్ర విచారణ చేయించి,అక్రమణదార్లను శిక్షించాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

## విద్యార్థులు నైపుణ్యాభివృద్ధితో పాటూ పరిశోధనల పట్ల మొగ్గు చూపాలి


అల్లిపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి తో పాటూ పరిశోధనల పట్ల మొగ్గు చూపాలని అమెజాన్ ఇండియా కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ మార్కెటింగ్ డైరెక్టర్ కిషోర్ తోట తెలిపారు. భారతదేశంలో అమెజాన్ లైవ్ ప్రారంభించారన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌లతో అమెజాన్ డాట్ ఇన్ యాప్‌లో లైవ్ షాపింగ్ స్ట్రీమ్‌లను క్రియాశీలకంగా నిర్వహిస్తుందన్నారు. కస్టమర్ గ్రోత్ తమవివిధ అవసరాలను నెరవేర్చుకునేందుకు ఆమెజాన్ యాప్‌ని మళ్లీ సందర్శించే వినియోగదారుల సంఖ్య అధిక రెండంకెల వృద్ధిని సాధించిందన్నారు. అమెజాన్ డాట్ ఇన్ లో 7ప్రాంతీయ భాషలలో పది లక్షల మంది వినియోగదాఉలు షాపింగ్ చేసారన్నారు. అమెజాన్ ఈజీ ద్వారా 2022 లో 2 మలియన్లకు పైడా వినియోగదారుల షాపింగ్ చేసారని చెప్పారు.

## రహదారి సౌకర్యం కల్పించండి మహాప్రభో

### అంతాడ పంచాయితీ ప్రజల ఆవేదన

కొయ్యూరు, ప్రభాతవార్త



తమకు రహదారి సౌకర్యం కల్పించాలంటూ మండలంలోని అంతాడ పంచాయితీ పరిధి మారుమూల గ్రామాల ప్రజలు ప్రాధేయపడు తున్నారు. పంచాయితీపరిధిలోని డేకురాయి, టంకలపనుకు, గర్డ, పారికెల, గంపరాయి, ఎద్దుమామిడి, సింగధార గ్రామాలకు ఇప్పటికి రోడ్డుసదుపాయం లేదు. దీనితో ఈ గ్రామాల ప్రజలు నిత్యావసర సరుకులకు బహిరంగ మార్కెట్‌కు వెళ్లాలన్నా, అలాగే అనారోగ్యంతో బాధపడుతున్నవారిని చికిత్సకై తరలించాలన్నా రోడ్డులేక అవస్థలు పడుతున్నారు. ఒక్కోసారి అనారోగ్యంతో ఉన్నవారిని, నిండుగర్భిణీలను డోలీమోతలతోనే ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఎన్నికల సమయంలో వచ్చే రాజకీయ నాయకులు అటుపై తమను పట్టించుకోవడం లేదని, అలాగే అధికారులు తమ గ్రామాలకు వచ్చిన పాపానపోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు రహదారి సౌకర్యం కల్పించాలని అంతాడ పంచాయితీ గ్రామస్థులు కోరుతున్నారు.

# ఒకచోటే అభివృద్ధి జరిగితే మిగిలిన ప్రాంతాల పరిస్థితేంటి ?

## అమరావతి శాసన రాజధానిగా ఉంటుంది

## అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

**అనంతపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త బ్యూరో:** ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూనే అభివృద్ధి వికేంద్రీకరణ చేయడమే తమ అజెండా అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అభివృద్ధి అంతా ఒకే చోట జరిగితే రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో మూడు రాజధానుల ఏర్పాటుకు మద్దతు తెలుపుతూ వాటికి ఎదురవుతున్న అడ్డంకులు తొలగిపోవాలంటూ



టెంకాయ కొడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ఎమ్మెల్యే అనంత ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు నగరంలోని సూర్యనగర్ రోడ్డులో వున్న మల్లాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఒక ప్రాంతం అభివృద్ధి మాత్రమే కోరుకునే వారి మనసులు మార్చాలని అమ్మవారిని వేడుకుంటూ ఆలయం ఎదుట కొబ్బరికాయలు కొట్టారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి, అందులో అమరావతి వుండాలి, వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యం అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ 1953లో కర్నూల్ రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, 1956లో హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. అప్పటి నుండి హైదరాబాద్ కేంద్రంగా అభివృద్ధి అంతా కేంద్రీకృతం కావడంతో 2014లో రాష్ట్ర విభజన తరువాత వెనుబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలు తీవ్రంగా నష్ట పోయాయని చెప్పారు. మరోసారి ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండడానికి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికార, అభి వృద్ధి, వికేంద్రీకరణకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తరువాత 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి, బిజెపితో పాటు ఆ పార్టీలకు మద్దతుగా నిలిచిన జనసేన ప్రజలను తీవ్రంగా మోస గించాయని మండి పడ్డారు. ఐదేళ్ల అధికారంలో వుండి ఎలాంటి అభివృద్ధి చేయ లేకపోయారని విమర్శించారు. అమరావతిలో జరుగుతోంది రియల్ ఎస్టేట్ వ్యాపార మేనని, అక్కడ పేద, మధ్య తరగతి ప్రజలు జీవించే పరిస్థితి లేదని చెప్పారు. పదేళ్ల హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాల్సి వున్నా చంద్రబాబు ఎందుకు వదిలిపెట్టి వచ్చేశారన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమన్నారు. భవిష్యత్తులో విభజన సమస్యలు రాకుండా వుండేందుకే విశాఖ కేంద్రంగా పరిపాలన రాజధాని, అమరావతి కేంద్రంగా శాసనరాజధాని, కర్నూల్ కేంద్రంగా న్యాయరాజధాని ఏర్పాటు చేయాలని సిఎం జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు.

అమరావతి అభివృద్ధికి తాము కట్టుబడి వున్నామని, అందుకే అక్కడ శాసనరాజధాని ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. అందరూ బాగుండాలన్న ఆలోచనతో సంక్షేమ, అభివృద్ధి యజ్ఞం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు రాక్షసుల్లా అడ్డుకుంటున్నారని వాళ్లకు మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు మాత్రమే 26 జిల్లాల గురించి ఆలోచిస్తున్నాయని, మూడు రాజధానుల ఏర్పాటుకు ప్రజల మద్దతు వుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ మహమ్మద్‌వసీం, డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, పట్ట భద్రుల ఎం ఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, మార్కెట్ యార్డుచైర్మన్ ఫయాజ్, మాజీ మేయర్ రాగే పర శురాం, కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్య కర్తలు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.



## ధర్మవరం రైల్వే గేటును ఢీ కొట్టిన ఆటో

### - కేసు నమోదు చేసిన పోలీసులు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 6 ప్రభాతవార్త** రైలు వస్తుండటంతో రైల్వే గేటు మూసివేస్తున్న సమయంలో తానే ముందుగా వెళ్ళాలనే ఆత్రుతతో ప్రవర్తించిన ఓ ఆటో డ్రైవర్ తన ఆటోను దురుసుగా ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో స్థానిక ధర్మవరం రైల్వే గేటును ఢీ కొట్టడంతో గేట్ దెబ్బతింది. అదృష్టవశాత్తు సదరు గేట్‌మెన్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ఘోర ప్రమాదం తప్పింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో బుధవారం గుంతకల్లు-కల్లూరు సెక్షన్లో ఉదయం 11.45 గంటల సమయంలో జీఎఫ్‌పీఏ/ఎన్ఎంజీ/32542 నంబర్‌గల రైలు వస్తుండటంతో గుంతకల్లు-గూళపాళ్యం రైల్వే స్టేషన్ల మధ్య, కిలోమీటరు నంబర్ 278/5-6 వద్దగల ట్రాఫిక్ విభాగానికి చెందిన 157 ఇంటర్లాక్డ్ లెవెల్ క్రాసింగ్ గేట్ (ధర్మవరం గేట్)ను గేట్‌మెన్ షబ్బీర్ మూస్తున్న క్రమంలో గేట్‌ను లేవనెత్తే అడ్డంకి కంచె (జారి విడిచే పరికరం)ను ఓ ఆటో డ్రైవర్ తానే ముందుగా వెళ్ళాలనే ఉద్దేశంతో ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడటంతో స్థానిక ధర్మవరం రైల్వే గేటును ఢీ కొట్టుకొంటూ వెళ్లిపోయాడు. ఈ సంఘటనతో ధర్మవరం గేట్ దెబ్బతినింది. విధి నిర్వహణలో ఉన్న రైల్వే గేట్‌మెన్ షబ్బీర్ ఈ సంఘటన వివరాలను అప్పటికప్పుడు తన అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. వెనువెంటనే స్పందించిన అధికార యంత్రాంగం, సిగ్నల్, టెలికాం అధికారులకు తెలపడంతో మధ్యాన్నం 3 గంటల సమయంలో దెబ్బతిన్న గేట్‌ను మరమ్మతులు నిర్వహించి సరిదిద్ది, పునరుద్ధరించడంతో రైళ్ళ రాకపోకలను నిర్వహించారు. రైల్వే అధికారులు పిర్యాదు మేరకు పోలీసులు సదరు ఆటో డ్రైవర్‌పై రైల్వే చట్టం 154, 174 కింద కేసు నమోదు చేసుకొని (క్రైం నంబర్ 243/2022) విచారణ చేపట్టారు.

# శ్రీకాళహస్తిలో ముగిసిన దసరా మహోత్సవాలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో గత పదిరోజులుగా నిర్వహించిన దసరా మహోత్సవాలు ముగిసాయి. బుధవారం కనకాచలంపై వెలసిన దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసి శాంతి అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారు, ముత్యాలమ్మఆలయం, ఏడుగంగమ్మల ఆలయం, సంతమైదానంలోని అంకాళమ్మ ఆలయం, కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారు భాస్కరపేటలోని నల్లగంగమ్మల అమ్మవారు, ఉప్పువీధి, బజారువీధుల్లో వెలసిన వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. కాగా వేడాం గ్రామంలో వెలసిన దక్షిణకాళికాదేవి ఇక కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో విశేషాలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక ఏడుగంగమ్మల అమ్మవారు, శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన జ్ఞానప్రసూనాంబ అమ్మవారు, బొమ్మల కొలువులో ఉన్న జ్ఞానప్రసూనాంబ అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. కాగా కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ సంతమైదానంలోని అంకాళమ్మ, బంగారమ్మ కాలనీలోని బంగారమ్మ అమ్మవార్లు వివిధ అలంకరణలో దర్శనమిచ్చారు. కాగా పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శీతలాంబ ఆలయం వద్ద చివరిరోజు స్కిట్ మాజీ ఛైర్మన్ వి.గురుధశరధన్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి ఏడాది కొత్తపేటలోని శీతలాంబ ఆలయం వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన అమ్మవారికి ప్రతిరోజు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. దుర్గమ్మ కొండపైకి రెండు వైపుల మెట్ల మీద విద్యుత్‌దీపాలు కనువిందుచేశాయి. ఐఓ వికె సాగర్‌బాబు ధర్మకర్తల మండలి సూచనలతో దసరా ఉత్సవాలను ఘనంగా ముగించినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది కనకాచలం, ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఈ ఏడాదికొత్తగా ధర్మకర్తల మండలి ఉండటంతో ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత కల్గింది. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించారు. పొన్నాలమ్మ ఆలయంలో హోమాలు: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా ఉత్సవాల సందర్భంగా పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్ని యువకులు సత్రవాడ ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో నిర్వహించిన హోమాలకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



## మోతుగూడెంలో గంజాయి పట్టివేత

**మోతుగూడెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు చింతూరు సర్కిల్ మోతుగూడెం సబ్ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి.సత్తిబాబు వారి సిబ్బందితో కలిసి మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన మహేంద్ర (ఎక్స్ యువి) కారును ఆపి తనిఖీ చెయ్యగా ఒక ప్లాస్టిక్ బస్తాలో తరలిస్తున్న 25 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారు 75వేలు ఉంటుందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. పట్టుబడిన నలుగురు ముద్దాయిలను విచారించారు. వారు డొంకరాయి సమీ పాన ఉన్న బురదకోట గ్రామం నుండి మహా రాష్ట్రలో ఉన్న తానే జిల్లాకు తరలిస్తున్నట్లు ముద్దాయిలు ఒప్పుకున్నారు. వీరిని అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు మోతుగూడెం సబ్ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి.సత్తిబాబు తెలిపారు. వీరిలో ఒకరు అల్లూరి సీతారామరాజు జిల్లాకి చెందిన వారు కాగా మిగిలిన ముగ్గురు మహారాష్ట్రకి చెందిన వారని పేర్కొన్నారు. ఆయన వెంట ఏఎస్సై సువరన్న బాబు, కానిస్టేబుల్ రవిచంద్ర, సత్తిబాబు, రాజేశ్వరరావు, కానిస్టేబుళ్లు సన్యాసి రావు, మురళీ, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇప్పటికే హైదరాబాద్ వదులుకున్నాం, మళ్లీ ఆ పరిస్థితి రానివ్వద్దు

### కొడాలి నాని

**విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్న రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజల కోసమే ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానుల నిర్ణయం తీసుకొన్నారని మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు. మూడు రాజధానులకు అమ్మవారి ఆశీస్సులుండాలని కాంక్షిస్తూ కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం లోని కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ ఏ పనిని చేపట్టిన దాని వెనుక ఉద్దేశం ప్రజాప్రయోజనం కోసమేనన్నారు. అమ రావతి ఉద్యమాన్ని దేవుళ్ళు, ప్రజలు హర్షించరని వ్యాఖ్యానించారు. కులాలు, పార్టీల కోసమో కాక, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలకు ద్రోహం చేయకూడదనే సిఎం జగన్ మూడు రాజధానుల నిర్ణయాన్ని తీసుకున్నారన్నారు. రాష్ట్ర సంపద అంతా ఒకే చోట పెడితే ప్రాంతీయ విద్వేషాలు వస్తాయన్నారు. గతంలో అభివృద్ధిని కేవలం హైదరాబాద్‌పైనే కేంద్రీకరించారన్నారు.

# వికేంద్రీకరణతోనే ఏపి సమగ్రాభివృద్ధి

## ఎంపి విజయసాయి రెడ్డి



**విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఏపీ పూర్వ సీఎం నారా చంద్రబాబునాయుడు అమెరికా నుంచి అమరావతి వరకు ఏ విషయంపైనైనా అనర్గళంగా మాట్లాడగలరని, తిరుపతి వెంకటేశ్వర యూనివర్శిటీలో ఎంఏ అర్థశాస్త్రం చదివినా గానీ తన విస్తృత అనుభవంతో రాజకీయాలపై తనదైన శైలిలో ఆయన విశ్లేషిస్తారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. దసరా పండుగ రోజు బుధవారం బెజవాడ కనకదుర్గమ్మ తల్లి దర్శనం చేసుకున్నాక చంద్రబాబు ఇదే పనిచేశారని, ప్రస్తుతం రాజధాని అమరావతిపై పాలకపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ వైఖరిపై ఆయన విరుచుకుపడడంపై ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. మహిషాసురవమర్ధిని దర్శనభాగ్యం పొందిన టిడిపి నేతకు అమరావతి తప్ప మరో విషయం కనపడడం లేదన్నారు. ఒకపక్క సీఎం జగన్ తన 40 నెలలు పాలనతో రోజురోజుకు జనాధరణ పెంపొందించుకుంటుండగా, చంద్రబాబు మా త్రం అస్తమానం అమరావతి, 2024 అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం అంటూ చాలా తొందరలో ఉన్నట్టు కనపడుతున్నారని ఆయన విమర్శించారు. ఒకప్పుడు దేశ రాజధాని ఢిల్లీలో చక్రం తిప్పాను అని చెప్పుకున్న గ్లోబల్ లీడర్ చంద్రబాబు నేడు పండుగ పూట కూడా ధైర్యంగా తెలంగాణా నేత పెడుతున్న పార్టీపై వ్యాఖ్యానించడానికి భయపడడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. కెసిఆర్ జాతీయ పార్టీ బీఆర్ఎస్ రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ వైఖరి అవలంభిస్తుందోననే అలజడి ఆయనలో కనిపిస్తోందన్నారు. జాతీయ రాజకీయాల్లో తనకు ఎలాంటి పాత్ర వద్దనుకుంటున్న మాజీ సీఎం చంద్రబాబుకు అమరావతే స్వర్గసీమ, అందుకే ఎప్పుడూ దాని గురించే ఆయన ఆరాటం, పోరాటం, దేశం ఏమైతే నాకేమిటనే కొత్త ధోరణిలో ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. మహిళా సాధికారతకు సీఎం జగన్ పెద్ద పీట వేశారని, రాష్ట్రంలో లక్షమంది మహిళలకు సొంతింటి కలను నెరవేర్చే మహత్తర యజ్ఞానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. పేదలందరికీ ఇళ్ల పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షలకు పైగా ఇళ్లను నిర్మిస్తునారన్నారు.

# ఆకలి మరణాలు రాష్ట్రంలో ఉండకూడదు

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి

**అద్దంకి , ఆక్టోంబరు , 06 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆకలి మరణాలు చోటు చేసుకోకూడదనే ప్రధాన లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌ఫుడ్ కమీషన్ పనిచేస్తుందని ఎ.పి.ఫుడ్ కమీషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన స్థానిక ఆర్అండ్‌బి అతిధి గృహంలో విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌షాపులు, అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్నం భోజన పథకం లాంటి ద్వారా ప్రజలకు పౌష్టిక ఆహారం అందించడమే లక్ష్యంగా ఈ కమీషన్ పనిచేస్తుందని విజయప్రతాప్‌రెడ్డి వెల్లడించారు. జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా ఆకలి మరణాలు ఉండకూడదని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2013 చట్టాన్నిఅనుసరించి ఎపిలో ఆహార భద్రత కమీషన్‌ను చేసారని దీనికి తాను రెండవ చైర్మన్‌గా, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నియమించారని అన్నారు. అందులో భాగంగా తాను బాధ్యతలు చేపట్టినాటి నుండి మార్చి 2 నుండి తాను రాష్ట్రంలో ఇప్పటికి 15 జిల్లాలో రేషన్‌షాపులు, అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథక సెంటర్లను పరిశీలించానని, మరో 11 జిల్లాలో డిసెంబరు నాటికి ఈ తనిఃలు పూర్తి చేస్తానని అన్నారు. ఈ తనిఖీలలో వచ్చే లోపాలను ఎప్పటికప్పుడు తీసుకెళుతున్నట్లు ఆయన వివరించారు. ప్రధానంగా సివిల్ సప్లయి ద్వారా సరఫరా చేసే బియ్యం, పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అనేది కూడ తాను పరిశీలిస్తున్నట్లు వివరించారు. పౌష్టిక ఆహారం అందించాలని లక్ష్యంతో హాస్టల్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్నభోజన పథకాల నిర్వహణ, వాటిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వివరించారు. ఆకలి మరణాలు, పౌష్టకాహార లోపం, అనేవి రాష్ట్రంలో ఎక్కడా చోటు చేసుకోకుడాదని ప్రధాన లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు ఆయన వివరించారు. బాలింతలు, పిల్లతల్లులు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న మేలు రకమైన బియ్యం ప్రతిపక్షపార్టీలు ప్లాస్టిక్ బియ్యంగా ప్రచారం చేస్తున్నారని అది సత్యమని ఆయన వెల్లడించారు. మేలు రకమైన బియ్యంలో 50గ్రాములు పోస్టుపే రైస్ కలుపుతారని వాటి ద్వారా అవసరమైన ప్రోటిన్స్ లభిస్తాయని ఆయన వివరించారు. బలమైన ఆహారం అందించాలనే ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న తనిఖీలలో ఆయా శాఖల అధికారులు, ఆయా ఏజన్సీల నిర్వహుకుల పనితీరును నిశతంగా పరిశీలిస్తున్నామని ఎక్కడైనా లోటు పాట్లు జరిగితే సరిదిద్దుతూ వారికి అవగాహన కలిగిస్తూ ముందుకు వెళుతున్నామని అవసరమైన విషయాలను దిద్దుబాటు కొరకు సవరణలు చేయాల్సిన విషయాలను ప్రభుత్వ దృష్టికి తెసుకెళుతున్నట్లు ఆయన వివరించారు. జనవరి నుండి నిర్వహించబోయే తనిఖీలలో పొరపాట్లు, అవకతవకలు చోటు చేసుకుంటే కఠినమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన హెచ్చరిచ్చారు. ప్రభుత్వ చేస్తున్న ఈ ఆహార భద్రత కార్యక్రమంలో ఎక్కడైనా లాభా పేక్ష, అవకతవకలు చోటు చేసుకుంటే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి గురువారం అద్దంకి పట్టణంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం మొదటగా సివిల్ సప్లయిస్ ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆయన పరిశీలించారు. రేషన్‌షాపు డీలర్లుకు బియ్యం పంపిణీ చేసే సమయంలో కచ్చితంగా తూకం వేసి పంపిణీ చేయాలన్నారు. అక్కడ నుండి కట్టకిందపాలెంలోని 5నెంబరు రేషన్‌షాపును పరిశీలించారు. మెబైల్ వాహనానికి సరఫరా చేస్తున్న బియ్యం రికార్డులను ఆయన పరిశీలించి రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. మెబైల్ వాహనం ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ, తూకాలను పరిశీలించారు. ఆనంతరం కట్టకిందపాలెంలోనే అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడ పరిశీలించి పిల్లలకు పంపిణీ చేస్తున్న ఆహార పదర్థాలను పరిశీలించారు. రికార్డుల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని అంగన్‌వాడీ టీచరుకు సూచించారు. అదే విధంగా గుర్రాలకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడ ఆయన పరిశీలించారు. రికార్డుల నిర్వహణలోని లోపాలను గుర్తించి, వాటిని సక్రమంగా నిర్వహించేలా చూడాలని ఆయన వెంట అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సివిల్ సప్లయిస్, అంగన్‌వాడీ, హెల్త్ ఐసిడిఎస్, రెవిన్యూ, తదితర శాఖల అధికారులు, ఉన్నారు.



## నేడు 6,10 వార్డులలో బాదుడే బాదుడు

**అద్దంకి , ఆక్టోబరు , 06 ప్రభాతవార్త :** అద్దంకి పట్టణంలోని 6,10వార్డుల పరిధిలో పట్టణ తెలుగుదేశంపార్టీ ఆయా వార్డుల తెలుగుదేశంపార్టీల ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించనున్నారు.

అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం అధిక ధరలను ప్రజలపై మోపిన దృష్యా నిరసనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

సాయంత్రం 5గంటలకు మొదట 6వ వార్డులో ప్రారంభించి, 10వ వార్డులో కూడ కొనసాగించనున్నట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు.

## అజ్మీర్ ఖ్వాజా బాబా సూఫీతత్వం ప్రపంచ మానవాళికి అనుసరణీయం

**వేమూరు, అక్టోబరు 6, ప్రభాతవార్త :** రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గాలో వేంచేసి వున్న హుజూర్ హజరత్ సయ్యద్ ఖ్వాజా మొయినుద్దీన్ హసన్ చిష్టీ సంజరి అజ్మీరి గరీబ్ నవాజ్ (ర.అ) వారి దర్గాను బాబా సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాగ్దాది ఔలియా (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో ఎబిఎస్‌టిఎ జంపని షరీఫ్ ఫౌండర్, అతా మొహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షాతాజ్ ఖాదరీ బాబా వారి భక్తులతో వెళ్లి దర్గాలో కన్నుల పండువగా మహాదివ్య సందర్శనం చేసుకొని దర్గాకు కులమతాల కతీతంగా వచ్చిన భక్తులకు లంగర్ షరీఫ్ (అన్నదానం) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అజ్మీర్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు, దువాతో సజ్జాదా నషీన్‌లు దీవించి ఆశీర్వదించారు. అజ్మీర్ ఖ్వాజా బాబా దర్గాలో ప్రత్యేక చాదర్, సందల్ సమర్పించిన నిజాంబ, బాబా వారి భక్తులు భక్తి పారవశ్యంతో పులకించి పునీతులయ్యారు.



భక్తులకు లంగర్ షరీఫ్ (అన్నదానం) నిర్వహిస్తున్న నిజాంబ



సమావేశంలో మాట్లాడుతున్న అభివృద్ధి వికేంద్రీ కరణ సమితి సాధన సమితి సభ్యులు

# మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి పరచాలి

## అభివృద్ధి వికేంద్రీ కరణ సమితి సాధన సమితి

**అనంతపురం, అక్టోబర్ 06, ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రద్ రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి పరచాలని అభివృద్ధి వికేంద్రీకారణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ పాలక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో పర్యటించి చైతన్య సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్య వంతులను చేస్తామన్నారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అనాధిగా రాయలసీమ తీవ్రమైన అన్యాయం జరుగుతోందని, దాని పర్యవసానమే రాయలసీమలో వలసలు, ఆత్మహత్యలు అన్నారు. నాటి పాలకులు అభివృద్ధి అంతా హైదరాబాద్‌కుతఈసుకోవడం మూలంగానే రాష్ట్రం రెండుగా చీలిపోయిందని, నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత అయినా ఈ ప్రాంత నాయకులు, రాజకీయ పార్టీలు కళ్ళు తెరవకుండా మరలా పాతపద్ధతిలోనే నడుస్తున్నారని, దీని వల్ల రాబోయే కాలంలో రాయలసీమ మరింత గడ్డు పరిస్థితులు ఎదుర్కొలసి వస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం ఏకకాలంలో అభివృద్ధిని మూడు ప్రాంతాలకు సమానంగా పంచాలని డిమాండ్ చేశారు. అప్పుడు అన్ని ప్రాతంతాలకు సమన్యాయం జరుగుతుందని, అభివృద్ధి ఒకే చోట కేంద్రీకరణ వల్ల ప్రాంతీయ అసమానతలు పెరిగి వేర్పాటు వాదానికి దారి తీస్తాయన్నారు. కావున రాయలసీమ ప్రాంతంలో గ్రామగ్రామాన అభివృద్ధి వికేంద్రీకరణ కోరుతూ చైతన్య సదస్సులు నిర్వహించాలని ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మేధావులు, రైతులు, కూలీలు, మహిళలు, కవులు, కళాకారలు రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. చైతన్య సదస్సుల తరువాత ఈ ప్రాంతానికి ద్రోహం తలపెట్టే రాజకీయ పార్టీలను అడుగుపెట్టబోనివ్వమనే ఉద్యమాలను తీసుకోబోతున్నామని అన్ని రాజకీయ పార్టీలను హెచ్చరించడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ, ప్రధాన కార్యదర్శి హనుమన్న, సమితి సభ్యులు అప్పి రెడ్డి, హరినాథ్ రెడ్డి, నబిరసూల్, అడ్వకేట్ సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసులు, అలీ, టీచర్ ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పశ్చిమ నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

**విశాఖపట్నం (అల్లిపురం) అక్టోబర్ 6, ప్రభాతవార్త:** అంగరంగ వైభవంగా అట్టహాసంగా, అతి వైభవంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయం టీటీడీ చైర్మన్ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి చేతుల మీదుగా గురువారం వైభవంగా ప్రారంభించబడింది. విశాఖపట్నం మర్రిపాలెం కూడా లేఅవుట్ నందు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్
ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ కార్యాలయం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపీ ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణీ, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్ కె రెహమాన్, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు.

## మూడు రాజధానులకు మద్దతుగా దసరా పూజలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త



వికేంద్రీకరణ మరియు మూడు రాజధానులకు మద్దతుగా విజయదశమినాడు పూజలు నిర్వహించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ పిరియా విజయ పూజలు నిర్వహించారు. శివరామకృష్ణ కమిటీ సిఫార్సులను పక్కన పెట్టారని అన్నారు. గతంలో హైదరాబాద్ అభివృద్ధి చేసి మిగిలిన ప్రాంతాలు నష్టపోయాయని గత చరిత్రను గుణపాఠంగా తీసుకుని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ ఛైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, డిసిఎంఎస్ ఛైర్పర్సన్ చల్లా సుగుణ, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, చాట్ల తులసీదాస్‌రెడ్డి, నీలాపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జమ్మిచెట్టుకు పూజలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

విజయదశమి సందర్భంగా స్థానిక పెద్ద జగన్నాధస్వామి ఆలయంలో గల జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు. పాండవులు అరణ్యవాసం అనంతరం జమ్మిచెట్టు వద్ద దాసిన ఆయుధాలను విజయదశమి రోజు తీసుకుని విజయం సాధిస్తారు. దీనికి గుర్తుగా విజయదశమి నాడు పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అర్చకులు రాంప్రసాద్ సిద్ధాంతి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. రావణ సంహార అనంతరం శ్రీరాముడు కూడా జమ్మిచెట్టుకు పూజలు చేశారని ఆదిపరాశక్తి అంశగా జమ్మిచెట్టును ఆరాధించడం ఆనవాయితీ అని చెప్పారు. అనంతరం లక్ష్మిదేవికి హారతి సమర్పించారు

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

స్థానిక ఎంవిఐ కార్యాలయం సమీపంలో ద్విచక్ర వాహనం వెనుక నుంచి మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. బుడ్డెపుపేటకు చెందిన కల్లిహేమంత్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిర్వహించిన అనంతరం బరంపురంనకు తరలించారు. బెల్లుపడ కాలనీకిచెందిన చౌదరి తిరుపతిపట్నాయక్, నాయుడు గోపిలకు గాయాలయ్యాయి. ప్రమాదానికి కారకుడైన రత్తకన్నకు చెందిన నేతింటి అప్పారావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్సై కె.గోవిందరావు చెప్పారు.

## కేశుపురం గ్రోయిన్‌కు రూ.28 లక్షలు నిధులు మంజూరు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలం కేశుపురం బాహుదా గ్రోయిన్ నిర్మాణానికి 28లక్షల రూపాయలు మంజూరైనట్లు జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రి అభివృద్ధి నిధుల నుంచి జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేయడం పట్ల కలెక్టర్‌కు, జెడ్పీ ఛైర్పర్సన్‌కు, సాయిరాజ్‌కు జెడ్పీటిసి నారా యణమ్మ, ఎంపిపి బోర పుష్ప, ఉప్పాడ రాజారెడ్డి, కారంగి మోహనరావు, తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు జిల్లా జట్టు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఈ నెల 7 నుంచి 9 వరకు గుంటూరు జిల్లా రేపల్లెలో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపికైనట్లు ఇన్‌చార్జ్ దుర్గాప్రసాద్ చెప్పారు. టెక్కలి, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం ప్రాంతాల నుంచి 71 మంది విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు. వీరికి సలహాదారు పి.రాజేష్, వై.వెంకటరెడ్డి, పిలక విజయభాస్కర్‌లు అభినందనలు తెలియజేశారు.

## రెండు రెట్ల వృద్ధిని నమోదు చేసిన షాప్సీ

బలగ, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ప్రముఖ హైపర్‌వాల్యూ ఈకామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటైన షాప్సీ ఇటీవల ముగిసిన తొమ్మిదవ ఎడిషన్ ద బిగ్ బిలియన్ డేస్ (టీబీబీడీ)లో పాల్గొనడంతో పాటు వినియోగదారుల నుంచి అపూర్వ ఆదరణ సొంతం చేసుకుందని ఫ్లిప్‌కార్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, న్యూ బిజినెస్ హెడ్ ఆదర్శ్ మీనన్ చెప్పారు. ఈ పండుగ షాప్సీపై వినియోగదారులు గత టీబీబీడీతో పోలిస్తే ఆరు రెట్లు వృద్ధి చెందారన్నారు. టియర్2, టియర్3 నగరాల నుంచి అపూర్వమైన వృద్ధి నమోదు అయిందని, షాప్సీ కొత్తగా రికమెండేషన్ ఇంజిన్‌ను వినియోగదారుల ప్రాధాన్యత కనుగుణంగా పరిచయం చేసిందన్నారు. షాప్సీ వద్ద, తాము ప్రతి భారతీయునికి డిజిటల్ ఆధారిత వాణిజ్యం చేరువ చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. దేశంలో ప్రతి ఇంటికి చేరువయ్యే రీతిలో రూపకల్పన చేయబడిన షాప్సీ నిత్యం మారుతున్న వినియోగదారుల అవసరాలను తీర్చడంతో పాటుగా వారికి వినూత్నమైన షాపింగ్ అనుభవాలను అందించడాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు.

## డబ్ల్యుడీబ్లూ ఎస్ఎన్ 570, పీసీ అప్‌గ్రేడర్‌ల కోసం ఎన్‌విఎంఈ ఎస్ఎస్‌డి ఒక గొప్ప బడ్జెట్

అరసవిల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

వేగవంతమైన డిజిటల్ యుగంలో పీసీ పనితీరును అప్‌గ్రేడ్ చేయడానికి, పెంచడానికి చూస్తున్నామని వెస్ట్రన్ డిజిటల్ ప్రతినిధి తెలిపారు. వెస్ట్రన్ డిజిటల్ డబ్ల్యుడిబ్లూ ఎస్ఎన్570 అనేది అప్‌గ్రేడ్ కోసం చూస్తే ఈ కిందవి పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. డబ్ల్యుడిబ్లూ ఎస్ఎన్570 స్లిమ్ ఎం.2 2280 ఫారమ్ ఫ్యాక్టర్‌లోఅందుబాటులో ఉందన్నారు. ఇందులో 250 జీబీ, 500 జీబీ, 1 టీబీ, 2 టీబీ ఉన్నాయన్నారు. ఐదేళ్ల వారంటీతో కలదన్నారు. అమెజాన్ ప్రకారం 250 జీబీ ధర రూ.2,720తో మొదలవుతుందన్నారు. 2టీబీకి రూ.20,999లు వరకు ఉంటుందన్నారు. 1టీబీ వెర్షన్ కోసంకంపెనీ గరిష్టంగా 3500ఎంబిపిఎస్ రీడ్ స్పీడ్, 3000 ఎంబిపిఎస్ రైట్ స్పీడ్‌ను అందిస్తుందన్నారు. ఇది బ్రాండ్ అత్యుత్తమ సాటా ఎస్ఎస్‌డిల కంటే మీ సిస్టమ్‌ను 5ఎక్స్ వరకు వేగంగా అమలు చేయడంలో సహాయపడుతుందని అన్నారు.

## వైభవంగా దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమాలు

సంతకవిటి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



మండలంలో గురువారం పలు గ్రామాల్లో నవరాత్రులు పూర్తి కావడంతో వైభవంగా దుర్గాదేవి ప్రతిమలు అనుప పండుగ ఘనంగా నిర్వహించారు. సంతకవిటి, అక్కరాపల్లి, మందరాడ తదితర గ్రామాల్లో ఈ ఉత్సవాలు నిర్వహించారు. వివిధ రకాల నృత్యాలు, డ్యాన్స్‌లు వంటి వాటితో ఈ పండగను జరుపుకున్నారు. యువత డ్యాన్సులు, కేరింతలతో నడుమ దేవీ విగ్రహాలు నిమజ్జనం నిర్వహించారు.

## ఉచిత వైద్యశిబిరంలో 185 మందికి చికిత్సలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



మండలంలోని బోరుభద్ర గ్రామంలో గురువారం జరిగిన ఉచిత వైద్య శిబిరంలో ఈ ప్రాంతానికి చెందిన 185 మందికి చికిత్సలు అందించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ మాతల ఆనందరావు ఆధ్వర్యంలో డాక్టర్ విశ్వనాథం రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. తీర ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు చాలా అవసరమని ఈ మేరకు బోరుభద్ర కేంద్రంలో ప్రజా వైద్యశాల ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ ఆనందరావు తెలిపారు. ఈ శిబిరంలో స్థానిక పెద్దలు ముద్దపు కృష్ణారావు, ఆనందరావు, రమణ స్థానిక విఆర్వో వెంకటరమణ, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## బొంగుడుగూడ సమీపంలో ఏనుగులు

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 6ః



మండలంలోని పెద్దూరు పంచాయతీ పరిధిలోని బొంగుడుగూడ గ్రామ సమీపంలో ఏనుగులు సంచరిస్తున్నాయి.గడచిన రెండు రోజులుగా సీతంపేట మన్యంలో సంచరిస్తున్న గజరాజులు గిరిజనుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.గురువారం వేకువజాము ప్రాంతంలో బొంగుడుగూడ సమీపంలోని కొండ పై పెద్దపెద్ద ఘీంకారాలు చేసినట్లు గ్రామ గిరిజనులు తెలిపారు. సమీపంలో ఉన్న కొండ పై సంచరిస్తున్న రెండు ఏనుగులు కంది,అరటి పంటలను నాశనం చేసినట్లు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేసారు. ఏనుగులను ఈ ప్రాంతం నుండి తరలించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



## అందరిని చల్లగా చూడమ్మ

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 6

మన్యం ప్రాంతంలోని ప్రజలందరిని చల్లగా చూడమ్మ అని పాలకొండ తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ అమ్మవారిని కోరారు.గురువారం మండలంలోని బొండి గ్రామంలో శ్రీ సరస్వతి దేవి అమ్మవారి పూజా మహోత్సవాలను ఎంతో ఘణంగా నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో జయక్రిష్ణ పాల్గొని అమ్మవారి ఆశీస్సులను పొందారు.ప్రజలు సుఖఃసంతోషాలతో క్షేమంగా ఉండేలా చూడాలని అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు జయక్రిష్ణ తెలిపారు.ఈ ప్రాంతంలో సరస్వతి దేవి పూజ మహోత్సవములు ఇంత ఘణంగా నిర్వహించడం హర్షించతగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊలక రాంమూర్తి,తెదేపా నాయకులు వెన్నపు శ్రీనివాసరావు,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బి చంద్రరావు,సర్పంచ్ నీలయ్య,ఎద్దు శ్రీను,ఉమా,నీలమణి తదితరులు పాల్గొన్నారు.

## 12న సర్వసభ్య సమావేశం

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 6

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 12వ తేదీన స్థానిక వైటీసి కేంద్రంలో నిర్వహించనున్నట్లు మండల ఎంపిడివో గీతాంజలి తెలిపారు.గురువారం ఓ ప్రకటన ద్వారా వివరాలను వెల్లడించారు.ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు,అధికారులు విధిగా హాజరుకావాలని ఆమె సూచించారు.

## బోట్లు ఒడ్డుకు చేర్చేందుకు మత్స్యకారుల అవస్థలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ పరిధిలో గల దిబ్బల మరువాడలో తుపాను కారణంగా సముద్రం లంగరు వేసిన బోట్లు ఒడ్డుకు చేర్చేందుకు గురువారం మత్స్యకారులు నానా కష్టాలు పడుతున్నారు. మరు వాడలో గంట లోకేశ్వరరావుకి చెందిన ఫైబర్ బోటు చాలా బరువుగా ఉండడం వలన మత్స్యకారులు బోటును ఒడ్డుకు చేర్చలేకపోయారు. చివరకు చేసేది లేక అద్దె చెల్లించి జెసిబి తెప్పించి అతి కష్టం మీద ఫైబర్ ఓటు ఒ డ్డుకు చేర్చామని మత్స్యకారుడు గంట లోకేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. జెసిబితో బోటు ఒడ్డుకు లాగడం వల్ల దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి వలలు, బోట్లు కొని తుపాన్ సమయంలో సమయంలో సముద్రలో లంగర్లు వేసి బోట్లు ఉంచలేక ఒడ్డుకు తీసుకు రావడానికి అదనంగా ఖర్చులు పెట్టలేక సతమతమవుతున్నామని మత్స్యకారులు వాపోతున్నారు. తీర ప్రాంతాల్లో జెట్టీలు లేకపోవడంతో మత్స్యకారులు నష్టపోతున్నారని అన్నారు. మత్స్యకారులు బ్రతుకులు బాగు పడాలి అంటే తీరం వెంబడి 5 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో జెట్టీలు కడితే మత్స్యకారులు వలసలు ఆగి మా మత్స్యకారులు బ్రతుకులు బాగు పడతాయని ప్రభుత్వానికి మత్స్యకారులు గంట ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## అన్ని ప్రాంతాల అభివృద్ధి శ్రేయస్కరం



పాతపట్నం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి జరగాలని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దూర దృష్టితో మూడు రాజధాని వ్యవస్థను ప్రవేశ పెడుతున్నారని, పాతపట్నం వైసిపి నాయకులు వెల్లడించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఒక రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు అన్న అంశంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాత్రి పగలు కష్టపడి అహర్నిశలు శ్రమించి రాష్ట్ర అభివృద్ధికి పాటు పడుతున్న ముఖ్యమంత్రి నిర్ణయాన్ని తప్పుపడుతూ తెలుగుదేశం పార్టీ వారు వారి స్వలాభం కోసం ఒకే రాజధాని కావాలంటూ చేస్తున్న పోరాటం వెనుక స్వార్థపూరిత ఆలోచనలు ఉన్నాయని, ఇది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భవిష్యత్తును ఆలోచించకుండా అప్పటి రాజధాని హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రజలు డబ్బులు అంతా పెట్టి ఒకే చోట అభివృద్ధికి నాంది పలికారని, ఇది ఎన్నో అనర్థాలకు దారి తీసిందని, అటువంటి తప్పు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేయబోరని తెలపారు. విశాఖపట్నం, కర్నూలు, అమరావతి ముఖ్య పట్టణాలను రాజధానిగా చేస్తూ విశాఖ పట్టణాన్ని పరిపాలన సౌలభ్యం కోసం ప్రధాన రాజధానిగా చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు హర్షిస్తుంటే టీడీపీ నాయకులు ఉద్యమాల పేరుతో రాష్ట్ర అభివృద్ధికి మోకాళ్ల అడ్డుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కొండల అర్జునరావు, పిఎసిఎస్ అధ్యక్షులు మిరియాబెల్లి శ్యామసుందరరావు, మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఉపాధ్యక్షుడు ఏనుగుతల సూర్యం, ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, వాణిజ్య విభాగ డైరెక్టర్ ఇరుకోల వెంకటరమణ, మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ మడ్డు తాతయ్య మాస్టర్, సర్పంచ్‌లు ప్రహ్లాద పొలై, పనుకు మోహనరావు, తూలుగు ప్రవీణ్‌తో పాటు వైసిపి కార్యకర్తలు ఉన్నారు.



## 50 కుటుంబాలకు దుస్తుల పంపిణీ

కోటబొమ్మాళి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని దంత గ్రామానికి చెందిన కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు బాడాన గోవిందరావు మాతృమూర్తి సుందరమ్మ విజయదశమి పురస్కరించుకుని తన వద్ద పని చేస్తున్న 50 కుటుంబాలకు తన చేతితో ఉచితంగా నూతన దుస్తులను పంపిణీ చేశారు. అలాగే అందరూ ఆయురారోగ్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో వాహనాల పూజ

కోటబొమ్మాళి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



మండలంలోని దంత గ్రామానికి చెందిన కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి దేవస్థానం ప్రత్యే క ఆహ్వానితులు, వైసిపి యువ నాయకులు బాడాన గోవిందరావు విజయదశమి పురస్కరించుకుని తన వద్ద ఉన్న వాహనాలను అత్యంత భక్తిశ్రద్ధలతో విజయదశమి నాడు పూజలు నిర్వహించారు. ఈయన జిల్లా నలుమూలల సివిల్ వర్క్‌లు చేస్తుంటారు. దానికిసంబంధించిన యంత్రాలు, వ్యక్తిగత వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పిల్లలతో పాటు తన వద్ద పని చేస్తున్న పని వారుకూడా ఉన్నారు.



## వారి మనసులు మారాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మూడు రాజధానుల ఏర్పాటుకు వ్యతిరేకిస్తున్న వారి మనసులు మారేలా చేయాలని కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లిని కోరుకుంటూ వైసిపి నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి సందర్భంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ సలహాదారు సజ్జన రామకృష్ణారెడ్డి పిలుపు మేరకు మూడు రాజధానులకు మద్దతుగా కొత్తమ్మతల్లిని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి మాట్లాడుతూ మూడు రాజధానుల ఏర్పాటుకు అమ్మవారి కృప వుండాలని, వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. ఈ పూజల్లో మండల పార్టీ అధ్యక్షులు ఎస్.హేమసుందరరాజు, సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు,సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఎంపిటిసిలు, శ్రీనివాస్‌రెడ్డి,హనుమంతు గోవిందరావు, సర్పంచ్‌కోతి చిన్నారావు, మెట్ట సింహాచలం, బొమ్మాళి రాము, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## కన్నుల వైభవంగా కోటదుర్గమ్మ తిరువీధి

పాలకొండ, అక్టోబర్ 6 ప్రభాతవార్త

పాలకొండ పట్టణంలో వెలసియున్న శ్రీ కోటదుర్గమ్మ అమ్మవారి తీరువీధి ఉత్సవం బుధవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఎన్నడూ లేని విధంగా దేవాదాయ శాఖ అన్ని ఏర్పాట్లును చేసింది. వివిధ బంది వేషదారణలతో కోయడాన్సులు, సాము గరిడీలతో భక్తులు అత్యంత కోలాహలంగా తీరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు. పాలకొండ దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి వి.రాధాక్రిష్ణ ఆధ్వర్యంలో అధికారులు ఈ తిరువీధి ఉత్సవానికి అని ్న ఏర్పాట్లు చేశారు. ఈ తిరువీధి ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ బి శివప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్‌బందోబస్తున్న ఏర్పాటు చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగస్వామ్యం వహించి సహకరించిన పోలీస్, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్‌మీడియా ప్రతినిధులకు దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా శ్రీజైగురుదత్త హోమాలు

వీరఘట్టం,అక్టోబర్ 6 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం దేవి సహిత జై గురుదత్త హోమములు ఘనంగా జరిగాయి. ఈ మేరకు ఉదయం సుప్రభాతసేవ, కాగడ హారతి తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అదే విధంగా షిరిడిసాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజు యాగ కర్త అసంఖ్యాక దేవాలయాల పతిష్టాపకులు ఎస్‌విఎల్‌ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీజైగురుదత్త హోమంలను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. అదే విధంగా ఈ హోమంలో చేయించుకోవడం వల్ల ఈతిబాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని అర్చకులు తెలిపారు. ఈ హోమ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు




## చండీ హోమంతో ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

ఎచ్చెర్ల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఎచ్చెర్ల నియోజకవర్గం లావేరుమండలం బొంతుపేట గ్రామంలో శ్రీదుర్గాభవాని కమిటీ ఆధ్వర్యంలో శ్రీవిద్యోపాసకులు ఆరవిల్లి రవిశర్మ పర్యవేక్షణలో రుత్వికులు వేమకోటి మోహన్‌శర్మ, సూర్యప్రసాద్‌శర్మలతో కలిసి చండీ హోమం కార్యక్రమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గురుస్వామి శివకోటి, జగ్గునాయుడు భవానీల చేతుల మీదుగా భవాని స్వాముల మాలలు విసర్జన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవిశర్మ ప్రభాతవార్తతో మాట్లాడుతూ దసరా నవరాత్రులు మహోత్సవంలో భాగంగా చండీ హోమం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నవరాత్రుల్లో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, మండపపూజలు, వేద స్వస్తి, మహారుద్రాభిషేకం, సహస్ర లింగార్చన, లఘు శ్రీచక్రార్చన, కుంకుమ పూజలు, సూర్య నమస్కారాలు, మహిళలచే ఘటాలతో ఊరేగింపు, సహస్ర దీపారాధన, తదితర కార్యక్రమాలతో ప్రారంభించి చండీ హోమం కార్యక్రమంలో నవరాత్రులు ముగిసాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు ఆర్.సూర్యప్రసాద్ శర్మ, శ్రీనివాసశర్మ, వి.మోహనశర్మ, గ్రామ పురోహితులు శ్రీ దుర్గా భవాని కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు

## గిరిజన గ్రామాల్లో బాదుడే బాదుడు

వీరఘట్టం, అక్టోబర్ 6 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పతిష్టాత్మకంగా చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమాన్ని వీరఘట్టం మండలం గిరిజన గామం కె.ఇచ్ఛాపురం గ్రామ పంచాయతీలో గురువారం నియోజక ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకులు నుంచి విద్యుత్ బిల్లులు, మొదలుకుని పెట్రోలు, డీజిల్, ఆర్‌టిసి చార్జీలు వరకు అన్నింటిపైన కూడా అధిక చార్జీలు వసూలు చేసి సామాన్యుడిని దోచుకుని తింటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఉదయాన ఉదయ్‌భాస్కర్, సర్పంచ్ బిడ్డిక గౌరినాయుడు, కుంబిరికి బాలకృష్ణ, బిడ్డిక ధర్మారావు, కృష్ణారావు, ఆరిక, ఆదినారాయణ, పాండ్రంకి బాలకృష్ణ, నిమ్మన నీలామణి, సింహాచలం, వినోద్‌కుమార్, శంకర్, నవీన్‌కుమార్, నాగభూషణ్, మురళీ, జగన్నాధం, రాంబాబు, పెద్దఎత్తున గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, యువత పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## కాకరాపల్లి గ్రామసభలో సమస్యలపై నిలదీత

సంతబొమ్మాళి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



మండలంలోని కాకరాపల్లి గ్రామసభలో పంచాయతీలో పేరుకుపోయిన పలు సమస్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను గ్రామస్తులు నిలదీశారు. నోడల్ అధికారి ఈఓపిఆర్‌డి శశిభూషణరావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామసభజరిగింది. గ్రామంలో విద్యుత్ బల్బులు, పారిశుధ్యంపై స్థానిక యువకులు వైసిపి నాయకులు పల్లి శివ, పీస పాపారావు సభలో నిలదీశారు. గత రెండేళ్లుగా వీధి బల్బులు వెలగడం లేదని అన్నారు. ఒక దశలో వాదోపవాదాలతో సభలో గందరగోళం నెలకొంది. దీనిపై పంచాయతీ సర్పంచ్ జోగారావు మాట్లాడుతూ స్థానిక సచివాలయంలో ఉన్న జెఎల్ఎం రాకపోవడం వల్ల విద్యుత్ బల్బులు వేయలేకపోయామని అతన్ని ఇటీవల సస్పెండ్ చేయడంతో ప్రైవేటు వ్యక్తిని తెప్పించి ఇటీవల బల్బులు వేశామన్నారు. పారిశుధ్యం కోసం పంచాయతీలో కావలసిన నిధులు లేవని ప్రోక్లయిన్ తెప్పించి త్వరలో కాలువలు శుభ్రం చేయిస్తామని సర్పంచ్ చెప్పారు. అలాగే చెత్త బండి ఉదయం 6 గంటలకు కాకుండా 7 గంటల నుంచి తిరిగే విధంగా కోరడంతో అందుకు అంగీకరించారు.

## ఒక రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు:నర్తు రామారావు

కంచిలి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



ఒక్క రాజధాని అభివృద్ధి జరగదని మూడు రాజధానులు ఏర్పాటు చేస్తే అన్ని ప్రాంతాలు సమాంతరంగా అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర బ్యూటిఫికేషన్ ఛైర్మన్ నర్తు రామారావు చెప్పారు. బుధవారం సాయంత్రం కంచిలి రైల్వేస్టేషన్ వద్ద దుర్గా నవరాత్రుల్లో పాల్గొని మూడు రాజధానుల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే రాజధాని ఉండడం వల్ల అన్ని ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గొప్ప ఆలోచన మేరకు మూడు రాజధానులు నిర్మిస్తే అన్ని ప్రాంతాలు అభివృద్ధిపథంలో దూసుకుపోతాయని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఒకే రాజధాని చెబుతున్నారని, దీని వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలు ప్రపంచవ్యాప్తంగా మన్ననలు పొందుతున్నాయని అన్నారు. తాను ప్రతిరోజు నియోజకవర్గంలో పర్యటిస్తుంటే వైఎస్సార్‌పార్టీకి ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువలేనిదని చెప్పారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీకి ఈసారి ప్రజలు గెలిపిస్తారని అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీ నాయకులు 2024లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైకాపా నాయకుడు ఇప్పిలి కృష్ణారావు, జెడ్పీటిసి ప్రతినిధి తడక జోగారావు, రత్నాల భాస్కరరావు, సారధి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే యూనివర్శిటీకి ఎన్‌టిఆర్ పేరు ఉంచాలి... లేకుంటే పోరాటం ఉధృతం చేస్తాం



ఆమదాలవలస, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ వైద్య విశ్వ విద్యాలయానికి ఎన్‌టిఆర్ పేరునే కొనసాగించాలని పేరు మార్చితే పోరాటాన్ని ఉధృతం చేస్తామని జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. టీడీపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మూడవ రోజు గురువారం వరదాచారి క్వార్టర్సు మెయిన్‌రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ తెలుగువాడిని ప్రపంచానికి పరిచయం చేసిన ఎన్‌టిఆర్ లాంటి వ్యక్తి పేరును మార్చి ముఖ్యమంత్రి జగన్ తన తండ్రి పేరును పెట్టడం దారుణమన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రాజెక్టులు తెచ్చి తన తండ్రి పేరు పెట్టుకోవాలని సూచించారు. కాని ఎన్‌టిఆర్ పేరు మార్చి జగన్ చాలా పెద్ద తప్పు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి పేరుమీద 50 పథకాలు, తన తండ్రి పేరు మీద 20 పథకాలు పెట్టుకున్నారని, ఇలాంటి ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో లేరని విమర్శించారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ తెలుగుదేశంపార్టీ అని అన్నారు. వైకాపా అక్రమాలను, అన్యాయాలను అడ్డుకుంటామని అన్నారు. మూడవ రోజు నిరసన దీక్షలో సరుబుజ్జిలి నాయకులు కిల్లి సిద్దార్థ, శివ్వాల సూర్యం, అంబళ్ల రాంబాబు, పోగాటి తౌడు, గొండు రమణమూర్తి, పల్లి సురేష్, మొదలవల రమేష్, తమ్మినేని విద్యాసాగర్, కూన సంజయ్, కూన నాగు, కూన గణపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీరుసీసాతో దళిత యువకుడిపై దాడి


కొత్తూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త





మండల కేంద్రమైన కొత్తూరులో విజయదశమి రోజు (బుధవారం) ఓ దళిత యువకుడిపై దాడి చేసిన ఘటన మండలంలో సంచలనం సృష్టించింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొత్తూరు హరిజన వీధికి చెందిన తొంపల ప్రదీప్‌కుమార్ విజయదశమి రోజు బహిర్భూమికై తన తండ్రి మోటారు సైకిల్‌పై గ్రామ సమీపంలో గల మహర్షి స్కూల్ దరిలో గల నుయ్యి వైపు వెళ్లాడు. అప్పటికే అదే గ్రామానికి చెందిన సొంట్యాన దాసు తొంపల వినయ్‌లు ఉన్నారు. అయితే బహిర్భూమికై వచ్చిన బాధితుడు ప్రదీప్‌ను చూసి పొంట్యాన దాసు దగ్గరకు వచ్చి నీవు ఓ వైపు గ్రామ వాలంటీర్ గాను మరోవైపు డెంటల్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్నావు అలాగే మీ నాన్న వైసిపిలో ఉన్నారని కావున లేకపోతే నీవు అన్ని పనులు చేస్తున్నావు లేకపోతే నీ బతుకేంటో మాకు తెలియదా...అంటూ మాటకు మాటకు అనుకుంటూ తోసుకుంటుండగా ఇంతలో పక్కనే ఉన్న తొంపల వినయ్ తన చేతిలో ఉన్న రాయల్ గ్రీన్ మందు సీసాను విరగ్గొట్టి ప్రదీప్ మెడ, ఎడమవైపుచెవి వరకు మెడ కుడి వైపు, తల వెనుక భాగాన కుడి చిటికెన వేలిపై ఇష్టానుసారంగా పొడిచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు విలేకర్లకు తెలిపారు. ఈ ఘటనలో ప్రదీప్‌కు తీవ్ర రక్త గాయాలయ్యాయి. అలాగే రెండు భుజాలపైన కూడా సీసా పెంకులతో గీకినట్లు ఎర్కొన్నారు. ఘటనలో గాయపడిన నేను చంపేస్తారేమోనన్న ప్రాణభయంతో పరుగు తీసి ఇంటికి చేరుకుని జరిగిన విషయం చెప్పగా మా నాన్న తక్షణమే కొత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా డ్యూటీ డాక్టర్ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం వెళ్లమని చెప్పడంతో 108 వాహనంలో కిమ్స్‌కు వెళ్లినట్లు పేర్కొన్నారు.ఇంతలోకొత్తూరు పోలీసులు వచ్చి ఏమి జరిగిందని అడుగగా జరిగిందంతా బాధితుడు స్వతహాగా స్పృహలో ఉండి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తూరు ఎస్సై ఎం.గోవింద తెలిపారు. ఇదిలా ఉండగా దాడి చేసిన ఇరువురిలో ఒకరు పోలీసుల అదుపులో ఉన్నట్లు, మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిసింది.

## ఎంపీడీఓ నిధులతో బోరుబావి కిట్లు పంపిణీ



కొత్తూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని పలు బోరుబావులు పని చేయక నీరు లేక ప్రజలు పడుతున్న ఇక్కట్లు చూసి నేరుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి నిధుల నుంచి నిధులు మంజూరు చేసి కిట్లు కొనుగోలుకు వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు చేతుల మీదుగా గురువారం కిట్లు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ బి.చిన్నమ్ముడు, ఐసిడిఎస్ సిడిపిఓ విమలారాణి, ఇఓపిఆర్‌డి కె.కృష్ణారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్, కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, కర్లెమ్మ ఎంపిటిసి వడ్డి గౌరీకుమార్, గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, శమ్మాన ఉదయ్‌కుమార్, వాలంటీర్ సూరిబాబు, బోరు మెకానిక్‌లు సింహాచలం, సత్యన్నారాయణ తదితరులుపాల్గొన్నారు.




# రష్మిక మూవీ 'గుడ్‌బై'పై సర్వత్రా ఆసక్తి



పుష్ప ది రైజ్ చిత్రంలో శ్రీవల్లి పాత్రతో సంచలనం క్రియేట్ చేసింది రష్మిక.. ఈచిత్రంతో పాన్‌ఇండియా క్రేజ్‌ను ఆమె సొంతం చేసుకుంది. కాగా తన తొలి బాలీవుడ్ మూవీ గుడ్‌బై శుక్రవారం విడుదలకాబోతోంది.. ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా సాగాయి. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్‌తో చేస్తున్న చిత్రంకావటంతో ఈసినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. ఈ చిత్రం బాక్సాఫీసువద్ద మంచి వసూళ్లను రాబడితే రష్మికకు మరిన్ని బాలీవుడ్ అవకాశాలు రావటం ఖాయం అంటున్నారు. కాగా ఈచిత్రానికి వికాస్‌బహాల్ దర్శకత్వం వహించారు.. ఏక్తాకపూర్ నిర్మించారు.

# 'అన్నీ మంచి శకునములే'

వరుస విజయాలతో ఆకట్టుకుంటున్న సంతోష్ శోభన్, నందిని రెడ్డి, స్వప్న సినిమా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అన్నీ మంచి శకునములే' కోసం జతకట్టారు. టైటిల్‌కి తగ్గట్టే సినిమాపై మంచి పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసింది. తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటించడంతో యూనిట్ ప్రమోషన్స్‌ను ప్రారంభించింది. 'అన్నీ మంచి శకునములే' డిసెంబర్ 21న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాకి క్రిస్మస్ వీకెండ్ పెద్ద అడ్వాంటేజ్ అవ్వనుంది. షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తి చేసుకుని ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ చిత్రంలో సంతోష్ శోభన్ జోడిగా మాళవిక నాయర్



కనిపించనుంది. ప్రియాంక దత్, మిత్ర వించా మూవీస్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందించగా, సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, రావు రమేష్, నరేష్, రాజేంద్ర ప్రసాద్, గౌతమి ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దావూద్ స్క్రీన్ ప్లే అందించగా, లక్ష్మీ భూపాల మాటలు రచయిత. దివ్య విజయ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత. నటీనటులు: సంతోష్ శోభన్, మాళవిక నాయర్, వెన్నెల కిషోర్, రావు రమేష్, నరేష్, రాజేంద్రప్రసాద్, గౌతమి తదితరులు. సాంకేతిక విభాగం: దర్శకత్వం: నందిని రెడ్డి, నిర్మాత: ప్రియాంక దత్, బ్యానర్లు: స్వప్న సినిమా, మిత్ర విందా మూవీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, డీవోపి: సన్నీ కూరపాటి, డైలాగ్ రైటర్: లక్ష్మీ భూపాల, కాస్ట్యూమ్ స్టైలిస్ట్: పల్లవి సింగ్, స్క్రీన్ ప్లే రైటర్: దావూద్, ప్రొడక్షన్ డిజైనర్: శివమ్ రావు, పిఆర్‌వో: వంశీ శేఖర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దివ్య విజయ్.

# 'ప్రిన్స్' వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు సన్నాహాలు

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న శివకార్తికేయన్ కథానాయకుడిగా, టాలెంటెడ్ డైరెక్టర్ అనుదీప్ కెవి దర్శకత్వంలో తెలుగు, తమిళ్ భాషలలో ఏకకాలంలో తెరకెక్కుతున్న కంప్లీట్ ఎంటర్‌టైన్స్ ప్రిన్స్. శివకార్తికేయన్ సరసన మారియా ర్యాబోషప్క కథానాయికగా నటిస్తోన్న ఈ చిత్రం ఇండియాలోని పాండిచ్చేరి, లండన్ నేపథ్యంలో రూపొందుతోంది. తాజాగా అందరికీ ఆయుధ పూజ శుభాకాంక్షలు చెబుతూ నిర్మాతలు ప్రిన్స్ విడుదల తేదీని ప్రకటించారు. అక్టోబరు



21న ప్రిన్స్ ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో శివకార్తికేయన్ హుషారుగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. దసరాకి పర్ఫెక్ట్ ట్రీట్‌గా ఈ పోస్టర్ ఆకట్టుకుంది. ఈ చిత్రం మ్యూజికల్ ప్రమోషన్‌లు భాగంగా ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగల్ "బింబిలిక్కి పిలాపి", డి జెస్సికా పాటలు చార్ట్ బస్టర్‌గా నిలిచి సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, డి.సురేష్ బాబు, పుస్కూర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# మాస్ మహారాజా 'ధమాకా' టీజర్

మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాథరావు నక్కిన మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధమాకా' పాజిటివ్ వైబ్స్‌తో దూసుకెళుతోంది. రవితేజ మార్క్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతోన్న 'ధమాకా'లో డాషింగ్ క్యారెక్టర్‌లో అలరించనున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల కథానాయిక పాత్ర పోషిస్తున్నారు. రవితేజ, శ్రీలీల అద్భుతమైన కెమిస్ట్రీని చూపించే రొమాంటిక్ గ్లింప్స్‌ను మేకర్స్ ఇదివరకే విడుదల చేశారు. సినిమా మొదటి రెండు పాట లు కూడా చార్ట్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. అక్టోబర్ 21, ఉదయం 10.01 గంటలకు మాస్ క్రాకర్



(టీజర్)ని విడుదల చేయనున్నారు. టీజర్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా రెండు వేర్వేరు పోస్టర్లను విడుదల చేశారు. ఒక పోస్టర్ రొమాంటిక్ సైడ్ అయితే, మరొకటి యాక్షన్ సైడ్‌తో ఆకట్టుకుంది. ఈ చిత్రాన్ని టిజి విశ్వప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్, అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్స్ ఈ చిత్రం రూపొందుతోంది. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. 'డబుల్ ఇంపాక్ట్' అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కొంతమంది ప్రముఖ నటీనటులు కూడా ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ; కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అందించగా, కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. నిర్మాతలు త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# పునీత్ రాజ్‌కుమార్ 'సివిల్ ఇంజినీర్'



కన్నడ పవర్ స్టార్ లేట్ పునీత్ రాజ్‌కుమార్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అతని మునుపటి చిత్రం 'యువరత్న' కన్నడ, తెలుగు రెండింటిలోనూ విడుదలైంది. తెలుగు ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. అతని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌లలో ఒకటైన 'చక్రవ్యూహ' ఇప్పుడు 'సివిల్ ఇంజినీర్'గా తెలుగులో విడుదలకు సిద్ధమవుతోంది. చక్రవ్యూహ చిత్రం, శాండల్‌వుడ్‌లో భారీ కలెక్షన్లతో సంచలనం సృష్టించింది. దసరా సందర్భంగా మేకర్స్ సివిల్ ఇంజినీర్ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌లో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. అయితే సంచలన సంగీత దర్శకుడు ఎస్ఎస్ థమన్ చేసిన బ్యాగ్రౌండ్ స్కోర్ అందరినీ ఆశ్చర్యపరిచింది. కన్నడ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో మరింత సంచలనం సృష్టిస్తుందని తెలుస్తోంది. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని తెలుగులో చందన ప్రొడక్షన్స్ బ్యానర్‌పై విడుదల చేయనున్నారు. దీనిని టి.ఎస్.సూరి బాబు నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. పునీత్ రాజ్‌కుమార్ 'చక్రవ్యూహ' కోలవుడ్ చిత్రం 'ఇవాన్ వెరమాతిరి' కన్నడ రీమేక్. ఈ చిత్రంలో రచితా రామ్ స్త్రీ పాత్రలో నటించారు. తమిళ నటుడు అరుణ్ విజయ్ ఈ చిత్రంలో విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఎస్.థమన్ సంగీతం సమకూర్చారు. తమిళ దర్శకుడు ఎం.శరవణన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని లోహిత్ నిర్మించారు.

# నటనకు అద్భుత స్పందన



సుధీర్‌బాబు కథానాయకుడిగా భవ్య క్రియేషన్స్ పతాకంపై వి.ఆనందప్రసాద్ నిర్మిస్తున్న సినిమా 'హంట్'. మహేశ్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకాంత్, 'ప్రేమిస్తే' ఫేమస్ భరత్ ప్రధాన పాత్రలు పోషించారు. హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ ఇది. ఈ రోజు టీజర్ విడుదల చేశారు. 'హంట్' టీజర్ యాక్షన్ ప్యాక్డ్‌గా కట్ చేశారు. సినిమాపై విపరీతమైన అంచనాలు పెంచిందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. సుధీర్‌బాబు నటనకు తోడు సిక్స్ ప్యాక్ కూడా ఆకట్టుకునేలా ఉంది. 'తను ఎలా చనిపోయాడో తెలుసుకునే ప్రాసెస్‌లో ఎవరు ఎఫెక్ట్ అయినా ఎంత ఎఫెక్ట్ అయినా నన్ను ఎవరూ ఆపలేరు' అని టీజర్ చివరలో సుధీర్‌బాబు చెప్పే డైలాగ్ మరింత క్యూరియాసిటీ పెంచిం ది. సుధీర్‌బాబుతో పాటు శ్రీకాంత్ 'ప్రేమిస్తే' భరత్ సైతం పోలీస్ ఆఫీసర్లుగా నటిస్తున్న చిత్రమిది. విడుదలైన కొన్ని క్షణాల్లో 'హంట్' టీజర్‌కు సోషల్ మీడియాలో అదిరిపోయే రెస్పాన్స్ లభించింది. చిత్ర నిర్మాత వి.ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ "టీజర్‌కు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. సుధీర్‌బాబు పెర్ఫార్మెన్స్‌కు ప్రశంసలు లభిస్తున్నాయి. యాక్షన్ బావుందని చెబుతున్నారు. థ్రిల్లింగ్‌గా ఉందంటున్నారు టీజర్. సుధీర్‌బాబు నటన సినిమాపై అంచనాలు పెంచాయి. అంచనాలను అందుకునే విధంగా ఉంటుంది సినిమా. ఇదొక స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్. చిత్రీకరణ పూర్తయింది. సినిమా బాగా వచ్చింది. ప్రస్తుతం రీ రికార్డింగ్ దశలో ఉంది. త్వరలో విడుదల తేదీ వెల్లడిస్తాం" అన్నారు.చిత్ర దర్శకుడు మాట్లాడుతూ మహేశ్ "ఇంటర్నేషనల్ టెర్రరిజంను టచ్ చేస్తూ తెరకెక్కించిన పోలీస్ థ్రిల్లర్ ఇది. టీజర్‌కు లభిస్తున్న స్పందన సంతోషం కలిగిస్తోంది. అర్జున్‌ప్రసాద్ క్యారెక్టర్ కోసం సుధీర్‌బాబు ఎంతో హార్డ్ వర్క్ చేశారు. ఫిట్ అండ లీన్‌లుక్‌లోకి వచ్చారు. ఇప్పటివరకు ఆయన ఇటువంటి కాప్ థ్రిల్లర్ చేయలేదు. ఆయన క్యారెక్టర్, కథ, సినిమా చాలా కొత్తగా ఉంటాయి. కొన్ని యాక్షన్ సీక్వెన్సులు ఫ్రాన్స్‌లో తీశాం. ప్రేక్షకులకు మంచి థ్రిల్ ఇవ్వడంతో పాటు కొత్త కాన్సెప్ట్‌ను చూపిస్తుందీ సినిమా" అన్నారు. సుధీర్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాలో శ్రీకాంత్, భరత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మైమ్ గోపి, కబీర్ దుహాన్‌సింగ్, మౌనికరెడ్డి, గోపరాజు రమణ, మంజుల, చిత్రాశుక్ల, సుపూర్ణ మల్కర్, సంజయ్ స్వరూప్, రవివర్మ, 'జెమినీ' సురేశ్, అభిజీత్ పూండ్ల, కోటేష్ మన్నవ, సత్యకృష్ణన్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

# యష్ 'రారాజు' రిలీజ్‌కు రెడీ



పాన్ ఇండియా స్టార్ హీరో యాష్ కథానాయకుడిగా నటించిన చిత్రం రారాజు. కన్నడలో విడులై బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న ఈ చిత్రాన్ని పద్మావతి పిక్చర్స్ సంస్థ రెండు తెలుగు రాష్ట్రాలతో భారీ ఎత్తున అక్టోబర్ 14న రిలీజ్ చేస్తుంది. ఈ సందర్భంగా ఫిలిం ఛాంబర్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి ఫిలింస్ సబ్బారావు, డైరెక్టర్ మల్లిడి గాంధీ మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ, లిరిక్ రైటర్ గురు చరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత వివిఎస్. సుబ్బారావు మాట్లాడుతూ, రాక్ స్టార్ యష్ ఆయన సతీమణి రాధిక పండిట్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం కన్నడలో పెద్ద సక్సెస్ అయింది. ఈ చిత్రాన్ని తెలుగులో రారాజు పేరుతో రెండు తెలుగు రాష్ట్రాలలో అక్టోబరు 14న రిలీజ్ చేస్తున్నాం. ఇటీవల రిలీజ్ చేసిన ట్రైలర్‌కు లిరికల్ సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తప్పకుండా ఈ సినిమా ఆడియన్స్ అందరినీ మెప్పిస్తుంది అని అన్నారు. పాన్ ఇండియా స్టార్ హీరో యాష్ నటించిన రారాజు మంచి హిట్ కావాలని కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ఆకాంక్షించారు. యాష్, హీరోయిన్ రాధిక పండిట్, కిక్ శ్యామ్, సీత, రవిశంకర్ తదితరులు ప్రధాన తారాగణం. పద్మావతి పిక్చర్స్ బ్యానర్, మ్యూజిక్ హరికృష్ణ, డిఒపి: ఆండ్రూ, నిర్మాత: వివిఎస్ సుబ్బారావు, డైరెక్టర్: మహేష్ రావు.

# ఎస్ఆర్కే ఆర్ట్స్ నూతన చిత్రం స్టార్ట్

స్వయంవరం, నువ్వే కావాలి, నువ్వు నాకు నచ్చావ్, మన్మధుడు, మల్లీశ్వరి లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు కె విజయ్ భాస్కర్ కొంత విరామం తర్వాత మెగాఫోన్ పడుతున్నారు. ఆయన దర్శక త్వంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంకట శ్రీనివాస్ బొగ్గరం సమర్పిస్తున్నారు. శ్రీ కమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో శివాని రాజశేఖర్ కథానాయిక పాత్ర పోషిస్తున్నారు. విజయ భాస్కర్



దర్శకత్వంలో వస్తున్న 13వ చిత్రమిది. విజయదశమిని పునస్కరించుకొని ఈ చిత్ర ప్రారంభోత్సవం చలనచిత్ర ప్రముఖుల సమక్షంలో గ్రాండ్‌గా జరిగింది. నిర్మాత స్రవంతి రవి కిషోర్ స్క్రిప్ట్ అందించగా డాక్టర్ రాజశేఖర్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లాప్ ఇవ్వగా, తొలి సన్నివేశానికి బి గోపాల్ దర్శకత్వం వహించారు. అనంతరం చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. చిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తుండగా, సతీష్ ముత్యాల సినిమాటోగ్రఫర్‌గా, ఎంఆర్ వర్మ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, మురళీ శర్మ, గెటప్ శ్రీను, గుండు సుదర్శన్, బిత్తిరి సత్తి ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. నటీనటులు, శ్రీ కమల్ శివాని రాజశేఖర్, రాజేంద్రప్రసాద్, మురళీ శర్మ, గెటప్ శ్రీను, మిర్చి కిరణ్, గుండు సుదర్శన్, బిత్తిరి సత్తి తదితరులు నటిస్తున్నారు.

# మత్స్యకారుల జీవితాలు 'జెట్టి'

నందిత శ్వేతా, మన్యం కృష్ణ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'జెట్టి'. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా రూపొందుతోంది. వర్ధిన్ ప్రొడక్షన్స్ పతాకంపై వేణుమాధవ్ కె. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుబ్రహ్మణ్యం పిచ్చుక దర్శకత్వం వహిస్తున్నారు. చివరి దశ సన్నాహాల్లో ఉన్న ఈ సినిమా ఈ నెల 28న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా చిత్ర డేట్ అనౌన్స్‌మెంట్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా హీరోయిన్ నందిత శ్వేతా మాట్లాడుతూ "విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో పల్లెటూరి అమ్మాయిగా నటించాలని కోరిక. అది ఈ సినిమాతో నెరవేరింది. ఈ సినిమా గురించి చెబితే అర్థం కాదు. తెరపై చూసి అనుభూతి చెందాల్సిందే. చీరాల ప్రాంతాన్ని మా చిత్రంలో సినిమాటోగ్రాఫర్ అద్భుతంగా తెరకెక్కించారు.



నిర్మాత వేణు సినిమా ప్రారంభం నుంచీ చివరి వరకు ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. సినిమాను గ్రాండ్‌గా నిర్మించారు. 'జెట్టి'తో మంచి విజయం సాధిస్తామనే నమ్మకం మా అందరిలో ఉంది" అని చెప్పింది. దర్శకుడు సుబ్రహ్మణ్యం పిచ్చుక మాట్లాడుతూ "ఈ సినిమా రూపొందించే అవకాశం ఇచ్చిన నిర్మాత వేణుమాధవ్‌కు థాంక్స్. సినిమా మేకింగ్‌లో ఎక్కడా ఆయన కాం ప్రమైజ్ కాలేదు. అలాగే ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్‌లో కూడా ది బెస్ట్ వర్క్ చేయిస్తున్నారు. ఖర్చు గురించి ఆలోచించకుండా సినిమాను నిర్మించారు. మత్స్యకారుల జీవితాల్లోని సమస్యలను చెప్పే చిత్రమిది. కొందరు తమ స్వార్థంతో పోర్టుల పేరుతో వారి మత్స్యకారుల జీవితాలను ఎలా ఇబ్బందులు పెడుతున్నారనేది మైమ్ గోపీ వంటి స్టేజీ ఆర్టిస్టులు తమ పాత్రల్లో అద్భుతంగా నటించారు" అన్నారు. నిర్మాత వేణుమాధవ్ కె మాట్లాడుతూ జెట్టి అంటే పోర్టు అని అర్థం. మన సముద్ర తీరాన ఎంతోమంది మత్స్యకారులు జీవితాలను సాగిస్తున్నారు. వీళ్ల నివసించే ప్రాంతాల్లో పోర్టులను ఏర్పాటు చేస్తామని చెప్పి వాళ్ల జీవనోపాధిని కొందరు వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు దెబ్బ తీసు_న్నా రు. కష్టపడితేగానీ రోజు గడవని పరిస్థితి వారిది. అలాంటి మత్స్యకారుల జీవితాల్లోని సమస్యలను ప్రతిబింబించే చిత్రమిది. సగటు ప్రేక్షకులకు కావాల్సిన అన్ని కమర్షియల్ అంశాలుంటాయి. కార్తీక్ కొడకండ్ల సంగీతం ఆకర్షణ అవుతుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన తుది దశలో ఉంది సినిమా. ఈ నెల 28న మూవీని విడుదల చేయబోతున్నాం. మత్స్యకారుల జీవన విధానాలను, వారి కట్టు బాట్లను, ఇప్టపివరకూ వెండితెర మీద కనిపిచంని జీవితాలను తెర మీద హృద్యంగా దర్శకుడు సు బ్రహ్మణ్యం పిచ్చుక తీసుకురాబోతున్నాడు అన్నారు. హీరో మన్యం కృష్ణ మాట్లాడుతూ ప్రేక్షకులకు జెట్టీ సినిమా ఒక కొత్త అనుభూతిని అందిస్తుంది. ఈ సినిమా ఇంత బాగా వచ్చిందంటే కారణం నిర్మాత వేణు, దర్శకుడు సుబ్రహ్మణ్యం కారణం. ఈ చిత్రంలో ఒక మంచి పాత్రతో మీ ముందుకొస్తున్నాను. మిమ్మల్ని సినిమా కచ్చితంగా ఆకట్టుకుంటుంది. ఈ నెల 28న థియేటర్లలో చూడండి.. అన్నారు. నందిత శ్వేత, కృష్ణ, కన్నడ కిషోర్, మైమ్ గోపి, ఎమ్.యస్.చౌదరి, శివాజీరాజా, జీవా, సుమన్‌శెట్టి ఇతర పాత్రల్లో నటించారు.

# అతలాకుతలమైన గిరిజన రహదారులు



పాచిపెంట, అక్టోబర్ 6 ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఏజెన్సీ గిరిజన గ్రామాలకు వెళ్లే గ్రావెల్ మెటల్ రహదారులు అతలకుతలమయ్యాయని పలువురు గిరిజన ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఏజెన్సీ గిజజన గ్రామాలైన నంద్యాలవలస నుంచి వెళ్లే రహదారి పూర్తిగా వర్షాలకు కోతకు గురై గోతులమయమై గిరిజనులకు రాకపోకలకు అంతరాయం కలిగించిందని గిరిజనులు తెలిపారు. అదేవిధంగా ఊరు వరహాలపాడు నుంచి మిలియా కందూరు, కొండమోసూరు నుంచి కొండలొద్దండి వరకు అలాగే వేటగానివలస నుంచి పెద్దకొందూరు సతాబి గ్రామాకలు వెళ్ళే రహదారులు పూర్తిగా వర్షాలకు కోతకు గురైనట్లు జడ్పీ వైస్ చైర్మన్ తెలిపారు. సంబందిత ఐటిడిఎ ఇంజనీరింగ్ అధికారులు పైగ్రామాలను సందర్శించి గిరిజన రాకపోకలకు రహదారులను పరిశీలించి గిరిజనులు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు అనేక అవసరాల నిమిత్తం నిత్యం ప్రాంతాలకు వారు అవరాలు తీర్చుకునేందుకు నిత్యం ప్రయాణిస్తారని వర్షాలు కారణంగా పూర్తిగా రహదారులు మరమ్మతులు గురయ్యాయని ఆయన అన్నారు తుఫాన్ కారణంగా కోతకు గురైన గిరిజన రహదారులను జడ్పీవైస్‌చైర్మన్ కొర్రజన్ని సింహాచలం పరిశీలించారు. గిరిజన పంచాయతీ ప్రజాప్రతినిధులు సోము లచ్చయ్య, శిల్పజన్ని రామయ్య గిరిజన రహదారిలో తక్షణ మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# ఐదు వేల మందికి అన్నదానం

గరివిడి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



స్థానిక బద్రిప్రసాద్ కాలనీ దుర్గా పూజా కమిటీ నేతృత్వంలో గురువారం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో ఐదు వేల మంది అన్నార్తులు పాల్గొని దేవి ప్రసాదాన్ని ఆరగించారు. దుర్గాదేవి పూజా కమిటీ సభ్యులు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రజల మన్ననలను పొందారు. గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, కొండపాలెం మాజీ ఉపసర్పంచ్, ఇరిగేసణ కమిటీ రోట్ర డైరెక్టర్ బమ్మిడి అప్పలస్వామి, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొని పేదలకు ప్రసాదాన్ని వడ్డించి ప్రజల అబిమానాన్ని చూరగొన్నారు. ఐదు వేల మందికి అన్నదానం చేసిన దుర్గాదేవి కమిటీ ప్రతినిధులకు స్థానికులు అబినందించారు.

# కోటలో ఆయుధ పూజ



కురుపాం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

కురుపాం కోటలో ఘనంగా ఆయుద పూజ చేశారు. బుధవారం దసరా సందర్భంగా మాజీ కేంద్రమంత్రి వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్ పూర్వీకులు ఆయుదాలు తన కోటలో పూజలు నిర్వహించారు. దసరా తొమ్మిది రోజులు కోటలో కోటదుర్గను ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దసరా రోజున ఆయు దాలను పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమ నకు కురుపాం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కురుపాం రావాడ రోడ్‌లో దుర్గగుడిలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని దసరా రాత్రి ఘనంగా ఆణిపారు. గుడి దగ్గర నుంచి పలు వేషాలతో తిరువీదుల్లో నుంచి కురుపాం కోట వరకు వెళ్ళి అనంతరం బ్యాంకు విడి నుంచి గుడికి చేరారు.

# ఒక్కదానికే దిక్కులేదు

సాలూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త



జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానులు కడతామని గొప్పలు చెబుతున్నారని, ఒక్కదానికే దిక్కులేదని మూడు ఎలా కడతారని నిజాలు గ్రహించి సిఎం మాట్లాడాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి ప్రశ్నించారు. గురువారం ఉదయం మండలం మరిపల్లి పంచాయతీలో ఉన్న బంగారమ్మతల్లిని దర్శించుకుని ఎపి రాష్ట్ర రాజధానిగా అమరావతి ఉండాలని రాష్ట్ర ప్రజలదరినీ ఆ తల్లి క్షేమంగా చూడాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లపై ఉన్న గుంతలనే పూడ్చలేని వారు, ఒకటవ తేదీకి పెన్షన్లు, జీతాఉల వేయలేని వీరు, రేషన్ సరుకులను సక్రమంగా అందించలేని వీరు మూడు రాజధానులు ఎలా కడతారని ప్రభుత్వంఐ ద్వజమెత్తారు. అందుకే రాష్ట్రాన్ని కాపాడమని, జగన్‌లాంటి అసమర్ధ ముఖ్యమంత్రి చేతిలో ఉన్న ఈ రాష్ట్రాన్ని కాపాడాలని, అమరావతి రైతులకు ఆత్మస్థైర్యం, మనోధైర్యం కలిగించాలని ఆ తల్లిని వేడుకున్నానని సందర్భంగా తెలియజేశారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, నిమ్మాది చిట్టి, సర్పంచ్ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భూహక్కు పత్రాలు పంపిణీకి సిద్ధం చేయండి



పార్వతీపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

జగనన్న భూహక్కు -భూరక్ష పత్రాలు పంపిణీకి జాబితాను సిద్ధం చేయాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సిసిఎల్ఎ) జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రీసర్వే పురోగతి, జగనన్న భూహక్కు-భూరక్ష పత్రాలు మంజూరుకు చర్యలు తితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన సమగ్ర సర్వే ప్ర క్రియ పూర్తయిన గ్రామాల్లో భూహక్కుదారులకు జగనన్న భూహక్కు భూరక్ష పత్రాలు జారీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నెల 15నాటికి కలెక్టర్లు భూహక్కు, భూరక్ష పత్రాలు మంజూరు చేసి పట్టాదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఇప్పటికే సమగ్ర సర్వే పూర్తయిన గ్రామాలకు సంబందించిన వివరాలను తొలుత ప్రచురించాలని, ప్రచురించిన జాబితాను కలెక్టర్లు పరిశీలించి, ఖచ్చితమైన తుది జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 22వతేదీలోగా పూర్తి కావాలన్నారు. జిల్లాల్లో రీసర్వే నిర్వహించాల్సిన మిగతా గ్రామాలలో త్వరితగతిన సర్వే పూర్తి చేసి భూహక్కు పత్రాల పంపిణీకి సిద్ధం చేయాలని చెప్పారు. మ్యుటేషన్లు పెండింగ్‌లో ఉండకుండా సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరావు, జిల్లాల సర్వే సెటిల్మెంట్ అధికారి కె.రాజ్‌కుమార్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరికతోట రైతు భరోసా కేంద్రాన్ని అగ్రికల్చర్ అధికారి సందర్శన

రామభద్రపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త



మండలంలో ఆరికతోట రైతుభరోసా కేంద్రం ను అగ్రికల్చర్ అధికారి సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉండే ప్రతి ఒక్క రైతు కూడా ఈ క్రాప్‌కి రైతులు ఇకెవైసి తప్పక నమోదు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయాధికారి వి.వెంకటయ్య, ఆరికతోట గ్రామ రైతులు పాల్గొన్నారు.

# హైస్కూల్ హెచ్ఎం పోస్టులను మినహాయించాలి



కురుపాం అక్టోబర్ 6 ప్రభాతవార్త

విద్యాశాఖ అమలుచేస్తున్న రేషనలైజేషన్ ప్ర క్రియ నుంచి హై స్కూల్ హెచ్ఎం పోస్టులకు మినహాయింపు కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డికే లేఖ ద్వారా ప్రాతినిద్యం చేసేటట్లు ఎపి ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అద్యక్షుడు సామల సింహచలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషనలైజేషన్ అమలు చేసినందుకు విద్యాశాఖ విడుదల చేసిన జి.వో నెంబర్ 117 పేర్కొన్న నిబందనల ప్రకారం ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు 98 మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న స్కూల్స్‌లోను, అదేవిధంగా మూడు నుంచి పదోతరగుల వరకు ఉన్న హైస్కూల్స్‌లో 137 మంది విద్యార్థుల కంటే తక్కువ ఉన్న ప్రస్తుత ఉన్న గ్రేడ్‌టూ హెచ్ఎం పోస్టులను సర్‌ప్లస్‌గా చూపించి ఆ పోస్టుని రద్దు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యతో ముడిపెట్టి హైస్కూల్స్‌లో హెచ్ఎం పోస్టులు తీసి వేయడం వలన రాష్ట్రవ్యాప్తంగా వందలాది హచ్ఎం పోస్టులు రద్దయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అర్హులైన స్కూల్ అసిస్టెంట్ తత్సమానం క్యాడర్‌కి పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎంకు రాసిన లేఖలో కోరినట్లు సామల తెలిపారు.

# ఎవర్‌గ్రీన్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

శృంగవరపుకోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త



మండలంలోని ఎవర్‌గ్రీన్ వెల్‌నెస్ సెంటర్ ను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం, శరీర సౌష్టవం పోషకాహారం విషయాలలో మెళవకులను నేర్పి, ప్రజలకు మంచి శిక్షణ ఇచ్చి వారి ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని నిర్వాహకులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ గనివాడ సంతోషికుమారి, ఎంపిటిసిలు మజ్జిదేవి, వాకాడ సింహచలం, బొడ్డేటి ఆదిలక్ష్మి, నాయకులు సూరి అప్పారావు, రమణ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టిక్కెట్ కొట్టు.. బైక్ పట్టు..!

## పండుగ పూట చట్టవ్యతిరేక వ్యవహారం



విజయనగరం (ప్రభాతవార్త)

దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ఏదో సినిమాలో నూటొక్కజిల్లాల అందగాడు నూతన ప్రసాద్ చెప్పిన డైలాగ్ సరిగ్గా విజయనగరానికి వర్తించేలా ఉంది. జిల్లాలో పైడితల్లి అమ్మవారి పండుగ నేపథ్యంలో సరికొత్త కలెక్షన్‌కు అధికారులు ఒక వినూత్నమైన స్కెచ్ గీశారు. పండగపూట భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రభుత్వం నుంచి కొంత నిధులు వస్తాయి. అవి ఏమూలకి సరిపోని కారణంగా స్థానికంగా వ్యాపార సంస్థలు, ఉదారవాదులు అంతో కొంతో విరాళాలు కూడా ఇస్తారు. వీటితోనే ఇంత పెద్ద పండగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తు వస్తున్నారు. ఈసారి మాత్రం ఎవరి బుర్రలో ఏ పురుగు తొలిచిందో కానీ ఇంతవరకు కనీవినీ ఎరుగని విచిత్రమైన స్కెచ్ గీసి కలెక్షన్‌కు గేట్లు ఎత్తారు. రాష్ట్రంలో లాటరీలు, చీటీలు, లక్కీడ్రిప్‌లు నిర్వహించడం చట్ట వ్యతిరేకం, శిక్షార్హం కూడా. ఇలాంటివి ఎక్కడైనా జరిగితే వారిని పట్టుకుని కేసులు బుక్‌చేసి శిక్షించాల్సిన అధికారులు ఇప్పుడు ఉన్నతాధికారుల దెబ్బకు తలొగ్గి అదే అక్రమ వ్యవహారాన్ని నెత్తినెత్తుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. వద్దుబాబోయ్... ఈ ధరిద్రం అని అధికారులు మొత్తుకుంటున్నా ప్రభుత్వంలోని ముఖ్య అధికారి ఒకరు ఎలాగైనా ఈ కార్యక్రమం చేపట్టాల్సిందేనని హుకుం జారీ చేశారు. ఇందులో భాగంగా ఆర్‌టిఓ అధికారుల తరఫున మూడు మోటారు సైకిళ్ల లాటరీలో పెడతారు. దీనికోసం వేలాదిగా టిక్కెట్లు ముద్రించి స్కూల్స్, వ్యాపార సంస్థలు, ఆటో డ్రైవర్లు, వ్యాన్ డ్రైవర్లకు ఒక్కొక్క టిక్కెట్ రూ.100 చొప్పున వారికి అంటగడతారు. వారికి నచ్చినా, నచ్చకపోయినా టిక్కెట్ కొనాల్సిందే. లేకుంటే ఆర్టీఓ అధికారులు ఊరుకోరు. ఈమేరకు టిక్కెట్ల అమ్మకం బాధ్యత సచివాలయాల సెక్రటరీలకు, వాలంటీర్లకు కూడా అప్పగించినట్లు తెలిసింది. లాటరీ నిర్వహణ చట్టవిరుద్ధం అని తెలిసినా ఉన్నతాధికారులు ఈ చట్టవ్యతిరేక కార్యకలాపానికి ముందుకు వెళ్లడం పట్ల నగరంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనిది ఈ విచిత్రమైన వ్యాపారం ఏమిటా అని నగర వాసులు విస్తుపోతున్నారు.

# ఉత్సవాలకు మాన్సాస్ చైర్మన్ అశోక్ గజపతిరాజుకు ఆహ్వానం

విజయనగరం (ప్రభాతవార్త)



మాజీ కేంద్రమంత్రి, మాన్సాస్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజుకు విజయనగరం ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందించి, విజయనగరం ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. దీనితో అశోక్ గజపతిరాజు ధన్యవాదాలు తెలియజేశారు. తాను 11వ తేదీ మంగళవారం ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో చదురగుడికి వచ్చి పైడితల్లి అమ్మవారిని దర్శించుకుంటానని అశోక్ తెలిపారు.

# ప్రజాభిప్రాయాన్ని గౌరవించండి

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా కొనసాగించాలి : టీడీపీ

విజయనగరం (ప్రభాతవార్త)

ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైసీపీ ప్రభుత్వం మార్చడం సరైనది కాదని టీడీపీ విజయనగరం నియోజకవర్గ నాయకులు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో నగర పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాదుల ప్రసాద్, తూర్పుకాపు విభాగం కార్యదర్శి కంది మురళీనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గంటా పోలినాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును అన్ని వర్గాల ప్రజలు వద్దని వారిస్తున్నప్పటికీ కూడా ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి యూనివర్సిటీ పేరును మార్చాలని నిర్ణయం తీసుకోవడం సమంజసంగా లేదన్నారు. తెలుగువారికి దేశ వ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ ఎంతో గుర్తింపు తీసుకువచ్చారని, హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఆయన కృషి చేసారన్నారు. అటువంటి వ్యక్తిపేరు చిరస్థాయిగా ఉండాలని, స్ఫూర్తిగా నిలవాలని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును పెట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వం పేరు మార్పుకు తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. యువత, విద్యార్థులు, మేధావులు చాలా మంది పెద్దలు రాజకీయాలకు అతీతంగా ప్లెక్సీపై సంతకాలు చేసి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని కోరారన్నారు. ప్రభుత్వంలో ఈ నిర్ణయంపట్ల మార్పు వచ్చేలా ఈమెయిల్స్, ఫ్యాక్స్, పోస్టుకార్డు ద్వారా తెలుగుదేశం పార్టీ తరపున ఒత్తిడి తీసుకురానున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించిన ఫ్యాక్స్ సందేశాన్ని విడుదల చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పైడిరాజు, విజ్జపు ప్రసాద్, కోండ్రు శ్రీను పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

గజపతినగరం, అక్టోబరు 6 ప్రభాతవార్త



ప్రజలు మెచ్చేలా వైద్య సేవలు అందించాలని గజపతినగరం ఎంఎల్ఎ బొత్స అప్పలనర్సయ్య అన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక సామాజిక ఆసుపత్రి ఆవరణలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశం కమిటి అధ్యక్షులు, ఎంఎల్ఎ అప్పలనర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యులు సమయ పాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. మంచి సేవలు ద్వారా మంచి పేరును తీసుకురావాలని అన్నారు. అత్యవసరమైన కేసులను మాత్రమే జిల్లా కేంద్ర ఆసుపత్రికి పంపించాలని సూచించారు. ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయ్యాక దాతలతో అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంని అన్నారు. త్వరలో పోస్టుమార్టం గది నిర్మించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పనకు ఆసుపత్రి అభివృద్ధి నిధుల నుంచి ఖర్చు చేయడానికి తీర్మానించారు. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు,ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి గార తవుడు,ఎంపీటీసీ కర్రి కళావతి, ఎంపీడీఓ కె.కిషోర్‌కుమార్, గ్రామ సర ్పంచ్ నరవ కొండమ్మ, వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు,ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మూడు రాజధానుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

నెల్లిమర్ల, అక్టోబరు 6 ప్రభాతవార్త



విశాఖపట్నం రాజధాని రాకుండా అడ్డుపడుతున్న అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు సంసిద్దులు కావాలని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు పిలుపునిచ్చారు. నెల్లిమర్ల, రామతీర్థంల్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశాల్లో ఎంఎల్ఎ బడ్డుకొండ మాట్లాడారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మూడు రాజధానుల ప్రతిపాదన చేశారని అందులో భాగంగా విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధానిగా చేసేందుకు నిర్ణయించారని ఆయన వివరించారు. అయితే మూడు రాజధానుల వ్యవస్థకు వ్యతిరేకంగా అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర వల్ల ఉత్తరాంధ్ర ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. విశాఖ రాజధాని వల్ల ఉత్తరాంధ్ర జిల్లాలో ఎనలేని అభివృద్ధిని సాధిస్తాయని అందువల్ల అమరావతి రైతుల పాదయాత్రను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని అన్నారు. పాదయాత్రను ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రవేశించకుండా అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంఎల్ఎ బడ్డుకొండ వివరించారు. విశాఖపట్నం పాలనా రాజధాని కోసం అన్ని వర్గాల ప్రజలు కలిసి కట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చంద్రబాబు ఆలోచనలతో రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతున్నదని అన్నారు. అమరావతి రైతులను మోసం భూములను లాక్కున్నారని, అన్ని భూములు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో రాష్ట్ర ప్రజల జీవితాలు సర్వనాశనం అయ్యాయని ఆయన వివరించారు. కృష్ణ కమిటి సిఫారసులను చంద్రబాబు విస్మరించారని అన్నారు. విశాఖ పాలనా రాజధాని రాకుండా అడ్డుకుంటున్న చంద్రబాబు ఏ ముఖం పెట్టుకుని ఉత్తరాంధ్రలో ఓటు అడుగడానికి వస్తారని ఆయన ప్రశ్నించారు. కోట్లాది రూపాయిల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి అమరావతిలో చంద్రబాబు నాణ్యత లేని భవనాలను నిర్మాణం చేశారని, సరైన విధంగా రోడ్లు కూడా నిర్మించలేదని బడ్డుకొండ విమర్శించారు. మూడు రాజధానులను సాధించే వరకు ప్రజలు పోరాటాలకు సిద్దం కావాలని బడ్డుకొండ అన్నారు. అంతకు ముందు మూడు రాజధానుల వ్యవస్థకు అనుకూలంగా ఆశీస్సులు అందించాలని రామతీర్థం రామస్వామివారి దేవస్థానం వద్ద, నెల్లిమర్ల మొయిద జంక్షన్ హనుమాన్ ఆలయంలోనూ ఎంఎల్ఎ తో పాటు పార్టీ నాయకులు కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సమావేశాల్లో ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు),ఎంఎల్‌సి ఇందుకూరి రఘుబాబు, వెసిపి నియోజక వర్గ పరిశీలకుడు డాక్టర్ డివిజి శంకరరావు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు,డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, నగర పంచాయితీ పార్టీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, మత్స సత్యనారాయణ, నగర పంచాయితీ వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయ, సారికి వైకంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్‌డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, ఆర్‌అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు

# శ్రామిక సంఘం కొత్త అధ్యక్షుడుగా చిక్కాల గోవిందరావు

నెల్లిమర్ల, అక్టోబరు 6 ప్రభాతవార్త



నెల్లిమర్ల జూట్ మిల్లు శ్రామిక సంఘం అధ్యక్ష పదవి నుంచి ప్రస్తుతం ఉన్న పతివాడ అప్పారావును తొలగించి ఆ స్థానంలో చిక్కాల వెంకట గోవిందరావును ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ సంఘం మెజారిటీ సభ్యులు తీర్మానం చేసినట్లు సంఘం ప్రధాన కార్యదర్శి మద్దిల వెంకట రమణ వెల్లడించారు. నెల్లిమర్లలో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఈ తీర్మానం చేసినట్లు ఆయన వెల్లడించారు. సంఘం సభ్యుల్లో మెజార్టీ సభ్యులు సమావేశమై ఈ తీర్మానం చేసినట్లు ఆయన చెప్పారు. శ్రామిక సంఘం కొత్త అధ్యక్షుడుగా చిక్కాల వెంకట గోవిందరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకటరమణ చెప్పారు. కార్మికులకు రావాల్సిన పిఎఫ్ బకాయిలు చెల్లింపు, కార్మికుల మారు పేర్లను సరిదిద్దలేకపోవడం, ఆధార్ కార్డుల పేర్ల దిద్దుబాటు సమస్యలను గత కొంతకాలంగా పరిష్కరించలేకపోవడం వల్ల ప్రస్తుత అధ్యక్షుడు అప్పారావుపై అవిశ్వాసం ప్రకటించి తీర్మానం చేసినట్లు చెప్పారు. పింఛను సొమ్ము అందక, గ్రాడ్యుటీ సొమ్ము సకాలంలో చెల్లింపు చేయలేకపోవడం తదితర సమస్యల వల్ల అధ్యక్షుడ్ని తొలగించడం జరిగిందని ఆయన వివరించారు. కొత్త అధ్యక్షుడి నియామక వివరాలను కార్మిక అధికారులకు త్వరలో నివేదించనున్నట్లు వెంకట రమణ వెల్లడించారు. ఈ సమావేశంలో కొత్త అధ్యక్షుడు చిక్కాల వెంకట గోవిందరావుతో పాటు సంఘం ప్రతినిధులు సముద్రపు సత్యనారాయణ, కందివలస రమణ, దన్నాన శంకరరావు,బేతా అప్పారావు,సంఘం ప్రతినిధులు, పలువురు కార్మికులు పాల్గొని ప్రసంగించారు.

విజయనగరం వార్త 25 Glorious years

# శాస్త్ర, సాంకేతిక రంగాల్లో బహుముఖ ప్రగతి

## రోదసీ వీక్ ప్రారంభోత్సవంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం (ప్రభాతవార్త)



శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మన దేశం బహుముఖ ప్రగతి సాదిస్తోందని, ఇతర దేశాలతో పోటీ పడేవిధంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముందుకెళ్తోందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. భావితరాలకు, ప్రజలకు ఉపయోగపడే ఎన్నో రకాల ప్రయోగాలు చేసి అనూహ్య రీతిలో ఫలితాలు నమోదు చేసిందని ఉద్ఘాటించారు. దానిలో భాగంగానే ఈరోజు ఎన్నో రకాల విపత్తుల నుంచి ప్రాణ నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోగలుగుతున్నామన్నారు. ప్రపంచ రోదసీ వీక్‌లో భాగంగా శ్రీహరికోటలోని షార్, విజయనగరంలోని సీతం కళాశాల సంయుక్తంగా ఏర ఆపటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం ప్రారంభించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాల ఫలితంగా సామాన్య ప్రజలకు ఎన్నో రకాల సేవలను సులభంగా అందించగలుగుతున్నామని పేర్కొన్నారు. జిఎస్ఎల్‌వి, పిఎస్ఎల్‌వి శాటిలైట్ పరికరాల ఉపయోగం, స్పెక్ట్రమ్ విధానం, శాస్త్ర, సాంకేతిక పరిశోధన విశేషాలు తదితర అంశాలను మేళవిస్తూ స్థానిక సీతం కళాశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, సీతం కళాశాల కార్యదర్శి బొత్స ఝాన్సీలక్ష్మి, షార్ ప్రతినిధులు ఎ.ప్రసాదరావు, జి.అప్పన్న, సీతం కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డి.వి.రమణమూర్తి, డీఈఓ వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ఎ పీఓ స్వామినాయుడు, డిప్యూటీ డీఇఓలు, కళాశాల అధ్యాపకులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లంపిస్కిన్ వ్యాధిపై ఆందోళన వద్దు

## పశువులకు 1.20 లక్షల డోసుల గోట్ పాక్స్ వ్యాక్సిన్ల అందజేత

## వివరాలు వెల్లడించిన పశు సంవర్ధక శాఖ జేడీ వై.వి.రమణ



విజయనగరం (ప్రభాతవార్త)

జిల్లాలో లంపిస్కిన్ వ్యాధి ప్రభావం సాధారణ స్థాయిలోనే ఉందని, దీనిపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పశు సంవర్ధక శాఖ జేడీ వై.వి.రమణ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు గురువారం భోగాపురం మండలం కవులవాడ పరిధిలోని మరడపాలెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ అధికారులు, ఇతర వైద్య సిబ్బంది పర్యటించారు. పశువులకు టీకాలు వేసి అవసరమైన మందులు అందజేశారు. అనుమానిత వ్యాధుల కారణంగా మృతి చెందిన పశువులను పరిశీలించారు. ఇటీవల కాలంలో పశువులను బలికొంటున్న లంపిస్కిన్ వ్యాధిపై ఆందోళన చెందుతున్న రైతులకు ధైర్యం చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో లంపిస్కిన్ ప్రభావం సాధారణ స్థితిలోనే ఉందని, వాతావరణ పరిస్థితుల కారణంగా మృతులు సంభవిస్తున్నాయని జేడీ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో వివిధ ప్రాంతాల్లో చనిపోయిన పశువుల మృతికి కారనాలను తెలుసుకునేందుకు భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. సంబంధిత ల్యాబ్ ఇచ్చిన నివేదికల ఆధారంగా జిల్లాలో చర్యలు తీసుకుంటు న్నామని ఆయన వివరించారు. నిరంతరం వ్యాక్సిన్ ప్రక్రియ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. సరపడా సిబ్బంది, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

### పాలు తాగడం ద్వారా వ్యాప్తి చెందదు

ఈ వ్యాధి సోకిన పశువుల నుంచి లభించే పాలను తాగడం ద్వారా ఎలాటి ఇబ్బంది ఉండదని పశు సంవర్ధక శాఖ జేడీ స్పష్టం చేశారు. లంపిస్కిన్ అనేది జునోటిక్ వ్యాధి కానది... ఇది పశువుల నుంచి మనుషులకు సోకదని పేర్కొన్నారు. పాలను తీసుకోవడంలో ఎలాంటి భయాందోళన చెందవద్దని సూచించారు.

### బయట ప్రాంతాల పశువులను కొనొద్దు

పశువులను బయట ప్రాంతాలకు తీసుకెళ్లవద్దని.. బయట ప్రాంతాల నుంచి కొనుగోలు చేయవద్దని పశు సంవర్ధకశాఖ జేడీ వై.వి.రమణ ఈ సందర్భంగా రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రభావం తగ్గే వరకు సంతల్లో పశువులను విక్రయించడం, కొనుగోలు చేయకపోవడం మంచిదని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ప్రజా సౌకర్యాలు పతనావస్థకు చేరుకున్నాయి

## ప్రజలకు మేలు చేయాలనే భావన ఈ ప్రభుత్వానికి లేదు : టీడీపీ

విజయనగరం (ప్రభాతవార్త)



రాష్ట్రంలో ప్రజా సౌకర్యాలు పతనావస్థకు చేరుకున్నాయని, ప్రజలకు మేలు చేయాలనే భావన ఈ ప్రభుత్వానికి లేదని టీడీపీ నాయకులు ఆరోపించారు. విజయనగరం పార్లమెంట్‌లో గల నియోజకవర్గ ఇన్‌ఛార్జిలతో గురువారం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అధ్యక్షతన సమావేశం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో జరిగింది. ఈసమావేశంలో పాల్గొన్న పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన నిస్తేజమై అభివృద్ధి, ప్రజా సౌకర్యాలు పతనావస్థకు చేరుకున్నాయన్నారు. ప్రజలకు మేలు చేయాలనే భావన ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పు చేయడం విచారకరమన్నారు. ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి అమరావతి రాజధానిగా ఉంటూ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు పతివాడ నారాయణస్వామినాయుడు, కోండ్రు మురళీమోహన్, డా.కొండపల్లి అప్పలనాయుడు, బేబీ నాయన పాల్గొన్నారు.


# శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవానికి పటిష్టమైన పోలీసు బందోబస్తు : జిల్లా ఎస్పీ ఎం.దీపిక

విజయనగరం (ప్రభాతవార్త)

పట్టణంలో ఈనెల 10, 11, 12 తేదీల్లో జరగబోవు శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవానికి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిరిమానోత్సవాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు బందోబస్తును 22 సెక్టార్లుగా విభజించి సుమారు 3000 మంది పోలీసులను రరెండు షిఫ్టులుగా విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. బందోబస్తులో ఎస్పీ, అదనపు ఎస్పీ, 12 మంది డిఎస్పీలు, 63 మంది సిఐలు/ఆర్ఐలు, 166 మంది ఎస్ఐలు/ఆర్ఎస్ఐలు, 11 మంది మహిళా ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బందితో సహా సుమారు 3000 మంది పోలీసు అధికారులను, సిబ్బందిని బందోబస్తు నిమిత్తం వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# అమరావతిలో 14 నుంచి 18వ తేదీ వరకు జరగబోయే సిపిఐ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి

శృంగవరపుకోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త



అమరావతిలో ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు జరగబోయే సిపిఐ 24వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ పిలుపునిచ్చారు. ఎస్.కోట పాతబస్టాండ్ ఆవరణలో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణ, మండల కార్యదర్శి మోపాడ మధు, మండల నాయకులు ఎస్.కె.స్వామి, కండిపల్లి బీముడు తదితరులు ఆధ్వర్యంలో సిపిఐ జాతీయ మహాసభల పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ జాతీయ మహాసభల్లో పాల్గొనే కార్యకర్తలు, నాయకులు, అబిమానులు కోసం శ్రీకాకుళం నుంచి విజయనగరం మీదుగా వెళ్ళే రైలును జాతీయ పార్టీ నేతలు ఏర్పాటు చేశారని, మహాసభలకు హాజరయ్యే ప్రతినిదులు ముందుగా తమ తమ పేర్లను అదించాలని కోరారు. ఇక పేదల పక్షాన వారి సమస్యల పరిష్కారానికి గాను సిపిఐ పార్టీ ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు చేసిన, చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. జామి మండలం, అలమండలో నిర్మించి ఖాళీగా ఉన్న గృహ నిర్మాణ సంస్థ ఇళ్లను ఇక్కడి పేదలకు కేటాయింపు చేయాలనే డిమాండ్‌తో సిపిఐ నాయకులు రిలే దీక్షలు చేస్తున్న వైనాన్ని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎస్.కోట జిల్లా పరిషత బాలుర హైస్కూల్లో దూరంగా ఉన్న శ్రీనివాసకాలనీ ప్రాథమిక పాఠశాలకు చెందిన 3,4,5 తరగతుల విలీనాన్ని సిపిఐ పార్టీ తప్పుబడుతూ ఉద్యమం చేసి విలీన ప్రక్రియను నిలుపుదల చేయించిన విషయాన్ని వెల్లడించారు. సిపిఐ పార్టీ అబిమానులు, నాయకులు, కార్యకర్తలు కూడా ముందుకువచ్చి జాతీయ మహాసభల్లో పాల్గొనాలని సూచించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ అందరివాడు : డిప్యూటీ సిఎం

సాలూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఏ కష్టం లేకుండా చూస్తూ అందరివాడిగా మంచిపేరు సంపాదించుకున్నారని మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని డిప్యుటీ సిఎం పీడిక రాజన్నదొర కోరారు. గురువారం ఉదయం 16వ వార్డు కౌన్సిలర్ రాపాక మాదవరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యుటీ సిం రాజన్నదొర పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేవో అని ఆరా తీశారు. స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, పేదల సంక్షేమమే పరమావదిగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాబోవు రోజుల్లో మరింత సంక్షేమ పాలన సిఎం జగన్ అందిస్తారని భరోసా కల్పించారు. మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, జరజాపు సూరిబాబు, గొర్లె వెంకటరమణ, పిరిడి రామకృష్ణ, పిట్టా వాసు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ రేసులో

# ముగ్గురు భారత్ క్రికెటర్లు

**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలిప్రతినెలా ప్రకటించే ప్లేయర్ ఆఫ్‌దిమంత్ అవార్డుకోసం టీమిండియానుంచి అక్షర్‌పటేల్; స్మృతి మంధాన హర్మన్‌ప్రీత్‌కౌర్‌లు నామినేట్ అయ్యారు. మహిళాక్రికెట్ విభాగంలో ఒకరికి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుప్రకటిస్తోంది.అలాగే పురుషులు విభాగంలో కూడా ఉంది. ఆసీస్‌తో జరిగిన టి20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శనచేసిన టీమిండియా ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ పురుషుల ప్లేయర్ ఆఫ్‌దిమంత్‌అవార్డుకోసం నామినేట్ అయ్యాడు. అక్షర్‌తోపాటు పాకిస్థాన్ ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్, ఆసీస్ ఆటగాడు కామెరూన్‌గ్రీన్‌కూడా నామినేట్ అయ్యారు. ఆసీస్‌తో టి20 సిరీస్‌లోభాగంగా భారీ స్కోర్లు నమోదయిన తొలిమ్యాచ్‌లో అక్షర్‌పటేల్ తన నాలుగు ఓవర్లకోటాలో కేవలం 17పరుగులే ఇచ్చి మూడు కీలక వికెట్లు తీసాడు. కేవలం 8 ఓవర్లచొప్పున జరిగిన రెండో మ్యాచ్‌లో దూకుడుగా ఆడిన ఆస్ట్రేలియా బ్యాటర్లకు కళ్లెంవేసాడు. రెండు ఓవర్లకోటాలో 13 పరుగులే ఇచ్చి గ్లెన్ మాక్స్‌వెల్, టిమ్‌డేవిడ్ వికెట్లు తీసి చెలరేగాడు. మూడో టి20లోనూ మూడు వికెట్లు తీసాడు. ఈసిరీస్‌లోమొత్తంఎనిమిది వికెట్లుతీసి టాప్‌బౌలర్‌గా నిలిచాడు. టి20ల్లో నంబర్‌వన్ బ్యాటర్ రిజ్వాన్‌కూడా అవార్డురేసులో నిలిచాడు. పదిమ్యాచ్‌ల్లో ఏడు అర్ధసెంచరీలునమోదుచేసి మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆసియాకప్‌లో కూడా 281 పరుగులుచేసిన టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. భారత్‌తో జరిగిన మూడు టి20ల సిరీస్‌లో ఆసీస్‌ఓపెనర్ కామెరూన్‌గ్రీన్‌రెండు అర్ధసెంచరీలు చేసాడు. ఇక మహిళల క్రికెట్‌పరంగా ఇద్దరు మహిళా క్రికెటర్లు నామినేషన్ దక్కించుకున్నారు. ఇంగ్లండ్‌పై మూడు వన్డేల సిరీస్‌లను గెలుచుకోవడంలో కీలకపాత్రపోషించిన టీమిండియా సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్‌తోపాటు ఓపెనర్ స్మృతిమంధాన ఐసిసి వుమన్‌ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు నామినేట్‌కాగా వీరితోపాటు బంగ్లాదేశ్ సారథి నిగర్‌సుల్తానాకు అవకాశం దక్కింది.

# వర్షంతో 40 ఓవర్లకే తొలివన్డే

### నాలుగు వికెట్ల నష్టానికి 249 పరుగులతో సఫారీ జట్టు

### చెలరేగిన శార్దూల్‌ఠాకూర్, రవిబిష్ణోయ్,కుల్దీప్‌యాదవ్‌లు

### 250 పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన శిఖర్‌ధావన్‌టీమ్




**లక్నో:** భారత్ దక్షిణాఫ్రియా మధ్య మూడువన్డేల సిరీస్‌లోభాగంగా లక్నోవేదికగా జరుగుతున్న తొలి వన్డే ఆలస్యంగా ప్రారంభం అయింది. షెడ్యూలుప్రకారం మధ్యాహ్నం ఒంటిగంటకే టాస్ వేయాల్సి ఉంటే వర్షంతో మైదానం డిసిపోయింది. మధ్యాహ్నం 3.30గంటలకు టాస్‌వేసారు. ఇక మ్యాచ్ 3.45కు ప్రారంభించారు. శిఖర్‌ధావన్ సారథ్యంలోని భారత ద్వితీయశ్రేణి జట్టు బరిలోకి దిగుతోంది. దక్షిణాఫ్రికా టి20 సిరీస్‌గెలిచిన రోమిత్‌సేనప్రపంచకప్‌కోసం ఆస్ట్రేలియాకు చేరుకోగా ధావన్‌సేన లక్నో వేదికగా జరిగే తొలివన్డేలో అమీతుమీ తేల్చుకోనుంది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 40 ఓవర్లకు కుదించారు. ఒక్కో బౌలర్ గరిష్టంగా ఎనిమిది ఓవర్లు వేసే వీలుంటుంది. తొలిపవర్‌ప్లే ఎనిమిది ఓవర్లవరకూ, రెండోపవర్‌ప్లే నాలుగు ఓవర్లు, మూడో పవర్‌ప్లే ఎనిమిది ఓవర్లుగా ఉంటుంది. ముందుగా ఫీల్డింగ్ చేయాలనుకున్నామని, వికెట్‌పై కెంచం తేమ ఉందని, అందుకే ఫీల్డింగ్‌కువెళ్లామని శిఖర్‌ధావన్ తెలిపాడు. మాజట్టులో ఆరుగురు బ్యాటర్లు, ఐదుగురు బౌలర్లు ఉన్నారని, రుతురాజ్ ఈ రోజు వన్డేల్లో అరంగేట్రంచేస్తున్నాడని, ఇద్దరు స్పిన్నర్లు, ముగ్గురుపేసర్లను తీసుకున్నట్లు ధావన్ వెల్లడించాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా మాట్లాడుతూ టాస్‌గెలిస్తే బౌలింగ్ చేయాలనుకున్నామని, బ్యాటింగ్‌లో కొంత మెరుగుదల అవసరమని, మొదటి కొన్ని ఓవర్లు జాగ్రత్తపడాలని అన్నాడు. వివిధ ఫార్మాట్లకు సత్వరమే అలవాటుపడాలని, ఇప్పటికీ టి20 నూపుణ్యాలను అదుపులో ఉంచుకుని వన్డే తరహా బ్యాటింగ్‌కు వస్తున్నామని, ప్రతిగేమ్ మాకు ఒక గొప్ప ఛాన్స్ అని అన్నాడు. తొలి వన్డేలో మొదట బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా టీమ్ నాలుగు వికెట్ల నష్టానికి 249 పరుగులుచేసింది. జట్టులో డేవిడ్ మిల్లర్ 75 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 63 బంతుల్లో ఐదు ఫోర్లు, మూడు సిక్స్‌లుసాధించాడు. హెన్రిచ్ క్లాసెన్ 74పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 65 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండుసిక్సులు సాధించాడు. రెండు అర్ధసెంచరీలు నమోదు కావడంతో స్కోరు పెరిగింది. భారత బౌలర్లలో శార్దూల్ ఠాకూర్‌రెండు వికెట్లు తీయగా రవిబిష్ణోయ్, కుల్దీప్‌యాదవ్‌లు తలో వికెట్‌తీసారు. ఇన్నింగ్స్ ప్రారంభించిన ఓపెనర్లు డీకాక్ 48 పరుగులు, మలాన్ 22, తొలివికెట్‌కి 49 పరుగులు తెచ్చారు. 12 ఓవర్లపాటు భారత బౌలర్లకు వికెట్ ఇవ్వకుండా ఈ జోడీ జాగ్రత్తగా ఆడింది. శార్దూల్‌ఠాకూర్ నిమిషాల వ్యవధిలోనే మలాన్‌తోపాటు కెప్టెన్‌టెంబా బవుమాను పెవిలియన్ బాటపట్టించాడు. వెంటనే మర్‌క్రమ్‌ను కుల్దీప్‌యాదవ్ బౌల్డ్‌చేయడంతో దక్షిణాఫ్రికా ఒత్తిడిలోపడింది.

# టి20 ప్రపంచకప్‌కోసం ఆస్ట్రేలియా బయలుదేరి వెళ్లిన టీమిండియా



**న్యూఢిల్లీ:** ఐసిసి పురుషుల టి20 ప్రపంచకప్‌లో పాల్గొనేందుకు రోహిత్‌సేన గురువారం ఆస్ట్రేలియాకు బయలుదేరి వెళ్లింది. ప్రంచకప్‌టోర్నీకి బయలుదేరేముందు భారత బృందం సభ్యులు సహ క్రికెటర్లతోకలిసి దిగినఫోటోలను తమ సోషల్‌మీడియా ఖాతాల్లోపోస్టుచేసారు. ఈ పర్యటనకు ముందు ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికాలతో జరిగిన టి20 సిరీస్‌లో విజయకేతనం ఎగురవేసి రోహిత్‌సేన ఉత్సాహంగా ఉంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో టీమిండియా సమిష్టిగా పనిచేస్తే ప్రపంచకప్‌లో విజయం పెద్దకష్టం కాదు. ఇటీవలికాలంలో భారత్ బౌలర్ల ఆటతీరు డెత్‌ఓవర్లలో నిరాశకలిగిస్తోంది. ఇప్పటికే కీలక బౌలర్ బుమ్రా గాయంతో టోర్నీకి దూరం కావడం జట్టుసమస్యను మరింతపెంచింది. మరోవైపు కెప్టెన్ రోహిత్‌శర్మ మాత్రం డెత్‌ఓవర్లవిషయంలో ధైర్యంగానే ఉన్నాడు. ఇటీవలే ఆతడు మాట్లాడుతూ డెత్‌ఓవర్ల అంశం ఆందోళన కలిగించలేదని, మ్యాచ్ చివరిలో జట్టుపనితీరును మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. గత ఐదారు మ్యాచ్‌ల్లో డెత్‌ఓవర్లలో బాగంగా బౌలింగ్‌చేయలేదని, ఆ అంశమే మాకు సవాల్ విసిరుతోందన్నాడు. డెత్‌లో బౌలింగ్, బ్యాటింగ్‌చేయడం కష్టమేనని, ఆటఫలితం తేలేది అక్కడేనన్నాడు. అలాగ అని డెత్ వైఫల్యం ఆందోళన అని చెప్పలేనని, కచ్చితంగా కలిసికట్టుగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహ్మద్‌షమీ లేదా దీపక్‌చాహర్‌లలో ఒకరు బుమ్రాస్థానం దక్కించుకోవచ్చనే అంచనాలున్నాయి. అక్టోబరు 23న పాకిస్థాన్‌తోజరిగే మ్యాచ్‌తో భారత్‌ప్రపంచకప్ వేటను ప్రారంభిస్తుంది. సూపర్12దశకుముందు భారత్ రెండు వార్మప్‌మ్యాచ్‌లు ఆడుతుంది. వీటిలోభాగంగా ఈనెల 17, ఆస్ట్రేలియా, 19న న్యూజిలాండ్‌జట్లతో తలపడుతుంది.

# తనపై విమర్శలకు బుమ్రా ఘాటు కౌంటర్

**న్యూఢిల్లీ:** వెన్నునొప్పి తిరగదోడటంతో టి20 ప్రపంచకప్‌కు దూరం అయిన టీమిండియా సీనియర్ బౌలర్ జస్ప్రీత్‌బుమ్రాపై సోషల్‌మీడియాలో వచ్చిన ట్రోలింగ్‌కు ఆయన ఘాటుగా స్పందించాడు. జాతీయ జట్టు తరపున పట్టుమని నాలుగు మ్యాచ్‌లు ఆడలేకపోతున్న బుమ్రా భారత టి20 లీగ్‌లోమాత్రం అన్ని మ్యాచ్‌లు ఆడేందుకు ఫిట్‌నెస్ గాయాలు అడ్డురావడంలేదని క్రికెట్‌ఫాన్స్, నెటిజన్లు తూర్పారబట్టారు. వెన్నునొప్పి కారణంగా ఆసియాకప్ బరిలోనూ దిగలేకపోయిన బుమ్రా ఆసీస్‌తో మాత్రమే టి20 సిరీస్ ఆడాడు. తర్వాత దక్షిణాఫ్రికా పొట్టికప్‌సిరీస్‌కు దూరం అయిన సంగతి తెలిసిందే.

ఈక్రమంలో ఫ్రాంచైజీ క్రికెట్‌కు అందుబాటులో ఉండే బుమ్రా టీమిండియాకోసంమాత్రం గాయాలను సాకుగా చూపి తప్పించుకుంటున్నాడన్న విమర్శలు వచ్చాయి. వాటికి కౌంటర్‌గా బుమ్రా తన ఇన్‌స్టాగ్రామ్‌స్టోరీస్‌లో ఓపోస్టు ఇపుడు వైరల్ అవుతోంది. మొరిగే ప్రతి కుక్కపై రాళ్లువేసేందుకు ఆగితే నువ్వునీగమ్యస్థానానికి ఎప్పటికీ చేరుకోలేవు అని బుమ్రా ఇన్‌స్టాస్టోరీస్‌లో షేర్‌చేసాడు.

ఇది యుకెమాజీ ప్రధాని విన్‌స్టల్ చర్చిల్‌ప్రసిద్ధిగాంచిన కొటేషన్. ఇప్పటికే టి20 ప్రపంచకప్‌నుంచి బుమ్రా వైదొలిగినట్లు బిసిసిఐ వెల్లడించింది. తర్వాత బుమ్రా సోషల్‌మీడియా వేకదిగా కూడా స్పందించాడు.

పొట్టిప్రపంచకప్‌జట్టులో లేకపోవడం భావోద్వే గానికి గురిచేసిందని, అయితే గాయంనుంచి కోలుకోవాలని కాక్షించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెపుతు బుమ్రా ట్వీట్ చేసాడు. బుమ్రా స్థానంలో జట్టులోకి ఆటగాడిపేరును బిసిసిఐ ఇంకా వెల్లడించలేదు.




# హెచ్‌డిఎఫ్‌సి 'సిటిజన్ కేర్ ఎఫ్‌డి' గడువు పెంపు

**ముంబై, అక్టోబరు 6:** ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి సీనియర్ సిటిజన్ల కోసం అందిస్తున్న ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ 'సిటిజన్ కేర్ ఎఫ్‌డి' గడువు పొడిగించింది. కొవిడ్–19 కారణంగా వడ్డీరేట్లు తగ్గినందున వాటి ప్రభావం సీనియర్ సిటిజన్లపై పడకూడదనే ఉద్దేశంతో పలు బ్యాంకులు సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక ఎఫ్‌డిని 2020లో ప్రారంభించాయి. హెచ్‌డిఎఫ్‌సి కూడా 2020 మేర 15న సిటిజన్ కేర్ ఎఫ్‌డి పేరుతో ప్రత్యేక ఎఫ్‌డిని తీసుకొచ్చింది. ఈ యేడాది సెప్టెంబరు 30తో ఈ పథకం గడువు ముగియగా, మరోసారి గడువు పొడిగించింది. ప్రస్తుతం వడ్డీరేట్లు పెరుగుతుండడంతో ఈ పథకం గడువు 2023 మార్చి 31 వరకు పెంచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సాధారణ ప్రజలకు అందించే వడ్డీ రేటు కంటే సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అదనపు వడ్డీరేటు అందిస్తోంది. ఈ పథకం కింద సీనియర్ సిటిజన్లు మరో 25 బేసిస్ పాయింట్లు అదనపు వడ్డీ పొందుతారు. అంటే సాధారణ ప్రజల కంటే సీనియర్ సిటిజన్లకు మొత్తం మీద 75 బేసిస్ పాయింట్లు అదనపు వడ్డీ లభిస్తుంది. 5 సంవత్సరాల ఒక రోజు నుంచి 10 సంవత్సరాల లోపు కాలపరిమితి గల రూ.5 కోట్లలోపు డిపాజిట్లపై ఇది వర్తిస్తుంది. సీనియర్ సిటిజన్లు కొత్తగా చేసే డిపాజిట్లపై, పునరుద్ధరణ సమయంలో మాత్రమే ఇది వర్తిస్తుంది. ప్రవాసభారతీయులకు ఈ ఆఫర్ వర్తించదు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రస్తుతం 5 సంవత్సరాల ఒక రోజు నుంచి 10 సంవత్సరాల మెచ్యూరిటీ గల డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 5.75శాతం వడ్డీ రేటును అందిస్తుండగా, సిటిజన్ కేర్ ఎఫ్‌డి కింద సీనియర్ సిటిజన్లకు 6.50 శాతం వడ్డీ అందిస్తోంది. ఈ అదనపు వడ్డీ ప్రయోజనం పొందేందుకు సీనియర్ సిటిజన్లు 2023 మార్చి 31లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.




# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, అక్టోబరు 6:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధర గురువారం స్వల్పంగా పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్, గోల్డ్‌ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.100, 24 క్యారెట్ల ధర రూ.110 చొప్పున పెరిగాయి. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.48,400 లుగా నమోదైంది. 24 క్యారెట్ల ధర రూ.52,800, ముంబైలో 22 క్యారెట్లు రూ.47,850, 24 క్యారెట్లు రూ.52,200, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.48వేలు, 24 క్యారెట్ల ధర రూ.51,360 లుగా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.47,850, 24 క్యారెట్ల ధర రూ.52,200 లుగా పలుకుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47,900, 24క్యారెట్ల ధర రూ.52,250, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,850, 24 క్యారెట్ల ధర రూ.52,200లుగా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.47,850, 24 క్యారెట్ల ధర రూ.52,200ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.47,880, 24 క్యారెట్ల ధర రూ.52,230, లక్నోలో 22 క్యారెట్లు రూ.48వేలు, 24క్యారెట్లు రూ.52,360గానమోదైంది. విజయవాడలో 22 క్యారెట్లు 47,850 రూపాయలు, 24 క్యారెట్లు 52,200 రూపాయలుగా నమోదైంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర 47,850 రూపాయలు గా, 24 క్యారెట్లు 52,200 రూపాయలుగా ఉండగా, నాసిక్‌లో 22 క్యారెట్ల ధర 47,880 రూపాయలు, 24 క్యారెట్లు 52,230 రూపాయలుగా నమోదైంది.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 122 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 144 |
| విత్ స్కిన్ | (with skin) | 209 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 238 |

## చమురు ధరల పెంపు కోసం 'ఒపెక్' కసరత్తులు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** క్రూడాయిల్ ధరలు సరఫరా, డిమాండ్ ఆధారంగా నిరంతరం మారుతూ ఉంటాయి. అయితే గత 3 నెలల కాలంలో అంతర్జాతీయ ఆర్థిక మాంద్యం, యునైటెడ్ స్టేట్స్ సహా దేశాలలో వడ్డీరేట్ల పెంపు, ధరల పెరుగుదల కారణంగా క్రూడాయిల్ డిమాండ్ క్రమంగా తగ్గింది. ఈ క్రమంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 120 డాలర్ల నుంచి 90 డాలర్లకు తగ్గింది. ఈ క్రమంలో ఉత్పత్తిని తగ్గించాలని ఒపెక్ కూటమి నిర్ణయించింది. 2020 కరోనా మహ మ్మారి తర్వాత వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ వేగంగా అభి వృద్ధి చెందడం ప్రారం భమైనందున మార్కెట్ డిమాండ్ తీర్చేందుకు ఒపెక్ ప్లస్ దేశాలు చమురు ఉత్పత్తిని పెంచా యి. అయితే ప్రస్తుతం మార్కెట్లో చమురు ధరలను పెంచేందుకు తద్వారా అదనపు ఆదాయాన్ని పొందాలని కంపెనీలు నిర్ణయించుకున్నాయి. ఇందుకోసం తమ ఉత్పత్తిని ప్రతి రోజూ 20 లక్షల బ్యారెళ్ల తగ్గించాలని డిసైడ్ అయ్యాయి. చమురు ఉత్పత్తిన తగ్గించడం వల్ల తమ ఆర్థిక వ్యవస్థపై భారీ పడుతుందని అగ్రరాజ్యం అమెరికా చెప్పినప్పటికీ ఒపెక్ ప్లస్ కూటమి వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తం గా ఇంధన ధరలు మళ్లీ పెరగడం ప్రారంభంకానున్నాయి. ముడి చమురు ధరలు పెరిగితే నిత్యావసరాల ధరలు మరింతగా పెరుగుతాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల ద్రవ్యోల్బణం మళ్లీ




# గృహ రుణాలపై వడ్డీరేట్ల భారం

## వాణిజ్యం

**ముంబై, అక్టోబరు 6:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపోరేట్లను పెంచడం చాలా పెద్ద తలనొప్పిగా మారింది. చెల్లించాల్సిన హోమ్ లోన్ మొత్తం కొండలా పెరిగిపోయింది. మధ్యతరగతి, ఉద్యోగంపై ఆధారపడి గృహ రుణాలు తీసుకున్న వారికి బ్యాంకులు పెద్ద షాక్ ఇస్తున్నాయి. కష్టార్జితమంతా పెరిగిన లోన్ మొత్తం చెల్లించేందుకు ఆవిరవుతోందని వారు వాపోతున్నారు. పెరిగిన వడ్డీరేటు కారణంగా బ్యాంకులు హోమ్ లోన్ కాలాన్ని పెంచుతాయి. గత నాలుగేళ్ల రేట్లు తక్కువగా ఉండడంతో చాలా మంది హోమ్‌లోన్స్ తీసుకున్నారు. కానీ ఇప్పుడు ద్రవ్యోల్బణం కారణంగా భారం పెరుగుతోంది. అప్పట్లో రియల్ ఎస్టేట్ కంపెనీలు తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు భారీగా డిస్కౌంట్లు, ఆఫర్లను ప్రకటించడంతో చాలా మంది రుణాలపై ఇళ్లు కొనుకున్నారు. అయితే ఇప్పుడు ఇఎంఐలు పెరగడం వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఒక కస్టమర్ 20యేళ్ల కాలానికి గృహ రుణం తీసుకున్నట్లయితే, పెరిగిన వడ్డీరేట్ల వల్ల వారు ఇప్పుడు 24యేళ్ల పాటు ఇఎంఐలను చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో నెలవారీ చెల్లించాల్సిన ఇఎంఐ మొత్తం మారదు. గడచిన ఐదు నెలల్లో వీటి వీడ్డరేట్లు 6.5శాతం నుంచి 8.25శాతానికి పెరగడమే ఇందుకు కారణం. 2019లో ఎవరైనా 20యేళ్ల కాలానికి హోమ్ లోన్ తీసుకున్నట్లయితే దానిని చెల్లించటానికి 21యేళ్ల పాటు ఇఎంఐలు చెల్లించాల్సి ఉంటుంది. గత కొన్ని నెలలుగా రెపో రేట్లు పెరగడం వల్ల అతను వాస్తవంగా చెల్లించాల్సిన ఇఎంఐల సంఖ్య పెరుగుతుంది. దానివల్ల పదవీ కాలం 20యేళ్ల నుంచి 22 యేళ్ల 10 నెలలకు పెరుగుతుంది. 20 సంవత్సరాలకు రూ.10 లక్షల రుణం కోసం ఇఎంఐ ఇప్పుడు అసలు కంటే రూ.1200 ఎక్కువగా ఉంటుంది. అంటే మరో రూ.5 లక్షలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోనిమిశ్రమ సంకేతాల మధ్య మన సూచీలు రాణించడం విశేషం. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సహా దాదాపు అన్ని రంగాల్లో కొనుగోళ్లు జరిగాయి. అయితే రూపాయి బలహీనత, రష్యాపై ఐరోపా సమాఖ్య మరిన్ని ఆంక్షలు ప్రకటించిన నేపథ్యంలో లాభాలు పరిమితమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 58,314.05 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై, చివరికి 156.63పాయింట్లు పెరిగి 58,222.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 57.50 పాయింట్లు పెరిగి 17,331.80 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఐసిఐసిఐబ్యాంకు, ఇన్ఫోసిస్, యాక్సిస్‌బ్యాంకు, సన్‌ఫార్మా, విప్రో, ఐటిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రా టెక్ సిమెంట్స్ వంటిషేర్లు భారీనష్టాల్లో ముగిసాయి. అమెరికా సెప్టెంబరునెలలో క్లాస్8 ట్రక్కులకు భారీ ఆర్డర్లు రావడంతో ఈ సంస్థ షేర్లు పుంజుకున్నాయి.

# 44వేల కియా కార్ల రీకాల్

**ముంబై, అక్టోబరు 6:** ప్రముఖ కార్ల కంపెనీ కియా తన పాపులర్ మోడల్ కియా కేరెన్స్ కార్లను భారీగా రీకాల్‌చేస్తోంది. ఎయిర్‌బ్యాగ్ సమస్య కారణంగా దాదాపు 44,174 ఎంపివి యూనిట్లు రీకాల్ చేసింది. ఎయిర్‌బ్యాగ్ కంట్రోల్ మాడ్యూల్ సాఫ్ట్‌వేర్‌లో లోపాలను పరిశీలించనుంది. 6 ఎయిర్‌బ్యాగ్స్ అందిస్తున్న కియా కేరెన్స్ కార్ల స్వచ్ఛంద రీకాల్‌లో అవసరమైతే సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌తో ఎయిర్ బ్యాగ్ సమస్యను కంపెనీ పరిష్కరించనుంది. ఇందులో భాగంగా ప్రభావితమైన కారు యజమానులను నేరుగా సంప్రదిస్తుంది. లేదంటే సమస్యను పరిష్కరించేందుకు వీలుగా కియా కేరెన్స్ యజమానులు తమ కారును సమీపంలోని కియా డీలర్‌షిప్‌ల వద్దకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. లేదా కియా ఇండియా వెబ్‌సైట్, యాప్, వారి కాల్ సెంటర్‌లో గానీ సంప్రదించవచ్చు. కాగా గ్లోబల్ ఎన్‌సిఎపి క్రాష్ టెస్ట్‌లో కియా కేరెన్స్ 3 స్టార్ ర్యాంకు సాధించింది. 1.5పెట్రోల్, 1.4లీటర్ టర్బో పెట్రోల్, 1.5 లీటర్ డీజిల్ మూడు వేరియంట్లలో ఇది లభిస్తుంది.




# 'ఆకాశ'లో పెంపుడు జంతువులకూ అనుమతి

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** పెంపుడు జంతువులతో విమానాల్లో ప్రయాణం చేసేందుకు ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్, విస్తారా ఎయిర్‌లైన్స్ అనుమతిస్తుండగా, వీటి సరసన రాకేష్ ఝున్‌ఝున్‌వాలా ప్రమోట్ చేసిన విమానయాన సేవల సంస్థ 'ఆకాశ ఎయిర్' కూడా నిలువనుంది. ప్రయాణికులు తమ వెంట పెంపుడు జంతువులు తీసుకెళ్లేందుకు అనుమతించాలని ఆకాశ ఎయిర్ నిర్ణయించింది. ఈ నెల 15 నుంచి ఇందుకు సంబంధించి బుకింగ్‌లు ప్రారంభించనుంది. నవంబర్ 1 నుంచి విమాన సర్వీసుల్లో పెట్స్‌ను తీసుకెళ్లేందుకు వీలుగా టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. ఇండిగో, ఎయిర్ ఏసియా సంస్థలు పెట్స్‌ను అనుమతించడం లేదు. ఇటీవలే సేవలను ప్రారంభించడంతో ఆకాశ ఎయిర్ ప్రయాణికుల ఆదరణను చూరగొనేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఈ సంస్థ తన సేవలను కూడా పెద్ద ఎత్తున విస్తరిస్తోంది. ఈ నెల 10 నాటికి వారానికి విమాన సర్వీసులను 250కి తీసుకెళ్లనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.